ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్ కార్యకలాపాలు

**ANDHRA PRADESH**

**LEGISLATIVE COUNCIL DEBATES**

అధికార నివేదిక

# OFFICIAL REPORT

గురువారం, మార్చి 17, 2016,

ఇరవై ఆరవ సమావేశం, సంపుటం– II, నంబరు–2,

మన్మథనామ సం. ఫాల్గుణ శు.9

**THURSDAY, THE 17TH DAY OF MARCH, 2016,**

**TWENTY SIXTH SESSION, VOLUME - II , NO.2**

**27TH PHALGUN 1937 S.E.**

* * * * *

శాసన పరిషత్తు సచివాలయము,

పబ్లిక్ గార్డెన్స్,

హైదరాబాద్ – 500 004.

**LEGISLATURE SECRETARIAT,**

**PUBLIC GARDENS,**

**HYDERABAD - 500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| **ఛైర్మన్** | ః | డా. ఎ. చక్రపాణి |
| **డెప్యూటీ ఛైర్మన్** | ః | శ్రీ వెంకట సతీష్ కుమార్ రెడ్డి సింగారెడ్డి |
| **ఉపాధ్యక్షుల పేర్ల పట్టిక** | ః | శ్రీమతి పమిడి శమంతకమణి |
| | | శ్రీ వాకాటి నారాయణ రెడ్డి |
| | | శ్రీ బొడ్డు నాగేశ్వర రావు |
| | | శ్రీ మెట్టు గోవింద రెడ్డి |
| **కార్యదర్శి (ఇన్‌ఛార్జ్)** | ః | శ్రీ కె. సత్యనారాయణరావు |
| **ఉప కార్యదర్శులు** | ః | శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు |
| | | శ్రీ ఎమ్. విజయరాజు |
| **సహాయ కార్యదర్శులు** | ః | శ్రీ పి.వి. సుబ్బారెడ్డి |
| | | శ్రీ కె. రాజ్‌కుమార్ |
| | | శ్రీమతి ఆర్. వనితారాణి |
| | | శ్రీ పి. నరసింహ |
| | | శ్రీ బి. కమలాకర్ |
| | | డా. వై. కామేశ్వరి |
| | | శ్రీ ఇ. సంజీవరావు |
| | | శ్రీ కె. వెంకటేశ్వరరావు |
| | | శ్రీ డి. జగన్‌మోహన్‌రావు |
| | | శ్రీ బి. ప్రభాకర్‌రావు |
| **చీఫ్ రిపోర్టర్** | ః | శ్రీ ఆర్. శ్రీనివాసరావు |

* * * * *

**ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపములు**

**గురువారం, మార్చి 17, 2016.**

# అధికార నివేదిక

---

<u>విషయ సూచిక</u>

---

(1) ప్రశ్నోత్తరాలు

(2) సభా కార్యక్రమం – ప్రకటన

(3) సభా సమక్షంలో ఉంచబడిన పత్రం

అ)2004-05 నుండి 2013-14 సంవత్సరాలకు, 01-06-2014 వరకు పొడిగింపుతో సహా, ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డు తెగల సహకార ఆర్థిక సంస్థ లిమిటెడ్, వార్షిక నివేదిక (జాప్యానికి గల కారణాలతో సహా, 2013, కంపెనీల చట్టంలోని సెక్షన్ 394 ) ప్రతి సమర్పణ.

(4) ప్రత్యేక ప్రస్తావనలు

(5) అర్జీల సమర్పణ

(6) ప్రభుత్వ ప్రతిపాదనలు

(7) 2016-17 సంవత్సరానికి వార్షిక ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్) పై సాధారణ చర్చ కొనసాగింపు

----

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్

## గురు వారం, 17వ తేది, మార్చి, 2016

----

**( సభ ఉదయం 10.00 గంటలకు సమావేశమైనది )**

**( గౌరవ ఛైర్మన్ అధ్యక్ష స్థానం వహించారు )**

----

మిస్టర్ ఛైర్మన్ః ముందుగా, క్వశ్చన్ అవర్.

## 1.ప్రశ్నోత్తరాలు:

**ఆయుర్వేద విశ్వవిద్యాలయం**

ప్రశ్న నెం.8967 (61)
డాక్టర్ ఎం.వి.వి.ఎస్. మూర్తి, ఎం.ఎల్.సి.,

గౌరవనీయులైన ఆరోగ్య, వైద్యవిద్యా శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

(అ) రాష్ట్రంలో ఆయుర్వేద విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేసే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా?

(ఆ) అయితే, ఆ వివరాలు తెలపండి?

గౌరవనీయులైన ఆరోగ్య, వైద్యవిద్యా శాఖ మంత్రి (డా. కామినేని శ్రీనివాస్):

(అ) అవునండీ.

(ఆ) ఆయుష్ శాఖ యొక్క విజన్ ప్రణాళికలో భాగంగా కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సహాయంతో విశాఖపట్నంలో సుమారు 100 ఎకరాలలో ఆయుష్ విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయాలని ప్రతిపాదించడమయింది.

డా. ఎం.వి.వి.ఎస్. మూర్తి(స్థానిక సంస్థలు – విశాఖపట్నం): అధ్యక్షా, గౌరవ మంత్రివర్యులు గారు చెప్పిన మాటలకు చాలా సంతోషం కలిగింది. ఎందుకంటే, విశాఖపట్టణంలో ఆయుర్వేద విశ్వవిద్యాలయాన్ని ఆయుష్ ప్రోగ్రామ్ క్రింద ప్రారంభించడానికి చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. సంతోషం. నేను అస్తమానం మంత్రిగారిని ఇబ్బంది పెడుతున్నానేమోనని, మంత్రిగారు ఏమన్నా అనుకుంటారేమోనన్న భావం కూడా నాలో ఉంది. ఆయన మనసులో కూడా అనుకుంటూ ఉంటారు. కానీ, వాస్తవమైన సమాచారాన్ని రాబట్టడానికి తప్పనిసరిగా ఈ ప్రశ్నలను అడిగితీరాలి. ఈ ఆయుర్వేద, యోగ, యునాని, సిద్ధ వంటి వాటికి సంబంధించి ప్రపంచ దేశాలు, మన భారతదేశం వైపు చూస్తున్నాయి. ప్రపంచంలో దీర్ఘ వ్యాధులు ఎక్కడా మందుల ద్వారా తగ్గకపోతే, చివరకు చాలామంది ఆయుర్వేదానికి వస్తున్నారు. కొంతమంది చికిత్స కోసం కేరళలోని ఆయుర్వేద వైద్యానికి వెళుతూ ఉంటారు. ఈమధ్యన ప్రధాన మంత్రిగారు కూడా ఈ రీసెర్చికి సంబంధించి చాలా నిధులను కేటాయించారు. దీనికి బయోటెక్నాలజీని

జతచేర్చి వాటి ద్వారా మందులను తయారు చేసి, వాటిని బయో మెడిసిన్స్‌గా రూపొందించాలి. వీటన్నింటికి ప్రాధాన్యత ఇవ్వడానికి మంత్రిగారు చెప్పినట్లుగా 100 ఎకరాలలో విశ్వవిద్యాలయాన్ని పెడుతూ, దానికి ఈస్టన్ ఘాట్స్‌లో ఎక్కడన్నా మరొక 1000 ఎకరాలు తీసుకుని, అందులో ప్రత్యేకంగా రీసెర్చి లేబొరెటరీలను ఏర్పాటు చేయాలి. అందులో మందులను తయారు చేయడానికి, ప్రత్యేకించి ఔషధ మూలికలను ఉపయోగించే మొక్కలు పెంచడం, వాటి ద్వారా అక్కడే మందులకు సంబంధించి ప్రయోగాలు చేస్తూ, క్రొత్త క్రొత్త మందులను కూడా తయారుచేస్తూ ఉండాలి. ఈ విశ్వవిద్యాలయాన్ని ప్రభుత్వం వారు స్థాపించదలచుకున్నప్పుడు ప్రత్యేకమైన ప్రతిపత్తి ఉండాలి తప్ప, మళ్ళీ ఇంగ్లీషు వైద్యంతో ఉండే విశ్వవిద్యాలయాలను మాత్రం దీనికి అనుబంధంగా ఉండకూడదని, మొట్టమొదట్లోనే ప్రణాళికలు చేసుకోవడం చాలా అవసరం. లేకపోతే, ఈ విశ్వవిద్యాలయం యొక్క ఐడెంటిటీ పోతుంది. ఈ చర్యలన్నీ గౌరవ మంత్రిగారు తీసుకుంటున్నారని ఈ సభలో చెపితే, సభ అంతా ఆనందిస్తుందని తమ ద్వారా మనవి చేస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్: ఈ నేచర్ క్యూర్ ఆసుపత్రి వేటి క్రిందకు వస్తుంది?

డా. ఎం.వి.వి.ఎస్. మూర్తి: నేచర్ క్యూర్ కూడా ఆయుర్వేదానికి సంబంధించిందే అధ్యక్షా. ఎందుకంటే, పూర్వకాలంలో ఈ వైద్యాన్ని భారతదేశంలో మొదలు పెట్టింది ఆంగీరస మహాముని. ఆయన సప్తఋషులలో ఒకరు. ఆంగీరసుడి దగ్గర నుంచి చరకుడు, శుశ్రూషుడు మొదలైన ఋషుల నుంచి గురు పరంపరగా ఈ వైద్యం మన దేశంలో వస్తోంది. దీనికి ఎంతో ప్రాధాన్యత ఉంది. దీనిని గుర్తించాలని తమ ద్వారా గౌరవ మంత్రిగారికి మనవిచేస్తున్నాను.

డా. ఎం. గేయానంద్(పట్టభద్రుల నియోజకవర్గం – కడప, అనంతపురం, కర్నూలు): సార్, నిజానికి కేంద్ర ప్రభుత్వం ఆయుష్‌లో డాక్టర్లకు అవసరమైన వారి జీతాలు, ఇతర అవసరాల నిమిత్తం నిధులను సమకూరుస్తోంది. కానీ, ఆయుష్ డాక్టర్లను అసలు ఉంచుతున్నారా? తీసేస్తున్నారా? ఆ డాక్టర్లు కూడా తమను క్రమబద్ధీకరించాలని అడుగుతున్నారు. అసలు ఆ డాక్టర్లు ఉంటారా, పోతారా? ఆయుష్ విశ్వవిద్యాలయం సరే సార్. ఇన్ని రోజులుగా పిహెచ్‌సిలలో పనిచేస్తున్న డాక్టర్ల పరిస్థితి ఏమిటి? అసలు ఆ ఆయుష్ డాక్టర్లను వాళ్ళు ఏం చేయబోతున్నారు? వాళ్ళు చాలా అనిశ్చిత పరిస్థితుల్లో ఉన్నారు కాబట్టి, గౌరవ మంత్రిగారు వారికి సంబంధించిన సమాచారాన్ని కూడా చెప్పవలసిందిగా తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ సోము వీర్రాజు(శాసనసభా నియోజక వర్గం): అధ్యక్షా, ఆయుష్‌కు సంబంధించి రాష్ట్ర వ్యాప్తంగా 450 మంది ఆయుర్వేదిక్, హోమియోపతికి సంబంధించిన డాక్టర్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. గతంలో చాలామంది ఆయుష్‌లో సబ్‌స్టాఫ్‌గా పనిచేస్తున్నారు. వారికి ఈ రెగ్యులర్ డాక్టర్లు లేకపోవడం మూలంగా ఆ సబ్‌స్టాఫ్ ఖాళీగా ఉంటున్నారనే ఉద్దేశ్యంతో వారికి జీతాలు ఇవ్వకుండా ఉన్నారు. ఈరోజున దాదాపు 500 మంది రోడ్ల మీద ఉన్నారు. కాబట్టి, మంత్రివర్యులు తక్షణమే ఆయుష్‌లో డాక్టర్ల నియామకాలను చేపట్టడం, మిగిలిన వారికి జీతాలు ఇచ్చే ప్రక్రియను కూడా తక్షణమే చేపట్టాలని కోరుతున్నాను. వీటికి సంబంధించి కేంద్రప్రభుత్వం కూడా ఒక ప్రత్యేకమైన మంత్రిని ఏర్పాటు చేసి, కావలసినన్ని నిధులు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్న పరిస్థితుల్లో కొంత కన్‌ఫ్యూజన్ ఉండడం మూలంగా ఈ ఆయుష్‌ని ఇంకా సక్రమంగా వినియోగించుకోవడానికి అవకాశాలు అంతగా కల్పించలేదని నేను అభిప్రాయ పడుతున్నాను. మంత్రివర్యులు దీనికి సంబంధించి తగిన సమాధానం చెప్పాలని తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ శిల్పా చక్రపాణిరెడ్డి(స్థానిక సంస్థలు – కర్నూలు): అధ్యక్షా, శ్రీశైలంలో నూరు పడకల ఆయుర్వేద ఆసుపత్రి నిర్మాణానికి జీ.వో.ఎం.ఎస్‌నెం.11, తేది : 10-02-2015 నాడు దాదాపు రూ.10కోట్లతో ఒక జీవో ఇవ్వడమే కాకుండా, ఆ నిధులను మంజూరు చేయడం జరిగింది. దాదాపుగా సంవత్సరం దాటినప్పటికీ, ఇంతవరకూ ఆ ఆసుపత్రి నిర్మాణానికి స్థల కేటాయింపులు గాని, నిర్మాణానికి సంబంధించిన ఎటువంటి చర్యలు తీసుకోలేదు. అదేవిధంగా, దీనిని వేరే చోటకి తరలించాలని కూడా చూస్తున్నారు. ఎందుకంటే, లక్షలాది భక్తులు ఆ ప్రాంతానికి తరలి వస్తూ ఉంటారు. ఆ ఆసుపత్రి సౌకర్యాలు చాలా తక్కువగా ఉన్నాయి. అక్కడ డాక్టర్లు కూడా లేరు. అదేవిధంగా, మనం ఆలోచించవలసింది ఏమిటంటే, ఇంతకు ముందు ఈ విషయాన్ని గౌరవ మంత్రిగారి దృష్టికి కూడా తీసుకురావడం జరిగింది. కర్నూలుకు గానీ, డోన్‌కు గానీ ఈ ఆసుపత్రిని మార్చాలని రకరకాల స్థలాలలో మార్చాలనే పుకార్లు వస్తున్నాయి. దీనిని ఎక్కడా మార్చకుండా, స్థల కేటాయింపుల వరకు ఎక్కడైతే కేటాయించారో, అక్కడ ఎప్పటిలోపల ఈ ఆసుపత్రి నిర్మాణాన్ని మొదలు పెట్టబోతున్నారో తెలియజేయాలని తమ ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

డా. కామినేని శ్రీనివాస్: అధ్యక్షా, పెద్దలు ఎం.వి.వి.ఎస్, మూర్తిగారు, డా. ఎం.గేయానంద్ గారు, శ్రీ సోము వీర్రాజు గారు, శిల్పా మోహన్ రెడ్డి గారు అడిగిన దానికి ...

శ్రీ గాదె శ్రీనివాసులు నాయుడు(ఉపాధ్యాయ నియోజకవర్గం – శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం): శిల్పా చక్రపాణి రెడ్డిగారు...

డా. కామినేని శ్రీనివాస్: చక్రపాణి రెడ్డి గారు ఆయన బ్రదర్సే కదా! సార్. మనం మాట్లాడుకుంటే బ్రదర్స్. ఇప్పుడు చూడండి మన సభలో శ్రీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు గారు ఇక్కడ, ఆయన బ్రదర్ అక్కడ కూర్చున్నారు. మరొకాయన ఇంటిదగ్గర ఉన్నారు. ఆయన బుల్లి రామయ్య గారు. ఈ ముగ్గురు బ్రదర్స్‌తో కలిసి మనం కూర్చుంటే, అసలు మనకు టైం తెలియదు. ఏదో అన్నదమ్ములు చిన్న పేరు మార్పు తేడా అంతే. (శిల్పా చక్రపాణి రెడ్డిగారిని చూస్తూ) I am extremely sorry అండి.

అధ్యక్షా, ఈ ఆయుష్ అనేది మనకు ఎన్‌టిఆర్ హెల్త్ యూనివర్శిటీలో ఉంది. అసలు ఈ ఆయుష్ అనేది మన రాష్ట్రంలోనే కాకుండా, దేశంలోనే బాగా నిర్లక్ష్యం చేయబడింది. చరిత్రలో ఇప్పటివరకు ఆయుష్ కంటూ కేంద్రంలో ఒక మంత్రిత్వ శాఖ లేదు. ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారు అధికారంలోకి వచ్చిన తరువాత, ఆయుష్‌కు వేరే మంత్రిత్వ శాఖను పెట్టి, ఈ ఇండియన్ మెడికల్ సిస్టమ్స్ గురించి తరచుగా వేరు వేరు సభలలో మాట్లాడారు. అదేకాకుండా, యునైటెడ్ నేషన్స్‌లో జూన్ 21 న world yoga day అని పెడితే, దాదాపు 192 దేశాలు అందులో పార్టిసిపేట్ చేశాయి.

ఉ.10.10

నిజంగా యోగా అనేది పూర్వీకుల నుండి మనకు వచ్చిన సంపద. ఈనాడు దానిని విలువను పెంచుతున్నారు. అయితే, ప్రస్తుతం రాష్ట్రంలో ఆ వ్యవస్థ నిర్వీర్యంగా ఉన్నది. కారణమేమిటని నేను చెప్పలేను గానీ, నేను వచ్చినప్పుడు ఇక్కడ ఉన్న తెలంగాణా అధికారి ఆయుష్ కమీషనర్‌గా ఉన్నారు. మొత్తం వ్యవస్థని అస్తవ్యస్థం చేసిపారేశారు. ఆయన వెళ్లిపోతున్నారని చెప్పి ఇష్టారాజ్యంగా సభలో చెప్పలేని కారణాలతో అస్తవ్యస్థం చేసి వెళ్లిపోయారు. అసలే పరిస్థితి బాగాలేదు. దానికి తోడు ఇదొకటి జరిగింది.

మూలిగే నక్క మీద తాటికాయ పడ్డట్లు అయింది. సభ్యులు ప్రస్తావించినట్లు సమస్యలు ఉన్నాయి. కేంద్రం నుండి NRHM ద్వారా ఫండ్స్ తీసుకుని డాక్టర్స్‌ని తీసుకోవాలి. శ్రీశైలంలో సుమారు రూ.10 కోట్లతో 100 పడకల ఆసుపత్రి పెడితే బాగుంటుంది అని అనుకున్నాము. దానిని నాబార్డ్ -19 ప్రకారం పెట్టినట్లున్నాము. అయితే, మనం అనుకుని పెట్టడం కాదు, ఒక సంస్థను ఏర్పాటు చేస్తున్నామంటే, తరువాత కూడా ఆ సంస్థ నడిచే విధంగా ఉండాలి. అక్కడ జిల్లా ప్రతినిధులు వాళ్లు అంతా వచ్చి మాట్లాడి, శ్రీశైలంలో పెట్టినట్లయితే, ఫ్యాకల్టీ వెళ్లరు, 100 పడకల ఆసుపత్రి నడవడం కష్టమవుతుంది, జనసాంద్రత ఉన్న ప్రాంతాలలో పెడితే బాగుంటుంది అని అన్నారు. కాబట్టి, ఒకసారి మనందరం కూర్చుని మాట్లాడి ఒక నిర్ణయం తీసుకుందామని సభ్యులకు మనవిచేస్తున్నాను.

శ్రీ శిల్పా చక్రపాణి రెడ్డి : సార్, మా దగ్గర ఆసుపత్రికి వెళ్లాలంటే కర్నూలు గానీ, మహబూబ్ నగర్ గానీ వెళ్లాల్సి వస్తున్నది. మీరు మంచి మనసుతో ఆసుపత్రిని పెడుతున్నారు. ఇప్పుడు మానేస్తే చాలా కష్టమవుతుంది. స్థలం లేదంటే, కలెక్టరు గారితో కొట్లాడాను. దాని గురించి ఆలోచించండి సార్.

డా. కామినేని శ్రీనివాస్ : తప్పకుండా. మనం గతంలో సమావేశం పెట్టుకున్నట్లు ఒకసారి కూర్చుని మాట్లాడుకుందాము. క్రిందటిసారి, పొద్దున అనుకుని మధ్యాహ్నం సమావేశమైతే ఎక్కువ మంది సభ్యులు రాలేదు. 6,7 గురు సభ్యులే వచ్చారు. ఈసారి కూడా 21, 22 వ తేదీలలో ఒకసారి సభ్యులతో కూర్చుని, మా డిపార్ట్‌మెంట్ కమీషనర్స్‌ని కూడా పిలిచి మాట్లాడి ఒక నిర్ణయం తీసుకుందాము.

శ్రీ పి. జె. చంద్రశేఖర రావు(శాసనసభా నియోజక వర్గం) : అధ్యక్షా, యూనివర్సిటీ గురించి మూర్తిగారు ప్రశ్నించారు. ఆసుపత్రి గురించి మంత్రిగారు సమాధానం చెప్పారు. ఈ విషయంలో 1970 వ సంవత్సరంలోనే ఆర్థీ కమిటీ రిపోర్టును ను Government of India ప్రకటించిన నేపథ్యంలో ఆ రోజులలో Indian Drugs and Pharmaceuticals Limitedకి, సోవియట్ యూనియన్‌కి మొక్కలతో మందులు తయారు చేసేందుకు గాను ఒక అగ్రిమెంట్ జరిగింది. హిమాలయాలలో ప్రకృతి సిద్ధమైన ఔషధ మొక్కలు ఎక్కువగా ఉంటాయనే సర్వే ఆధారంగా హిమాచల్ ప్రదేశ్‌లో పెట్టాలని ప్లాన్ చేసుకోవడం జరిగింది. ఆ తరువాత వచ్చిన అనేక మార్పులతో IDPL మూతపడిన పరిస్థితి వచ్చింది. నేను మనవిచేసేదేమంటే, మనం పెట్టబోతున్నది యూనివర్సిటీ, హాస్పిటల్ కాదు. యూనివర్సిటీలో హాస్పిటల్ ఒక భాగం. అలాంటప్పుడు, ఆయుష్ పేరుతోగానీ, ప్రకృతి వైద్యం పేరుతో గానీ, మరేదైనా పేరుతో గానీ అత్యంత విలువైన సాంప్రదాయకమైన వాటిని ఒక దగ్గరకు చేర్చి, వాటి మీద అధ్యయనం చేసి డిఎన్ఏ మీద దాడులు చేస్తున్న వైరస్‌లను గానీ, దోమల వల్ల వచ్చే జబ్బులను గానీ, ఇతర రకాల జబ్బులు గానీ, కొత్త పేటెంట్‌తో, కొత్త మందులను కనుక్కోవడం వంటివి యూనివర్సిటీల వల్ల జరుగుతాయి. అంతేగానీ, 100 పడకలు పెట్టామా, 50 పడకలు పెట్టామా అనేది యూనివర్సిటీకి సంబంధించిన మెయిన్ సబ్జెక్ట్ కాదని నా అభిప్రాయం.

డా. కామినేని శ్రీనివాస్ : మొదటి ప్రశ్నకు అవునండీ, 100 ఎకరాలలో పెడుతున్నామనే సమాధానమిచ్చాను.

శ్రీ పి.జె. చంద్రశేఖర రావు : యూనివర్సిటీకి 100 ఎకరాలు ఎలాగండీ? పొలాలకే 1000 ఎకరాలు కావాలి.

డా. కామినేని శ్రీనివాస్ : వాళ్లు అడిగినట్లు వైజాగ్ దగ్గర సబ్బవరం దగ్గరలో 1000 ఎకరాలు అంటే చెప్పడానికి చాలా తేలికగా ఉంటుంది కానీ, అది సాధ్యం కాదు.

డా. ఎం.వి.వి.ఎస్.మూర్తి: అరకు దగ్గర eastern ghats లో మొక్కలు చాలా బాగా పెరుగుతాయి, హిమాలయాలలో పెరిగే మొక్కలన్నీ కూడా అక్కడ పెరగడానికి అవకాశం ఉంటుంది. అక్కడ 1000 ఎకరాలలో రీసెర్చ్ సెంటర్‌ని పెట్టి అందుకనుగుణంగా చేస్తే బాగుంటుంది.

డా. కామినేని శ్రీనివాస్ : పరిశీలిస్తాము.

శ్రీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు(స్థానిక సంస్థలు – గుంటూరు): సార్, మనవాళ్లు హాస్పిటల్ కాదు, యూనివర్శిటీ అంటున్నారు. University's main component is research component. Now biodiversity plantation is coming up into existence at several Universities. ఈ యూనివర్శిటీలో బయోడైవర్శిటీ ప్లాంటేషన్ ఉండాలిసార్. అనేక రకాల మందులకు సంబంధించినటువంటి మొక్కలకు అక్కడ కూడా research జరగాలి. మూర్తిగారు చెప్పినట్లు ఇంకా కొంచెం దూరం వెళ్లిఅయినా సరే చిన్న హాస్పిటల్ పెట్టినట్లు 100 ఎకరాలు కాదు. పెద్ద ఏరియా చూడండి. మొత్తం రీసెర్చ్ ప్లాంటేషన్ ఇక్కడ ఉండాలి.

డా. కామినేని శ్రీనివాస్ : ఆయుష్ అంటే ఇక్కడ ఒక డిపార్ట్‌మెంట్ కాదు. ఇందులో నేచర్ క్యూర్, యోగా, వంటివన్నీ కలిసి ఇంటిగ్రేటెడ్‌గానే యూనివర్శిటీ విధానం ఉంటుంది. 557 మంది డాక్టర్లలో ఎప్పటికప్పుడు రెండు సార్లుగా వాళ్లను అబ్‌జార్బ్ చేసుకోవడం జరిగింది. 161డాక్టర్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఒకసారి వాళ్లను పిలిచి యాక్సెప్ట్ చేస్తే గనక వాళ్లను అబ్‌జార్బ్ చేసుకుంటాము. అలాగే, NHM లో వచ్చిన అవసరాన్ని బట్టి డాక్టర్లను రిక్రూట్ చేసుకుంటాము.

శ్రీ గాదె శ్రీనివాసులు నాయుడు : సార్, పారామెడికల్ స్టాఫ్ లేరు.

డా. కామినేని శ్రీనివాస్ : దయచేసి అర్థం చేసుకోండి. పారామెడికల్ స్టాఫ్ ఎక్కువై పనిలేకుండా ఉన్నారు. 952 మందిలో ఏ పనీ చేయకుండా ఉన్నారు. లేరు అనకండి. ఎక్కువ ఉండి పనిచేయడం లేదు.

మిస్టర్ ఛైర్మన్ : ఒక ప్రశ్నకు 17 నిముషాలు మాట్లాడారు. ఈరోజు హెల్త్ అండ్ మెడికల్‌పైనే చర్చ ఉంది. అప్పుడు మాట్లాడవచ్చు కదా. సభ్యులు కూడా సహకరించాలి. తొందరగా క్వశ్చన్ అవర్‌ను పూర్తి చేసుకోవాలి.

## ఎన్.టి.ఆర్. ఆరోగ్య సేవ

ప్రశ్న నెం. 9224 (62)
సర్వశ్రీ ఆదిరెడ్డి అప్పారావు, కోలగట్ల వీరభద్రస్వామి, మేకాశేషు బాబు, ఎంఎల్‌సిలు

గౌరవనీయులైన ఆరోగ్య, వైద్య, విద్యా శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ) రాష్ట్రంలో ఎన్‌టిఆర్ ఆరోగ్య సేవల పథకం అమలు వివరాలేమిటి?

ఆ) ఈ పథకం క్రింద 2014-15, 2015-16 సంవత్సరాలకు కేటాయించి, ఖర్చు చేసిన నిధుల మొత్తం ఎంత?

ఇ) ఈ పథకం ద్వారా ప్రైవేటు, ప్రభుత్వ ఆసుపత్రులలో శస్త్ర చికిత్సలు చేయించుకున్న వ్యక్తుల మొత్తం సంఖ్య ఎంత?

ఈ) ఎన్‌టిఆర్ ఆరోగ్య సర్వీసు పథకంలో రోడ్డు ప్రమాదాలను చేర్చాలని ప్రభుత్వం ఉద్దేశిస్తున్నదా?

గౌరవనీయులైన ఆరోగ్య, వైద్య, విద్యా శాఖ మంత్రిగారు (డా. కామినేని శ్రీనివాస్):

అ) ఈ పథకం క్రింద, జాబితాలో చేర్చిన 298 ఆసుపత్రులలో 1.31 కోట్ల మంది బిపిఎల్ జనాభాకు 1044 వ్యాధులకు చికిత్స చేయడమవుతున్నది. ఒక సంవత్సరంలో కుటుంబానికి ఆర్థికపరమైన వర్తింపు 2.5 లక్షలుగా ఉంది. 1044 వ్యాధులకు గాను 133 వ్యాధులను ప్రభుత్వ ఆసుపత్రులకు రిజర్వు చేయడమయింది.

ఆ)

| **సంవత్సరం** | **కేటాయించిన నిధులు** | **క్రమబద్ధ బడ్జెట్** |
|---|---|---|
| 2014-15 | క్రమబద్ధ బడ్జెట్ -500.00<br>సిఎంఆర్ఎఫ్ - 247.86<br>మొత్తం - 747.86 | క్రమబద్ధ బడ్జెట్ 762.12<br>సిఎంఆర్ఎఫ్ 217.56 |
| 2015-16 | క్రమబద్ధ బడ్జెట్ -500.00<br>సిఎంఆర్ఎఫ్ - 296.32<br>మొత్తం -796.32 | (11-03-2016 నాటికి)<br>క్రమబద్ధ బడ్జెట్ 754.32<br>సిఎంఆర్ఎఫ్ 263.48 |

ఇ)

| **ఆర్థిక సంవత్సరం** | **2014-15** | **2015 -16** |
|---|---|---|
| ఆసుపత్రి తరహా | నిర్వహించిన థెరపీల సంఖ్య | నిర్వహించిన థెరపీల సంఖ్య |
| ప్రైవేటు | 225407 | 251386 |
| ప్రభుత్వ | 91639 | 92712 |
| వెరశి మొత్తం | 317046 | 344098 |

ఈ) పాలీట్రామా క్రింద రోడ్డు ప్రమాదాలను ఎన్‌టిఆర్ వైద్య సేవలలో ఇది వరకే చేర్చడమయింది.

ఉ.10.20

శ్రీ ఆదిరెడ్డి అప్పారావు (శాసనసభా నియోజకవర్గం) : అధ్యక్షా, డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి గారు ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పథకం ఆరోగ్యశ్రీ. ఎంతో ప్రజాదరణ పొందిన పథకం ఇది. 2007లో ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు ఈ పథకంలో 166 చికిత్సలు మాత్రమే ఉండేవి. తదుపరి 2012 నాటికి 938 చికిత్సలను ఈ ఆరోగ్యశ్రీ పథకంలో చేర్చడం జరిగింది. అయితే, ఇప్పటికి 1044 చికిత్సలను ఈ ఆరోగ్యశ్రీ

పథకంలోకి చేర్చడం సంతోషమే. అయితే, ప్రస్తుతం జరుగుతున్న విధానాల్లో ఆరోగ్యశ్రీ పథకంలో ఆసుపత్రుల్లో అతిపేదవారు వైద్యం చేయించుకునేటప్పుడు, ఆసుపత్రులకు సరైన టైంలో నిధులు ఇవ్వడం లేదని, ఏదో ఒక వంక పెట్టి ఒక పేదవాడు ఆసుపత్రికి వెళ్లి వైద్యం చేయించుకోవాలంటే, దానికి సంబంధించి సూపర్ స్పెషాలిటీ వ్యక్తి లేడనో, ఇంకో కారణం చెప్పి ఈ ఆసుపత్రి నుండి ఇంకో ఆసుపత్రికి పంపిస్తున్నారే తప్ప, వైద్యం చేసే విధానం కనపడటం లేదు.

మిస్టర్ ఛైర్మన్: సప్లిమెంటరీ వేయండి.

శ్రీ ఆదిరెడ్డి అప్పారావు : చెప్పనివ్వండి సార్. చాలా హిస్టరీ ఉంది. ఎంతో ప్రతిష్టాత్మకమైన పథకం ఇది. అయితే, ఇప్పటికే గత సంవత్సరంలో రూ.350 కోట్లు, ఈ 2015-2016కి సంబంధించి రూ.200 కోట్ల మేర బకాయిలు ఉన్నాయనేది వినికిడి వచ్చింది. ఇది ఎంతవరకు నిజమో నాకు తెలియదు గానీ, చాలా ఆసుపత్రులు మాకు బకాయిలున్నాయని చెపుతూ వస్తున్నారు. ఈ 108, 104 వాహనాలకు సంబంధించి, వాస్తవానికి 108 వాహనాలకు రూ.60 కోట్లు కావాలని ప్రతిపాదిస్తే రూ.53 కోట్లు ఇచ్చారని, 104 వాహనాలకు రూ.50 కోట్లు కావాలని ప్రతిపాదిస్తే, కేవలం రూ.45 కోట్లు ఇచ్చారని మనకి తెలుస్తోంది. దీనివల్ల ప్రజా సంక్షేమ పథకాలకు భారీగా కోతపడుతుందని అర్థమౌతోంది. ఇంకో విషయమేమంటే - మిగతా ప్రాంతాల్లో సరైన ఆసుపత్రులు లేవని హైదరాబాదుకు వస్తే, హైదరాబాదులో ఒక వైద్యానికి సంబంధించిన ప్యాకేజీలో 25 శాతం ఎక్సెస్‌గా ఇస్తేనే గాని సరిపోదని..

మిస్టర్ ఛైర్మన్ : అవన్నీ కాదండీ..

శ్రీ ఆదిరెడ్డి అప్పారావు : సార్, కొన్ని విషయాలను చెప్పనివ్వండి. వైద్యం గురించి చెప్పకపోతే ఎలా? మేం చెప్పకపోతే ప్రభుత్వానికి ఇవన్నీ ఎలా తెలుస్తాయి?

MR.CHAIRMAN: With the consent of the House, I will close the Question Hour exactly at 11 am.

శ్రీ ఆదిరెడ్డి అప్పారావు : ఓకె సార్. ఇప్పుడు జరుగుతున్న తప్పులు మనం చెప్పకపోతే ప్రభుత్వానికి ఎలా తెలుస్తాయి?

మిస్టర్ ఛైర్మన్ : మీరు చెప్పండి సార్. ఎలా చేస్తాను. కానీ, 11 గంటలకల్లా క్వశ్చన్ అవర్ క్లోజ్ చేస్తాను. I have no objection. You can take your own time.

శ్రీ ఆదిరెడ్డి అప్పారావు : ఆ పరిస్థితులు ఉన్నప్పుడు, 25 శాతం ఎక్సెస్ ఇచ్చినా వైద్యం చేయడం లేదనే పరిస్థితి ఉందనేది వినపడుతోంది. డాక్టరు మంత్రి గారు ఇక్కడే ఉన్నారు కాబట్టి చెబుతున్నాను. 25 పర్సెంట్ ఎక్సెస్ ఇచ్చినా కూడా వైద్యం చేయడానికి ఇష్టం లేనట్లుగా హైదరాబాదులోని ఆసుపత్రుల వారు మాట్లాడుతున్నట్లుగా కనపడుతోంది. అలాగే, గతంలో పుట్టుకతోటే చెవుడు, మూగతనం ఉన్న చిన్నారులను ఉద్దేశించి Cochlea Implantation అనే సర్జరీని 12 ఏళ్ల లోపున్న పిల్లలకు మాత్రమే రూ.6.5 లక్షలు ఇచ్చి ప్రతిష్టాత్మకంగా ఆపరేషన్ చేసే వాళ్లు. అయితే, ఈ 12 ఏళ్ల పీరియడ్‌ని 2 సంవత్సరాలకు కుదించడం వల్ల ఇవాళ ఏ తల్లయినా కూడా తన పిల్లవాడు మాట్లాడితే బాగుంటుందని కోరుకుంటుందే తప్ప, మూగవాడైతే బాగుంటుందని కోరుకోదు. కాబట్టి, ఆ రెండు సంవత్సరాలు మూగవాడా, కాదా అనేది తెలియక, తెలిసేలోపు రెండు సంవత్సరాల కాలం పూర్తవుతోంది, అప్పుడు ఈ

పథకం వర్తించకపోవడంతో చాలా మంది ఇబ్బందులుపడుతున్నారు. అంతకుముందు 12 సంవత్సరాలకు పర్మిషన్ ఇచ్చినప్పుడు ప్రతి సంవత్సరం కూడా కనీసం 300 మంది ఉంటే, ఇప్పుడు 50 మంది కూడా ఉండటం లేదు కాబట్టి, తమ ద్వారా మంత్రి గారిని కోరేదేమంటే కనీస వయస్సును తిరిగి 12 ఏళ్లకు పెంచితే బాగుంటుందనేది ఆలోచించమని కోరుతున్నాను. టైం గురించి కాదు సార్. కొన్ని ప్రాక్టికల్ ప్రాబ్లమ్స్ ఉన్నాయి. రాజమండ్రిలో గానీ, అక్కడక్కడా గానీ..

శ్రీ కంతేటి సత్యనారాయణ రాజు(నామినేటెడ్): రాజమండ్రిలో ఒక్కటే కాదు. అన్నిచోట్లా ఉన్నాయి.

శ్రీ ఆదిరెడ్డి అప్పారావు : అవును సార్. అన్నిచోట్లా ఉన్నాయి. మేము ప్రాక్టికల్‌గా చూస్తున్నాము కాబట్టి చెబుతున్నాను. ఎన్టీఆర్ వైద్యసేవలని పెట్టి 235 రూపాయలకు 40 టెస్ట్‌లు చేస్తున్నామని చెప్పి అట్టహాసంగా దాన్ని ప్రారంభించారు.

MR.CHAIRMAN: This is Question Hour. You can put your supplementary effectively in one or two words. Take half an hour or one hour. I have no objection.

శ్రీ ఆదిరెడ్డి అప్పారావు : సింగిల్ సప్లిమెంటరీ వేస్తాను సార్. ఇంకో రెండు మాటలు చెప్పనివ్వండి. మెడికల్ అండ్ హెల్త్ మీద షార్ట్ డిస్కషన్‌కు అవకాశం వస్తుందో, రాదో తెలియదు. కాబట్టి, చర్చ జరుగుతున్నటువంటి క్వశ్చన్‌లో అన్నా చెప్పనివ్వండి. అధ్యక్షా, నాకు 10 నిమిషాలివ్వండి చాలు. కాబట్టి, ఆ తప్పుల్ని సవరించాలండీ. అలా సవరించకపోతే ప్రజల ఇబ్బందులు ఎలా తీరుతాయి?

(అధికార పక్ష సభ్యులు అంతరాయం కలిగించసాగారు)

నన్ను చెప్పనివ్వండి సార్. ఇలా మాట్లాడేటప్పుడే టైమంతా అయిపోతోంది. అయితే, ఇక్కడ ఒక మర్మముంది. ఏంటంటే – ఒక పేషెంటుకు యూరిన్ టెస్ట్‌కు రాస్తే 230 రూపాయలు ఇచ్చాడు. మళ్లా ఒక గంటలో బ్లడ్ టెస్ట్ అనంటే దానికి మళ్లా 230 రూపాయలు చెల్లించాలని అంటున్నారట. మీరు వెరిఫై చేయండి. నేను కూడా ఎంక్వైరీ చేశాను. టెస్టులు ఎన్ని రాసినా సరే ట్రిప్పుకు 230 రూపాయలు వసూలు చేస్తున్నారనే వాదన వినపడుతోంది. అది అవునా, కాదా అన్నది తమరు వెరిఫై చేసి క్లారిటీ ఇప్పించండి. అలాగే, ఈ 40 టెస్ట్‌లకు ఇంకా కొన్ని టెస్టులు కలిపితే బాగుంటుందని నేను మంత్రి గారిని కోరుతున్నాను.హెచ్‌సివి (హెపటైటిస్ సి వైరస్) టెస్ట్ అని ఒకటి ఉంది.

(అన్ని ప్రశ్నలు ఏమిటి సార్ – అని అధికార పక్ష సభ్యులు అన్నారు)

మిస్టర్ ఛైర్మన్ : ఏం చేయాలండీ..

శ్రీ ఆదిరెడ్డి అప్పారావుః చెప్పనివ్వండి సార్.

డా.కామినేని శ్రీనివాస్ : మీరు అన్ని ప్రశ్నలు వేస్తే నేను సంబంధిత అధికారులను కూడా పిలుచుకోవాలి. (మైకు లేదు)

శ్రీ ఆదిరెడ్డి అప్పారావు : మీరు వీటిని దృష్టిలో పెట్టుకుని రెక్టిఫై చేయండి సార్.

డా.కామినేని శ్రీనివాస్ : మీరడిగిన వాటికి నేనే చెబుతానండీ. నేను డాక్టర్‌ని.

శ్రీ ఆదిరెడ్డి అప్పారావు : రెండు మాటలు చెప్పనివ్వండి సార్. అయిపోయింది.

MR.CHAIRMAN: No, No. I can cut the mike. ఇది పెద్దల సభ. I have right to cut the mike. పెద్దల సభలో కొంచెం మర్యాదగా ఉండాలని మైకు ఉంచాను.

శ్రీ ఆదిరెడ్డి అప్పారావు : పేషెంట్లు ఎంత ఇబ్బంది పడుతున్నారనేది చెబుతున్నాను. (మైకు లేదు)

డా.కామినేని శ్రీనివాస్ : అధ్యక్షా..

(అంతరాయం)

శ్రీ ఆదిరెడ్డి అప్పారావు : అధ్యక్షా, ఇంకొక ముఖ్యమైన విషయం చెబుతున్నాను. కాలు విరిగిపోయిందని ఆపరేషన్ చేస్తున్నారు. ఆపరేషన్ చేసినప్పుడు ఒక రాడ్డో, ప్లేటో వేస్తున్నారు. దానికి ఒక ప్యాకేజీ వర్తింపచేస్తున్నారు. ఆపరేషన్ అయ్యాక తిరిగి ఆ రాడ్డు గానీ, ప్లేటు గానీ తీసేటప్పుడు ఎవరైతే ఆరోగ్యశ్రీ క్రింద ఆపరేషన్ చేశారో వాళ్లు మాకు సంబంధం లేదని చెబుతున్నారు. కొంతమంది అక్కర్లేదని అంటున్నారు. ఒక ప్లేటు వేసిన వ్యక్తికి ఇన్ఫెక్షన్ వచ్చి మొన్న తీయాల్సి వచ్చి తీసుకువెళితే ఏ ఆసుపత్రిలో అయితే ఆపరేషన్ చేశారో, ఆ ఆసుపత్రిలో.. (మైకు కట్ అయ్యింది)

డా.కామినేని శ్రీనివాస్ : అధ్యక్షా, ఆదిరెడ్డి అప్పారావు గారు అడిగిన వాటికి కొన్నింటికి సమాధానం చెబుతాను.

శ్రీ ఆదిరెడ్డి అప్పారావు : మాకు కొన్ని ఇబ్బందులున్నాయి. ఆ ఇబ్బందుల్ని చెప్పనివ్వండి. లేకపోతే కూర్చోమంటే కూర్చుంటాము. (మైకు లేదు)

డా.కామినేని శ్రీనివాస్ : హెల్త్ పరంగా.. అప్పారావు గారూ నేను చెబుతాను వినండి. (మైకు లేదు)

శ్రీ ఆదిరెడ్డి అప్పారావు : సరే కూర్చుంటాము సార్. ప్రాక్టికల్‌గా ఈ వైద్య సేవల్లో జరుగుతున్న ఇబ్బందులను చెబుతున్నాను. వద్దంటే మానేస్తాను. (మైకు లేదు)

మిస్టర్ ఛైర్మన్ : అప్పారావు గారూ.. మీరు చాలా సీనియర్ మెంబర్. యూనివర్సిటీలో ప్రొఫెసర్‌గా పనిచేశారు. You know the importance of the time, you know the importance of the subject. క్వశ్చన్ అవర్‌లో ఎంత టైం ఉంటుందనేది సీనియర్ మెంబర్‌గా మీక్కూడా తెలుసు. మళ్లా మీక్కూడా ఏం చెబుతామండీ.

శ్రీ ఆదిరెడ్డి అప్పారావు : సార్, షార్ట్ డిస్కషన్‌లో ఈ అంశం చర్చకు వస్తుందో, రాదో చెప్పలేము. అలాంటప్పుడు, సమస్యలు ఎలా సాల్వ్ అవుతాయండి. (మైకు లేదు)

మిస్టర్ ఛైర్మన్ : బి.ఏ.చదివి ఎల్.కే.జి.కి వచ్చినట్లుందండీ. హెల్త్ అండ్ మెడికల్ మీద షార్ట్ డిస్కషన్ ఉంది కదండీ.

శ్రీ ఆదిరెడ్డి అప్పారావు : అది ఇవాళ డిస్కషన్‌కు వస్తుందని నాకు నమ్మకం లేదు. ఎందుకంటే, బడ్జెట్‌పై డిస్కషన్‌కే టైం సరిపోవడం లేదు. ఒకవేళ వస్తే మాట్లాడతాము. జరుగుతున్నటువంటి ఇబ్బందుల మీద మాట్లాడితే పేద ప్రజలకు కొంత న్యాయం జరుగుతుందన్న ఆలోచనే తప్ప ఇందులో మాకేమీ ఆలోచన లేదు. (మైకు లేదు)

శ్రీ వెంకట సతీష్ కుమార్ రెడ్డి సింగారెడ్డి(శాసనసభా నియోజకవర్గం) : అధ్యక్షా, సభ్యులు కోఆపరేట్ చేయకుండా, ప్రతి రోజూ గంటలో పది ప్రశ్నలు అడగాలి. గట్టిగా నాలుగైదు ప్రశ్నలు అడగగానే డైవర్ట్ అయిపోతోంది. They don’t cooperate. Then, how can you run the House ? Again they are complaining… అజెండా కంప్లీట్ కాలేదంటారు. ఇలా చేస్తే అజెండా ఎలా కంప్లీట్ అవుతుంది?

శ్రీ ఆదిరెడ్డి అప్పారావు : సార్..

MR.CHAIRMAN: Apparao garu… Please take your seat.

శ్రీ ఆదిరెడ్డి అప్పారావు : సార్.. మమ్మల్ని చెప్పనివ్వండి. ఆయన చెప్పేది వినడానికి కూర్చోవాలా? మేము ఏం కోఆపరేషన్ ఇవ్వడం లేదండీ? (మైకు లేదు)

శ్రీ వెంకట సతీష్ కుమార్ రెడ్డి సింగారెడ్డిః క్వశ్చన్ అవర్ మాదిరిగా కాకుండా, ఒక డిబేట్ మాదిరిగా అవుతుంటే ఎలా అధ్యక్షా? Every question is becoming a debate. (మైకు లేదు)

శ్రీ ఆదిరెడ్డి అప్పారావు : మేము కోఆపరేషన్ ఇస్తున్నామే తప్ప, ఎవ్వరు మాట్లాడినా మేము అడ్డుతగలడం లేదండీ. ఈ విధంగా ఇబ్బందులున్నాయనేది మంత్రి గారి దృష్టికి వెళితే న్యాయం జరుగుతుందనేదే తప్ప, లెక్చర్లు ఇవ్వాలనేది మా ఉద్దేశం కాదు. (మైకు లేదు)

ఉ.10.30

మిస్టర్ ఛైర్మన్: ఒక్క నిమిషం అప్పారావు గారూ, మీరు చెప్పినవి కరెక్టని ఒక్క సభ్యుడు చెబితే, మీరు ఇలా మాట్లాడుతూ ఉంటే, “నను బ్రోవమని చెప్పవే సీతమ్మతల్లి” అనే రామదాసు కీర్తన నాకు గుర్తుకువస్తోంది.

(సభలో నవ్వులు)

MR. CHAIRMAN: I can name you or I can cut the mike. ఈ రెండూ చేయడం నాకిష్టంలేదు.

డా.కామినేని శ్రీనివాస్: అధ్యక్షా, తమరిద్వారా నేను సభ్యులందరికీ చెప్పేదేమంటే, మా శాఖలో ఉన్న కార్యదర్శులను, శాఖాధిపతులనందరినీ తేది. 22.03.2016 న సాయంత్రం 4 గంటలకు నా కార్యాలయంలో ఒక సమావేశాన్ని నిర్వహిస్తున్నాను. మనమంతా కూర్చుని నేడు లేదా రేపు హెల్త్ సబ్జెక్టుపై డిటైల్డ్‌గా తప్పకుండా చర్చిద్దాము. ఆయన ఆవేదన నాకు తెలుసు. దాని గురించి క్లుప్తంగా చెబుతాను. గతంలో అమలులో ఉన్న రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకాన్ని ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత "ఎన్.టి.ఆర్. వైద్య సేవ" అని పేరు మార్చడం జరిగింది. ఆ తర్వాత దీనిలో కొన్ని మార్పులు చేశాము. ప్రస్తుతం ఉన్న 930 ప్రొసీజర్స్‌ను 1044 ప్రొసీజర్స్‌కు పెంచాము. రూ. 2 లక్షలుగా ఉన్న మొత్తాన్ని పెంచి రూ. 2.5 లక్షలుగా చేయడం జరిగింది. కోక్లియర్ ఇంప్లాంట్స్ అనేది మెడికల్‌గా అప్పుడు తెలియక జరిగిన తప్పును మేము సరిచేశాము. 12 సంవత్సరాల వయస్సున్న వారికి అది చేస్తే సక్సెస్‌రేటు 10 శాతం, 10 సంవత్సరాల వయస్సున్న వారికి చేస్తే సక్సెస్‌రేటు 20 శాతం, 7 సంవత్సరాల వయస్సున్న వారికి చేస్తే సక్సెస్‌రేటు 35 శాతం, 2 సంవత్సరాల వయస్సున్న వారికి చేస్తే సక్సెస్‌రేటు 90 శాతం ఉంటుంది. చెవిటి, మూగ అని అంటారు. మూగ అనేది వేరొక జబ్బు కాదు. చెవుడు ఉన్నవారికి ట్రాక్స్ డెవలప్ కాకపోవడం వల్ల మూగ వస్తుంది. ఈ ట్రాక్స్ డెవలప్ అయితే వారికి మాట వస్తుంది. 2 సంవత్సరాలున్న వయస్సులో ఆ చికిత్స చేసినట్లయితే, రూ. 6.50 లక్షలు ఖర్చుచేసిన వారికి ఉపయోగం ఉంటుందని ఈ ప్రభుత్వం కాదు, గత ప్రభుత్వం దానిని 2 సంవత్సరాలుగా చేసింది. కానీ, దీనిలో ఉన్న సమస్య ఏమిటంటే, 2 సంవత్సరాల లోపు ఆ బాలుడికి సమస్య ఉన్నదో, లేదో తెలుసుకోవడానికి కూడా తల్లిదండ్రులకు కష్టమవుతుంది. అందుకని, దానిని 3 సంవత్సరాల వయస్సుకు పొడిగించాలని మేము అనుకుంటున్నాము. ఎందుకంటే, పిల్లల వయస్సు పెరిగేకొద్ది సక్సెస్‌రేటు తగ్గిపోతుంది.

రెండవది, free diagnosis కోసం మేము ఈ రాష్ట్రంలో ఒక ఎనాలిసిస్ చేస్తే, out of pocket expenses కనీసం 38 శాతం నుంచి 52 శాతం అయ్యే ఖర్చులో diagnosis కు మాత్రం అవుతోంది. అందుకని, National Health Mission క్రింద కేంద్రప్రభుత్వం ఇచ్చే నిధుల్లో మేము మొన్న ఒకటవ తారీఖున 5 initiations తీసుకున్నాము. PHCలలో 90, CHCలలో 40, ఏరియా ఆసుపత్రుల్లో 62 టెస్ట్‌లను నిర్వహిస్తాము. ఒక టెస్ట్ అయినా, 60 టెస్ట్‌లు అయినా ఒక యావరేజి రేటును పెట్టాము. దేశంలో ఇదే లోయస్ట్‌గా ఉంది. ఇంత రేటుకు మీకు ఎలా వచ్చిందని కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి అన్నారు. National Health Mission, New Delhi ప్రవేశపెట్టిన అన్ని కార్యక్రమాలను అమలుచేసేది ఒక్క ఆంధ్రప్రదేశ్ మాత్రమే, మనం 99 శాతం నిధులను వినియోగించుకున్నాము. మనకు ఇచ్చిన బడ్జెట్ కాకుండా నేడు ఒక సమావేశాన్ని నిర్వహించి ఉత్తరప్రదేశ్, బీహార్ రాష్ట్రాల unutilized funds మన రాష్ట్రానికి అదనంగా ఇవ్వడం జరుగుతుంది. కాబట్టి తప్పకుండా తేది. 22.03.2016 న మధ్యాహ్నం 4 గంటలకు మనం కలుద్దాము. ఈ అంశంపై స్వల్పకాలిక చర్చలో కూడా తప్పకుండా సభ్యులు వేసిన అన్ని ప్రశ్నలకు నేను సమాధానం చెబుతానని తమరిద్వారా సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ యండపల్లి శ్రీనివాసులురెడ్డి(పట్టభద్రుల నియోజక వర్గం – ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు): అధ్యక్షా, ఉద్యోగులకు హెల్త్‌కార్డులను జారీచేశారు. అవి ఉపయోగపడడం లేదు. కానీ, EHS క్రింద రూ. 90 లు, రూ. 120 లు ఉద్యోగులు మరియు అధికారుల నుంచి గత నాలుగు సంవత్సరాల నుంచి కట్టించుకుంటున్నారు. హెల్త్‌కార్డులు ఎప్పుడు అమలులోకి వస్తాయి? కార్పోరేట్ ఆసుపత్రుల్లో కూడా ఈ హెల్త్‌కార్డులను ఉపయోగించుకునే విధంగా ప్రభుత్వం ఏదైనా చర్యలను తీసుకుంటున్నదా? గతంలో ఇతర రాష్ట్రాల్లో ఉదాహరణకు, మద్రాసు అపోలో, విజయ ఆసుపత్రి, వెల్లూర్ సి.యం.సి., బెంగుళూరు నిర్మల హృదయాలయ వంటి గుర్తింపు పొందిన ఆసుపత్రుల్లో మెడికల్ రీఇంబర్స్‌మెంట్ సౌకర్యం ఉండేది. అటువంటి ఆసుపత్రుల్లో వైద్యాన్ని ప్రభుత్వం జారీచేసిన హెల్త్‌కార్డుల ద్వారా ప్రొవైడ్ చేయవలసిన

అవసరముంది.  గత నాలుగు సంవత్సరాలుగా ఇది పోస్ట్‌పోన్ అవుతూ వస్తోంది. దయచేసి మంత్రిగారు ఈ అంశంపై సమాధానం చెప్పవలసిందిగా తమరిద్వారా వారిని కోరుతున్నాను.

శ్రీ బి.చంగల్‌రాయుడు(శాసనసభా నియోజకవర్గం): అధ్యక్షా, బి.పి.ఎల్. కార్డులు1.31 కోట్లమందికి ఉన్నాయి.  కొత్తగా ఇచ్చిన కార్డులు వీటిలో ఇంకా కలపలేదు. పౌరసరఫరాల శాఖ నుంచి ఆ సమాచారం తీసుకుని కొత్తగా కార్డులను ఇచ్చినవారికి కూడా ఈ సౌకర్యాన్ని అమలుచేయండి.  రెండవది, ప్రయివేటు ఆసుపత్రులకు నిదానంగా బిల్లులను చెల్లించినా పరవాలేదు గానీ ప్రభుత్వ ఆసుపత్రులకు బిల్లులను వెంటనే చెల్లించాలి. ఎందుకంటే, నేడు ఆసుపత్రులన్నీ పరిశుభ్రంగా ఉండాలంటే నిధులు చాలా అవసరం కాబట్టి ప్రభుత్వ ఆసుపత్రులకు ఏ నెలకు ఆ నెల బిల్లులను చెల్లించవలసిందిగా తమరిద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పి.జె.చంద్రశేఖర రావు: ఎన్.టి.ఆర్. ఆరోగ్యసేవ పథకంలో గత 8 సంవత్సరాల నుంచి పనిచేస్తోన్న  1986 మంది వైద్యమిత్ర  వర్కర్లను తొలగించడానికి వీలుగా  జి.ఓ.నెం. 28 ను ఇచ్చిన మాట వాస్తవమేనా?  వారి సేవలకు అవసరం లేనటువంటి విద్యార్హతలను పెట్టి వారిని తొలగించి, బాబుగారు వస్తే జాబు వస్తుందనే నినాదానికి వీలుగా సొంతవాళ్లను నియమించుకోవడానికి పెట్టిన  ప్రణాళికను విరమించుకోవడానికి అవకాశమున్నదా? దయచేసి మంత్రిగారు నా ప్రశ్నలకు సమాధానం తెలియజేయవలసిందిగా నేను తమరిద్వారా వారిని కోరుతున్నాను.

డా.కామినేని శ్రీనివాస్:  అధ్యక్షా, సభ్యులు శ్రీనివాసులురెడ్డి గారు అడిగిన EHS ద్వారా ఉద్యోగులకు హెల్త్‌కార్డులు ఇచ్చి 18 నెలల సమయం గడిచింది. కొన్నిచోట్ల చికిత్సలు జరుగుతున్నా ప్రయివేటు మరియు కార్పోరేట్ ఆసుపత్రులకు ఎక్కువ రేటు కావాలనడం, హైదరాబాదులో మన రాష్ట్రానికి, తెలంగాణ రాష్ట్రానికి variation of rates ఉండడం వల్ల మేము చేయలేమని చెప్పడం లాంటి కొన్ని ఇష్యూలున్నాయి.  ఈ అంశంపై  దాదాపు 5 సార్లు ఉద్యోగులతో నేను మీటింగ్‌ను నిర్వహించడం జరిగింది. అలాగే, ఆసుపత్రుల యాజమాన్యాన్ని కూడా కూర్చోబెట్టి వాటిని సరిచేస్తున్నాము. త్వరలోనే వాటిని సరిచేయడం జరుగుతుంది.

సభ్యులు చంగల్‌రాయుడు గారు చెప్పిన విషయం, కొత్తగా వచ్చిన బి.పి.ఎల్. కుటుంబాలకు కూడా తప్పకుండా  ఇస్తాము.  సభ్యులు చంద్రశేఖర రావు గారు అడిగిన విషయం, 2007 వ సంవత్సరంలో ఎన్.టి.ఆర్. వైద్యసేవ పథకం ప్రవేశపెట్టినపుడు ప్రభుత్వం వైద్యమిత్ర వర్కర్లను రిక్రూట్ చేయలేదు.  స్టార్ ఇన్సూరెన్స్ అని ఒక ప్రయివేటు సంస్థకు కాంట్రాక్టు ఇస్తే,  వారు ఔట్‌సోర్సింగు ద్వారా ఒక సంవత్సరం కాంట్రాక్టుపై మెడికల్ నాలెడ్జ్ అసలు లేకుండా ఉన్నవారిని తీసుకుని  తప్పుచేశారు.  వారు ప్రభుత్వం నియమించిన ఉద్యోగులు కాదు. స్టార్ ఇన్సూరెన్స్ కంపెనీ వారిని ఎలా నియమించిందో ప్రభుత్వానికి సంబంధంలేదు. వారిని ప్రారంభంలో ఒక సంవత్సరానికి అని తీసుకుని ప్రతి సంవత్సరం వారి సర్వీసును పొడిగిస్తూ, ఇప్పటికి 8 సంవత్సరాల నుంచి వారిని extend చేస్తూ వస్తున్నారు. There are qualified people.  బి.ఎస్సీ, ఎం.ఎస్సీ, బి.ఫార్మసీ చదివిన వారుంటే, వారు కాకుండా మెడికల్ నాలెడ్జ్ లేనివారికి ఇవ్వాలని అనడం న్యాయం కాదు. దీనిపై  ఇచ్చిన జి.ఓ. కూడా కరెక్టు. అది subjudice గా ఉంది. దానిపై నేడు కోర్టులో తీర్పు వస్తుంది.  నేను ఈరోజు 500 మంది డాక్టర్లను, 1000 మంది నర్సులను రిక్రూట్ చేసుకుంటున్నాను.  నాకు ఎంత ఒత్తిడి వచ్చినా వారు final year లో పొందిన మార్కులు, వారి సర్వీసు,

రూల్ ఆఫ్ రిజర్వేషన్ ఫాలో అవుతున్నాను. అవన్నీ ఆన్‌లైన్‌లో పెడతాను. ఒక్క తప్పు జరిగినా నేను ఈ పదవిలో ఉండను. ఏదో సొంతంగా ఇచ్చుకోవడానికి మాత్రం కాదు, గతంలో జరిగినట్లు జరగదు.

## కర్నూలులో ఉర్దూ విశ్వవిద్యాలయం

ప్రశ్న నెం.9132 (63)

సర్వశ్రీ డా.ఎం. గేయానంద్, ఎం.వి.యస్.శర్మ, యండపల్లి శ్రీనివాసులురెడ్డి, ఎం.ఎల్.సి.లు

గౌరవనీయులైన మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) కర్నూలులో ఉర్దూ విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటుచేసే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా;

ఆ) అయితే, ఆ విశ్వవిద్యాలయంలో తరగతులను ప్రారంభించడానికి చేపట్టిన చర్యలు ఏమిటి?

గౌరవనీయులైన మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ గంటా శ్రీనివాసరావు):

అ) అవునండీ.

ఆ) 2016-17 విద్యాసంవత్సరం నుండి కర్నూలులో ఉర్దూ విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం బిల్లును ప్రవేశపెడుతున్నది.

డా. ఎం.గేయానంద్: అధ్యక్షా, నేను అడిగిన ప్రశ్న ఉర్దూ విశ్వవిద్యాలయంలో తరగతులను ప్రారంభించడానికి తీసుకుంటున్న చర్యలేమిటని అడిగాను. నిజానికి, ముఖ్యమంత్రిగారు గత సంవత్సరం చివరలో కర్నూలుకు వచ్చి, రాబోయే అకడమిక్ సంవత్సరంలోనే మేము తరగతులను ప్రారంభిస్తాము, ఒకవేళ బిల్డింగ్ నిర్మాణం పూర్తికాకుండా ఉంటే ప్రయివేటు బిల్డింగులు తీసుకుని ప్రారంభిస్తామని చెప్పారు. ఉర్దూ విశ్వవిద్యాలయంలో తరగతులను ఎప్పుడు ప్రారంభిస్తారనేది మరియు చట్టం గురించి చెప్పాలని నేను తమరిద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

ఉ. 10.40

శ్రీ గంటా శ్రీనివాసరావు: కర్నూలులో ఉర్దూ విశ్వవిద్యాలయం ఏర్పాటుచేసే ప్రతిపాదన ఏదైనా ఉందా అని గౌరవ సభ్యులు ప్రశ్న వేశారు. ఇకపోతే రెండవ ప్రశ్నలో విశ్వవిద్యాలయం కానీ ప్రారంభిస్తే తరగతి గదులను ప్రారంభించడానికి చర్యలేమైనా తీసుకున్నారా అన్నారు. ప్రశ్నవేస్తే జవాబు వేరేదేమీ చెప్పలేదు. అదే చెప్పాను. రాష్ట్రం రెండుగా విభజన జరిగిన తరువాత మొట్టమొదటి ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను కర్నూలులో జరిపినప్పుడు గౌరవ ముఖ్యమంత్రిగారు ముఖ్య అతిధిగా హాజరయ్యి ఉర్దూ విశ్వవివాద్యలయం గురించి ప్రకటించడం జరిగింది. దీనికి సంబంధించి మొదట 50 ఎకరాల స్థలాన్ని కేటాయించగా, అది సరిపోదని మళ్ళీ 125 ఎకరాల స్థలాన్నివ్వడం జరిగింది. అలాగే ఈ బడ్జెట్‌లో ఆ విశ్వవిద్యాలయానికి ఒక అమౌంట్‌ను కూడా కేటాయించడం జరిగింది. దానికొక కమిటీవేసి, ఆ కమిటీ సూచన ప్రకారం ఏ ఏ సబ్జెక్టులు ప్రారంభించాలో ఆ ప్రాసెస్ జరుగుతోంది. రేపు కేబినెట్‌లో అప్రూవ్ చేసిన తరువాత ఈ సమావేశాల్లోనే బిల్లుపెట్టి, బిల్లు అప్రూవల్ అయిన తరువాత ఈ విద్యాసంవత్సరానికే అడ్మిషన్స్‌ను ప్రారంభిస్తున్నాం.

## రైతు బజార్లు

ప్రశ్న నెం. 9121 (64)
శ్రీ బొడ్డు భాస్కర రామారావు, ఎం.ఎల్.సి.,

గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) రాష్ట్రంలోని రైతు బజారులలో మౌలిక (ప్రాధమిక) సదుపాయాలు లేవన్న విషయం వాస్తవమేనా?

ఆ) అయితే, రైతు బజారులను ఆధునీకరించడం కోసం తీసుకున్న చర్యలు ఏమిటి?

ఇ) రాష్ట్రంలో పెరుగుతున్న గిరాకీని తీర్చడానికి కొత్త రైతు బజారులను ప్రారంభించే ప్రతిపాదన ఏదైనా ఉందా?

ఈ) అయితే, ఆ వివరాలు ఏమిటి?

గౌరవనీయులైన వ్యవసాయ, వ్యవసాయ మార్కెటింగ్ శాఖా మంత్రి (శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు)

అ) లేదండీ.

ఆ) రైతు బజారులను మెరుగుపరచడం మరియు సేవలు అందించడం కోసం
రైతులకు సమాచారం మరియు సేవలు అందించడం కోసం అన్ని రైతు బజారులలో "రైతు సేవ" ఏర్పాటు చేయడమైనది.
విజయవాడ, విశాఖపట్టణం మరియు తిరుపతిలలో శీతల గిడ్డంగులను ఏర్పాటు చేయడమైనది.
34 రైతు బజార్‌లలో మరమ్మతులు మరియు పునరుద్ధరణ పనులను చేపట్టడమైనది.
21 రైతు బజార్‌లలో సిసిటివి నిఘా వ్యవస్థను ప్రవేశపెట్టడమైనది.

ఇ) అవునండీ.

ఈ) ఎస్.కోట (విజయనగరం జిల్లా), మండపేట & పెద్దాపురం (తూర్పు గోదావరి జిల్లా), వేల్పూరు/తణుకు (పశ్చిమగోదావరి జిల్లా), కూచిపూడి (కృష్ణా జిల్లా), మరియు పొన్నూరు (గుంటూరు జిల్లా) లలో కొత్త రైతు బజారులను మంజూరు చేయడమైనది.

శ్రీ బొడ్డు భాస్కర రామారావు(స్థానిక సంస్థలు – తూర్పుగోదావరి): అధ్యక్షా, 1998 సంవత్సరం జనవరిలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుగారు రైతులు పండించిన పంటను సరసమైన ధరలకు వినియోగదారులకు అందించాలనే సదుద్దేశంతో రైతు బజారు అనే కాన్సెప్ట్‌ను పెట్టడం జరిగింది. మధ్యలో దళారీలు లేకుండా నేరుగా రైతులే వచ్చి తమ పంటను అమ్ముకునే విధంగా రైతుబజారు ఉండేది. అదేవిధంగా దీనిని మెరుగుపరచడానికి ఎటువంటి చర్యలు తీసుకున్నారనే ప్రశ్నకు మంత్రిగారు కొంచెం వివరంగా సమాధానమివ్వాలని కోరుతున్నాను. 2014 సంవత్సరంలో తిరుపతి, విశాఖపట్నం, విజయవాడలలో శీతలగిడ్డంగులకోసం, నాణ్యతను మెరుగుపరచడానికి తీసుకున్న చర్యలు తెలియజేయాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీమతి పమిడి శమంతకమణి(శాసనసభా నియోజక వర్గం): అధ్యక్షా, రైతుబజార్లనేవి చాలావరకూ పట్టణాల్లోనే ఉన్నాయి. అయితే వీటిని మండల హెడ్‌క్వార్టర్‌లో ఏర్పాటుచేస్తే చుట్టూ ఉన్న పల్లెల్లో

రైతులందరూ కూడా తమ సరుకులు తీసుకొచ్చి అమ్మడానికి వీలవుతుంది. కనుక మండల హెడ్క్వార్టర్‌లో రైతుబజార్లను పెట్టాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు: అధ్యక్షా, గౌరవ సభ్యులు భాస్కర రామారావుగారు అడిగిన ప్రశ్న. ఆనాడు గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారు రైతుబజార్లను ఈ రాష్ట్రంలో ఏర్పాటు చేయడం జరిగింది. ప్రత్యక్షంగా వ్యాపారాన్ని రైతులకు, వినియోగదార్లకి కల్పించడానికి, అంతేగాకుండా రైతులకు ఎక్కువ ధర రావాలని, వినియోగదారులకు తక్కువ ధరకు అందించాలనే ఒక మంచి సదుద్దేశంతో ఈ రైతుబజార్లను ఏర్పాటు చేయడం జరిగింది. అయితే వీటిలో ఎక్కడా కూడా పన్నులు లేకుండా జిల్లా జాయింట్ కలెక్టర్ సమక్షంలో సమన్వయ అధికారిని కూడా తీసుకోవడం, వారి పర్యవేక్షణలోనే ఈయొక్క రైతుబజార్లను నిర్వహించడంకూడా జరుగుతోంది. ఎస్టేట్ అధికారి ఉన్నారు. దానికి తగినట్లు భద్రతను అరేంజ్ చేయడం జరిగింది. భాస్కర రామారావుగారు చెప్పినట్లు మంత్రులు కూడా వస్తున్నారు. ఏదైనా ప్రాంతంలో కూరగాయలు లేనిచోట్ల మాత్రమే సమస్య వస్తోంది తప్ప అవకాశమున్నంత వరకూ రైతులు సద్వినియోగం చేసుకునే విధంగా చేస్తూ, రైతులు కాకుండా ఇతరులెవరైనా వ్యాపారాన్ని నిర్వహిస్తుంటే వారి లైసెన్సుని కూడా రద్దు చేయడం జరుగుతోంది. కనుక ఎక్కడా కూడా మధ్యవర్తుల ప్రమేయం తగ్గించడం కోసమే ఈ యొక్క రైతుబజార్లను ఆనాడు చంద్రబాబునాయుడుగారు తీసుకురావడం జరిగింది. దీనివల్ల హోల్‌సేల్‌కన్నా ఎక్కువ ధరను రైతుకు ఇవ్వడానికి, మార్కెట్ ధరకన్నా తక్కువ ధరకి వినియోగదారులకు ఇవ్వడానికి దీనికి మార్కెట్‌ను బేస్ చేసుకుని ధర నిర్ణయించడం, దానికొక బోర్డుపెట్టి డిస్‌ప్లే చేయడం కూడా జరుగుతోంది. దానికితోడు ఇప్పుడు 34 రైతుబజార్లలో పునర్నిర్మాణం కూడా కృషిచేస్తున్నాం. విజయవాడలో 2, విశాఖపట్నంలో 1, తిరుపతి 1 కోల్డ్‌స్టోరేజి నిర్మాణాలు చేస్తున్నాం. ఇప్పటికే పూర్తయ్యి ప్రారంభించడం కూడా జరిగింది. ఇప్పుడు కొత్తగా 6 కోల్డ్‌స్టోరేజిలను మంజూరు చేశాము. అవన్నీకూడా టెండర్ ప్రాసెస్‌లో ఉన్నాయి. శ్రీకాకుళం, విజయవాడ, గుంటూరు, చిలకలూరిపేట, మార్కాపురం, కళ్యాణదుర్గం వీటన్నింటిలో 4000టన్నుల సామర్ధ్యం, నాలుగుకోట్ల రూపాయలతో మంజూరు చేయడం కూడా జరిగింది.

గౌరవసభ్యురాలు శమంతకమణిగారు రైతుబజార్లను మండలస్థాయిలో కూడా తీసుకురమ్మని అడుగుతున్నారు. కొత్తవి కూడా ఇస్తున్నాము. అక్కడ ప్రభుత్వ స్థలముండి, వినియోగమవుతుందన్న చోట ఇస్తున్నాము. ఇటీవల కూచిపూడిలో కూడా ఇచ్చాము. ఏదైనా ప్రాంతంలో ప్రభుత్వ స్థలం అందుబాటులో ఉంటే ఆయొక్క రైతుబజార్లను ఇవ్వడానికి ప్రభుత్వానికి ఎటువంటి అభ్యంతరంలేదు. అయితే ఏ మార్కెటింగ్ పరిధిలో రైతుబజార్‌ను అడుగుతున్నారో ఆ మార్కెటింగ్ కమిటీకికూడా ఆదాయ వనరులు ఉండాల్సిన అవసరముంది. దానిని బేస్ చేసుకుని రైతుబజార్లుకూడా ఇస్తున్నాం.

## <u>రైతులకు రుణమాఫీ</u>

ప్రశ్న నెం. 8907 (65)
శ్రీ మహ్మద్ జాని, ఎం.ఎల్.సి.,

గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) రుణాలను దశల వారీగా మాఫీ చేస్తున్నందు వల్ల రైతులు తమ బకాయిలపై అపరాధ వడ్డీ చెల్లిస్తున్నారన్న విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా?

ఆ) అయితే, ఒకేసారి పూర్తిగా మాఫీ చేసే ప్రతిపాదనలు ఏవైనా ఉన్నాయా ?

గౌరవనీయులైన వ్యవసాయ, వ్యవసాయ మార్కెటింగ్ శాఖా మంత్రి (శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు):

అ) లేదండీ.

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ మహ్మద్ జాని(శాసనసభా నియోజక వర్గం): అధ్యక్షా, ఇది సమాధానంకాదు. నేను ఈ సమాధానానికి సంతృప్తి చెందడంలేదు. మొత్తం ఋణాలమీద సమాధానమివ్వాలి. ఋణాలను దశల వారీగా మాఫీ చేస్తున్నందు వల్ల రైతులు తమ బకాయిలపై అపరాధ వడ్డీ చెల్లిస్తున్నారన్న విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా అని, రెండవ ప్రశ్నలో ఒకేసారి పూర్తిగా ఋణమాఫీ చేసే ప్రతిపాదనలు ఏవైనా ఉన్నాయా అని అడిగాము. దీనికి లేదు, ఉత్పన్నం కాదంటే ఎలా? ఎందుకంటే 1987 సంవత్సరంలో ముఖ్యమంత్రిగా ఎన్.టి.రామారావుగారు ఉన్నప్పుడు ప్రశ్న ఇచ్చాను. ఇప్పటిదాకా సాగుతోంది. 32 సంవత్సరాలైంది. ఎప్పుడూ లేదనే చెప్తున్నారు. నా నోరుపోయింది. ఉంటే ప్రతాపం చూపించేవాడిని. అర్థంలేకుండా ప్రశ్న వేయము.

ఉ.10.50

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావుః అధ్యక్షా, 2013, డిసెంబరు నెలవరకు రైతులకు లక్షాయాభైవేల వరకు ఉన్న రుణాలకు ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ఋణ మాఫీ చేసి, వాటికి వడ్డీ కూడా కడుతున్నాము. ఈ దేశంలో, ఏ రాష్ట్రంలో, ఏ నాయకుడు, ఏ పార్టీ చేయని పని రైతు ఋణ మాఫీ. ఇది ఒక చరిత్ర. ఎందుకంటే ఇది ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి సాహసోపేతమైన నిర్ణయం ఇది. ఆయన పాదయాత్ర చేసినప్పుడు ఇచ్చిన హామీ ఇది. ఆనాడు ఉమ్మడి రాష్ట్రంలో ఇచ్చిన మాటకు కట్టుబడి, రాష్ట్ర విభజన తరువాత లోటు బడ్జెటు ఉన్నా కూడా రుణ మాఫీ చేశారు. అది అర్థం చేసుకోవాలి. ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయమని, ఇంకా అదనపు నిధులు ఇవ్వమని అడగడం అనేది ప్రతి ఒక్కరి హక్కు. అలా అడగడంలో తప్పు లేదు. రాష్ట్ర విభజన తరువాత సుమారు రూ.16వేలకోట్లు లోటు బడ్జెటు ఉన్నా, రూ.24,500 కోట్ల ఋణభారాన్ని కేంద్రప్రభుత్వ సహకారం కానీ, రిజర్వ్‌బ్యాంక్ సహకారం కానీ లేకుండా ఋణ ఉపశమన పథకాన్ని అమలు చేసిన ఘనత ఈ రాష్ట్రప్రభుత్వానిదే. మనదేశంలో 29 రాష్ట్రాలు ఉంటే, ఎక్కడా కూడా ఇంత పెద్ద ఎత్తున ఋణమాఫీ చేసిన దాఖలాలు చరిత్రలోలేవు. దీనిని గౌరవ సభ్యులు, ప్రజలు గమనించాలి. రాష్ట్రంలో ఉన్న పెట్టుబడులు కూడా ఆలోచించాలి. ఎందుకంటే ఎన్ని కష్టాలు ఉన్నా, ఎన్ని ఇబ్బందులు ఉన్నా, ఆర్థిక వనరులు లేకపోయినా, ఇచ్చిన మాటకు కట్టుబడి ఒక సంవత్సరంలోనే రూ.7,433కోట్లను, 54,60,000 ఖాతాల్లో జమ చేయడం జరిగింది. మొత్తం 22,52,000 ఖాతాల్లో రూ.50 వేల లోపు ఉన్న ఋణాలను, వన్‌టైమ్ సెటిల్‌మెంట్ చేయడం జరిగింది. అలాగే, లక్షా యాభైవేలు బెనిఫిట్ పొందిన ఖాతాలు 4,17,000. వీరు ఋణ విమోచన పథకానికి అర్హులు అయ్యారు. అదే విధంగా బంగారం తాకట్టు పెట్టి ఋణం పొందిన వారికి కూడా ఐదు వేల డెబ్బై కోట్ల రూపాయలు ఋణ ఉపశమనం జరిగింది. ఆవిధంగా బంగారు ఋణ ఉపశమనం పొందిన ఖాతాలు 7,18,000 . ఈ విధంగా దేశంలో 4 సార్లు గ్రీవెన్స్ ఇచ్చాము. 4 వ సారికి ముందు 5,11,000 గ్రీవెన్స్‌లు వస్తే, 4 వ సారికి 4,79,000 గ్రీవెన్స్‌ల పైనే అయిపోయాయి. ఆ తరువాత సుమారు 80 వేలు వచ్చాయి. వాటినికూడా త్వరలోనే రెండవ ఇన్‌స్టాల్‌మెంట్ ద్వారా చేస్తాము. అలాగే ఆప్కాబ్, హార్టీకల్చర్‌లో ఉన్న పెండింగులన్నింటిని జమ చేసే ప్రయత్నంలో ప్రభుత్వం ఉన్నది.ఈ రుణ ఉపశమనమనేది దేశ చరిత్రలో ఒక రికార్డు.

# దేవాలయాల్లో ప్రవర్తనా నియమావళి

ప్రశ్న నెం. 9074 (66)
శ్రీ సోము వీర్రాజు, ఎం.ఎల్.సి.,

గౌరవనీయులైన దేవాదాయ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ?

అ) ప్రసిద్ధి చెందిన దేవాలయాల్లోని దేవాలయ సిబ్బంది, వేద పండితులు, అర్చకుల కోసం ఏదైనా ప్రవర్తనా నియమావళిని అమలుపరుస్తున్నారా?

ఆ) అయితే, ఈకోడును ఉల్లంఘించే వారి పట్ల దేవాలయాల్లో ప్రవర్తనా నియమావళిని ఖచ్చితంగా పాటించడానికి సంబంధించిన మార్గదర్శకాల వివరాలు ఏమిటి, ఈ ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించిన వారిపై తీసుకున్న చర్య ఏమిటి ?

ఇ) దేవాలయాల యొక్క పవిత్రతను కాపాడటానికి మరియు పుణ్య స్థలాలను సంరక్షించడానికి తీసుకున్న / ప్రతిపాదించిన చర్యలు ఏమిటి ?

గౌరవనీయులైన దేవాదాయ శాఖ మంత్రి (శ్రీ పైడికొండల మాణిక్యాల రావు)ః

అ) అవునండీ.

ఆ) దేవాలయాల్లో ప్రవర్తనా నియమావళిని ఖచ్చితంగా పాటించడం కోసం సవివరమైన మార్గదర్శక సూత్రాలను జారీ చేయడమయింది. ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించిన సంఘటనలు దృష్టికి వచ్చినప్పుడల్లా ఆయా వ్యక్తులపై ఎప్పటికప్పుడు చర్య తీసుకోవడమవుతున్నది.

ఇ) "చెయ్యవలసినవి" మరియు "చెయ్యకూడని" పనులను తగువిధంగా పేర్కొంటూ మార్గదర్శకాలను జారీ చేయడం ద్వారా దేవాలయాలను భద్రపరచడం మరియు పవిత్రతను కాపాడటానికి సంబంధించి దేవాలయాలకు సర్క్యులర్ ఆదేశాలను జారీ చేయడమయింది. అంతేకాక, ప్రముఖ దేవాలయాలన్నింటిని సిసి కెమేరాల నిఘాలో ఉంచడమయింది. ఇర్వై నాలుగు గంటలూ దేవాలయాలను సంరక్షించేందుకు భద్రతా సిబ్బందిని నియమించడమయింది.

శ్రీ సోము వీర్రాజుః అధ్యక్షా, మంత్రిగారు చెప్పిన విషయాలలో కొన్ని అర్ధ సత్యాలు ఉన్నాయి. కాబట్టి, వారు గతంలో ఏదైతే సర్క్యులర్‌ని ఇష్యూ చేశారో, దానిని సభదృష్టికి మరియు మీ దృష్టికి తీసుకువస్తాను.

రాష్ట్రంలోని ప్రసిద్ధి చెందిన ఆలయాల్లో ఆధ్యాత్మికతకు పెద్ద పీట వేసే దిశగా దేవాదాయశాఖ అధికారులు చర్యలు చేపట్టారు. ఎ,బీ,సీ,డీ పరిధిలోకి వచ్చే అన్ని దేవాలయాలల్లో ఇక నుంచి విధిగా కోడ్ ఆఫ్ కండక్ట్ అమలు చేయాలని దేవాదాయశాఖ విజిలెన్స్ అధికారి ఉత్తర్వులు ఇచ్చారు.

వేదపండితుల నియమావళి :

వేద పండితులంతా ఆలయాల్లో తప్పనిసరిగా ప్రతి రోజు 6 గంటలకు తక్కువ కాకుండా వేద పారాయణం చేయాలి. స్వామివార్లు, అమ్మవార్లకు జరిగే మేలుకొలుపు అభిషేక కార్యక్రమాలకు హాజరుకావాలి. శిష్టాచార సంపన్నంగా కట్టు, బొట్టు, శిఖ, యజ్ఞోపవీతాదులతో యథావైదిక శాస్త్ర సంపన్నమైన వేష భాషలు కలిగి ఉండాలి. సాయంత్రం వేళల్లో జరిగే తిరువీధి సేవ, పల్లకీ సేవ, పవళింపు

సేవల్లో ఆలయ అర్చకులతో పాటు వేద పండితులు కూడా పాల్గొనాలి. మద్యం, మాంసం, ధూమపానాలకు దూరంగా ఉండాలి.

వైదిక / అర్చక స్వాములకు :

శిష్టాచార సంపన్నముగా కట్టు, బొట్టు, శిఖ, వేషభాషలు కలిగి ఉండాలి.

ఈవో, సిబ్బందికి నియమావళి :

ఆలయ కార్యనిర్వహణాధికారితో పాటు, సిబ్బంది అంతా పనివేళలల్లో తప్పనిసరిగా తెల్లని పంచెకట్టు, చొక్కా ధరించాలి. ఎట్టి పరిస్థితుల్లోనూ ప్యాంట్ ధరించరాదు. తప్పనిసరిగా బొట్టు పెట్టుకోవాలి. ధర్మకర్తలు, అర్చకులు భక్తులతో అత్యంత మర్యాదపూర్వకంగా మెలగాలి. దేవాలయంలో ప్రతి రోజు జరిగే వివిధ సేవల వివరాలను భక్తులకు తెలిసేలా ముందుగా ప్రచారం చేయాలి. ఆ రోజు తిథి, వార నక్షత్రాదుల వివరాలు ఆలయ ప్రదర్శన పట్టికలో ప్రతీ రోజూ రాయించాలి. వేదపండితులు, అర్చకులు, వైదిక సిబ్బంది, ఉద్యోగులు ఆలయ ప్రాంగణంలో సెల్‌ఫోన్ వినియోగించరాదు. ఇవి ఎంత మేరకు అమలు జరుగుతున్నాయో, మంత్రిగారు తెలియజేయాలి.

శ్రీ పైడికొండల మాణిక్యాలరావు : అధ్యక్షా, ఏదైతే నియమావళి ఉందో, ఈ నియమావళిని అన్ని దేవాలయాల్లో అమలు చేస్తున్నాము. ఎప్పుడైనా అటువంటి ఆరోపణలు, సంఘటనలు ఎదురైన సందర్భంలో దాని మీద ఎంక్వైరీ, సంబంధిత అధికారుల మీద చర్యలు తీసుకుంటాము. అటువంటి సంఘటనలు గౌరవ సభ్యుల దృష్టికి వచ్చినపుడు, మా దృష్టికి తీసుకువస్తే, తప్పనిసరిగా ఎంక్వైరీ చేసి, చర్యలు తీసుకుంటాము.

శ్రీమతి పమిడి శమంతకమణి : అధ్యక్షా, గ్రామాలలో ఉన్న పురాతన దేవాలయాల పునరుద్ధరణకు ప్రభుత్వం ఏమైనా కృషి చేస్తుందా? ముఖ్యంగా అనంతపురం జిల్లాలో వృష్య శృంగ మహాముని గారు తపస్సు చేసిన సింగమల ఉంది. అక్కడ ఉన్న ఆత్మారామ దేవాలయం చాలా పురాతనమైనది, గొప్పది. అటువంటి దేవాలయం శిథిలావస్థకు రావడం జరుగుతుంది. అక్కడ ప్రభుత్వం కూడా తమ ముద్ర వేయడం జరిగింది. రేపు రాబోయే రోజులలోనైనా అటువంటి దేవాలయాల పునరుద్ధరణ చేస్తారా అని నేను మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ పైడికొండల మాణిక్యాలరావు : అధ్యక్షా, తప్పనిసరిగా గౌరవసభ్యులు సూచించిన దేవాలయాన్ని పరిశీలించి తగు చర్యలు తీసుకుంటాము.

## తిరుమల తిరుపతి దేవస్థానం లడ్డూ ప్రసాదం

ప్రశ్న నెం. 9215(67)
శ్రీ యలమంచిలి వెంకట బాబూ రాజేంద్ర ప్రసాద్, (ఎం.ఎల్.సి)

గౌరవనీయులైన దేవదాయ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) తిరుమలలో యాత్రికులకు ఇస్తున్న లడ్డూల పరిమాణాన్ని ఇటీవల తగ్గించిన విషయం వాస్తవమేనా?

ఆ) ఇటీవల లడ్డూ నాణ్యత తగ్గిందన్న విషయం కూడా వాస్తవమేనా?

ఇ) అయితే, అందుకు గల కారణాలు ఏమిటి?

ఈ)లడ్డూ ధర పెంచే ప్రతిపాదన ఏదైనా వున్నదా?

గౌరవనీయులైన దేవాదాయ శాఖ మంత్రి (శ్రీ పైడికొండల మాణిక్యాల రావు)ః

అ) లేదండీ.
ఆ) లేదండీ.
ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.
ఈ)లేదండీ.

శ్రీ యలమంచిలి వెంకట బాబూ రాజేంద్ర ప్రసాద్(స్థానిక సంస్థలు – కృష్ణా)ః అధ్యక్షా, తిరుమల తిరుపతి దేవస్థానంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి వారు ఎంత ప్రసిద్ధి చెందారో, అక్కడ ఇచ్చే లడ్డూ ప్రసాదం కూడా అంత పేరు ప్రఖ్యాతలు పొందింది. ప్రపంచ వ్యాప్తంగా పేరు పొందిన ఆ లడ్డూ ప్రసాదం యొక్క పరిమాణం, నాణ్యత, రుచి, శుచి తగ్గిపోవడం తరచుగా జరుగుతోంది.

ఉ.11.00

అధ్యక్షా, మేము తరచుగా తిరుపతి వెళ్ళే వాళ్ళం. ఆ లడ్డూ ధర కూడా రూ.25.00లు ఉంది. ధర తగ్గించలేదు కానీ, క్వాలిటీ, క్వాంటిటీ బాగా తగ్గిపోతున్నాయి. నేను చిన్నప్పటి నుంచి తిరుపతికి వెళుతున్నాను. దేవుడిని దర్శించుకున్నాక, ఆ లడ్డూ గురించి ఆశగా ఎదురు చూసేవాళ్ళం. కానీ, ఇప్పుడు ఆ క్వాలిటీ పడిపోయింది. దానికితోడు నకిలీలు బాగా వస్తున్నాయని చెప్పి చాలా ప్రాంతాలలో చూడడం జరుగుతోంది. చాలాసార్లు మీడియా ద్వారా కూడా చూశాము. నిన్ననే జిలేబి ప్రసాదం కూడా నకిలీది తయారు చేస్తూ పట్టుబడ్డారనే వార్తలను కూడా ఈ రోజు చూశాను. తిరుమల తిరుపతి దేవస్థానంలో ప్రత్యేకించి విజిలెన్సు శాఖ కూడా ఉంది. సివిల్ పోలీసులు ఉన్నారు. ఇంత కట్టుదిట్టమైన ఏర్పాట్లు అక్కడ ఉన్నా, నకిలీవి తయారు చేస్తున్నారనే వార్తలు ఎలా వస్తున్నాయి? ఇంకా అనేక అంశాలలో మేము లేఖలు వ్రాస్తే, వాటికి స్పందన వస్తుందో, రాదో మేము చెప్పలేము. కానీ, అక్కడ స్థానిక ప్రజలు మాట్లాడుకుంటే తప్పనిసరిగా దర్శనము కానీ, జిలేబి కానీ, కల్యాణ లడ్డు కానీ, అటువంటి పదాలు వాడకూడదేమో, ఎందుకంటే దేవుడికి సంబంధించి కాబట్టి. మధ్యవర్తులు, దళారుల వలన ఇవన్నీ చాలా జరుగుతున్నాయి. ఆ ప్రాంతం చాలా నియమ నిష్ఠలతో ఉండవలసిన ప్రాంతం. అందరం చాలా భక్తితో ఉంటాము. అక్కడ ఇటువంటి సంఘటనలు జరుగుతున్నాయంటే, మనసుకు బాధ కలుగుతుంది. కనుక ఇటువంటివన్నీ నియంత్రించడానికి గౌరవ మంత్రివర్యులు ఏమైనా కఠినమైన నిర్ణయాలు తీసుకుంటున్నారా, వాటికి ఏమైనా కార్యాచరణ ప్రణాళికను రూపొందించారా లేక భవిష్యత్తులోనైనా రూపొందిస్తారా తెలియజేయవలసిందిగా తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ పైడికొండల మాణిక్యాలరావు : అధ్యక్షా, గౌరవ సభ్యులు లడ్డూ క్వాలిటీ, క్వాంటిటీ గురించి మాట్లాడడం జరిగింది. లడ్డూ యొక్క బరువులో ఎటువంటి మార్పు లేదు. అది ఫిక్స్‌డ్ వెయిటే. 175 గ్రాముల పరిమాణంలో ఉంటుంది. క్వాలిటీ విషయంలో కూడా ఎటువంటి తేడా లేదు. అందులో వాడేటటువంటి పదార్థాలు కూడా క్వాంటిటీ ప్రకారమే ఉపయోగిస్తున్నారు. లడ్డూ నిర్మాణంలో తప్పనిసరిగా క్వాలిటీ, క్వాంటిటీని పరిగణనలోకి తీసుకుంటూ చేస్తారు. పూర్వం నుంచి లడ్డూ క్వాంటిటీకి సంబంధించి గతంలో ఏ విధంగా అయితే దిట్టంగా చేసేవారో, ఇప్పుడు అలానే చేస్తున్నారు. అందులో ఏ రకమైనటువంటి మార్పు లేదు. బహుశః శ్రీ వై.వి.బి. రాజేంద్ర ప్రసాద్‌గారు రోజూ ప్రసాదం తీసుకుంటున్నారేమో. రోజూ తింటే ఆ టేస్టు అంత గొప్పగా అనిపించకపోవచ్చు. ఆ విధంగా ఏమైనా

జరుగుతున్నదేమో. అయితే, ఆయన చెప్పిన విషయంలో నకిలీలకు సంబంధించి గత ఆరు నెలల క్రితం ఇంటర్నెట్ ద్వారా ప్రసాదాన్ని సప్లయ్ చేసే ఒక ఏజెన్సీని పట్టుకోవడం జరిగింది. అలానే రోజూ కూడా తిరుమలలో వేలకొద్దీ భక్తులు వచ్చే ప్రదేశం కనుక, రైల్వే ప్లాట్‌ఫాం మొదలు రకరకాల చోట్ల ఈటిక్కెట్లు అమ్ముతూ ఉండవచ్చు. అలాగే విజిలెన్స్, పోలీసు, ఎంక్వైరీ కూడా ఉంటోంది. చాలామందిని పట్టుకుని, శిక్షించే కార్యక్రమాలను చేస్తున్నా, అవి మళ్ళీ రిపీట్ అవుతున్నాయంటే, పెద్దలు శ్రీ వై.వి.బి. రాజేంద్రప్రసాద్ గారు చెప్పినట్లుగానే, మనం అత్యంత సులువుగా కనీసం క్యూలోకి కూడా వెళ్ళకుండా మనం లడ్డూలు పొందాలని మధ్యవర్తులను ఆశిస్తున్నంతకాలం ఇటువంటి వారిని కంట్రోల్ చేయడం కూడా కొంచెం కష్టమే. అయితే, ప్రభుత్వ పరంగా పెద్దలు చెప్పినట్లుగా విజిలెన్స్, పెద్దఎత్తున ఎలక్ట్రానిక్ విభాగాలను కూడా తీసుకురావడం జరిగింది. ఎక్కడా బయటకు వెళ్ళే అవకాశం లేకుండా చర్యలు తీసుకుంటున్నాము. గతంలో ప్రసాదాలకు ఒకసారి క్యూలోకి వస్తే, మరొకసారి క్యూ లోకి వెళ్ళడానికి ఇబ్బంది ఉన్న పరిస్థితులలోనే క్యూలోనే ప్రసాదాలు ఇచ్చే పరిస్థితి ఉంది. గౌరవ సభ్యులు ఎవరైతే మెరుగైన సూచనలు ఇస్తున్నారో, వాటిని తప్పకుండా అమలు జరుపుతున్నాము.

అలాగే, ఇక్కడ సభ్యులు ఎవరైనా ఏ విషయాలకు సంబంధించి అయినా చెప్పలేకపోయినా, భక్తులకు అందుబాటులోకి వచ్చే విధంగా ఏమైనా సూచనలు సలహాలు ఉంటే, వ్రాత పూర్వకంగా ఇచ్చినా వాటిని కూడా తప్పకుండా అమలుజరుపుతాము. గౌరవ సభ్యులు చెప్పినట్లుగా ప్రపంచంలోనే ఆధ్యాత్మికంగా, అత్యంత ఉన్నతమైన ప్రాంతం తిరుమలలో ఉంది. అక్కడ ఎటువంటి చిన్న అపచారం జరిగినా, ఇది ప్రపంచ వ్యాప్తంగా హిందూ ధర్మానికి కూడా లోటుగా కనిపించే పరిస్థితి ఉంది కనుక, తప్పనిసరిగా ఈ విషయంలో ప్రభుత్వం అన్ని రకాలుగా చర్యలు తీసుకుంటోంది. శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు గారు వీటిపైన కూడా దృష్టిని కేంద్రీకరించడం జరిగింది. ఇదే సందర్భంలో గౌరవ సభ్యులు ఇచ్చిన సూచనలను కూడా పరిగణనలోకి తీసుకుని, మరింత కట్టుదిట్టంగా, ఏ విధంగా చేయాలనేది ఆలోచిస్తాము. ఈ విధంగా ఏవైనా వ్రాత పూర్వకంగానైనా సలహాలు, సూచనలు ఇస్తే వాటి పైన కూడా తగిన చర్యలు తీసుకుంటామని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ అంగర రామమోహన్(స్థానిక సంస్థలు – పశ్చిమ గోదావరి) : అధ్యక్షా, తిరుపతిలో ఉన్న అయోధ్యా హోటల్‌కి వెళితే, అక్కడ ఏ దర్శనం కావాలంటే, ఆ దర్శనం అయిపోతుంది. అటువంటి సంఘటనలు జరగకుండా మంత్రివర్యులు తగిన చర్యలు తీసుకోవాలని తమ ద్వారా కోరుతున్నాను. అధ్యక్షా, ఇటీవల 26వ తారీఖున నేను, ఐదుగురు ఎంఎల్‌ఏలు ఉన్నాము. అక్కడ ఏ ప్రోటోకాల్ వర్తించిందో తెలియదు కానీ, మా వెంట దాదాపు 100 మందిని లోపలకు పంపించేశారు. వారు ఎలా వెళుతున్నారో, ఏమిటో తెలియడం లేదు.

మిస్టర్ ఛైర్మన్ : ఈ ప్రశ్న లడ్డూకి సంబంధించింది.

శ్రీ అంగర రామమోహన్ : (మైకు లేదు) అధ్యక్షా, ఇది అనుబంధ ప్రశ్న సార్. అక్కడ ఎటువంటి ప్రోటోకాల్స్ కూడా పాటించడం లేదు. అటువంటి వాటిపై మంత్రిగారు తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ రెడ్డి సుబ్రహ్మణ్యం(స్థానిక సంస్థలు – తూర్పు గోదావరి) : (మైకు లేదు) అధ్యక్షా, ప్రస్తుత ప్రశ్నకు సంబంధించి గత సభలోనే డిస్కస్ చేశాము. తమరు ఆ ఛైర్‌లో ఉండి, సాక్షాత్ డెప్యూటీ

ఛైర్మన్‌గారికే అవమానం జరిగితే, మేము రూల్ నెం.172, రూల్ నెం. 175 క్రింద అడిగాము. ఎందుకంటే, ఆ ప్రివిలేజ్ దెబ్బతిన్నప్పుడు డైరెక్టుగా అది ప్రివిలేజ్ కమిటీకి వెళుతుంది. కానీ, అది అలా జరగలేదు. ఈ అంశాన్ని హౌజ్‌లో చర్చించిన తరువాత కూడా ఇలా జరిగితే ఎలా సార్?

మిస్టర్ ఛైర్మన్ : సుబ్రహ్మణ్యం గారు please sit down.

శ్రీ రెడ్డి సుబ్రహ్మణ్యం: అలా కాదు సార్, నేను చెప్పేది వినండి. డెప్యూటీ ఛైర్మన్‌గారికి అక్కడ అవమానం జరిగిన తరువాత, ప్రివిలేజి కమిటీకి రావడమనేది ఒకటి.

MR. CHAIRMAN: You come with a Motion, I will talk to you.

శ్రీ రెడ్డి సుబ్రహ్మణ్యం : వినండి సార్, ఈ హౌజ్‌లో డిస్కషన్‌కు వచ్చిన తరువాత కూడా, మీరు హామీ ఇచ్చినా, ఆ హామీ నెరవేరలేదు. ఇంతవరకూ ఎటువంటి చర్యలు తీసుకోలేదు. అప్పట్లోనే నాలుగు వారాలలో అధికారులను పిలిపిస్తామని అన్నారు. అంటే, హౌజ్‌లో డిస్కస్ చేసిన దానికి కూడా ...

MR. CHAIRMAN: You raise the point somewhere.... లడ్డూ ప్రసాదం అని, డిస్కషన్‌లో ఈ ప్రశ్న ఏమిటి? మీకు అన్నీ తెలుసు. That is referred to the Committee. We will talk to you later. I will sort out.

## తిరుపతి – చిత్తూరు రహదారు విస్తరణ

ప్రశ్న నెం.8830 (68)
శ్రీ గాలి ముద్దు కృష్ణమ నాయుడు, ఎం.ఎల్.సి.,

గౌరవనీయులైన రవాణా, రోడ్లు మరియు భవనాల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

(అ) తిరుపతి నుండి ఆర్.సి.పురం మీదుగా చిత్తూరుకు మరియు తడుకు నుండి సీతారాంపురం మీదుగా కుప్పంకు ఆర్ & బి రోడ్లను విస్తరించే ప్రతిపాదనలు ఏమైనా ఉన్నాయా?
(ఆ) అయితే, వాటిని ఎప్పటిలోగా చేపట్టడమవుతుంది?

గౌరవనీయులైన రవాణా, రోడ్లు & భవనాల శాఖ మంత్రి (శ్రీ సిద్ధా రాఘవరావు):

(అ) అవునండీ. రూ.13 కోట్ల అంచనా వ్యయంతో తిరుపతి నుండి కొత్తపల్లిమెట్ట వరకు గల రోడ్డును విస్తరించే ప్రతిపాదన పరిశీలనలో ఉంది. తడుకు నుండి సీతారాంపురం మీదుగా కుప్పం వరకు రోడ్డును విస్తరించే ప్రతిపాదన ఏది లేదు.
(ఆ) పనిని మంజూరు చేసిన తరువాత తిరుపతి – కొత్తపల్లిమెట్ట రోడ్డును చేపట్టడమవుతుంది.

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు(స్థానిక సంస్థలు – చిత్తూరు) : అధ్యక్షా, మూడు ప్రశ్నలను కలిపి ఒక ప్రశ్నగా రావడం జరిగింది. ఇప్పుడు తడుకు నుంచి కుప్పం వరకు రహదారి విస్తరణ ఒకటి. మరొకటి తిరుపతి నుంచి చిత్తూరుకు వయా సీతారాంపురం, చిత్తూరు, రామచంద్రాపురం మొదలైన వాటి

మీదుగా దాదాపు రెండు కిలోమీటర్ల దూరం తగ్గడమే కాకుండా, నాలుగు రైల్వే గేట్లు కూడా తగ్గుతాయి. కొత్తపల్లి మెట్ట మీదుగా నాలుగు వరుసల రహదారి పూర్తి అయిపోయింది. మరొక ప్రాంతంలో కూడా డబుల్ రోడ్డు అయిపోయింది. వాటి ద్వారా దాదాపు 25 కి.మీ. దూరం వేసినట్లయితే, ట్రాఫిక్ తగ్గి, యాక్సిడెంట్లు జరగకుండా ఉండడానికి అవకాశం ఉంటుంది. ఇక మరొక అంశం ఏమిటంటే, శ్రీ కె. రోశయ్య గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మూడు రహదారులు పిపిపి విధానంలో అదనంగా వచ్చాయి. అక్కడ కూడా కొన్ని డబ్బులు తినేశారని అన్నారు. అప్పుడు మేము ప్రతిపక్షంలో ఉండి, లీడర్ ఆఫ్ అపొజిషన్‌లో శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడి గారితో సహా, మేము ఈ ప్రశ్నలు వేశాము. వాటికి ఏం చేశారంటే, ఈ రాజీవ్ రహదారిని సుబ్బిరామిరెడ్డికి ఇచ్చేశారు. మరొక దానిని నార్కట్ పల్లి రోడ్డుకి సంబంధించి నెల్లూరు ఎం.పి.కి ఇచ్చేశారు. మరొక రహదారిని మాత్రం మాకు క్యాన్సిల్ చేశారు. అప్పుడు అసలు ఈ మూడు రహదారులను క్యాన్సిల్ చేస్తామని చెప్పారు. కానీ, అందులో రెండు రహదారులు ఇచ్చి, ఒకటి మాత్రం క్యాన్సిల్ చేశారు. అది సగం నేషనల్ హైవే అయింది, మిగిలిన సగం శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు గారు అధికారంలోకి వచ్చిన తరువాత పూర్తయింది. అది కూడా తిరుపతి నుంచి నాయుడు పేట వరకు ఎన్ని యాక్సిడెంట్లు జరుగుతున్నాయో, ఎంతమంది చనిపోతున్నారో తెలియడం లేదు.

ఉ.11.10

అది కూడా నేషనల్ హైవేస్ క్రింద పెట్టి 4 లేన్ల రోడ్డు చేయడానికి ఏమన్నా ప్రయత్నం చేస్తారా? తడుకు రైల్వే స్టేషన్ నుండి కుప్పంబదూర్ వరకు 21 కి.మి. రోడ్డు ఉంది. అది తిరుపతి రామచంద్రాపురంకు కలుస్తుంది. ఆ రోడ్డును కూడా వైడెనింగ్ చేయడానికి ప్రపోజల్ మూవ్ చేస్తారా?

SRI.R.REDDAPA REDDY: Same lane NH-4. From Chittoor to Karnataka Border. అది కూడా చెబితే బాగుంటుంది.

శ్రీ సిద్ధా రాఘవరావు : అధ్యక్షా, గౌరవ సభ్యులు అడిగిన ప్రశ్నకు సంబంధించి పశ్చికపల్లం టు కొత్తపల్లిమిట్ట 25 కి.మీ. నుండి డబుల్ లేన్ రోడ్డు చేయాలని అన్నారు. అది కోర్‌నెట్ రోడ్‌లో ఉంది. దీనివల్ల 4 రైల్వే గేట్లు కూడా ప్రాబ్లం ఉన్నవి. జర్నీ కలిసి వచ్చే అవకాశం ఉందని వారు సూచించడం జరిగింది. తప్పకుండా అది టేకప్ చేయిస్తాను. తరువాత తణుకు టు కుప్పంబాదుర్ రోడ్డు కూడా 21 కి.మి. డబుల్ రోడ్డు అంతేగాకుండా స్టేట్ హైవేస్‌లో ఉంది. దీన్ని కూడా ఎస్టిమేషన్ తయారు చేయించి పరిశీలించి చర్యలు తీసుకోవడం జరుగుతుంది. తరువాత మన గౌరవ సభ్యులు అడిగినట్లు నేషనల్ హైవేస్‌లో పూతలపట్టు-టు-నాయుడు పేట రోడ్డు చూస్తే వాస్తవానికి హెవీ ట్రాఫిక్ ఉండే రోడ్డు. డెయిలీ కొన్ని వందల వాహనాలు వెళుతుంటాయి, తిరుమల దర్శన దర్శనానికి వెళ్లే వాళ్లుంటారు. ఆ ఏరియాలో కొద్దిగా టర్నింగ్స్ ఎక్కువగా ఉండటం వల్ల యాక్సిడెంట్స్ జరుగుతుంటాయి. దీన్ని కూడా ల్యాండ్ అక్విజిషన్ చేసి, ఆ యాక్సిడెంట్ బ్లాక్స్ ఐడెంటిఫై చేసి స్ట్రెయిట్ లైన్ చేసి వాటిని కూడా ఫోర్‌లేన్స్ చేయడానికి గాను, టెండర్లు పిలవడానికి నేను కూడా నేషనల్ హైవేస్ అథారిటీకి లెటర్ రాసి తప్పకుండా ప్రయత్నం చేసి, షార్ట్ పీరియడ్‌లోనే ఆ రోడ్డును ఫోర్‌లేన్ చేయడానికి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

MR.CHAIRMAN: Next Question… Reddapa Reddy garu.. Please put your question.

## ఎ.పి.ఎస్.ఆర్.టి.సి.లో వోల్వో బస్సులు

ప్రశ్న నెం. 8817 (69)

శ్రీ ఆర్.రెడ్డప రెడ్డి

గౌరవనీయులైన రవాణా, రోడ్లు & భవనాల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) ఏపిఎస్ఆర్‌టిసి నడుపుతున్నట్టి వోల్వో బస్సుల బ్రాండ్ (పేర్లు) వివరాలేమిటి?

ఆ) ఈ బస్సులలో, ప్రతి బస్సుకు కిలోమీటర్‌కు వసూలు చేస్తున్న ఛార్జీ ఎంత?

గౌరవనీయులైన రవాణా, రోడ్లు & భవనాల శాఖ మంత్రివర్యులు (శ్రీ సిద్ధా రాఘవరావు):

అ) ఈ క్రింది బ్రాండ్‌ల బస్సులను వోల్వో రకంగా నిర్వహించడమవుతున్నది.

అ) గరుడ

ఆ) గరుడ ప్లస్

ఇ) అమరావతి

ఆ) గరుడ – రూ.1.71/కి.మీ.

గరుడ ప్లస్ – రూ.1.82/కి.మీ.

అమరావతి – రూ.1.99 కి.మీ.

శ్రీమతి పమిడి శమంతకమణిః అధ్యక్షా, చిన్న క్వశ్చన్..

మిస్టర్ ఛైర్మన్ : చిన్నది లేదు, పెద్దది లేదు. I am not allowing you. You are a senior member. I can't dictate you. Shariff Mohammed Ahmad garu.. please put your question.

## ముసాఫిర్‌ఖానాలో వాణిజ్య సముదాయం

ప్రశ్న నెం.9030 (70)

శ్రీ షరీఫ్ మహ్మద్ అహ్మద్, ఎం.ఎల్.సి.,

గౌరవనీయులైన సమాచార, పౌర సంబంధాలు, మైనార్టీల సంక్షేమం, సాధికారక శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) విజయవాడ వన్‌టౌన్‌లో పాత ముసాఫిర్‌ఖానా నిర్మాణాన్ని తొలగిస్తూ నూతన వాణిజ్య సముదాయాన్ని నిర్మించేందుకు ఏదేని ప్రతిపాదన ఉందా ?

ఆ) అయితే, ఆ వివరాలు ఏమిటి?

గౌరవనీయులైన సమాచార, పౌర సంబంధాలు, మైనార్టీల సంక్షేమం, సాధికారక శాఖ మంత్రివర్యులు (డా.పల్లె రఘునాథ రెడ్డి):

అ) అవునండి.

ఆ) త్రైమాసిక నియంత్రణ ఉత్తర్వులు సడలింపుతో 2015-2016 సంవత్సరంలో సంక్షేమ,అభివృద్ధి కార్యకలాపాలా కోసం "ప్రత్యేక అభివృద్ధి నిధి" పథకం క్రింద కృష్ణా జిల్లా, విజయవాడ, వించిపేటలో షా జపూర్ ముసాఫిర్ పిఖర్ తక్తా అని పిలిచే ఒక వక్ఫ్ సముదాయాన్ని ముసాఫిర్

ఖానా వద్ద ఉర్దూఘర్-కం-షాదీఖానా-కం-షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం కోసం 09-11-2015 తేదీ గల ప్రణాళిక (VI) శాఖ జి.ఓ..ఆర్.టి.నెం.592 ద్వారా రూ.60.00 లక్షల రూపాయలు ఆరు వందల లక్షలు మాత్రమే) మొత్తానికి ప్రభుత్వం పరిపాలన మంజూరును ఇచ్చింది.

శ్రీ మహ్మద్ అహ్మద్ షరీఫ్(శాసనసభా నియోజక వర్గం) : అధ్యక్షా, విజయవాడలోని వించిపేటలో ఉన్న ముసాఫిర్ ఖానా అన్నది పాతది. దాన్ని ఇప్పుడు కూలగొట్టి నూతనంగా ఉర్దూఘర్-కం-షాదీఖానా-కం-షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించడానికి ప్రభుత్వం చొరవ చూపడాన్ని నేను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. ఈ రోజు అది మార్కెట్ ఏరియాలో ఉంది. ప్రభుత్వం రూ.6 కోట్లు కేటాయించి ఆ సంస్థని అభివృద్ధి పరిచేటప్పుడు దాని ద్వారా వచ్చే ఆదాయం ఏదైతే ఉందో దాన్ని ముస్లిం పేదల కోసం ఖర్చు పెట్టడానికి నిర్దిష్టంగా ఏదైనా ఆలోచన ప్రభుత్వం చేస్తోందా?

అదేవిధంగా రెండవదేమంటే – గుంటూరులో గానీ, నెల్లూరులో గానీ, ఏలూరులో గానీ ఇటువంటి చాలా విలువైన వక్ఫ్ ఆస్తులు మార్కెట్ ఏరియాలో ఉన్నాయి. ఏవిధంగా విజయవాడ వించిపేటలో రూ.6 కోట్లతో ఉర్దూఘర్-కం-షాదీఖానా-కం-షాపింగ్ కాంప్లెక్స్ డెవలప్ చేస్తున్నారో, మిగతా చోట్ల కూడా ఇలాంటి పథకాన్ని అమలు చేసే ఆలోచన ఏమన్నా ప్రభుత్వానికి ఉందా? అని మీ ద్వారా గౌరవ మంత్రి గారిని ప్రశ్నిస్తున్నాను.

డా .పల్లె రఘునాథరెడ్డి : అధ్యక్షా, విజయవాడ వించిపేటలో 70 సంవత్సరాల క్రిందట నుండి షా జపూర్ ముసాఫిర్ ఖానా అనే ఒక పురాతనమైన బిల్డింగ్ ఉంది. దీని మొత్తం విస్తీర్ణం 1100 స్క్వేర్ యార్డ్సు. అక్కడ పేద ముస్లింలు పెళ్లిళ్ల కోసం, వసతి కోసం ఉపయోగించుకుంటూ వస్తున్నారు. ఈ మధ్యకాలంలో ప్రభుత్వం చారిత్రాత్మకమైన నిర్ణయాన్ని తీసుకుని అక్కడ ఉర్దూ ఘర్-కం-షాదీఖానా-కం-షాపింగ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయాలనే ఆలోచనతో ముందుకుపోతోంది.

కొత్తగా నిర్మించే ఆ ఉర్దూఘర్ భవనంలో జి+4 విధానంలో నిర్మాణాలు ఉండబోతున్నాయి. మొత్తం విస్తీర్ణం 35,850 స్క్వేర్ ఫీట్స్. గ్రౌండ్ ఫ్లోర్‌లో పది షాపులుంటాయి. జంట్స్‌కి సంబంధించి ఫస్ట్ ఫ్లోర్‌లో మ్యారేజ్ హాల్, సిట్టింగ్ హాల్, డైనింగ్ హాల్ ఉంటుంది. సెకండ్ ఫ్లోర్‌లో అలాగే ఉంటుంది. థర్డ్ అండ్ ఫోర్త్ ఫ్లోర్లలో 18+18 రూమ్స్ ఉంటాయి. దీని మీద వచ్చే ఆదాయాన్ని తప్పకుండా వక్ఫ్ చట్టాల్లో ఉన్నట్లుగానే ముస్లిం మైనారిటీల సంక్షేమం కోసం, అభివృద్ధి కోసం తప్పకుండా ఉపయోగిస్తాము. ట

అలాగే, సభ్యులు షరీఫ్ గారు చెప్పినట్లు రాష్ట్రవ్యాప్తంగా చాలా విలువైన వక్ఫ్ ఆస్తులు ఉన్నాయి. కర్నూలులో 22,599 ఎకరాలు, అనంతపురములో 10,339 ఎకరాలు, చిత్తూరులో 6,671 ఎకరాలు, కడపలో 1960 ఎకరాలు, శ్రీకాకుళంలో 1671, విశాఖపట్నంలో 7800 ఎకరాలున్నాయి. తూర్పు గోదావరిలో 1810 ఎకరాలు, పశ్చిమ గోదావరి జిల్లాలో 970 ఎకరాలు, కృష్ణా జిల్లాలో 2663 ఎకరాలు, గుంటూరు జిల్లాలో 3670 ఎకరాలు, ప్రకాశం జిల్లాలో 4320 ఎకరాలు, నెల్లూరులో 1249 ఎకరాలున్నాయి. కాబట్టి, చాలా విలువైన వక్ఫ్ ప్రాపర్టీస్ ఉన్నాయి.

ఈ రాష్ట్ర ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో ముస్లిం మైనారిటీలకు సంబంధించిన వక్ఫ్ ప్రాపర్టీల్లో ఒక్క ఎకరం కూడా అన్యాక్రాంతం కాకుండా చూస్తుంది. ఇవి వ్యక్తికి సంబంధించినవి కాదు. వ్యవస్థకు, అల్లాకు సంబంధించిన ప్రాపర్టీలు కాబట్టి జీఓ నెం.18 ఇచ్చాము. ఎట్టి పరిస్థితుల్లోనూ ఒక్క ఎకరం కూడా అన్యాక్రాంతం కాకుండా సకల చర్యలు తీసుకునేలా అధికారులకు ఆదేశాలిచ్చాము. ప్రతినెలా క్రిమినల్ కేసులు పెట్టి, నోటీసులిచ్చి ఈ ప్రాపర్టీని

రికవరీ చేసేందుకు ఈ ప్రభుత్వం ముందుకు పోతోంది. కాబట్టి, సభ్యులందర్నీ కూడా సహకరించవలసిందిగా కోరుతున్నాను.

MR.CHAIRMAN: Now, Tea break for 15 minutes.

(Then the House adjourned at 11.17 am)

-------

ఉ.11.50

**AFTER TEA BREAK, THE HOUSE RE-ASSEMBLED AT 11-51 A.M.**

**(THE HON'BLE CHAIRMAN IN THE CHAIR)**

* * *

**2.సభా కార్యక్రమం – ప్రకటన :**

**ANNOUNCEMENT**

MR. CHAIRMAN: I am to announce to the House that working lunch has been arranged at 1.30 p.m. for the Members in the Dining Hall of the Jubilee Hall, as such all the Members are requested to participate in the Lunch. The Press is also cordially invited to participate in the Lunch.

Now, I will take-up Item No.II. All the papers listed in the Agenda are deemed to have been laid on the Table of the House.

## 3.PAPERS LAID ON THE TABLE:

1) A copy of the Annual Report of the Andhra Pradesh Scheduled Tribes Co-operative Finance Corporation Limited, for the Years, 2004-05 to 2013-14 extended upto 01-06-2014, as required under Section 394 of the Companies Act, 2013, along with the reasons for the delay.

Now, I will take-up Special Mentions.

**4.ప్రత్యేక ప్రస్తావనలు :**

శ్రీ ఆదిరెడ్డి అప్పారావు : అధ్యక్షా, రాజమండ్రిలో లాలా చెరువు దగ్గర అర్బన్ హౌసింగ్‌లో360 ఇళ్లు కట్టారు. అందులో 240 ఇళ్లను ఆథరైజ్‌డ్‌గా అన్ని డిపార్ట్‌మెంట్స్ అంటే హౌసింగ్ డిపార్ట్‌మెంట్ గానీ, జిల్లా సబ్ కలెక్టర్, కమీషనర్ అందరూ ఉండగా డ్రా తీసి ఇచ్చారు. వాటిల్లో 120 ప్లాట్లను అనాథరైజ్‌డ్‌గా ఎవరో వచ్చి ఆక్యుపై చేశారు. ఆ 120 మందిని బయటకు పంపించకుండా చేస్తున్నారు. ఏం జరిగిందని అడిగితే, కలెక్టరు గారు సమాధానం చెప్పరు, సబ్ కలెక్టరు చెప్పరు, కమీషనరు చెప్పరు. దీనిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సభకు సమర్పిస్తున్నాను.

(ప్రత్యేక ప్రస్తావనను గౌరవ ఛైర్మన్‌కు అందచేశారు.)

శ్రీ బి. చంగల్‌రాయుడు : అధ్యక్షా, వ్యవసాయ పంప్‌సెట్స్‌కు రాత్రి 9.00 గంటల నుండి ఉదయం 4.00 గంటల వరకూ వరుసగా 7 గంటల పవర్ సప్లై ఇవ్వడం వల్ల వ్యవసాయదారులు పాము కాట్లు వంటి ఇబ్బందులకు గురవుతున్నారు. కాబట్టి, రాత్రిపూట విద్యుత్తును ఇచ్చి కూడా ఉపయోగం లేకుండా పోతోంది. అందువల్ల పాత పద్ధతిలో అంటే పగటిపూటనే ఉదయం 4 గం. లనుండి సాయంత్రం 6.00 గంటల వరకూ పవర్ సప్లై ఇచ్చేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

(ప్రత్యేక ప్రస్తావనను గౌరవ అధ్యక్షులవారికి అందచేశారు.)

శ్రీ మేకా శేషు బాబు(స్థానిక సంస్థలు – పశ్చిమ గోదావరి) : అధ్యక్షా, గతంలో అకాల వర్షాల వల్ల తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలలో పెద్ద ఎత్తున పంట నష్టం జరిగింది. వ్యవసాయాధికారులు, రెవెన్యూ అధికారులు కూడా 80 శాతం వరకూ ఫుల్ డ్యామేజిని నమోదు చేసి ప్రభుత్వానికి పంపించడం జరిగిందని

తెలియచేశారు. కానీ, ఇప్పటివరకూ ఆ నష్టపరిహారాన్ని అందచేయలేదు. వెంటనే ఈ నష్టపరిహారాన్ని అందచేయాలని కోరుతున్నాను. ఎందుకంటే పాలకొల్లు నియోజకవర్గంలో కూడా ఈ అకాల వర్షాల వల్ల రైతులు ఆత్మహత్యలు చేసుకోవడం జరిగింది. ఈ విషయం చాలా సీరియస్‌గా ఉంది కాబట్టే, ఇన్‌పుట్ సబ్సిడీ విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాము.

(ప్రత్యేక ప్రస్తావనను గౌరవ ఛైర్మన్‌కు సమర్పించారు.)

MR. CHIARMAN : Now, presentation of Petitions.

## 5. అర్జీల సమర్పణ :

శ్రీ వై.వి.బి. రాజేంద్రప్రసాద్ : విశాఖపట్టణంలో రిక్షాపుల్లర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉన్నది. దాని ద్వారా రోజువారీ రిక్షాతొక్కుకునేటటువంటి పేదవారు సుమారు 350 మంది పక్కా ఇళ్ల నిర్మాణంలో భాగంగా వారికి కూడా ఇళ్లు కేటాయించమని చెప్పి గతంలో అనేక అర్జీలు పెట్టుకున్నారు. దానికి సంబంధించి రూ.5,000లు డిపాజిట్‌లు కూడా కట్టిఉన్నారు. గత 7, 8 సంవత్సరాలుగా వారికి ఇళ్లను కేటాయించలేదు. కనక వెంటనే పేదలకు ఇళ్లను కేటాయించవలసిందిగా పిటీషన్‌ను సమర్పిస్తూ వారికి న్యాయం చేయవలసిందిగా కోరుతున్నాను.

(పిటీషన్‌ను సమర్పించారు)

శ్రీ ఎం.వి.యస్. శర్మ(పట్టభద్రుల నియోజక వర్గం – శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం): అధ్యక్షా, నర్సీపట్నంను మున్సిపాలిటీగా అప్‌గ్రేడ్ చేసిన తరువాత అంతకుముందు కుళాయి కనెక్షన్లు ఉన్నవాళ్లందరినీ కొత్తగా మళ్లీ ఫ్రెష్‌గా డిపాజిట్లు కట్టమని లేకపోతే కనెక్షన్లు కట్‌చేస్తామని చెప్పడం జరుగుతుందనే రీతిలో మున్సిపాలిటీ అధికారులు ఆదేశాలిస్తున్నారు. గతంలో వాళ్లు కట్టిన డబ్బులు కూడా ఆయా ఖాతాలలో జమ కాలేదనే ఆరోపణలు ఉన్నాయి. వీటిపై పిటీషన్‌ను సమర్పిస్తున్నాము. మున్సిపాలిటీలో మెర్జ్ అయిన తరువాత అంతకుముందు ఉన్నటువంటి సేవలను కొనసాగించాలి తప్ప వాటిని ఫ్రెష్ సర్వీసెస్ కింద పరిగణించి వసూలు చేయడమనేది అన్యాయం. ప్రభుత్వం దీనిపై సరైన నిర్ణయం తీసుకుని ఆ మున్సిపల్ కమీషనర్‌ను తగు విధంగా ఆదేశించాలని తమకు పిటీషన్‌ను సమర్పిస్తున్నాను.

(పిటీషన్‌ను సమర్పించారు)

డా. ఎం.గేయానంద్: అనంతపురంలో ఉండే జెఎన్‌టియు ఇంజనీరింగ్ కాలేజీలో హాస్టల్స్‌లో 118 మంది వర్కర్స్ అనేక సంవత్సరాలుగా పనిచేస్తున్నారు. కానీ, వాళ్లకు చాలా తక్కువ వేతనాలు ఇస్తున్నారు. కనీస వేతనాలు ఇవ్వాలని చెప్పి వారు ఇచ్చిన పిటీషన్‌ను సభకు సమర్పిస్తున్నాను. సంవత్సరం అంతా పనిచేసినా ఒక్కరోజు కూడా వాళ్లకు సెలవు ఉండదు. ఉదయం 4 గం.ల నుండి రాత్రి10.00 ల వరకూ హాస్టల్ వర్కర్స్ పనిచేస్తున్నారు. వారికి కనీస వేతనం ఇవ్వకపోవడమే కాదు, కలెక్టర్ ద్వారా కనీస వేతనాలు ఇవ్వండి అని చెప్పినా కూడా అక్కడ ఉన్నవాళ్లు పట్టించుకోవడం లేదు. అంతేగాకుండా 12 నెలల్లో 10 నెలలు మాత్రమే వారికి వేతనం ఇస్తున్నారు. ఇటువంటి పరిస్థితులలో వారికి న్యాయం చేయాలని కోరుతున్నాను. వారందరూ బలహీన వర్గాలకు చెందినవారు. కాబట్టి హాస్టల్స్‌లో పనిచేస్తున్న వర్కర్లకు కనీస వేతనం ఇచ్చేవిధంగా చర్యలు తీసుకోవాలని తమ ద్వారా ఈ పిటీషన్‌ను సభకు సమర్పిస్తున్నాను.

(పిటీషన్‌ను సమర్పించారు)

## 6. ప్రభుత్వ ప్రతిపాదనలు :

MR. CHAIRMAN: Now, I will take-up Item No.III of the Agenda i.e. Government Motions. On behalf of Sri Yanamala Ramakrishnudu, Leader of the House Sri P. Pulla Rao, Minister for Agriculture will move the Motion:

SRI YANAMALA RAMAKRISHNUDU( DEPUTIZED SRI P.PULLA RAO, MINISTER FOR AGRICULTURE) : Chairman Sir, I beg to move the following three motions:

" That the Members of this House do proceed to elect 3 Members from among its Members as Members of the Committee on Public Accounts for the year 2016 - 2017, in the manner required under Rule 263 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Council."

" That the Members of this House do proceed to elect 3 Members from among its Members as Members o the Committee on Estimate for the Year 2016-17, in the manner required under Rule 264 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Council."

" That the Members of this House do proceed to elect 3 Members from among its Members as Members of the Committee on Public Undertakings for the year 2016-17, in the manner required under Rule 265 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Council."

12.00 P.M.

SRI PRATHIPATI PULLA RAO, HON'BLE MINISTER FOR AGRICULTURE, AGRI-PROCESSING, MARKETING & WAREHOUSING, ANIMAL HUSBANDRY, DAIRY DEVELOPMENT AND FISHERIES (DEPUTIZING FOR SRI YANAMALA RAMAKRISHNUDU, LEADER OF THE HOUSE)

(CONTD..)

Chairman Sir, on behalf of Sri Yanamala Ramakrishnudu, Leader of the House, I beg to move:

"That the Members of this House do proceed to elect 3 Members from among its Members as Members of the Committee on Estimates for the year 2016-17, in the manner required under Rule 264 of the Ad hoc Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Council."

"That the Members of this House do proceed to elect 3 Members from among its Members as Members of the Committee on Public Undertakings for the year 2016-17, in the manner required under Rule 265 of the Ad hoc Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Council."

MR. CHAIRMAN: Now, the question is that:

"That the Members of this House do proceed to elect 3 Members from among its Members as Members of the Committee on Public Accounts for the year 2016-17, in the manner required under Rule 263 of the Adhoc Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Council."

"That the Members of this House do proceed to elect 5 Members from among its Members as Members of the Committee on Estimates for the year 2016-17, in the manner required under Rule 264 of the Adhoc Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Council."

"That the Members of this House do proceed to elect 5 Members from among its Members as Members of the Committee on Public Undertakings for the year 2016-17, in the manner required under Rule 265 of the Adhoc Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Council."

(PAUSE)

The Government Motions were adopted.

Now there is an announcement

**ANNOUNCEMENT**

In accordance with the regulations made by me for the conduct of the Elections according to the principle of Proportional Representation by means of Single Transferable Vote, I fix the following programme of dates for the elections to the Committee on Public Accounts, Committee on Estimates and the Committee on Public Undertakings for the year 2016=17:

| | | | |
|---|---|---|---|
| 1 | Last date for filing of Nominations | : | Upto 3.00 P.M. on 26.03.2016 (Saturday) |
| 2 | Date of scrutiny of Nominations | : | At 11.00 A.M. on 27.03.2016 (Sunday) |
| 3 | Last date for withdrawal of Candidatures | : | Upto 3.00 P.M. on 28.03.2016 (Monday) |
| 4 | Date on which a Poll shall, if necessary, be held | : | Between 09.00 A.M. and<br>2.00 P.M. on 30.03.2016 (Wednesday) |

## 7. బడ్జెట్‌పై చర్చ కొనసాగింపు :

శ్రీ పి.జె.చంద్రశేఖర రావు: అధ్యక్షా, 2015-16 సంవత్సరం నుంచి 2016-17వ సంవత్సరానికి ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి ఆదాయ, వ్యయాల Financial Statement మీద మాట్లాడడానికి నాకీ అవకాశం ఇచ్చిన తమరికి ముందుగా నా ధన్యవాదాలను తెలియజేస్తున్నాను. శాసనపరిషత్తులో బడ్జెట్‌ను ప్రవేశపెట్టినటువంటి మంత్రివర్యులు ఆంగ్లంలో అనర్గళంగా మాట్లాడగలిగినప్పటికీ మాతృభాషాభిమానంతో తెలుగు భాషలో ప్రసంగించినందుకు నా తరఫున మరియు తెలుగు ప్రజల తరఫున వారికి నా ధన్యవాదాలను తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, బడ్జెట్‌కు సంబంధించినటువంటి రూపాయి రాకడ, రూపాయి పోకడ అనేటటువంటి అంశాలకు వచ్చినపుడు బడ్జెట్ మొత్తం రూ. 1,35,689 కోట్లకు ఇవ్వడమనేది గత బడ్జెట్ కంటే 20.9 శాతం అధికంగా ఇవ్వడం జరిగింది. అలాగే, రెవెన్యూ వసూళ్లు గురించి మనం ఆలోచించినట్లయితే రూ.1,10,578 కోట్లుగా చూపించారు. ఆ సంఖ్యను గత సంవత్సరంతో పోల్చుకున్నప్పుడు 22.4 శాతం అధికంగా ఉంది. మొత్తం మీద 2016-17 సంవత్సరంలో రెవెన్యూ లోటు రూ. 4,868 కోట్లు, ఆర్థిక లోటు రూ.20,497 కోట్లు ఉన్నది. ఈలోటును ఏవిధంగా పూరిస్తారో అనేదానికి సంబంధించినటువంటి విషయాల్లో పరోక్షంగా ప్రజలపై పన్నులు వేయడం ద్వారా రూ. 26 వేల కోట్ల వరకూ ప్రజలు భారం మోయడానికి సిద్ధంగా ఉండవలసినటువంటి అవసరముందని ఈ బడ్జెట్ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తుందని ఈ సందర్భంగా నేను మనవిచేస్తున్నాను.

అధ్యక్షా, ప్రత్యక్ష పన్నులు ఎగవేత మొత్తం రూ. 7 లక్షల కోట్లు ఉందని కాగ్ చెప్పడం జరిగింది. 2014-15 సంవత్సరం నాటికి ఈ పన్నుల ఎగవేత మొత్తం రూ. 5.75 లక్షల కోట్లుంటే, ఈ సంవత్సరానికి అది రూ. 7 లక్షల కోట్లకు పెరిగింది. అంటే, పన్నుల ఎగవేత యొక్క వృద్ధిరేటు ఊహాతీతంగా పెరుగుతున్నటువంటి పరిస్థితులలో పన్నులు ఎగవేసే వారి నుంచి వసూలు చేసే నియంత్రణ ఏదైతే ఉన్నదో రోజురోజుకీ అది బలహీనపడుతున్నది. నోరులేని ప్రజలపై భారం మోపే కార్యక్రమం పరోక్ష పన్నులను

వేయడం ద్వారా మనకు కనపడుతోంది. ఇది దోపిడీ దారులకు, పెట్టుబడి దారులకు, పన్నులు ఎగగొట్టే వారికి, కార్పోరేట్ రంగానికి సానుకూలంగానూ, కష్టజీవులకు, న్యాయంగా, నీతిగా, నిజాయితీగా ఉంటూ పన్నులను రెగ్యులర్‌గా కట్టేవారికి, 'at source' deduct అయ్యేవారికి, పరోక్ష పన్నుల రూపంలో punishment పడుతోంది.

అధ్యక్షా, రూపాయి రాకడ అంటే, కేంద్రం నుంచి వచ్చే గ్రాంట్లు, లోన్లు, పన్నుల వసూలే కదా? దానిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వచ్చే వాటాగానీ, మన పరోక్ష పన్నుల ద్వారా వచ్చేటటువంటి వాటా గానీ, బడ్జెట్‌లో ప్రతిపాదించినటువంటి రూపాయి రాకడకు ఏమాత్రం సపోర్ట్ చేయడం లేదు. మొత్తం కేంద్రం నుంచి రూ. 26 వేల కోట్లు గ్రాంట్లు వస్తాయని, రావాలనే కోరికను మాత్రం ఈ ప్రభుత్వం ప్రకటిస్తూ ఉంది. ఇది కాకుండా, రాజధాని అమరావతికి, పోలవరం ప్రాజెక్టుకు బడ్జెట్‌లో కేంద్రం నుంచి సహాయం వస్తుందనేటటువంటి ఆశాభావంతో ఈ ప్రభుత్వం ఉన్నది. గత రెండు, మూడు బడ్జెట్‌లలో కూడా మనకు చట్టప్రకారంగా గానీ, న్యాయప్రకారంగా గానీ, పార్లమెంటులో చేసినటువంటి హామీల ప్రకారంగా గానీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేంద్రం నుంచి వారు ఇవ్వవలసిన నిధులు ఇవ్వలేకపోతున్నారు. రాష్ట్రం ప్రభుత్వం అక్కడ నుంచి రావలసిన నిధులను రాబట్టలేకపోతున్నది. దానివల్ల అల్టిమేట్‌గా ఆంధ్రప్రదేశ్ ప్రజలమీద తీవ్రమైన ప్రభావం పడి భవిష్యత్తు అంధకారంలా మారేటటువంటి పరిస్థితి ఏర్పడుతున్నది.

అధ్యక్షా, 2005 నుంచి 2010 వ సంవత్సరం వరకూ కేవలం ఆంధ్రప్రదేశ్‌లోని 13 జిల్లాల్లో వ్యవసాయ రంగంలో, తయారీ రంగంలో మరియు సేవా రంగంలో అభివృద్ధి ఏవిధంగా ఉన్నదనేటటువంటి వివరాలను నేను ప్రస్తావించదలచుకున్నాను. వ్యవసాయ రంగంలో 2005 నుంచి 2010 వ సంవత్సరం వరకూ వృద్ధిరేటు 6.5 శాతంగా ఉంది. 2010 నుంచి 2015 సంవత్సరం వరకూ వృద్ధిరేటు 6.5 నుంచి 6.15 కు పడిపోయింది. గతంలో 5 సంవత్సరాలకు, ఇటీవల 5 సంవత్సరాలకు ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న 13 జిల్లాలకు సంబంధించిన సమాచారం తీసుకుంటే, వృద్ధిరేటు 6.5 నుంచి 6.15 శాతానికి పడిపోయిన గణాంకాలు ప్రభుత్వం వద్ద కూడా ఉన్నాయి. తయారీ రంగం, మేకిన్ ఇండియా, ఎక్స్‌పోర్ట్ ఓరియంటెడ్, స్పెషల్ ఎకనమిక్ జోన్లు, ల్యాండ్ బ్యాంక్, విదేశీ పెట్టుబడులు పెద్దగా మనం ఆశ పెట్టుకున్నటువంటి వ్యవహారానికి మనం చూసినట్లయితే, 2005 నుంచి 2010 వ సంవత్సరం వరకూ తయారీ రంగంలో 9 శాతం వృద్ధిరేటు ఉంది. 2010 నుంచి 2015 వ సంవత్సరం వరకూ తయారీ రంగంలో వృద్ధిరేటు 3 శాతం మాత్రమే ఉంది. తయారీ రంగం గురించి, మేకిన్ ఇండియా గురించి మనం మాట్లాడుకునేటప్పుడు ఈ statistical data తయారీ రంగంలో మన 13 జిల్లాల్లో 2005 నుంచి 2010 వ సంవత్సరం వరకూ 9 శాతం ఉంటే, 2010 నుంచి 2015 వ సంవత్సరం వరకూ 3 శాతం మాత్రమే వృద్ధిరేటు ఉన్నది.

మ 12.10

ఇక ఎక్కువగా కంట్రిబ్యూట్ చేస్తున్నది సర్వీస్ సెక్టార్. 2005 నుంచి2010వరకు సర్వీస్ సెక్టార్‌లో 9శాతం గ్రోత్ రేటు ఉంటే 2010 నుంచి 2015 సంవత్సరం వరకు 6.53శాతానికి పడిపోయింది. ఎకానమీ యాస్ ఎ హోల్‌గా అగ్రికల్చర్, తయారీరంగం, సర్వీస్ సెక్టార్‌లో 2005 నుంచి 2010, 2010 నుంచి 2015 సంవత్సరాల వరకు పరిశీలిస్తే డిక్లెయిన్ 6.6 శాతం నుండి 4.9 శాతానికి వచ్చేసింది. కాబట్టి ఎకానమీలోని ప్రాథమిక రంగాలనుంచి ఎక్కడైతే ఆదాయం వస్తుందో, ఎక్కడైతే మనం గ్రోత్‌రేటును లెక్క వేసుకోవాలో ఎక్కడైతే భవిష్యత్తు మీద పునాదులు నిర్మించుకోవాలో అక్కడ ఈ మూడు సెక్టార్లలో డిక్లెయిన్ అవుతున్న నేపథ్యంలో ఈ బడ్జెట్‌ను మనం పరిశీలన చేయాల్సిన ఆవశ్యకత ఉన్నది. Economics is Economics. దీంట్లో రాజకీయాలంటే అది వేరే విషయం. పొలిటికల్ ఎకానమీ గురించి మాట్లాడడంవేరు. Political economy is a science. కానీ Economics of politics మాట్లాడితే అది

రాజకీయం. అయితే నేను సైన్సు గురించి మాట్లాడుతున్నాను. రాజకీయ కోణంతో మాట్లాడడంలేదు. కళ్ళున్నటువంటి వాళ్ళకి, చూపున్నటువంటి వాళ్ళకి, చూడగిలిగినటువంటి వాళ్ళకి ఈ స్టాటిస్టిక్స్‌మీద ఆధారపడి 13.2 అభివృద్ధిరేటుని ఏ విధంగా అంచనా వేయగలుగుతాము. ఎక్కడ్నించి మనకు వనరులు వస్తాయి. ఈ విషయంలో ప్రజలకు సరైన సందేశం ఇవ్వడంలేదు.

మన 13 జిల్లాలు ప్రధానంగా వ్యవసాయక రాష్ట్రం. ఈ వ్యవసాయక రాష్ట్రంలో మన రికార్డు ఏమిటంటే ఆంధ్రప్రదేశ్ 13 జిల్లాలలో భూ వినియోగంయొక్క ప్యాట్రన్ మారిపోతున్నది. చాలా తీవ్రమైన ప్యాట్రన్‌లో మార్పులు వస్తున్నాయి. ఒక ఏడెనిమిది సంవత్సరాల క్రితం మా రైతు సంఘం తరఫున మేము కర్నూలు, శ్రీకాకుళం జిల్లాలలోనూ, మరొక తెలంగాణ జిల్లాలోనూ మేము పరిశీలించాము. కర్నూలు, శ్రీకాకుళం జిల్లాలలో 25 శాతం పంటలు పండే భూమి రియల్ ఎస్టేట్‌లోకి, ఇంజనీరింగ్ కాలేజీల్లోకి, ఉద్యానవనాల్లోకి, కాగితాల తోటలు పెంచడానికి మారిపోతూ వచ్చింది. మా దగ్గరున్న లెక్క ప్రకారం గత ఏడు సంవత్సరాల్లో 50 లక్షల హెక్టార్లు నికరసాగు తగ్గింది. ఒకటీ, రెండు కాదు. దాదాపు ఒక కోటి ఎకరాలు, రెండు, మూడు కోట్ల ఎకరాలు పంటభూమి ఉంది కనుక మనం సాగుచేసుకుందామనుకున్న ఏడు సంవత్సరాలలోపల 50 లక్షల హెక్టార్లంటే దాదాపు కోటి ఎకరాల భూమి వ్యవసాయం నుంచి షిఫ్ట్ చేయబడింది. 2008–09 సంవత్సరాల్లో 67 లక్షల హెక్టార్లు పోయాయి. ఇతర రంగాలకంటే రియల్ ఎస్టేట్, పరిశ్రమలు, ప్రాజెక్ట్స్, రహదార్లకు 18.33లక్షల హెక్టార్ల భూమి వినియోగంలో ఉండేది. 2014–15 సంవత్సరానికి ఒక ఏడు సంవత్సరాల తరువాత చూస్తే ఇప్పుడు 62.35లక్షల హెక్టార్లు మాత్రమే ఉంది. అంటే టోటల్‌గా చూసినప్పుడు మనకు 50 లక్షల హెక్టార్లు పోయింది. కాబట్టి నేను మనవి చేస్తున్నదేమంటే ఇతర అవసరాలకు వినియోగబడుతున్నటువంటిది 2014–15న 20 లక్షల హెక్టార్లంటే గత అయిదు సంవత్సరాల క్రితం అది 18లక్షల హెక్టార్లే ఉంది. అంటే వ్యవసాయం నుంచి భూమి తరలిపోతున్న నేపథ్యంలో రాష్ట్రంలో 63, 67శాతం మంది వ్యవసాయం మీద ఆధారపడి ఉన్న పరిస్థితుల్లో వ్యవసాయమనే దానిపై సరైనటువంటి శ్రద్ధ, అవగాహన మన రాష్ట్రానికి లేదనే విషయం స్పష్టమవుతోంది.

రాజధాని అమరావతి కోసం రెండు, మూడు, నాలుగు పంటలు పండే భూమిని మనం మార్పుచేశాము. ఇది అవసరమా, కాదా అనేది వేరే అంశం. భూమి వినియోగానికి సంబంధించి కృష్ణా, గుంటూరు జిల్లాలలో అత్యంత కీలకమైన, సంపద సృష్టించి, పంటలు పండించి ఆంధ్రప్రదేశ్‌ను అన్నపూర్ణ అనే బిరుదుకు సార్థకత ఇచ్చే ఈ ప్రధానమైన భూమిని వ్యవసాయం, రైతులు, భూ వినియోగ కోణాల నుంచి పరిశీలించినప్పుడు ఈ విధంగా జరుగుతోంది. అలాగే సెజ్‌ల పేరుతో అనేక భూములు కేటాయించాము. అవి నిరుపయోగంగా అలాగే పడిపోయి ఉన్నాయి. ఈ విధంగా భూ సమీకరణతో, భూ బ్యాంకులనే పేరుతో వ్యవసాయం నుంచి వ్యవసాయేతర ప్రయోజనాల కోసం భూమిని వినియోగించుకోవడమనేటటు వంటిది ఒక ప్రమాదకరమైన సంకేతాన్నిస్తోంది. దీనివల్ల ఆహార భద్రతను ప్రశ్నార్థకం చేస్తోంది. కాబట్టి దీనిని పరిశీలించాల్సిన అవసరముంది. మనకు ఆహార పంటలు బాగా ఉన్నాయని చెప్పుకుంటున్నాం. మన ప్రభుత్వం ప్రకటించిన లెక్కల ప్రకారంగా రైతు సంఘాలన్నీ కూడా ఫెడరేషన్స్ ద్వారా ప్రకటించిన లెక్కల ప్రకారంగా భారతదేశంలో ఈరోజుకి 30కోట్లమంది ఒక్కపూట మాత్రమే భోజనం చేస్తున్నారనే విషయం మనకు అర్థమవుతోంది. ఈ 30కోట్లమంది రెండు పూటలా భోజనం చేయడం మొదలుపెడితే మన దగ్గరున్నటువంటి ఆహార నిల్వలు, పంటలు, పంట దిగుబడి, ఉత్పత్తిరేటుకు సరిపోకుండా మన దేశం, రాష్ట్రం ఆహార సమస్యకు గురవుతోంది. దీనిని దృష్టిలో పెట్టుకోవాలని మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, వైద్య ఆరోగ్య రంగాల కేటాయింపులకు సంబంధించి డబ్బులు పెంచినప్పటికీ కూడా గ్రామీణ ప్రాంతంలో ఉండే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు కానీ, కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్ మీద కానీ ప్రభుత్వం యొక్క పెట్టుబడులు తగ్గిపోయాయి. గతంలో రూ.208 కోట్లు పెడితే ఈసారి రూ.190కోట్లు మాత్రమే పెట్టడం జరిగింది. కుష్టువ్యాధి నిర్మూలన ప్రాజెక్టుకు సంబంధించి 2015-16 బడ్జెట్‌లో రూ.9 కోట్లు కేటాయిస్తే ఈసారి మొత్తానికే దాన్ని రద్దు చేసేశారు. అలాగే హెచ్ఐవి ఎయిడ్స్ విషయంలో మన రాష్ట్రం ప్రథమ అయిదు రాష్ట్రాల్లో ఉన్న నేపథ్యంలో గత సంవత్సరం రూ.50కోట్లు కేటాయిస్తే ఈ సంవత్సరం రూ.20కోట్లకే తగ్గించారు. అలాగే మలేరియా నిర్మూలన కింద చూస్తే గత సంవత్సరం రూ.10.56కోట్లు పెడితే ఈసారి అసలు ఏమీ పెట్టలేదు. బోదకాలుకి సంబంధించిన నిర్మూలనకు గత బడ్జెట్‌లో రూ.5.02కోట్లు కేటాయిస్తే ఈ సారి ఆ పద్దునే ఎత్తేశారు. కాబట్టి విశాఖలోని మెడికల్ సైన్సెస్‌ను 2016 సంవత్సరంలో ప్రారంభించాలి. విజయవాడ, కర్నూలు జిల్లాలలోని జిల్లా ఆసుపత్రులు, జనరల్ ఆసుపత్రులను అప్‌గ్రేడ్ చేయాల్సిన అవసరముంది. గత బడ్జెట్‌లో రూ.4612కోట్లు, ఇప్పుడు రూ.5759కోట్లు పెట్టినప్పటికీ ఈ ఆసుపత్రులను అప్‌గ్రేడ్ చేయడానికికానీ, వైజాగ్‌లో మెడికల్ సైన్సెస్ సంస్థను తీసుకురావడానికికానీ మన ప్రభుత్వం తరఫునుంచి ఇన్‌వెస్ట్ చేయాల్సిన అమౌంట్‌కు, కేటాయించిన అమౌంట్‌కు ఏమాత్రం సరైందికాదు. 2016 సంవత్సరంలో ప్రారంభమవుతుందనే నమ్మకాన్ని ఇది వమ్ముచేసే పద్ధతిలో ఉన్నదని నేను మనవి చేస్తున్నాను. గ్రామీణ ప్రజా వైద్య రంగాలకి ప్రత్యేకించిన దృష్టితో బడ్జెట్ కేటాయింపుల్లో ఇంప్రూవ్‌మెంట్ లేకపోతే ఇదంతా కూడా నష్టపోతుంది. అయితే ఈ ఆరోగ్యరంగానికి సంబంధించిన దాంట్లో వైద్యానికే ఎక్కువ కేటాయింపులు జరిగాయి. నేను, గౌరవ సభ్యులు బొడ్డు నాగేశ్వరరావు కలిసి విజయవాడలో జరిగిన ఆరోగ్య, వైద్యరంగాలకు చెందిన నిపుణులతో ఒక సమావేశాన్ని నిర్వహించి బడ్జెట్ మీద చర్చించడం జరిగింది.

మ.12.20

బడ్జెటులో ఆరోగ్యం మీద కంటే, వైద్యం మీద ఎక్కువ ఖర్చు బెట్టారని వారందరూ చెబుతున్నారు. ప్రివెంటి వ్ మెడిసిన్స్‌కి గానీ, ప్రివెంటివ్ ప్రాక్టీసెస్‌కి గానీ, గ్రామీణ వైద్యానికి గానీ దీనిలో కేటాయంపులు లేవు. ఉన్నటువంటి ఈ రూ.5వేలకోట్లు కూడా ఎప్పటిలానే సంప్రదాయంగా పెట్టడం జరిగింది. ఇది ఆరోగ్య రంగానికి, ప్రైవేటు వైద్య రంగానికి తీవ్రమైన నష్టం కలిగించే సమస్య అని మేము అభిప్రాయపడుతున్నాము. నేను కొన్ని విషయాలు మీ దృష్టికి తీసుకువస్తాను. అవేమంటే, ఎస్సీ,ఎస్టీ సబ్ ప్లాన్ నిధులకు చట్టం చేశాము. అయితే దానిలో జనాభా పరంగా నిధులు కేటాయించి, ఖర్చు చేయవలసిన అవసరం ఉంది. 2015-16వ సంవత్సరంలో జనాభా నిష్పత్తి పరంగా నిధులు కేటాయించినప్పటికీ, వాటిని ఖర్చు మాత్రం చేయలేదు. దానిలో రూ.2 వేల కోట్ల రూపాయల వరకు మిగిలాయి. ఆ నిధులను 2016-17వ సంవత్సరపు బడ్జెటులో కలుపలేదు. ఎస్సీ, ఎస్టీలకు తీవ్రమైన అన్యాయం జరుగుతుందని, ఈ లోపాన్ని ప్రభుత్వం సవరించుకోవాలని నేను మనవి చేస్తున్నాను.

వ్యవసాయశాఖ మంత్రిగారు కూడా సభలోనే ఉన్నారు. వారు వ్యవసాయ అనుబంధ సంస్థలకు, వాటి అభివృద్ధికి సంబంధించి కేటాయించిన వాటి గురించి చాలా ఎక్కువ లెక్కలు చెప్పారు. నీటి సౌకర్యాలు కల్పించి రొయ్యల చెరువులు, చేపల చెరువులు వీటికి సంబంధించిన శాస్త్రీయమైన ఉత్పత్తిని చేసి, ఉత్పత్తిని ఏ దేశాలకైతే మనం ఎగుమతి చేస్తున్నామో, ఆ దేశాల రిక్వైర్‌మెంట్స్‌ని, స్టాండర్డ్స్‌ని, ట్రాన్స్‌పోర్ట్‌ని, పంక్చువాలిటీని, టాక్సేషన్‌ని అర్థం చేసుకుని దీనిని టెక్నికల్‌గా పరిష్కారం చేయాలి. అలా చేయకుండా డబ్బులు, చెరువులు అంటే 35 శాతం వృద్ధి ఎక్కడి నుంచి వస్తుంది. వ్యవసాయాన్ని వదిలేసి, వ్యవసాయేతర రంగాలైన మాంసం, చేపలకి సంబంధించిన రంగాలలో 35 శాతం అభివృద్ధి

చూపిస్తామంటున్నారు. 35 శాతం దానికి కాంట్రిబ్యూట్ చేయాలంటే, ఎన్ని కోళ్లను పెంచాలి, ఎన్ని పౌల్ట్రీఫామ్స్ కావాలి, వాటి అభివృద్ధికి కావలసిన మెషినరీస్, ఆహారం వంటివి చూసుకోవాలి. ఈ రంగాలకు గత సంవత్సరం కేటాయించిన దానిని కొనసాగించడమే కష్టమయ్యేట్లుగా ఉంది. అనేక మంది వీటికి సంబంధించి కొటేషన్స్ చెబుతున్నారు. అవన్నీ ఏమి కొటేషన్సో, బడ్జెట్‌కి ఏవిధంగా సంబంధమో వారికే తెలియాలి. నేను రైతు గురించి విశ్వకవి శ్రీ రవీంద్రనాథ్ ఠాగూర్ చెప్పిన విషయాన్ని చెబుతాను. దాని నుంచి మనందరం కూడా గుణపాఠం నేర్చుకోవాల్సిన అవసరం ఉంది. అదేమిటంటే,

"This man standing, bowing his head without speaking any word, on his pale face stories of pain and gloom of many centuries is written. Any amount of weight can be put on his shoulder, slowly weeps till his breath lasts. Then, after he transfers the burden to his siblings. For generations he never knows what is grace or disgrace for him. Somehow with few pieces of bread, facing all troubles he keeps up his survival with all his inhuman sufferings and attacks. Even then, he does not know where to go and where to approach for justice. Only he remembers the God of poor with deep sorrow. Calls him and dies without making a noise."

"This man standing, bowing his head without speaking any word.." అంటే మన దేశంలో ఉన్న రైతు తలవంచుకుని ఏమీ మాట్లాడకుండా నడుం వంగిపోయి నిలబడి ఉన్నాడు. "On his pale face stories of pain and gloom of many centuries is written." అతని తెల్లబోయిన ముఖం మీద తరతరాలుగా గూడుకట్టుకున్నటువంటి నిర్లక్ష్యం, బాధ రాసి ఉన్నది. "Any amount of weight can be put on his shoulder,…" ఆరైతు అనే వాడి మీద బడ్జెటు రూపంలోనో, ట్యాక్స్ రూపంలోనో, సాగునీటి పేరుతోనో భారం వేసినా, మారు మాట్లాడకుండా ఆభారం మోయడానికి అతను సిద్ధంగా ఉన్నాడు. "slowly weeps…" పెద్దగా ఏడిస్తే ఎవరైనా ఏమన్నా అనుకుంటారేమోనని చాలా నిశ్శబ్దంగా ఏడుస్తాడు. అతని హృదయం నుంచి ఏడుస్తాడు. కళ్లవెంట నీళ్లు రాకుండా ఏడుస్తాడు. "Till his breath lasts…" చివరి శ్వాస వరకు కూడా అలాగే అతను జీవిస్తాడు. "Then, after he transfers the burden to his siblings…." అతనే కాకుండా, ఆ భారాన్ని, కన్నీళ్లను, ఆ బాధను తనయొక్క వారసులకు కూడా అందిస్తాడు. "For generations he never knows what is grace or disgrace for him…." ఏది మంచి, ఏది దయ, ఏది అనుకూలం, ఏది వ్యతిరేకం, దేనిమీద మనం తిరస్కరించాలి అనేది అతనికి తెలియదు. "Somehow with few pieces of bread, facing all troubles he keeps up his survival…" ఒక్క ముక్క దొరికితే అదే మహాప్రసాదమని జీవితాన్ని కొనసాగిస్తాడు. "with all his inhuman sufferings and attacks. Even then, he does not know where to go and where to approach for justice. Only he remembers the God of poor with deep sorrow. Calls him and dies without making a noise." కర్మని నమ్ముకుని దేవుడు నా ముఖం మీద ఇలా రాశాడని, కన్నీళ్లను నింపుకుని అతను అలా చనిపోతూనే ఉన్నాడు. రైతు అలా జీవిస్తూనే ఉన్నాడని విశ్వకవి శ్రీ రవీంద్రనాథ్ ఠాగూర్ చెప్పారు.

అయితే ఈ విషయంలో బ్రిటీష్ వారి కాలంలో జరిగిన దానిని పక్కన పెడితే, మనదేశంలో స్వాతంత్ర్యం వచ్చిన తరువాత జరుగుతున్న దేమిటి? మన ఆంధ్రరాష్ట్రంలో జరుగుతున్నదేమిటి? మనకు హరిత విప్లవం వచ్చిన తరువాత జరుగుతున్నదేమిటి? ఈరోజుకి కూడా రైతులు గిట్టుబాటు ధర లేక ఇన్‌పుట్ సబ్సిడీ రాక ఆత్మహత్యలకు గురవుతూ ఉన్నారు. గత 15 సంవత్సరాలలో5 లక్షల మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. వారు ఆత్మహత్య చేసుకున్నప్పుడు అమర్త్యసేన్ గారు ఒక థీమ్ రాశారు. అందుకు ఆయనకు నోబెల్ ప్రైజ్ కూడా వచ్చింది. ఆయన ఏమిరాశారంటే, పంటలు పండటం, తినడం, తినకపోవడం వంటి విషయాలలో రైతులు ఆత్మహత్యలు చేసుకోరు, 1930వ సంవత్సరంలో పెద్ద కరవు వచ్చినప్పటికీ, వలసలు జరిగినప్పటికీ, విదేశాలకు ట్యాంకులలో వెళ్లిపోయినప్పటికీ ఒక్క రైతు కూడా ఆత్మహత్య చేసుకోలేదు. ఆత్మహత్య చేసుకునే పరిస్థితి రైతుకు ఎందుకు వచ్చిందంటే, వ్యవసాయంలో

పెట్టుబడిదారీ విధానం, క్యాపిటలిస్ట్ మోడ్ ఆఫ్ ప్రొడక్షన్, కమర్షియల్ ప్రొడక్షన్, ఎగుమతి-దిగుమతులు, లాభాలు-నష్టాలు అనేటువంటి అంశాలు డామినెంట్ రోల్ ప్లే చేస్తున్న క్రమంలో ఈ రకమైన పరిస్థితి వచ్చింది. తదనంతరం ఈ విషయంలో స్వామినాథన్ కమిటీని వేయడం జరిగింది. ఆకమిటీ ఇచ్చిన రిపోర్టు మేరకు తెలుగుదేశం పార్టీ వామపక్షాలందరితో పాటు, దానిని అమలు చేయాలని పోరాటం చేసింది. జయతీఘోష్ రికమెండేషన్స్, స్వామినాథన్ కమిటీ ఇచ్చిన రిపోర్టు అమలు విషయంలో తెలుగుదేశం పార్టీ మిగిలిన వామపక్షాలందరితో ఢిల్లీ కూడా వెళ్లి పోరాటం చేసింది. అయితే, ఈ ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాలు పూర్తయి, మూడో సంవత్సరంలోకి అడుగిడుతున్నది. కానీ, రైతు విషయంలో అపోజిషన్‌లో ఉన్నప్పుడు ఒక మాట, పొజిషన్‌లో ఉన్నప్పుడు ఒక మాట మాట్లాడుతున్నారు.

శ్రీ ద్వారపురెడ్డి జగదీశ్వరరావు(స్థానిక సంస్థలు – విజయనగరం): అధ్యక్షా, ఆయన రాజకీయాల గురించి మాట్లాడుతున్నారా? రాజనీతి శాస్త్రం గురించి మాట్లాడుతున్నారా?

శ్రీ పి.జె. చంద్రశేఖర రావు : అధ్యక్షా, వారు ప్రభుత్వాన్ని పొగడాలని కోరుకుంటారు. పొగడకుండా ఏం మాట్లాడినా కానీ వారికి తప్పుగా ఉంటుంది. నేను చెప్పినవన్నీ వేదమని నేను అభిప్రాయ పడడం లేదు. నేను చెప్పినవి ఖండించడానికి వారికి పూర్తి అధికారం ఉంది. మాట్లాడేటప్పుడు మాత్రం intoleranceలోకి నన్ను దయచేసి నెట్టొద్దని వారికి మనవి చేసుకుంటున్నాను. నిన్న రాయలసీమ సాగునీటికి సంబంధించిన అభిప్రాయాలను మాకు మంత్రిగారు తెలియజేశారు. క్రిందటి ఏడాది బడ్జెటులో 7.9శాతం సాగునీటి రంగానికి కేటాయించగా, దానిని ఈ బడ్జెటులో 5.88 శాతానికి తగ్గించారు.

మ. 12.30

అధ్యక్షా, సాగు నీటి రంగానికి అత్యంత కీలకమైనటువంటిది నీటికోసం కన్నీటితో ఎదురుచూస్తున్న ప్రజలు ఉన్నటువంటి పరిస్థితులలో గత ఏడాది కంటే, ఈ ఏడాది దాదాపు 0.9 శాతం ఏ విధంగా తగ్గించారు? మీరు 7 ప్రాధాన్యతా నీటి ప్రాజెక్టులను తీసుకున్నామని ప్రకటించి, వాటిని 2016వ సంవత్సరం లోపల పూర్తిచేస్తామని చెప్పారు. దీనిని ఏ విధంగా, ఎప్పటిలోగా పూర్తి చేస్తారో చెప్పలేదు. ఇక పోలవరానికి సంబంధించి చూసినట్లయితే, అసలు ఆ ప్రాజెక్టు విషయంలో ప్రభుత్వానికి ఎందుకంత కన్‌ఫ్యూజన్. కేంద్రప్రభుత్వంతో మాట్లాడి 2018 లోపల ఆ ప్రాజెక్టును పూర్తిచేస్తామని చెప్పారు. ఏ విధంగా పూర్తి చేస్తారు? మీరు ఎలా పూర్తి చేస్తారో చెయ్యండి, దానికి మా పూర్తి సహకారం ఇస్తామని, మా ఇంజనీర్లని ఇస్తామని, మా మ్యాన్‌పవర్‌ని ఇస్తామని చెప్పి, ఆ నెత్తిమీద భారం వేస్తే ఎలా? అందరూ కలిసి ఆ ప్రాజెక్టు మనకు వచ్చే విధంగా ఎలా పట్టుకోవాలో అలా పట్టుకుని పని చేయించుకునే అవకాశం ఈ ప్రభుత్వానికి ఉంది. దానిని అలా వదిలిపెట్టేసి, వాటిని మన నెత్తిన వేసుకుని బడ్జెట్‌లో వాటికి దాదాపు 3,000కోట్ల చిల్లర కేటాయించారు. అసలే మన ప్రభుత్వం దగ్గర డబ్బులు లేని పరిస్థితులలో ఇంత ఖర్చు పెట్టి, దీనికి మళ్ళీ డీపీఆర్ ఇచ్చి, వారి దగ్గర నుంచి ఈ కార్యక్రమాన్ని తీసుకుని పెట్టవలసిన అవసరం ఏమిటి?

మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్ : చంద్రశేఖర రావు గారు ఇప్పుడు we are also following the news and we know what is happening in the State. ఇప్పుడు ఆయన నేను రెడీగా ఉన్నాను, నేను హ్యాండోవర్ చేస్తానని చెప్పిన సబ్జెక్టును మళ్ళా ఇప్పుడు వక్రభాష్యాలు చెబుతూ దానిపైన మాట్లాడడం, ఉన్న సమయాన్ని వృథా చేసుకోవడం ఎందుకు? ఒక సబ్జక్టు గురించి మీరు మాట్లాడుతున్నప్పుడు ఈ విషయం అసెంబ్లీలో జరిగింది. దీనిని అందరం చూశాము. కేంద్రప్రభుత్వ నిధుల గురించి ముఖ్యమంత్రిగారు చాలా స్పష్టంగా సభలో మాట్లాడారు. మనం అదే విషయం పైన చర్చించి ఇక్కడ టైం వేస్ట్ చేసుకుంటే మనకు ఏం వస్తుంది? Please, conclude within five minutes and don't waste the time.

శ్రీ పి.జె. చంద్రశేఖర రావు :  5 నిముషాలల్లో కష్టం సార్.

MR. DEPUTY CHAIRMAN : I Can't give you an additional time. ఇప్పటికే సమయం ఎక్కువయింది. త్వరగా పూర్తి చేయండి.

శ్రీ పి.జె. చంద్రశేఖర రావు : అధ్యక్షా, నా మనవి ఏమిటంటే, పోలవరానికి సంబంధించి ముఖ్యమంత్రిగారు చెప్పారు. దానికి నేను ఏమి అంటున్నానంటే, మీరు తీసుకుంటే ఇస్తానని అంటున్నారు. అసలు మేము చేస్తామని వారు అంటే, వారి దగ్గర నుంచి మీరు తీసుకుని తిరిగి వారికే ఇస్తామనడం ఏమిటి? ఈ విషయం నాకు ఏమీ అర్థం కావడం లేదు. ముఖ్యమంత్రిగారు చెప్పారు, మేము విన్నాము. మీరు చేయవలసింది ఏదో మీరు చేయండి. అది చేయకపోగా,చేయమని చెప్పవలసింది పోయి, ఇలా చేస్తే ఎలా?

MR. DEPUTY CHAIRMAN : Let him conclude.

శ్రీ వై.వి.బి. రాజేంద్రప్రసాద్ : అధ్యక్షా, పోలవరం ప్రాజెక్టు మనది. మన రాష్ట్రంలో ఉన్నది.

(అంతరాయం)

శ్రీ పి.జె. చంద్రశేఖర రావు : అధ్యక్షా, కృష్ణానదీజలాలను పంచేదానికి మెయిన్‌టైన్ చేసేదానికి రాష్ట్రంలోని జిల్లాలు–జిల్లాల మధ్య, ప్రాంతాలు–ప్రాంతాల మధ్య తేడాలు రాకుండా, గొడవలు జరగకుండా ఉండేదానికి రాష్ట్ర ప్రభుత్వం కృష్ణా రివర్ బోర్డ్‌ని ఏమైనా ఏర్పాటు చేస్తుందా? కృష్ణా నదికి వచ్చే నీరు ఎంత ఉంటోంది? ఎగువన ఉన్న వారు ఏ విధంగా నీటికి గండికొడుతున్నారు? క్రింద ఉన్న వారు మన నీటిని ఏ విధంగా లాక్కుపోతున్నారు. ప్రస్తుతం మనకు ఎటువంటి ఇబ్బందులు ఉంటున్నాయి? ఈ విషయాలన్నీ మినిట్ టు మినిట్ రికార్డు చేసి, రాష్ట్ర ప్రజల యొక్క అభిప్రాయాలను దృష్టిలో పెట్టుకుని, కృష్ణా రివర్ బోర్డ్‌ని ఏర్పాటు చేస్తే అది రాష్ట్రాలకు, ప్రజలకు ఉపయోగంగా ఉంటుంది. ఆ విషయాన్ని బచావత్ కమిటీకో, బ్రిజేష్ కమిటీకో కాకుండా, మన రాష్ట్రంలోనే కృష్ణానది రివర్ బోర్డ్‌ని ఏర్పాటు చేసుకుని, వారి అంగీకారం తీసుకుంటే సరిపోతుంది. ఈ రకంగా మనం ఆలోచించవలసిన అవసరం ఎంతైనా ఉంది. తమ ద్వారా నేను ఒక విషయాన్ని మనవి చేయదలచుకున్నాను. సరే, మీరు ఇక నన్ను మాట్లాడనిచ్చేట్లు లేరు.

MR. DEPUTY CHAIRMAN: Allegations should be reasonable. You have allocated 20 minutes time. What is your strength in the House and you are a single Member. How much time you will get ? For the past 35 minutes you are talking. But, again you are making an allegation that you are not giving proper time.

శ్రీ పి.జె. చంద్రశేఖర రావు : అధ్యక్షా, నేను ఏదైతే మాట్లాడాలని అనుకున్నానో దానిని ...

మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్ : అది కాదు కదా, ఎలా వస్తుంది? ఇంకా ఇంతమంది సభ్యులు మాట్లాడాలంటే how do you get the time? Basing on the strength only you will get the time. Beyond that we can’t. Again you are complaining that I am not giving proper time to you. మీ గొంతు నొక్కుతున్నామని, మాట్లాడించడానికి అవకాశం ఇవ్వలేదని చెప్పడం ఎంతవరకు సమంజసమో ఆలోచించండి.

శ్రీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు : (మైకు లేదు) కొన్నిచోట్ల ఎగ్జమ్షన్స్ ఇవ్వాలి సార్.

శ్రీ పి.జె.చంద్రశేఖర రావు : అధ్యక్షా, నేను మనవిచేయదలచుకున్నది ఏమిటంటే, సబ్జెక్టు మీద అందరు సుమతీ శతకమే చదవాలసి వచ్చినపుడు నువ్వు కేవలం 2 నిముషాలే చదువు, 20 నిముషాలు వద్దు అంటే ఎలా? నేను ఎలా చదువుతాను సార్? అందరూ చెప్పేది కూడా బడ్జెట్ గురించే. నేను మాట్లాడేది కూడా బడ్జెట్ గురించే. నన్ను మాట్లాడవద్దు అంటే కూర్చుంటాను. కనీసం నేను మాట్లాడేదానికన్నా న్యాయం చేయాలి కదా. అధ్యక్ష స్థానంలో ఉన్న తమరు ఈ అంశాలను పరిశీలించాలి కదా. రూల్సు ప్రకారమే మాట్లాడడం అంటే, రూల్సు, ప్రపోర్షన్ అది అంతా ఓ.కే. దానికి నేను కూడా బాధ్యుడనే. కానీ, on the given subject and on the given item దానికి సంబంధించిన ఐటమ్స్ మీద మాట్లాడతాను. బడ్జెట్‌కు సంబంధించి వ్యతిరేకంగా మాట్లాడితే అప్పుడు మీరు అనండి.

మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్ : సరే సార్, కంటిన్యూ చేయండి.

శ్రీ పి.జె. చంద్రశేఖర రావు : ఇక విద్యుత్ రంగానికి సంబంధించి మాట్లాడాలని అనుకుంటున్నాను. విద్యుత్తుకు సంబంధించి థర్మల్ పవర్ ప్రాజెక్టుకు సంబంధించిన నిర్మాణంలో తీవ్రమైన అవినీతి జరుగుతున్నదనే అభిప్రాయం ప్రజలలో ఉంది. అవినీతి ఉంటే ఆధారాలు చూపించమని మీరు అడగవచ్చు. ప్రభుత్వాన్ని నేను అడిగేదేమిటంటే ఆధారాలు చూపించడానికి నేను ఏమీ ఇంటిలిజెన్స్ డిపార్టుమెంట్‌ని కాదు, లేకపోతే నేను ఒక ఎన్‌ఫోర్స్‌మెంట్ డిపార్టుమెంటుని కాదు. ప్రజలలో, పేపర్లలో ఉన్నటువంటి వార్తల ఆధారంగాను, మీరు ఇచ్చిన సమాచారం ఆధారంగానే మాట్లాడుతున్నాను. ప్రభుత్వం ఇచ్చిన సమాచారం మేరకు చూస్తే, ఆంధ్రప్రదేశ్‌లో ఒక మెగావాట్ విద్యుత్తుకు రూ.6కోట్ల.3లక్షలు ఖర్చు పెడుతున్నారు. తెలంగాణలో రూ.4కోట్ల 40 లక్షలు ఖర్చు పెడుతున్నారు. గుజరాత్‌లో రూ.4కోట్ల 50 లక్షలు ఖర్చుపెడుతున్నారు. మన రాష్ట్రంలో ఇంత ఎక్కువ ఎందుకు అవుతోందనే అనుమానం సహజంగా ఎవరికైనా వస్తుంది. అసలు మనకు, పొరుగు రాష్ట్రాలకు ఉన్న లాజిక్ ఏమిటి? మనకే ఎందుకు ఎక్కువ ఖర్చు అవుతుంది? అసలు అంత డబ్బులు ఎక్కువ పెట్టి విద్యుత్తును ఉత్పత్తి చేయవలసిన అవసరం ఏమిటి? ఇందులో గోల్‌మాల్ జరగలేదని ఋజువు చేసుకోవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉంటుంది కానీ, మీరు ఆధారాలు చూపించమంటే మమ్మల్ని ఎవరు లోపలికి రానిస్తారు? కాబట్టి అది సాధ్యం అయ్యేది కాదు. మేము చెపుతున్న అలిగేషన్లు కానీ, ఆ చూపిస్తున్న ఆధారాలు కానీ, ఈ కేసులకు, ఈ ఆరోపణలకు ఒక prima facie ని ఆధారంగా చేసుకుని మేము అలిగేషన్లు పెడుతున్నాము. దీనికి సమాధానం చెప్పవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. అదేవిధంగా, సోలార్ ప్రాజెక్టుల విషయంలో కూడా జరుగుతున్నాయి.

రాజధాని నిర్మాణానికి సంబంధించి మా పార్టీ అందరికంటే ముందుగా విజయవాడ దగ్గర కృష్ణాజిల్లాలో నిర్మించాలని కోరుకున్నాము. ప్రభుత్వం కూడా కోరింది. కానీ, మనం నిజాయితీగా ఉండడమే కాదు, నిజాయితీగా ఉన్నట్లు కనిపించవలసినటువంటి, ప్రజలకు వివరించవలసినటువంటి నైతికమైన బాధ్యత ఎవరైతే అధికారంలో ఉంటారో వారికి ఉంటుంది. రాజధానిమీద కానీ, లేదా అనేక కరవు సమస్యల మీద కానీ, లేక ప్రత్యేక హోదాకు సంబంధించిన సమస్యల మీద కానీ, లోటు బడ్జెట్ విషయంలోను, పోలవరానికి సంబంధించి అత్యంత కీలకమైనటువంటి సందర్భాలలో ఎప్పుడైనా కూడా రాష్ట్ర ప్రభుత్వం కానీ, ఈ పార్టీ కానీ రాజకీయ పార్టీలు కానీ, ప్రజా సంఘాలు కానీ, రాజకీయ మేధావులు కానీ ఈ విషయాల గురించి చర్చించేందుకు వారి యొక్క అభిప్రాయాలను తీసుకునే దానికి రివర్స్‌గా ఉంది. ఇది ప్రజాస్వామ్యానికి విరుద్ధం. ప్రజలను వెంట తీసుకుపోవలసిన అవసరం ఉన్నది. కాబట్టి, మాకు అధికారం ఇచ్చారు, మాకు మెజారిటీ ఉన్నది, మేము పరిపాలించేటటువంటి బాధ్యత ఉన్నదని చెప్పి....

మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్ : శ్రీ పి. జె. చంద్రశేఖర రావు గారు ఒక్క నిముషం, శ్రీ వై.వి.బి రాజేంద్రప్రసాద్ మాట్లాడతారట.

శ్రీ వై.వి.బి. రాజేంద్రప్రసాద్ : అధ్యక్షా, గౌరవనీయులైన పెద్దలు శ్రీ పి.జె.చంద్రశేఖర రావు గారు చెపుతున్నట్లుగా, సార్, నాకు ఒక్క అవకాశం ఇవ్వండి. సార్, గౌరవ సభ్యులు వారి అభిప్రాయాలను వినడం లేదని, మా ప్రభుత్వం నియంతృత్వంగా ఉన్నదని, మా పార్టీ ఆ విధంగా చేస్తోందని అంటున్నారు. ఆయన దాదాపు 40 నిముషముల నుంచి చెపుతున్నారు. వారి అభిప్రాయాలను ప్రభుత్వం, మా పార్టీ సభ్యులు ఇక్కడ ఉన్న అందరూ వింటున్నారు. ఇంతకంటే డెమొక్రసీ ఎక్కడ ఉంటుంది? వారి అభిప్రాయాలను చెప్పమనే అంటున్నాము. వారు చెపుతున్నారు. ఆయన ఎన్ని వైల్డ్ ఎలిగేషన్లు చేసినా, ఆధారాలు లేకుండా ఎన్ని ఆరోపణలు చేసినా మేము సహనంతో వింటున్నామంటే, ఇది డేమొక్రసీ కాదా? మేము వినడం లేదా? లేక ప్రత్యేకంగా ఆయన్ని ఒక క్యాబిన్‌లో కూర్చోపెట్టి మాట్లాడాలంటే, ప్రభుత్వానికి ఈ విధంగా అందరితో మాట్లాడంటే కష్టం అవుతుంది. సభ ఉంది అందుకే సార్. మీ అభిప్రాయాలను మీరు చెప్పండి. మీరు చెప్పే సూచనలు, సలహాలు తీసుకుని ప్రభుత్వం ముందుకు వెళుతుంది. థాంక్యూ అధ్యక్షా.

శ్రీ పి.జె. చంద్రశేఖర రావు : వారి ప్రభుత్వం ఏ పద్ధతిలో పనిచేస్తున్నదో వివరించినందుకు ధన్యవాదాలు. కాబట్టి, నేను ఒకటి రెండు విషయాలను తమ ద్వారా తెలియజేయదలచుకున్నాను. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని 13 జిల్లాలలో నాకున్న సమాచారం మేరకు దాదాపు 14,000 పరిశ్రమలు మూతపడి ఉన్నాయి. అందులో జనపనార మిల్లుల దగ్గర నుంచి పౌల్ట్రీ పరిశ్రమలు, కెమికల్ మొదలైన పరిశ్రమలన్నీ మూతపడి ఉన్నాయి. ఈ మూసివేసిన పరిశ్రమలను తిరిగి పునరుద్ధరించేదానికి రాష్ట్రప్రభుత్వం దగ్గర ఏ విధమైన ప్రణాళిక లేకుండా పారిశ్రామికాభివృద్ధి అనేదానిని ఏ విధంగా చేస్తారు? వాటికి ఏ విధంగా ఏర్పాటు చేస్తారు? వాటికి సంబంధించిన వివరాలు ఏమీ లేవు? పారిశ్రామిక శాంతి, వర్కర్సు, యూనియన్స్ ఇది ఒక ప్రత్యేకమైన సబ్జక్టు.

మ.12.40

ఆ సబ్జెక్టులో ఇండస్ట్రియల్ రిలేషన్స్ అనేది ఒక International Phenomenon. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో యూనియన్ల నిర్మాణాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం suppress చేస్తున్నది. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మొత్తం 13 జిల్లాల్లో ఎన్ని ట్రేడ్ యూనియన్లు రిజిస్టరయ్యాయనే అంశాన్ని పరిశీలిస్తే, కార్మికుల ఐక్యతను, కార్మిక సంఘ నిర్మాణాన్ని ఈ ప్రభుత్వం అణచివేస్తోందనే మాట తప్పనిసరిగా మనం ఆమోదించి తీరవలసిందే. 1910 నుండి 1914 వరకు ఎన్ని ట్రేడ్ యూనియన్లు మన 13 జిల్లాల్లో రిజిస్టరయ్యాయి, ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ సంవత్సరంలో ఎన్ని ట్రేడ్ యూనియన్లు రిజిస్టరయ్యాయి? మేము ట్రేడ్ యూనియనిస్టులం కాబట్టి ఏ జిల్లాకు పోయినాసరే, 'సార్ మా ట్రేడ్ యూనియన్ రిజిస్టరు కాలేదు సార్. మీరు కమీషనర్‌తో మాట్లాడండి' అని అంటున్నారు.

అధ్యక్షా, మార్టూరు దగ్గర్లో ఒక కంపెనీ ఉంటే ఆ కంపెనీలో పనిచేసే వర్కర్లు ముప్పై సంవత్సరాల తరువాత యూనియన్‌గా రిజిస్ట్రేషన్ చేయించుకుందామని కమీషనర్ దగ్గరికి వెళితే, మీరు ఫలానా మంత్రి గారిని కలిసి ఆయన ఓకె చెబితే మీకు సర్టిఫికెట్ ఇస్తామని చెప్పారు. కాబట్టి, నేను కోరేదేమంటే డెమోక్రసీని హిపోక్రసీ క్రింద మార్చుకుని, మేం చెప్పిందే డెమోక్రసీ అనే వైఖరిని గనుక తీసుకున్నట్లయితే ఇబ్బంది కలుగుతుంది.

ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా కోసం నలుగురు ఆత్మహత్యలు చేసుకున్నారు. నిన్న మనం తీర్మానం కూడా చేశాము. ఎందుకు మనం తీర్మానం చేశాము? ఇక్కడ మనం చర్చించలేదు గాని, రెండుసార్లు తీర్మానం చేశాము. మొదటిసారి తీర్మానం ఏమయ్యింది? ఆ తీర్మానం మీద మీరు చూపిన చొరవ ఏమిటి? ఆ తీర్మానానికి కేంద్రం నుండి వచ్చిన జవాబేమిటి? నిన్న ఆ తీర్మానానికి ప్రతిగా ఇంకో తీర్మానం చేయాల్సిన అవసరమేమిటి? నిన్న చేసిన తీర్మానం రిమైండరా, లేక ఫ్రెష్షా, లేకపోతే ఇది సెకండా, లేదంటే ప్రతిసారి సభ జరిగినప్పుడల్లా ఆనవాయితీగా ఒక తీర్మానం చేయాలా? ఈ ప్రజాస్వామ్యం గురించి గొప్పగా చెప్పుకునే మనమందరం ఈ ఉభయ సభల్లో ఏకగ్రీవంగా ప్రభుత్వం తరఫున ప్రకటించిన దాన్ని శషభిషలు లేకుండా ఆమోదించి కేంద్రానికి పంపితే.. మీరు అక్కడా భాగస్వాములే, ఇక్కడ కూడా భాగస్వాములే. మరి మీ భాగస్వామ్యం దేనికోసం? ఇక్కడిచ్చినటువంటి ఈ తీర్మానాన్ని అక్కడ మడిచి బుట్టలో వేయడానికా? కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాన్ని ఈ విధంగా అవమానించి, రాష్ట్రానికి ప్రత్యేక హోదా, తదితర హామీలను ఇవ్వడంలో ఎంతో నిర్లక్ష్యం చేస్తున్న క్రమంలో కేంద్ర ప్రభుత్వం యొక్క వైఖరిని ఖండించడంలో గానీ, ప్రజల యొక్క హక్కులను సాధించడంలో గానీ ఈ రాష్ట్ర ప్రభుత్వం విఫలమైపోతున్న నేపథ్యంలో ప్రవేశపెట్టిన బడ్జెట్ ఏదైతే ఉందో ఇది పూర్తిగా ప్రజా వ్యతిరేకమైంది, ఆశించిన లక్ష్యాలను ఏమాత్రం అందుకోలేదు. ప్రజల యొక్క తీవ్ర దుర్భరమైన పరిస్థితులకు కారణభూతమైన పరిస్థితి ఉంది కాబట్టి ఈ పరిస్థితులను తిరిగి సవరించి ప్రజావసరాలకు అనుగుణంగా బడ్జెట్‌ని మాడిఫై చేయాల్సిందిగా మీ ద్వారా ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తున్నాను అధ్యక్షా.

శ్రీ కంతేటి సత్యనారాయణ రాజు: అధ్యక్షా, ఈ రోజు బడ్జెట్ కేటాయింపులు చాలా బాగున్నాయని మిమ్మల్నందర్నీ కూడా అభినందిస్తున్నాను. ఎందుకంటే, ఆ రోజుల్లో చంద్రబాబు నాయుడు గారు, నేను కూడా రూ.2000 కోట్ల బడ్జెట్‌ని చూశాము. ఇప్పుడు రూ.1,30,000 కోట్ల మేర బడ్జెట్‌ని చూస్తున్నాము. అయితే, ఇంత బడ్జెట్‌ని చూస్తామని ఎప్పుడూ అనుకోలేదు కూడా.

అధ్యక్షా, మన రాష్ట్రం విడిపోయిన తరువాత ఆర్థిక లోటు చాలా ఉంది. ఇప్పుడు రెవిన్యూస్ మనకి రూ.45,000 కోట్ల మేర వస్తుంటే, రూ.36,000 కోట్ల వరకు జీతాల చెల్లింపులకే పోతోంది. కాబట్టి, మనం కేంద్రం మీద ఆధారపడవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఒక్కసారిగా మనం ఏం చేయాలన్నా కూడా చేసే పరిస్థితి లేదు. అటువంటి సందర్భంలో కలహాల కాపురం కాకుండా ఒక అవగాహనకు వచ్చి పరిపాలన చేసుకుంటే మనం ముందుకు వెళతాము. నేను ఢిల్లీ వెళ్లినప్పుడు అనేకమంది మంత్రులను, ప్రధానమంత్రి గారిని కూడా కలవడం జరిగింది. వాళ్లు రీఆర్గనైజేషన్ యాక్టులో ఉన్న ప్రతి అంశాన్ని కూడా మేము తప్పకుండా అమలు చేస్తామని ఒక్కసారి మాత్రమే కాదు, ప్రతిసారీ కూడా చెబుతూ వస్తున్నారు.

ఇప్పుడు మన రాష్ట్రంలో 24x7 కరెంటు చాలా ప్రాచుర్యం చెందింది. ఇవాళ చంద్రబాబు నాయుడు గారు అధికారంలోకి వచ్చిన తరువాత ఆ విధంగా నిరంతరం కరెంటు వస్తోందనే నమ్మకం అందరికీ కలిగింది. అలాగే, పీయూష్ గోయల్ గారు అడిగినప్పుడు కూడా నేను కరెంటు సరఫరా చాలా బాగుందని కూడా చెప్పాను. మనం అలయెన్స్ పార్టనర్‌గా ఉండి కూడా చేయకపోతే ఎట్లాగనే భావంతో పైలెట్ ప్రాజెక్టుగా మూడు రాష్ట్రాలను తీసుకుంటే మనకి కూడా ఇవ్వడం జరిగింది. లోపాలను ఒక్కసారి గమనిస్తే శాండ్ విషయంలో ఎంత అపకీర్తి వచ్చిందనేది మీకు కూడా తెలుసు. కానీ, దాన్ని మనం పరిష్కరించే ప్రయత్నం చేస్తున్నాము.

మీరు ఆంధ్రప్రదేశ్‌కు ఏం చేస్తున్నారనే ఒక మాట అడిగితే వాళ్లు ఒక లిస్టు ఇచ్చారు. నేను కేంద్రమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ గార్ని, ప్రైమినిస్టర్‌గార్ని కలిసినప్పుడు స్పెషల్ ప్యాకేజీని ఇవ్వడానికి వాళ్లందరూ సిద్ధంగా ఉన్నారన్నారు.

అధ్యక్షా, ఇప్పుడు మన రెవిన్యూ లోటు 32 నుండి 42 శాతం అయిన తరువాత దాదాపు రూ.41,000 కోట్లు 14th Finance Commissionనుండి మనకు వస్తున్నాయని చెబుతున్నారు. అలాగే, జాతీయసంస్థలకు రూ.7,000 కోట్లు, అలాగే ఐ.ఐ.టి.కి రూ.700 కోట్లు, ఐ.ఐ.ఎం.కి రూ.680 కోట్లు, ఐ.ఐ.ఏ.ఇ.ఆర్.కి రూ.879 కోట్లు, ఎన్.ఐ.టి.కి. రూ.300 కోట్లు, ESSO-NIOT కి రూ.250 కోట్లు వస్తున్నాయి. చింతలదీవిలో జాతీయ కామధేనువు ప్రాజెక్టు వస్తోంది. బలభద్రపురంలో జాతీయ మత్స్య విద్యా సంస్థ వస్తోంది. భారత సౌర విద్యుత్ కార్పోరేషన్, ఏపీ జెన్‌కో ద్వారా వస్తోంది. అనంతపురంలో 1500 మెగావాట్ల సౌర విద్యుత్ పార్క్, కర్నూలులో వెయ్యి మెగావాట్ల సౌర విద్యుత్ పార్కు వస్తోంది. విజయవాడ విమానాశ్రయ అభివృద్ధితోబాటు, తిరుపతి విమానాశ్రయం స్థాయిని అంతర్జాతీయ స్థాయికి పెండచడమే గాకుండా, రాజమండ్రి విమానాశ్రయంలో రాత్రిపూట విమానాలు దిగే సౌలభ్యం కల్పిస్తున్నారు. రాష్ట్రంలో జాతీయ రహదారుల నిర్మాణానికి రూ.65,000 కోట్లు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. రాష్ట్రంలో 332 కి.మీ. మేర జాతీయ రహదారులను వాళ్లు టేకప్ చేస్తున్నారు. ఔటర్ రింగ్ రోడ్డుకు కూడా నిధులు ఇస్తున్నారు. గుంటూరు, విజయవాడలకు రూ.1000 కోట్లు ఇచ్చారు. 20 స్మార్ట్ సిటీలను దేశవ్యాప్తంగా ఎంపిక చేస్తే అందులో రెండు మన రాష్ట్రానికివ్వడం జరిగింది. 4.60 లక్షల ఇళ్లు దేశవ్యాప్తంగా ఇస్తే, 1.93 లక్షల ఇళ్లు మన రాష్ట్రానికి ఇస్తున్నారు. రాజధానికి రూ.7,500 కోట్లు, విజయవాడ, విశాఖపట్నం మెట్రోలకు రూ.22 కోట్లు ఇస్తున్నారు.

అలాగే అనంతపురంలో రూ.300 కోట్లతో భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్, నాగాయలంకలో రూ.1000 కోట్లతో డిఆర్‌డిఓ క్షిపణి పరీక్షా కేంద్రం, బొబ్బిలిలో రూ.3,266 కోట్లతో నౌకాదళ ఎయిర్‌స్టేషన్‌కు ప్రతిపాదన, మంగళిగిరిలో ఎయిమ్స్ నిర్మాణానికి రూ.1,618 కోట్లు, విశాఖపట్నంలో 500 పడకల ఇఎస్‌ఐ ఆసుపత్రి, దంత వైద్య కళాశాల ప్రతిపాదన, విశాఖపట్నంలో రూ.120 కోట్లతో ఎల్‌పిజి ప్లాంటు, అంతర్వేదిలో రూ.1800 కోట్లతో డ్రెడ్జింగ్ కార్పోరేషన్, వైద్య ఉపకరణాల ఉత్పత్తి కేంద్రానికి రూ.20,000 కోట్లు, విజయవాడలో CIEPT కేంద్రం, విజయనగరంలో గిరిజన విశ్వవిద్యాలయం, అనంతపురంలో కేంద్రీయ విశ్వ విద్యాలయం, పెట్రోలియం విశ్వవిద్యాలయం, కొత్త చమురుశుద్ధి కర్మాగారం ఏర్పాటు.. ఇలా రాష్ట్రం సమగ్రంగా అభివృద్ధి చెందాలని చిత్తూరు, అనంతపురం మొదలుకుని శ్రీకాకుళం వరకు అన్ని జిల్లాల్లో కూడా కేంద్ర ప్రభుత్వ సహకారంతో మనకు నిధులు వస్తున్నాయి, ప్రాజెక్టులు వస్తున్నాయి.

కానీ, ప్రియాంబుల్‌లో మనం చేసిందేమంటే మాకు రూ.2300 కోట్లు మాత్రమే ఇచ్చారు, రెవిన్యూ లోటు పూడ్చలేదు, పోలవరం ప్రాజెక్టు, స్పెషల్ స్టేటస్, రైల్వే జోన్ ఈ నాలుగింటి మీదే బాగా చర్చ జరుగుతోంది. అయితే, స్పెషల్ స్టేటస్ కోసం మేము అడిగినప్పుడు ఏం చెప్పారంటే మ్యాగ్జిమం స్పెషల్ స్టేటస్ ఉన్న రాష్ట్రాలకు కేవలం రూ.3700 కోట్లకు మించి సహాయం అందలేదు అని చెప్పారు. రైల్వే జోన్ విషయంలో కూడా వారేమన్నారంటే – ఒక కమిటీని వేశారు. ఆ కమిటీ రిపోర్టు మనకు వ్యతిరేకంగా వచ్చింది. ఎట్టి పరిస్థితుల్లోనూ విశాఖపట్నాన్ని రైల్వే జోన్ కేంద్రంగా చెయ్యాలనే దృష్టితో రైల్వే మంత్రి గారు రాష్ట్రానికి వచ్చినప్పుడు అనౌన్స్ చేయాలనుకున్నప్పటికీ, కమిటీ రిపోర్టు ఇచ్చింది కాబట్టి అప్రాప్రియేట్ టైంలో చేద్దామనే నిర్ణయానికి వచ్చారు. అది నూటికి నూరుపాళ్లు వస్తుంది.

అలాగే, పోలవరం ప్రాజెక్టుకి తప్పకుండా నిధులు ఇస్తామన్నారు. అయినా, పోలవరం ప్రాజెక్టుకి ఏదో శనిపట్టినట్లు ఉంది. 1878లో ఆ ప్రాజెక్టును మొదలుపెట్టారు. 1942 లో వెంకట కృష్ణయ్య గారు రిపోర్టు సబ్మిట్ చేశారు. 1981లో నేను, అప్పటి ముఖ్యమంత్రి గారు కలిసి పోలవరం ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశాము. తరువాత ఎన్టీ రామారావు గారు, డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి గారు కూడా చేసుకుంటూనే వచ్చారు. కాబట్టి, ఆ ప్రాజెక్టు ఎట్టి పరిస్థితుల్లోనూ పూర్తవుతుంది, దానికి తప్పకుండా కేంద్రం వారు నిధులిస్తారు. అడ్వాన్సుగా ప్రాజెక్టులకి రూ.3500 కోట్లు బడ్జెట్‌లో పెట్టడం జరిగింది. మన ఫైనాన్స్ మినిస్టర్ గారు కూడా చెప్పారు. మేము చేసిన పనికి బిల్లులు పెడతాము, కేంద్రం వారు డబ్బులు ఇస్తారు, మాకూ, వాళ్లకీ మధ్య ఎటువంటి బేధాభిప్రాయాలు లేవని చెబుతున్నారు.

కాబట్టి, మీరు ప్రయారిటీస్‌ని చెక్ చేసుకోవాలి అధ్యక్షా. అన్‌ప్రొడక్టివ్ ఎక్స్‌పెండిచర్‌కి పోతున్నారు మీరు. ఇప్పుడు రాయలసీమలో అన్ని ప్రాజెక్టులు చూశాము. ఆ రోజున మేము తిరిగి తిరిగి వచ్చినప్పుడు మీరు కూడా అక్కడున్నారు. మమ్మల్నందర్నీ సాదరంగా గౌరవించారు. మేము ప్రాజెక్టు దగ్గరకు వెళ్లి చూస్తే ఈ మధ్యకాలంలో కాంట్రాక్టర్లు దోచుకుతిన్నారు. ఎందుకంటే ఎప్పుడో నాలుగైదు ఏళ్ల నాటి ఇంజిన్లు బిగించేశారు. కాలువలు లేవు, టన్నెల్స్ లేవు. ఫారెస్ట్ క్లియరెన్స్‌లు కూడా రాలేదు.

మ.12.50

మనకు ఇవాళ రైతులకు గానీ, ప్రజలకు గానీ కానుకలు ఇస్తున్నారు. చంద్రన్న కానుక వంటివి ఏవైతే ఉన్నాయో వాటి బదులు డబ్బు ఇవ్వండి. ప్రాజెక్టులు గనక పూర్తి చేయకపోతే రాష్ట్రాభివృద్ధి కుంటుపడుతుంది. ఎందుకంటే రాష్ట్రాభివృద్ధి వ్యవసాయాభివృద్ధి మీద ఆధారపడి ఉంటుంది. ప్రాజెక్టుల కోసం తెలంగాణాప్రభుత్వం వారు రూ.26,000కోట్లు పెట్టారు. అదే విధంగా ఈ ప్రభుత్వం కూడా ప్రాజెక్టులకోసం ఎక్కువగా ఖర్చుపెడితే బాగుంటుందని నా అభిప్రాయం. ప్రాజెక్టుల విషయంలో పెద్ద ఎత్తున చేయకపోతే రాష్ట్రాభివృద్ధి జరగదు. అనంతపురం జిల్లాలో ఈనాడు మనం చూస్తే, అక్కడి ప్రజలు ఎక్కడెక్కడికో కూలీకోసం వెళుతున్నారు. లేబర్ కాకుండా, పెద్ద పెద్ద కులస్తులే తిండి లేక బెంగుళూరు వెళుతున్న సందర్భాలు మనం చూస్తున్నాము. కాబట్టి, ప్రయారిటీలను ఫిక్సప్ చేసుకుని ముందుకు వెళ్లాలి. కేంద్రప్రభుత్వం కూడా సహాయం చేస్తుందన్న ధీమా ఉంది. చంద్రన్న కానుకలు వద్దు. దాని బదులు ఏదైనా డబ్బు ఇవ్వండి. వాటికోసం 8 కోట్ల ప్యాకెట్లు తయారు చేస్తున్నారు. ప్యాకెట్ తయారు చేయడానికి ఖర్చు, ట్రాన్స్‌పోర్టు ఖర్చు ఇవన్నీ ఎక్కువవుతున్నాయి. పోనీ, ఆ డబ్బును తీసుకెళ్లి ప్రధానమంత్రి బీమా యోజన కింద పెట్టండి. వారికేదైనా యాక్సిడెంట్ అయితే, రూ.2లక్షలు బీమా క్రింద వస్తుంది. ముందస్తుగా ఆ అమౌంట్ వాళ్లు కట్టుకోవడానికి అశ్రద్ధ చేస్తారు. మనకు ఈ పర్‌కేపిటా ఇన్‌కం ఉన్నప్పుడు చంద్రన్న కానుకలూ, అవీ వద్దు. అన్‌ప్రొడక్టివ్ పనులు వద్దు. ఎందుకంటే ఎలక్షన్లను దృష్టిలో పెట్టుకుని చేయవద్దు. ఎలక్షన్లు వేరు. అవి ప్రత్యేక పరిస్థితులు.

(పేదవాళ్లకు ఇచ్చే బియ్యం వద్దంటే ఎలా అని ట్రెజరీ బెంచెస్ నుండి కామెంట్స్)

పేదవాళ్లకు ఇచ్చే సంక్రాంతి కానుకల మీద అనేక అపోహలు ఉన్నాయి. కావాలంటే వాటి బదులు డబ్బులు ఇవ్వండి. కందిపప్పు కాకపోతే మినపపప్పు కొనుక్కుంటారు. అంతేతప్ప మీరు ఇచ్చేవే తినాలని ఉందా? రాష్ట్రం ఒక పక్కన తగులబడిపోతున్నది. బడ్జెట్‌లో ఒక్క రూపాయి లేదు. మనమేమో కేంద్రం మీద ఆధారపడి ఉన్నాం. 1994 నుండి 2004 వరకూ హైదరాబాదును గానీ రాష్ట్రంలో ఏ ప్రాంతం గానీ అభివృద్ధి జరిగిందంటే చంద్రబాబు కారణమని చెబుతున్నారు. ఒక బ్రాండ్ ఇమేజ్ చంద్రబాబునాయుడుకు వచ్చింది. పి.వి. నరసింహారావు గారు ఉన్నప్పుడు చెప్పాను – ఈసారి చంద్రబాబునాయుడు గారు ఓడిపోతారని. అప్పుడాయన "ఆ... అలాగే అంటారు, నేను అమెరికా వెళ్లాను, ఆయనకు బోలెడు

ఫాలోయింగ్ ఉన్నది, గొప్పగా చెబుతున్నారు తప్పకుండా ఆయనే వస్తారని, ఆయన బాగా చేస్తున్నారని." అన్నారు. అలాగే, డా. వై.యస్. రాజశేఖర రెడ్డి గారు పాదయాత్ర చేస్తున్నప్పుడు మా జిల్లాలో 175 కి.మీ. నడిచాము. అడుగడుగునా ప్రాజెక్టులనీ, ఇల్లంటే ఇల్లు అనీ, ఏవేవో వాగ్దానాలు చేశారు. ఎందుకయ్యా అవన్నీ చెబుతావు మనం గెలుస్తాము కదా అని చెప్పాను. అప్పుడాయన-చెప్పాలయ్యా తరువాత చూద్దామని చెప్పారు. ఆ రకంగా ప్రయారిటీలు మారతాయి. ఎలక్షన్ల ముందు పదవిలో లేనప్పుడు, అధికారంలో లేనప్పుడు ఏమైనా చేసుకోవచ్చు. కానీ, ఇప్పుడు ఈ చిరు కానుకలు, మరొకటి, మరొకటి కంటే ప్రొడక్టివ్ పనులు చేసుకుంటే మంచిది. దయచేసి రాష్ట్రాభివృద్ధిని దృష్టిలో పెట్టుకోవాలని కోరుతున్నాను. కేంద్రప్రభుత్వం నూటికి నూరుపాళ్లు సహకరిస్తుంది. ప్రియాంబుల్‌లో చెప్పినట్లు లోపాలు ఎంచడం మానేసి రాష్ట్రాభివృద్ధికోసం పాటుపడండి. ఆ రోజు జరిగిన దానికి నేను సాక్ష్యం. వెంకయ్యనాయుడు ఇంకా 30 మంది మంత్రులను పిలిచి రాష్ట్రానికి సంబంధించిన పెండింగ్ స్కీమ్స్ ఏమున్నాయో అన్నీ క్లియర్ చేస్తున్నారు, కష్టపడుతున్నారు. అలా కష్టపడినప్పుడు కనీసం ఒక మంచి మాటైనా చెప్పాలి. లేదంటే, ప్రియాంబుల్‌లో అన్నీ లోటుపాట్లు చెబితే దానివల్ల ఉపయోగం లేదు. భేదాభిప్రాయాలు వస్తాయి. రాష్ట్రం అభివృద్ధి జరగాలంటే కేంద్రం సహకారం పూర్తిగా ఉండాలి. వాళ్ళు ఇస్తారన్న నమ్మకం నాకు ఉంది. అన్ని ప్రాజెక్టులను మేము చూశాము. కలసికట్టుగా కాపురం చేయాలి తప్ప కలహాల కాపురంగా ఉంటే ముందుకు వెళ్లడం కష్టం. రాష్ట్రాభివృద్ధి జరగదు. దురదృష్టవశాత్తు ఆనాడు కాంగ్రెస్ పార్టీ రాష్ట్రాన్ని విడదీసింది. అది దుర్మార్గం. అది అన్యాయం. నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ, సెలవు తీసుకుంటున్నాను. థాంక్యూ.

శ్రీ డి. జగదీశ్వరరావు: అధ్యక్షా, బడ్జెట్‌పై చర్చలో అవకాశం ఇచ్చినందుకు ముందుగా మీకు ధన్యవాదాలు తెలియచేసుకుంటున్నాను. అలాగే, సభలో ఉన్న పెద్దలందరికీ నమస్కారాలు తెలియచేస్తున్నాను. మన భారత రాజ్యాంగంలో వెల్ఫేర్ స్టేట్ కాన్సెప్ట్, Directive Principles of State Policy ప్రకారం Gandhi Philosophy, Mahatma Philosophy, అంటారు, అందులో శ్రేయోరాజ్యమని ఉన్నది. తెలుగుదేశ ప్రభుత్వం ఎప్పుడు అధికారంలోకి వచ్చినా అన్న శ్రీ నందమూరి తారకరామారావుగారి దగ్గర నుండి ఇవాళ శ్రీ నారా చంద్రబాబునాయుడుగారి వరకూ సంక్షేమానికి, అభివృద్ధికి ప్రాధాన్యతనివ్వడం జరుగుతోంది. అదే క్లియర్‌గా 2016-17 సంవత్సరపు బడ్జెట్‌లో రిఫ్లెక్ట్ అయింది. రాష్ట్ర విభజన జరిగి రెండు సంవత్సరాలు పూర్తి కాలేదు. Double digit growth ఏదైతే సాధించామో, దానిని ఆధారంగా తీసుకొని, దానిని ఫరదర్‌గా కంటిన్యూ చేయాలని, sustainable and comprehensive development ని సమగ్రాభివృద్ధిని సాధించాలనే ఉద్దేశంతో ఈ కేటాయింపులు జరిగాయి. అవి కూడా ఎప్పటివలే కాకుండా, ఒక ఇన్‌పుట్ బడ్జెట్‌గా కాకుండా ప్రజల తాలూకు ఎక్స్‌పెక్టేషన్స్, ఆశలు అన్నింటినీ పరిగణనలోకి తీసుకొని వాటిని నేరుగా బడ్జెట్‌లో పొందుపరచడం జరిగింది.

ముఖ్యంగా ఈ రోజు సోషల్ సర్వీసెస్‌కు 34 శాతం అలకేషన్ చేశాము. తరువాత ఎకనామిక్ సర్వీసెస్, తరువాత జనరల్ సర్వీసెస్‌కు అలకేషన్ చేయడమైనది. సోషల్ సర్వీసెస్‌లో మెడికల్ అండ్ హెల్త్ గానీ, వాటర్ రిసోర్సెస్ గానీ, ఎడ్యుకేషన్ వంటివన్నీ ఉంటాయి. వీటన్నింటితోబాటు 10.99 శాతం గ్రోత్‌రేటును ఏదైతే సాధించామో అలాగే, తలసరి ఆదాయాన్ని కూడా ఈరోజు లక్షా ఏడువేలదాకా పెంపొందించడం జరిగింది. అన్నింటికన్నా ముఖ్యమేమిటంటే, ఫిస్కల్ గ్రోత్ కాకుండా హ్యాపీనెస్ ఇండికేటర్ చూడాలి. ఈరోజు న్యూస్‌పేపర్లో కూడా వచ్చింది. ప్రపంచదేశాలలో హ్యాపీనెస్ ఇండికేటర్ విషయంలో India is going down by down. దానిని ప్రాతిపదికగా తీసుకొని మన రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకోవాలనే ఆలోచనతో ఈరోజున ముఖ్యమంత్రిగారు ఈ బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం జరిగింది. అలకేషన్స్ గురించి అందరూ చెప్పారు. పెద్దలు కొంతమంది మాట్లాడేటప్పుడు ఎస్టిమేట్స్ గురించి చెప్పారు. అయితే,

2015వ సంవత్సరపు ఒరిజినల్ ఎస్టిమేట్స్, రివైజ్డ్ ఎస్టిమేట్స్‌కి వేరియేషన్ ఏమీ లేదు, ఎక్కడ అవసరమైతే అక్కడ రివైజ్ చేయడం జరిగింది. అది క్లియర్‌గా ఉన్నది. అదే విధంగా టాక్సెస్ కలెక్షన్‌లో కూడా 3 రకాలు ఉన్నాయి. Central Taxes, State Taxes, Concurrenct List ఉంటాయి. సెంట్రల్ టాక్సెస్‌లో ఇన్‌కం టాక్స్, సెంట్రల్ ఎక్సైజ్ వంటివన్నీ వాళ్లే లెవీ చేస్తారు, వాళ్లే కలెక్ట్ చేస్తారు. స్టేట్ టాక్సెస్ పైనే మనకు కంట్రోల్ ఉంటుంది. It is a Constitutional obligation and there is no mercy. రాజ్యాంగంలోనే అడ్జస్ట్‌మెంట్ జరిగింది కాబట్టి ఆ ప్రకారమే టాక్సెస్ వస్తాయి. టాక్సెస్ ఏ విధంగా వస్తాయో కూడా క్లియర్‌గా మెన్షన్ చేయడం జరిగింది. Budget is only a projection. అందులో టాక్సెస్ ఒకటే కాదు, అప్పులుంటాయి, గ్రాంట్ ఇన్ ఎయిడ్‌లు ఉంటాయి. వాటన్నింటినీ expect చేసి బడ్జెట్‌లో పెట్టడం జరుగుతుంది. ప్రతిదీ అంటే రూపాయి ఎలా వస్తుంది, ఎలా వెళ్లిపోతుంది అనేవాటిని బడ్జెట్‌లో ఖచ్చితంగా ఎక్స్‌ప్లెయిన్ చేయడం జరుగుతుంది. క్లియర్‌గా అందులో మెన్షన్ చేయడం జరిగింది. ఊహాజనితమైన అభివృద్ధి అని, డబుల్ డిజిట్ గ్రోత్ అంతా ఊహాజనితమని కొంతమంది అంటున్నారు. ఇదేమీ ఊహాజనితం కాదు సార్. ఎకనామిక్ సర్వే జరిగింది. ఆ సర్వేలో క్లియర్‌గా అన్ని ఇన్‌పుట్స్‌ని తీసుకొని రిపోర్టు కూడా ఇవ్వడం జరిగింది.

అంతేకాకుండా, ఈ 21 నెలల్లో అభివృద్ధి కార్యక్రమాలే కాకుండా, అప్పటికప్పుడు వచ్చినవాటికి ఉదాహరణకు – ప్రత్యేక విపత్తులకు కూడా ఎప్పటికప్పుడు స్పందించడం జరిగింది. హుద్-హుద్ తుఫాను వచ్చినప్పుడు రూ.71,000కోట్లు నష్టపోతే, ఈనాడు వైజాగ్‌లో అలా జరిగిందా, తుఫాను వచ్చిందా అనే పరిస్థితి నెలకొంది. అక్కడ IFR conduct చేయడం జరిగింది. Investors meet జరిగింది. ఈ రోజు ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారి ఆధ్వర్యంలో ఏదైనా సాధించనిది లేదు అనే విషయం స్పష్టమైంది. Even the people have faith and confidence. ఆయన మీద నమ్మకం ఉంది. ఇష్యూలు కూడా అలాగే ఉన్నాయి. అందుచేత ఏదన్నా సాధించాలనుకున్నప్పుడు ఖచ్చితంగా సాధిస్తాము. డబుల్ డిజిట్ గ్రోత్ సాధించేందుకు ఖచ్చితంగా ఈ బడ్జెట్ ఉపయోగపడుతుందని భావిస్తూ, ఈ ప్రభుత్వానికి, ఛైర్మన్‌గారికి ధన్యవాదాలు తెలియచేస్తూ, సెలవు తీసుకుంటున్నాను. థాంక్యూ, జైహింద్.

శ్రీ ఎం. వి. ఎస్. శర్మ : అధ్యక్షా, ఈ బడ్జెట్ మీద ప్రసంగించేందుకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు. ఈ బడ్జెట్‌లో రూపాయి రాక, రూపాయి పోక రెండింటి ప్రస్తావన ఉండాలి. బడ్జెట్ ప్రసంగంలో డబ్బులు ఎలా వస్తాయనే దానిని ఎక్కడా conspicuous గా ప్రస్తావించలేదు. నేను ప్రసంగం చదివాను. బడ్జెట్ బుక్‌లో వివరాలు ఉన్నాయి. కానీ, బడ్జెట్ ప్రసంగంలో డబ్బులు ఎలా వస్తాయనేది ప్రస్తావించకపోవడం యాదృచ్ఛికం కాదు అని అనుకుంటున్నాను.

మ.1.00

ఎందుకంటే, ఇందులో చాలా ఆందోళన కలిగించేటటువంటి అంశం ఏమిటంటే, ఈ రాష్ట్ర విభజన చట్టానికి సంబంధించి, విభజన చేసినటువంటి కేంద్రప్రభుత్వం కొన్ని బాధ్యతలను అమలుపరచడంలో ముఖ్యమంత్రిగారు ఒక లేఖ రాయడం జరిగింది. ఇది ఆంధ్రప్రదేశ్ పత్రికలో వచ్చింది. అది మన పత్రికలన్నింటిలో కుడా వచ్చివుంటే బాగుండేదని నేను అనుకుంటున్నాను. ఎందుకంటే, ఈ వివరాలు ప్రజలకు తెలియడం చాలా అవసరం. ఇది పత్రికలకు ఎందుకు రిలీజ్ చేయలేదో నాకైతే అర్థం కావడం లేదు. ప్రభుత్వం యొక్క ప్రయత్నం ఏమిటనేది చాలా స్పష్టంగా రూపాయల లెక్కల్లో ఉంది. నిన్న చేసిన తీర్మానంలో కూడా ఆ లెక్కలు లేవు. పునర్విభజన చట్టంలో ఒప్పుకున్న ప్రకారం ఈ సంవత్సరం వరకూ మనకు రావలసినవి నేను లెక్కవేయడం జరిగింది. రెవెన్యూ లోటు వారు ఇవ్వవలసింది రూ. 13,776 కోట్లు. అది 2014-15 సంవత్సరానికి రావాలి, ఇంకా రాలేదు. పోలవరం ప్రాజెక్టుకు ఈ సంవత్సరం పెట్టే బడ్జెట్‌తో

కలుపుకుంటే ఈ సంవత్సరం కేంద్రం ఇవ్వవలసింది రూ. 7,692 కోట్లు. రాజధాని 'అమరావతి' నిర్మాణానికి ఐదు సంవత్సరాల కాలంలో రూ. 42 వేల కోట్లు అవసరమని చెప్పారు. ఈ సంవత్సరానికి రాజధాని కోసం కేంద్రం ఇవ్వవలసిన మొత్తం రూ. 8,400 కోట్లు. వెనుకబడిన 7 జిల్లాలకోసం, జిల్లాకు రూ. 200 కోట్ల చొప్పున అడిగారు. నాదృష్టిలో తక్కువ మొత్తాన్ని అడిగారు. అడిగిందే లెక్కలోకి తీసుకున్నా ఆ మొత్తం రూ. 1400 కోట్లు రావాలి. రూ. 31,268 కోట్లు కేంద్రం మనకు ఇవ్వాలి. గత సంవత్సరం కేంద్రం ఏమీ ఇవ్వలేదు. 2014-15 వ సంవత్సరంలో కొద్దిగా ఇచ్చారు. 2015-16 వ సంవత్సరంలో ఇవ్వలేదు. అదే ఆందోళన కలిగించే విషయం. బడ్జెట్ అనేది ఇవ్వవలసిన సమయంలో ఇవ్వాలి. ఏ సంవత్సరానికి ఆ సంవత్సరం లెక్కలు తేలాలి. రూ. 31,268 కోట్లు కేంద్ర సహాయం ఇవ్వాలనేది ఆబ్లిగేషన్. రాష్ట్రాన్ని విభజించినపుడు వారు తీసుకున్న బాధ్యత అది. ఆ బాధ్యతను నెరవేర్చాలనేది చాలా ముఖ్యమైన అంశం. ఈ విషయంలో మన బడ్జెట్‌కు వచ్చే మొట్టమొదటి సీరియస్ ఛాలెంజ్, రాజకీయంగా దానిని ఎలా tackle చేస్తారనేది ముఖ్యమంత్రి గారికి వదలిపెడతాను. కానీ, బడ్జెట్ మీద దాని సాధ్యాసాధ్యాలు చర్చించుకునేటపుడు దీని ప్రాధాన్యత చాలా ఎక్కువగా ఉంది. ఈ రూ. 31,268 కోట్లు రాని పక్షంలో మనం చాలా ఇబ్బందుల్లో పడతామనేది నా మొదటి పాయింట్.

రెండవది, growth projections గురించి చెప్పారు. దానిలో రెండు పద్ధతులున్నాయి. గత సంవత్సరంతో పోల్చుకుని పెరుగుదల చెప్పుకోవడం, అయితే సాధారణంగా healthy study ఎలా ఉండాలంటే ఒక trend ను అధ్యయనం చేయాలి. ఆ విధంగా చేసినపుడు 2005-10 మరియు 2010-15 ఒక ఐదేళ్ల కాలాన్ని compare చేసుకోవాలి. ఈ విభజన అనేది రాజకీయ విభజన కాదు. 2005-10 మరియు 2010-15, last two 5 year periods, మన రాష్ట్రంలో వ్యవసాయం 6.3 నుంచి 6.1 శాతానికి వృద్ధిరేటు తగ్గింది. తయారీ రంగంలో 8.9 నుంచి 3.5 శాతానికి వృద్ధిరేటు తగ్గింది. సేవారంగంలో 9 నుంచి 7.2 శాతానికి వృద్ధిరేటు తగ్గింది. ఇవన్నీ ప్రభుత్వం ఇచ్చిన సర్వే రిపోర్టులో ఉన్నాయి. I am not quoting any private figures. అంటే, ఒక దీర్ఘకాల ట్రెండ్‌గా చూసుకున్నప్పుడు తగ్గుతోంది. ఇది కూడా మన ప్రభుత్వం యొక్క ఫెయిల్యూర్ కాదు. ఓవరాల్‌గా ప్రపంచమంతా ఉన్నటువంటి ఒక crisis లో భాగంగా మనమున్నాము. కాబట్టి గ్రోత్‌ను గత సంవత్సరంతో పోల్చుకుంటే మనం పెరిగాము అనేటటువంటిది దానికి ఉపయోగించే లెక్కలు, ఆ వివరాల్లోకి కూడా నేను వెళ్లను. ఎందుకంటే, అన్నిచోట్ల అవే లెక్కలు ఉపయోగిస్తున్నారు. మనకంటే ఎక్కువ వృద్ధిరేటు రాజస్థాన్, బీహార్ వంటి రాష్ట్రాలకు కూడా ఉంది. వారు మనతో పోలిస్తే చాలా వెనుకబడి ఉన్నారు. కానీ, వృద్ధిరేటు అనేది ఉంటుంది. గత సంవత్సరం 2 మార్కులు వచ్చిన వాడికి ఈ సంవత్సరం 4 మార్కులు వచ్చాయనుకోండి, 100 శాతం వృద్ధిరేటు, 90 మార్కులు వచ్చిన వాడికి 91 మార్కులు వచ్చాయనుకోండి, it is only slightly more than one per cent growth rate. కాబట్టి వృద్ధిరేటు అనేదానిని బట్టి మొత్తాన్ని మనం లెక్కలు వేయలేము. కానీ, ట్రెండ్ స్టడీ చేయాలని చూసుకున్నప్పుడు ఊహించిన వృద్ధిరేటును sustain చేయడానికి ఉన్న సవాళ్లు తెలియజేసేటటువంటి విషయమని నేను అభిప్రాయపడుతున్నాను.

మూడవ అంశం, గత 2008-09 సంవత్సరంతో పోలిస్తే, ఈ సంవత్సరం lowest agricultural yield అని చెప్పవచ్చు. గత 8 సంవత్సరాలలో పోలిస్తే, ఈ మధ్య కాలంలో 2012-13 వ సంవత్సరంలో బాగా తక్కువ వచ్చింది. అంతకంటే కూడా ఈ సంవత్సరం తగ్గింది. అంటే, అగ్రికల్చర్‌లో yield growth కు అవసరమైన ప్రయత్నాలు చాలా జరుగుతున్నాయని వ్యవసాయ బడ్జెట్‌లో కూడా చెప్పారు. ఇవన్నీ కొంచెం ప్రోత్సాహకరంగా ఉన్నట్లు కనపడుతున్నాయి. Despite all that, మనకు మొత్తం మీద food grains production తగ్గడం అనేది ఆందోళన కలిగించే అంశం. మన బడ్జెట్ విజయవంతంగా అమలుకావడానికి మొదటిది, విభజన చట్టంలో వచ్చే దాని అమలులో జరుగుతున్నటువంటి తేడా, రెండవది, మనం

growth projections ద్వారా భవిష్యత్ బడ్జెట్‌ను వేసుకుంటామో దాని limitation, మూడవది, ఈ బడ్జెట్‌లో చాలా స్పష్టంగా కనపడుతున్నది, open market loans. ఇది బహుశా మొదటి దాని తాలూకు consequences ఏమో నాకు తెలియదు. కేంద్రం ఇస్తే ఈ పరిస్థితి రాకపోవచ్చు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2013-14 సంవత్సరంలో మనకున్న outstanding amount of open market loans రూ. 1,11,374 కోట్లు అయితే, విడిపోయిన తర్వాత ఈ సంవత్సరం పూర్తయ్యేసరికి మన open market loans మొత్తం రూ. 1,15,185 కోట్లు. Open market borrowings కోసం వెళ్లడం అనేది last resort. అంటే, మనం ఆ స్టేజ్‌లో ఉన్నాము. అంటే, పళ్ల బిగువున ఆర్థికవ్యవస్థను నడపడానికి చాలా రిస్క్ తీసుకుని చాలా సాహసం చేస్తున్నటువంటిది. న్యాయంగా చెప్పాలంటే, ఈ రకంగా చేయనవసరం లేదు. కానీ, అభివృద్ధి కావాలనే ఒక తాపత్రయంతో చేస్తున్నప్పుడు ఈ risk factor లోకి వెళ్లకుండా ఉండాలంటే, మొదటి factor కోసం మనం ఖచ్చితంగా చేయవలసిన ప్రయత్నం చేయాలి. చాలా హుందాగా, చాలా balanced గా, లెటర్ వ్రాయడంతో మొదలుపెట్టినా, రాష్ట్రానికి ఇది ఒక హక్కు అనేటటువంటి కోణం నుంచి డీల్ చేయడం మంచిదని నా అభిప్రాయం. We are not seeking alms. అదేవిధంగా, చేయవలసిన ప్రయత్నం చేయాలి. వారు దయతో ఇచ్చేది కాదు. రాష్ట్రాల నుంచి వచ్చే ఆదాయమే కేంద్రానికి ఆదాయం. మరలా, ఆ మొత్తం నుంచి కేంద్రం తిరిగి రాష్ట్రాలకు ఇస్తుంది. అందువల్ల వారు దయతో ఇచ్చింది కాదు, విభజన మనం అడిగింది కూడా కాదు. కాబట్టి బాధ్యతగా వారు చేయకపోతే ఏమి చేయాలనేది ప్రభుత్వం, they can take a political decision, but, that is a very important issue this year. నేను ఎందుకు చెబుతున్నానంటే, సార్, కేంద్రం నుంచి వచ్చే సహాయం విషయంలో, how far you are sure అని గత సంవత్సరం కూడా ఆర్థిక మంత్రిగారిని నేను అడిగితే, ఏదో ఒక రూపంలో ఖచ్చితంగా అన్నీ వస్తాయండీ, మా అంచనాలు మాకున్నాయని ఆయన అన్నారు. కానీ, 2014-15 సంవత్సరంతో పోల్చుకుంటే, 2015-16 సంవత్సరంలో మనకు నిధులు రాలేదు. ట్రెండ్ తేడా ఉంది. అందుకని, నేను చెబుతున్నాను. ఈ బడ్జెట్ జయప్రదంగా అమలు జరగాలని నేను కోరుకుంటున్నాను. ఎందుకంటే, బడ్జెట్ విఫలమైతే, రూలింగ్, అపోజిషన్ సమస్య కాదు, ప్రజలు విఫలమవుతారు. కాబట్టి బడ్జెట్ జరగాలంటే ఈ విషయంపై దృష్టి ఉండాలని నా అభిప్రాయం.

రెండవది, నాకున్న contention ఏమిటంటే, మొత్తం రాష్ట్ర అభివృద్ధికి డైరక్షన్‌కు సంబంధించి ఇందులో ప్రస్తావించినటువంటి అంశాలు, ఇందులో రెండు అంశాలు వచ్చాయి. ఒకటి, ease of doing business, రెండవది, inclusive growth. Ease of doing business మరియు inclusive growth ఈ రెండు అంశాలు ఒక వరలో ఇమిడే కత్తులా అనేది నా ప్రశ్న. Ease of doing business అనేది వాడు లాభం కోసం చేసేది, inclusive growth అనేది ఒక సామాజిక బాధ్యత, అది ప్రభుత్వానికి ఉండేది. Ease of doing business, we are depending on private capital. అది కూడా employment generation అని కొన్ని ప్రొజెక్షన్స్‌ను ఇచ్చారు. ఆ ప్రొజెక్షన్స్ అన్నీ అమలు జరుగుతాయా అనేటటువంటిది గత అనుభవాలు చూస్తే చాలా తేడా ఉంది. ఉదాహరణకు, విశాఖపట్నంలో విప్రో, టెక్ మహీంద్రా వంటి కంపెనీల వల్ల సాఫ్ట్‌వేర్ జాబులు జనరేట్ అవుతాయి. అలాగే, ఐ.టి.పార్కుల కోసం భూములను ఇచ్చారు. ఎకరానికి 100 ఉద్యోగాలు ఇస్తామని హామీ తీసుకున్నారు. ఏవీ అమలు జరగలేదు. Brandix India కంపెనీకి సంవత్సరానికి ఎకరానికి ఒక రూపాయి చొప్పున 1000 ఎకరాలను లీజుకు ఇచ్చారు. వారు 60 వేల ఉద్యోగాలను ఇస్తామని అన్నారు. వాటిలో 1/3 వంతు ఉద్యోగాలు కూడా రాలేదు. ఫార్మాసిటీ రంగంలో బ్రహ్మాండంగా పరిశ్రమలు వస్తాయని అన్నారు. ఇంకా more than half Pharma city ఖాళీగా ఉంది. కాబట్టి వారు వారి లాభం చూసుకుంటారు తప్ప మనం ఎంత స్వేచ్ఛను ఇచ్చినా, ఎంత ఉచితంగా ఇచ్చినా పరిశ్రమలను నెలకొల్పేవారు ముందుకు రాకపోవచ్చు.

మొన్ననే మేము ఢిల్లీకి ఏదో ఒక పనిమీద వెళ్లినపుడు అక్కడ కూడా summit మీటింగు జరిగింది. విశాఖపట్నం summit మీటింగుకు వచ్చిన అదే batch అంతా హర్యానాలో జరిగిన మీటింగుకు వచ్చారు. అంతకుముందు అదే batch ముంబాయిలో జరిగిన మీటింగుకు వచ్చారు. వీరు ఎలా ఉన్నారంటే, సంతలో సరుకులు కొనుక్కునేవారు అన్ని దుకాణాలను తిరిగి చూసుకున్నట్లుగా అన్ని రాష్ట్రాలు తిరుగుతున్నారు. మన రాష్ట్రానికే MoUలు చేశారంటే, దాని అర్థం ఆటోమేటిక్‌గా అవన్నీ translate అవుతాయని కాదు. ఆ రకంగా అయితే మంచిది. గతంలో మనకు వచ్చినవి లెక్క తీసుకుంటే, గత సంవత్సరం బడ్జెట్ రిపోర్టు ద్వారా రూ. 9,500 కోట్లు, 76,818 ఉద్యోగాలు వచ్చాయి. This is our net result. దానిమీద మనం ఆధారపడి మొత్తం ప్లాన్‌చేసుకుంటున్నాము. వారిమీద ఎంత ఎక్స్‌పెక్ట్ చేయవచ్చు అనే దానిమీద మనకు స్పష్టత ఉన్నప్పుడు మన growth rate, మన ప్లాన్, మన inclusive growth targets, ఇవన్నీ ఎలా పెట్టుకోవాలనేది ఆలోచించడం మంచిది. ఎందుకంటే, మూతపడ్డ major industries వల్లనే దాదాపు 40 వేల ఉద్యోగాలు పోయాయి. After the new regime, ఒక్క ఉత్తరాంధ్రలోనే 24 వేల ఉద్యోగాలు పోయాయి. అది regime చేసిన తప్పు అని నేను అనను. పరిశ్రమలు మూతపడడం, తెరచుకోవడం రెండూ కూడా credit వారు తీసుకోలేదు, discredit ను కూడా వారికి మనం ఇవ్వలేము. కానీ, అవి మూతపడ్డాయి. అంటే, net gain ఎంత అనేది ఆలోచించినపుడు మనం చాలా ఇబ్బందుల్లో పడతాము. Inclusive growth లో ప్రధానమైనది, నా దృష్టిలో ఎంప్లాయిమెంట్. ఎంప్లాయిమెంట్ తీసుకున్నప్పుడు మన పరిస్థితి ఏమిటి? ఈరోజు మనం ఇచ్చిన లెక్కల ప్రకారం తీసుకుంటే live register లో నిరుద్యోగులు 8,83,668 మంది ఉన్నారు.

మ 1.10

మొత్తం 8.60 లక్షల ఉద్యోగులుంటే నిరుద్యోగులు 8.23 లక్షలు ఉన్నారు. అంటే ఎంతమందికి ఉద్యోగాలుంటే అంతమంది నిరుద్యోగులున్నారు. ప్రభుత్వరంగ సంస్థలలో ఆరులక్షలమంది ఉద్యోగులుంటే, ప్రైవేటు రంగంలో 2.5లక్షలున్నారు. ప్రతీ సంవత్సరం ఎంప్లాయిమెంట్ రిజిష్టర్‌లోకి ఎంతమంది ఎన్‌రోల్ అవుతున్నారు? ఎంప్లాయిమెంట్ కావాలనేవాళ్ళు ఎంతమంది వస్తున్నారనేది లెక్కవేస్తే ఒక అయిదు లక్షలమంది వస్తున్నట్లు తేలింది. ఈ లెక్కలు చూస్తే మనం కల్పిస్తున్న ఉద్యోగాలకు, అవసరమైన ఉద్యోగాలకు గ్యాప్ పెరుగుతుంది తప్ప తగ్గడంలేదు. సంవత్సరానికి యాభైవేలుకానీ, అరవైవేలుకానీ, లక్షఉద్యోగాలుకానీ సరిపోతుంది. కాబట్టి చాలా పెద్ద ఎత్తున ఇన్‌క్రీసింగ్ గ్రోత్‌కు సంబంధించి రీవిజిట్ చేయాలనేది నా అభిప్రాయం.

ఈ సంవత్సరం రూ.11,500కోట్లు కేటాయిస్తూ, 92వేల ఉద్యోగాలు వస్తాయని అన్నారు. దాని ఇన్‌ఫ్లోతో పోల్చుకున్నప్పుడు చాలా గ్యాప్ ఉందనేది నా అభిప్రాయం. మూతబడిన పరిశ్రమలు తిరిగి తెరిపించే ప్రయత్నానికి ఇంత పెట్టుబడిపెట్టి, ఇంత ఇబ్బంది పడక్కర్లేదు. ఇప్పుడు విద్యుత్ సమస్యను తగ్గించామన్నారు. కానీ ఉత్తరాంధ్రలో ఫెర్రో అల్లాయిస్ పరిశ్రమలన్నీ మూతబడ్డాయి. ఫెర్రో అల్లాయిస్ పరిశ్రమలకు విద్యుత్ సపోర్టు ఇచ్చి ఉంటే ఆ పరిశ్రమలు మూతబడేవికావు. జ్యూట్ ఇండస్ట్రీకి చిన్న రక్షణను గ్యారెంటీ చేస్తే, వాటిలో 30,000 ఉద్యోగాలు నిలబడతాయి. వారందరూ ఈరోజు రోడ్డుమీద ఉన్నారు. అలాగే ఇప్పుడున్న పరిశ్రమలను పరిశీలిస్తే కొత్తవాళ్ళకి ప్రోత్సాహకాలు ఇవ్వడంమీద న్నటువంటి శ్రద్ధ, ఉన్నవాటిని నిలబెట్టుకోవడంమీద లేదనేది స్పష్టమవుతోంది. చిన్న, మధ్యతరహా పరిశ్రమల్లో ఎక్కువ ఎంప్లాయిమెంట్ పొటెన్షియాలిటీ ఉంటుంది. ఈ పరిశ్రమలు చాలా మూతబడ్డాయి. వాళ్ళకి సపోర్టు సరిగ్గా ఉండడంలేదు. ఈ బడ్జెట్‌లో చిన్న, మధ్యతరహా పరిశ్రమల రక్షణకు సంబంధించి ఎటువంటి స్టెప్స్ లేదు. రెండోది మూతబడ్డ పరిశ్రమలనుతెరిపించేదానిమీద శ్రద్ధలేదు. బయటివారిని ఆకర్షించేదానిమీద

పెడుతున్న శ్రద్ధ  ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి ఎంటర్‌ప్రెన్యువర్స్‌ను నిలబెట్టడానికి సపోర్టు చేసే విషయంలో లేదని నేను అభిప్రాయపడుతున్నాను.  ఇది మనవాళ్ళేకదా ఎవరికోసం చేస్తారన్నట్టుగా ఉంది. ఇటువంటి అభిప్రాయం మంచిది కాదు.

ఇక మూడవ అంశం మైనింగ్. మైనింగ్‌ను అమ్ముకోవడమే లక్ష్యంగా ఈ బడ్జెట్‌లో కనబడుతోంది. ఈ సంవత్సరం ఇంత అమ్ముతాం, వచ్చే సంవత్సరం ఇంత అమ్ముతామనే విధంగా ఉంది. It is a non-renewable resource. మనం అమ్ముకోవడమనేది మంచిదికాదు. నేను అమెరికా వెళ్ళిచూస్తే అక్కడ ఖనిజసంపదను తవ్వడమంటూ ఏమీ లేదు. అన్నీ దాచుకుంటున్నారు. ప్రపంచంలోని అన్నింటినీ తవ్వి వాడుకుంటున్నారే కానీ వాళ్ళవన్నీ భద్రంగా దాచుకుంటున్నారు. చివర్లో అన్నీ బయటికి తీస్తారు. ఆఖరుకి పెట్రోలుతో సహా చివర్లోనే తీస్తారు. మనమేం చేస్తున్నాం ముందు అన్నీ అర్జెంట్‌గా అమ్మడానికి సిద్ధమవుతున్నాం. దానివల్ల ఇన్‌క్రీజింగ్ గ్రోత్ రాదు. ఎందుకంటే మైనింగ్‌లో ప్రభుత్వానికి వచ్చే వాటా చాలా తక్కువ. చంద్రబాబునాయుడుగారు ప్రతిపక్షనాయకులుగా ఉన్నప్పుడు బాక్సైట్‌మీద రాసిన లేఖలో రూ.3500 కోట్లు బాక్సైట్ తవ్వుకున్న వాళ్ళకి వస్తే, ప్రభుత్వానికి రూ.25కోట్లు వస్తుందని రాశారు. మనకు మనం ఉపయోగపడాల్సిందిపోయి ఇతరులకు ఉపయోగపడుతున్నాం. అందుకని మనకున్నటువంటి రిసోర్సెస్‌ను దృష్టిలో పెట్టుకున్నప్పుడు విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్‌కు గనులు కేటాయించాలని ఎప్పటి నుంచో అడుగుతున్నారు. దానిగురించి మనమేమీ చేయలేం. రాయలసీమలో స్టీల్‌ప్లాంట్‌ను నెలకొల్పే విషయంలో ఇంకా ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. గనులు కేటాయించి అమ్ముకుంటే తరువాత పరిశ్రమలు పెట్టుకునేటప్పుడు ఎక్కడ్నించి తీసుకువస్తారు.

బీచ్‌శ్యాండ్ మైనింగ్ మొత్తమంతా ఎగుమతి అవుతోంది. అసలు సభలో చర్చ జరిగింది. మేము కూడా ప్రత్యక్షంగా చూశాం. చాలా విలువైనటువంటి ఖనిజ సంపదను మనమే తవ్వితీస్తే ఉద్యోగాలను ఇక్కడే ప్రొవైడ్‌చేసి పరిశ్రమను అభివృద్ధిచేస్తే చాలా ఉపయోగముంటుంది. అయితే ఆ విధంగా చేయకపోవడంతో భయంకరమైన కాలుష్యాన్ని విడుదల చేసే పరిశ్రమలు వస్తున్నాయి. వీటివల్ల తీరప్రాంతమంతా కాలుష్యమైపోయి మత్స్య సంపద నశించిపోయే పరిస్థితి వస్తోంది. అందుకని ఈ అభివృద్ధి జరగాలంటే మైనింగ్‌ను రీవిజిట్ చేసి మన స్వంత పరిశ్రమలు పెట్టుకోవడానికి ప్రాధాన్యతను ఇచ్చే విధంగా సబ్జెక్టు ఉంటే బాగుండేది. అలాగే కాలుష్యం గురించిన ప్రస్తావనే లేదు. ఇది చాలా ముఖ్యమైన అంశం. కాలుష్యం తాలూకు ఆర్థికవిలువను మనం లెక్క వేయడంలేదు. నాలుగు మొక్కలు పెంచితే కాలుష్యం పాప పరిహారమైపోతుందనే ఒక పాతకాలపు ఆలోచనతోటి ఉన్నాం. కాలుష్య ప్రభావంతో ఒక రకమైన పిచ్చుకజాతి అంతరించిపోతున్నట్లు ఒకాయన చెప్పారు. ఎన్ని లక్షలకోట్ల రూపాయలు ఖర్చుపెడితే దానిని తిరిగి కాపాడగలం. ఒక ఓషధి నాశనమైపోతే తిరిగి దానిని పుట్టించడం మన వశమా? కాబట్టి ప్రకృతి వారసత్వ సంపదను తరువాతి తరాలకు అందించే ప్రక్రియకి పెద్ద ఆటంకం కాలుష్యం. కాలుష్యంమీద తగిన శ్రద్ధ పెట్టకపోతే 2029 సంవత్సరంనాటికి ఆంధ్రప్రదేశ్ ఏ విజన్ చంద్రబాబునాయుడుగారు చెప్తున్నారో అప్పటికి మనం శుభ్రంగా గాలి పీల్చగలిగే పరిస్థితి ఉంటుందా? విశాఖపట్నంలో మా కాన్వెంట్ జంక్షన్ దగ్గర ఒక గంటసేపు ముక్కుకి ఏమీ కట్టుకోకుండా నిలబడితే కాలుష్యమంటే ఏమిటో మనకు తెలుస్తుంది. దయచేసి అందరూ వచ్చి చూడమని కోరుతున్నాను. కార్లలో వెళ్ళిపోయేవాళ్ళకి తెలియదు. అక్కడే నిలబడాలి. అన్ని కాలుష్య చర్యలు తీసుకున్నాక జరుగుతున్నటువంటి పరిస్థితి. ఎంత ప్రమాదమది. కాలుష్యమనేది చాలా తీవ్రమైన అంశం.

అలాగే ప్రైవేటు రంగంలో రిజర్వేషన్స్ లేకపోవడంవల్ల సామాజిక న్యాయం which is an essential ingredient of inclusive growth. అది ఎలా ఫుల్‌ఫిల్ అవుతుంది. వచ్చేవాళ్ళు వాళ్ళ లాభంచూసుకుని మిగతాది తమకు సంబంధంలేదన్నట్లుగా ఈ రిజర్వేషన్లు అమలుచేయకపోతే సామాజిక సంక్షేమానికి

కొంచెం నిధులు ఇచ్చేస్తే సరిపోతుందా? దళితులు, గిరిజనులు, వెనుకబడినవాళ్ళు మనం వేసేటటువంటి ఈ సంక్షేమ నిధులతోటే వాళ్ళు బతకాలి. వాళ్ళు మిగతావాళ్ళతోపాటు సమానంగా ఎదగాలంటే ఆ ప్రైవేటు రంగంలో రిజర్వేషన్లను మనం ఇన్‌సిస్ట్ చేస్తున్నామా పాలసీలో. కాబట్టి అలాగే ఒక పరిశ్రమ ఎం.ఓ.యుకు వచ్చినప్పుడు ఎంతైతే ఉద్యోగాలను కల్పిస్తానంటోందో వాటికి పట్టుబట్టాల్సిన అవసరముంది.

స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వడంలేదు. ఏ ప్రాంతంలో పరిశ్రమను నెలకొల్పినా అక్కడున్న స్థానికులకు ఉద్యోగాలు ఉండడంలేదు. నెల్లూరులో విశాఖపట్నంవాళ్ళు ఉద్యోగాలు చేస్తే, విశాఖపట్నంలో ఒరిస్సావాళ్ళు చేస్తున్నారు. ఎక్కడివాళ్ళక్కడ చేయడంలేదు. చాలా తక్కువ వేతనాలతో, దయనీయమైన స్థితిలో ఉన్న వాళ్ళు నోరెత్తకుండా చేయడానికి వాళ్ళు ఆ విధంగా చేస్తున్నారు. కాబట్టి స్థానిక ఉద్యోగాలు కల్పించాలనే అంశాన్ని కూడా చూడాలి. ఆ ప్రాంతంలో రైతులు భూములను వదులుకుని, ప్రజలంతా పర్యావరణ కాలుష్యాన్ని భరిస్తూ పరిశ్రమను అంగీకరించారంటే అందులో ఆ స్థానికులకు ఉద్యోగాలు లేకపోతే ఎలా? ఇదే పబ్లిక్ సెక్టార్ అయితే తప్పనిసరిగా స్థానికులకు ఇవ్వాలని డిమాండు చేస్తున్నాం. విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్‌లో స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వాలని ఇప్పటికీ కమిట్‌మెంట్ ఉంది.

మ.1.20

విశాఖపట్నంలోని స్టీల్ ప్లాంట్‌లో స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వాలని ఇప్పటికీ కమిట్‌మెంట్ ఉంది. అక్కడ ఉన్న గంగవరం పోర్టులో 4 వేల మంది ఉద్యోగులు పనిచేస్తుంటే, కనీసం 400 మంది కూడా స్థానికులు లేరు. అంతా స్థానికేతరులే. పరిశ్రమలు వచ్చినా, ఉద్యోగాలు రాకపోవడం వల్ల అక్కడి ప్రజలకు సంతోషం ఏముంది? అక్కడ పనిచేసే స్థానికేతరులు కూడా బిక్కుబిక్కుమంటూ మిగతా ప్రపంచంతో సంబంధం లేకుండా ఒక కాన్సన్‌ట్రేషన్ క్యాంప్‌లో ఉన్నట్లు ఉంటున్నారు. అలాంటి పరిస్థితుల్లో ఇది ఏరకంగా సన్‌రైజ్ స్టేట్ అవుతుంది. ఆనందంగా ఉన్నట్లు ఎలా అవుతుంది. ఇందాకే మిత్రులు ఆనందానికి అర్థం చెప్పారు. ఆనందం అనేది ఇలాంటివి చేస్తేనే వస్తుంది. లేకపోతే రాదు. అలాగే ఈ బడ్జెటులో నాకు కనపడుతున్న మరో అంశం ఏమంటే ఒప్పంద, పొరుగుసేవల ఉద్యోగుల క్రమబద్ధీకరణ, జీతాల పెంపు. ఇవి ప్రభుత్వం చేస్తానని ముందు ఒప్పుకున్నది. బడ్జెటులో ఈ రెండింటి ప్రస్తావన గానీ, కేటాయింపులు గానీ లేవు. ఇది చాలా ఆందోళన కలిగించే విషయం. ప్రభుత్వ ఉద్యోగాలలో ప్రభుత్వోద్యోగులు ఎంతమంది ఉన్నారో, ఒప్పంద, పొరుగుసేవల ఉద్యోగులు కూడా అంతమంది ఉన్నారు. వాళ్లకి కూడా ధరలు, భారాలు పెరిగాయి. టర్నోవర్‌లో వాళ్లు కూడా సమాన బాధ్యత వహిస్తున్నారు. వాళ్ల పట్ల ప్రభుత్వానికి ఒక కమిట్‌మెంట్ కూడా ఉంది. మేము వీళ్లకు న్యాయం చేస్తామని పదేపదే ప్రభుత్వం చెబుతుంది. మరి ఆ న్యాయం బడ్జెటు కేటాయింపులో ప్రతిబింబించాలి కదా! అది ఎక్కడా కూడా కనపడలేదు.

తరువాతి అంశం ఉత్తరాంధ్ర, రాయలసీమజిల్లాలకు సంబంధించినది. వెనుక బడిన ప్రాంతాల విషయంలో ఒకటి రెండు విషయాలు మీకు చెప్పి, నేను ఎందుకు ఈ ప్రశ్న అడుగుతున్నానో మీకు చెబుతాను. దాదాపు ఇరిగేషన్ క్రింద కవర్ అవుతున్న భూమి తీసుకుంటే ఉత్తరాంధ్రలో ఒక జిల్లాకి 4.53 లక్షల ఎకరాలు, దక్షిణ కోస్తాలో ఒక జిల్లాకి 10.79 లక్షల ఎకరాలు, రాయలసీమలో ఒక జిల్లాకి 5.08 లక్షల ఎకరాలు. అంటే దీని ద్వారా ఉత్తరాంధ్ర బాగా వెనుకబడి ఉందని తెలుస్తుంది. అందులోనూ, విశాఖపట్నం జిల్లా బాగా వెనుకబడి ఉంది. అన్నింటిలోకి లీస్ట్ ఇరిగేటెడ్ డిస్ట్రిక్ట్ విశాఖపట్నం. అందరూ అక్కడ పరిశ్రమలను చూసి విశాఖపట్నం బాగా అభివృద్ధి చెందిందని అనుకుంటారు. కానీ, ఆ ఒక్క విషయాన్ని పక్కన పెడితే, అది చాలా వెనుకబడిన ప్రాంతం. అలాగే వాళ్ల రిసోర్స్ ఫుల్‌నెస్ చూసుకున్నా, భూగర్భజలం ఎక్కువగా ఉత్తరాంధ్ర జిల్లాల్లోనే అందుబాటులో ఉంది. దానికి paradoxical గా వ్యవసాయ బోర్లు అతి తక్కువగా ఉన్నది కూడా ఉత్తరాంధ్రలోనే. ఉత్తరాంధ్ర 3 జిల్లాలకి కలిపి సుమారు 1,08,416 పంపు సెట్లు

ఉన్నాయి.  అంటే యావరేజి ఒక జిల్లాకి 36 వేల పంపుసెట్లు ఉన్నాయి.  దక్షిణ కోస్తాలో ఒక జిల్లాకు దాదాపు 80 వేల పంపుసెట్లు ఉన్నాయి.  రాయలసీమలో నీళ్లు లేవు కాబట్టి, ఒక జిల్లాకు 2 లక్షల పంపుసెట్లు ఉన్నాయి. అంటే వాళ్లు ప్రకృతితో ఒక యుద్ధం చేస్తున్నారు.  కానీ ఉత్తరాంధ్ర జిల్లాల ప్రజలు యుద్ధం కూడా చేయలేని పరిస్థితిలో ఉన్నారు.

డెప్యూటీ ఛైర్మన్ : బ్రాకిష్ వాటరా? లేకుంటే......

శ్రీ ఎం.వి.యస్.శర్మ : బ్రాకిష్ వాటర్ కాదు.  అవి బ్రహ్మాండమైన నీళ్లు. అందులో మీకు సందేహం లేదు.  వేరువేరు ప్రాంతాల నుంచి వచ్చిన వారు అక్కడ పొలాలు కొనుక్కుని బోర్లు వేసుకుని వ్యవసాయం చేస్తున్నారు.  Backwardness cannot be just measured only in economic terms.  There is backwardness in entrepreneurship, etc. అలా అన్ని అంశాలలో అక్కడ వెనుకబాటు తనం ఉంది. నీళ్లు ఉండి, నీటి పారుదల సదుపాయాలు కల్పిస్తే అభివృద్ధి చెందగలిగిన ప్రాంతం అది. నాకు ప్రభుత్వం ఇచ్చిన సమాచారం ప్రకారం, అప్పటి ప్రభుత్వం 2004 వ సంవత్సరంలో జలయజ్ఞం అని చాలా అట్టహాసంగా మొదలు పెట్టారు.  2004 నుంచి 2014 వరకు 11 సంవత్సరాలలో మూడు జిల్లాలకు కలిపి కేటాయించిన మొత్తం బడ్జెటు రూ.4,176కోట్లు.  అందులో రూ.2016 కోట్లు ఖర్చు చేసింది.

నిన్న మంత్రిగారు రాయలసీమ అభివృద్ధి విషయంలో బడ్జెటులో కేటాయించిన దాని కంటే ఎక్కువగానే ఖర్చు పెట్టామని చెప్పారు. నేను సంతోషించాను.  కానీ, మాకు బడ్జెటులో కేటాయించిన దానిలో సగమే ఖర్చు పెట్టారు. ఒక క్రూరమైన పరిహాసం ఉత్తరాంధ్ర సుజల స్రవంతి.  అది 2014-15సంవత్సరానికి 8 లక్షల ఎకరాలకు నీరు ఇచ్చే ప్రాజెక్టు. గతంలోనే పూర్తవుతుందని ప్రభుత్వం చెప్పడం జరిగింది.  అప్పుడు ఒక సంవత్సరం రూ. 70 కోట్లు కేటాయించారు, ఖర్చు పెట్టలేదు.  తరువాతి సంవత్సరం రూ.10 కోట్లు కేటాయించారు, ఖర్చుపెట్టలేదు. ఆ తరువాతి సంవత్సరం కోటి రూపాయలు కేటాయించారు. అవి కూడా ఖర్చు పెట్టలేదు.  ఖర్చు పెట్టనప్పుడు ఎంత కేటాయించినా ప్రయోజనం లేదు. తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాత రూ.3కోట్లు కేటాయించారు, రూ.5 వేలు మాత్రమే ఖర్చు పెట్టారు.  అంటే తెలుగుదేశం ప్రభుత్వం కూడా ఈ విషయంలో వేరుగా ఏమీ లేదు. గతంలో కాంగ్రెస్ప్రభుత్వ హయాంలో చాలా అన్యాయం జరిగింది.  మొత్తం రూ.74 వేలకోట్లు జలయజ్ఞానికి ఖర్చు చేస్తే, ఉత్తరాంధ్రకు రెండువేల కోట్లు ఖర్చు చేశారు.  it is 3%.  జనాభాలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మేము 12 శాతం ఉన్నాము.  కానీ మూడు శాతం నిధులు మాత్రమే ఇరిగేషన్‌కి కేటాయించారు.   విభజన జరిగిన తరువాత కూడా మేము జనాభాలో సుమారు 22  శాతం ఉన్నాము.  మాకు ఈ సంవత్సరం ఇరిగేషన్ ప్రాజెక్టుకి రూ.396 కోట్లు కేటాయించారు.  అది ఏ ప్రాజెక్టు పూర్తి చేయడానికి సరిపోతుంది. విశాఖపట్నానికి కొత్త పరిశ్రమలు రాబోతున్నాయి.  కానీ అక్కడ పరిశ్రమలకు గానీ, ప్రజలకు గానీ నీరు లేదు.  పోలవరం ప్రాజెక్టు కోసం తవ్విన కాలువలో టెంపరరీగా చిన్న లిఫ్ట్ పెట్టమంటే, దానికి కూడా బడ్జెట్ లేవన్నారు. మేము ఇరిగేషన్ ఎక్స్‌పర్ట్‌లను కూర్చోబెట్టి, ఒక ఐదేళ్లలో ఇరిగేషన్ ప్రాజెక్టులు పూర్తవ్వడానికి ఎంత మొత్తం నిధులు కావాలని అడిగితే, వాళ్లు దాదాపు రూ.15 వేల కోట్లు అవుతుందని అన్నారు.  అంటే ఏడాదికి మూడు వేల కోట్లు. అయితే ఈ ప్రభుత్వం మా దగ్గర నిధులు లేవు కాబట్టి సంవత్సరానికి వెయ్యి కోట్లు చొప్పున కేటాయిస్తామంటే అర్థముంది. కానీ మొత్తం బడ్జెటులో మూడు వందల కోట్లు కేటాయిస్తున్నారు. ప్రతిసారీ మనకు అనుభవం ఏంటంటే, కేటాయించిన దానిలో సగం కంటే తక్కువ ఖర్చుపెడుతున్నారు.  it is always less than 50%.  ఇది చాలా దారుణమైన నిర్లక్ష్యం.

ఉత్తరాంధ్రలోని పరిశ్రమలు చాలా వరకు మూతబడుతున్నాయి. అక్కడ కాలుష్యం కూడా ఎక్కువగా ఉంది. ప్రభుత్వానికి మా మీద నిర్లక్ష్యం పెరిగిపోయిందని ఉత్తరాంధ్రజిల్లాల ప్రజలు అనుకోవడంలో

తప్పేముంది. కేంద్రప్రభుత్వం పరిశ్రమలకు టోకెన్ గ్రాంట్ క్రింద రెండు విడతలలో విశాఖపట్నానికి ఇప్పటి వరకు మొత్తం రూ.100 కోట్లు ఇచ్చారు. దానిలో ఖర్చు పెట్టింది మాత్రం రూ.82 లక్షలు. ఇంకో రూ.4 కోట్లు ఖర్చు పెట్టే కార్యక్రమంలో ఉన్నారు. ఒక పక్క మేము కేటాయించి చాలదని ఇంకా ఇవ్వమని అడుగుతుంటే, కేటాయించింది ఖర్చు పెట్టడంలో బాధ ఏముంది. ఉత్తరాంధ్రపట్ల నిర్లక్ష్యం అనేది కేంద్రప్రభుత్వం మీదనో, గత కాంగ్రెస్ ప్రభుత్వం మీదనో నెట్టివేయడానికి వీలు లేదు. ఈ రూ.100 కోట్లు వ్యవహారం కేవలం తెలుగుదేశం ప్రభుత్వానిదే. వీలైనంత వరకు చేసి, మావల్ల ఇంతకంటే కాదంటే, చేసినంతవరకైనా చూసి ఉత్తరాంధ్ర జిల్లాల ప్రజలు కూడా హర్షిస్తారు. అంతేగానీ, చేయగలిగింది కూడా చేయలేకపోతే మాత్రం వారు క్షమించరు.

అలాగే ఈ రోజుల్లో చాలా ముఖ్యమైనది విద్య. అన్నింటిలో కలిపి మనం 99శాతం బడ్జెట్ ప్రొజెక్షన్స్ని మీట్ అయ్యామని అంటున్నారు. కానీ, విద్యారంగం దగ్గరకు వచ్చేసరికి బడ్జెటులో రూ.17,657 కోట్లు కేటాయిస్తే, సవరించిన అంచనాలలో దానిని రూ.16,274 కోట్లకు తగ్గించారు. అంటే మొత్తం విద్యారంగానికి కేటాయించిన బడ్జెటులో 92 శాతం మాత్రమే ఖర్చుపెట్టారు. ఇది అన్యాయం. వృత్తి నైపుణ్యం, సాంకేతిక విద్య అభివృద్ధి చెందాలని అంటున్నారు. కానీ, ఈ సంవత్సరం బడ్జెటులో ఐ.టి.ఐ కి, సాంకేతిక విద్యకు ఖర్చు తగ్గించారు. సాంకేతిక విద్యకు బడ్జెట్ తగ్గిస్తే వృత్తినైపుణ్యాన్ని ఎలా అభివృద్ధి చేస్తారు. ఐ.టి.ఐ, పాలిటెక్నిక్‌లు వాటి పరిస్థితి చూడండి. వాటికి బడ్జెటును 4.6శాతం నుంచి 3.6శాతానికి తగ్గించారు. కాబట్టి, విద్యారంగానికి కేటాయించిన నిధులను మరల ఒకసారి పరిశీలించాలి. సాంకేతిక విద్యకు సంబంధించిన సంస్థలను అభివృద్ధి చేస్తేనే, వృత్తినైపుణ్యాభివృద్ధి జరుగుతుంది తప్ప, వేరే చిన్నచిన్న కార్యక్రమాల వల్ల వృత్తి నైపుణ్యాభివృద్ధి జరుగదు. ప్రస్తుతం ఐటిఐలో 100 శాతం వరకు ప్లేస్‌మెంట్స్ జరుగుతున్నాయి. ఎప్పుడో ఉన్న పాత ఫిట్టర్, వెల్డర్ వంటి కోర్సులు పెడుతున్నారే తప్ప, కొత్త కోర్సులు చాలా ఉన్నాయి. వాటిని కళాశాలలో ప్రవేశ పెట్టి, వాటి అభివదికి కృషి చేయాలని తెలియజేస్తున్నాను.

అలాగే వ్యవసాయం, విద్యుత్‌కి ప్రాధాన్యం ఇచ్చామని అంటున్నారు గానీ, ఇరిగేషన్‌లో గత సంవత్సరం బడ్జెటు సవరించిన అంచనాలలో రూ.8,860 కోట్లు ఖర్చు చేస్తే, ఈ సంవత్సరం బడ్జెటులో సుమారు రూ.7,935 కోట్లు మాత్రమే కేటాయించారు. పోలవరం ప్రాజెక్టుకు ఇందులో సగం నిధులు తీసేస్తే, మిగిలింది సుమారు రూ.3,500కోట్లు. మరి తెలంగాణా వాళ్లతో పోల్చుకుంటే మనకు దుఃఖం వస్తుంది కదా! ఎందుకంటే వేరు కాపురం పెట్టి, గోడకట్టినప్పుడు పక్కింటిలో నుంచి మంచి సువాసనలు వస్తుంటే, ఇవతలి వైపు ఉన్న వారికి దుఃఖం వస్తుంది. కాబట్టి తెలంగాణా ప్రభుత్వం రూ.26వేలకోట్లు ఇరిగేషన్‌కి కేటాయిస్తే, మనం పోలవరం ప్రాజెక్టుకు పోను, కేవలం రూ. 3,500కోట్లు మాత్రమే కేటాయించాము. అంటే 12 శాతం నిధులు ఇరిగేషన్‌కి కేటాయించడం జరిగింది. కాబట్టి ఇరిగేషన్‌కి నిధులు తగ్గించడం సరైనది కాదు.

మ.1.30

అధ్యక్షా, ఇక రూరల్ డెవలప్‌మెంట్‌లో రూ.17,930కోట్లు ఉంటే, దాదాపు రూ.14,919కోట్లు మాత్రమే ఇచ్చారు. అంటే, దాదాపు రూ.3,000కోట్లు తగ్గించారు. మరొక ఆందోళనకరమైన అంశం ఏమిటంటే పవర్ సెక్టార్. దానికి కూడా ఈ సంవత్సరం దాదాపు రూ.500కోట్లు తగ్గించారు. అదికూడా డిస్కములకు ఇచ్చే సపోర్టుని తగ్గించారు. అంటే, దీనిని ఎవరు భరించాలి? ప్రజలు భరించాలి. గత సంవత్సరం రూ.4,252కోట్లు ఇచ్చారు. గత సంవత్సరం కంటే, ఈ సంవత్సరం సప్లయ్ చేస్తున్న పవర్ పెరిగింది. కానీ, సపోర్టు తగ్గింది. లాసెస్ తగ్గించినా, నెట్ రిజల్టు లేదు. ఓవరాల్‌గా తగ్గిపోయింది. ఒక

ఉదాహరణ చెపుతున్నాను సార్. ఉన్నవాటన్నింటిలోకి రికవరీ ఎక్కువగా ఉన్నది ఈపిడిసిఎల్. ఈ ఈపిడిసిఎల్‌లో 99.32 హైయస్ట్ రికవరీ డిస్కం ఉన్నది. ఇది దేశంలోనే ఎక్కువ. అటువంటి దానిలో మన రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఈ ఫిబ్రవరి మాసానికి దాదాపు రూ.445కోట్లు రావలసి ఉంది. అందులో అత్యధిక భాగం మేజర్, మైనర్ పంచాయతీలకు కలిపి రూ.370కోట్లు రావాలి. ఇప్పుడు పంచాయతీలు ఎక్కడ నుంచి తెచ్చి ఇస్తాయి? వారి దగ్గర డబ్బులు లేవు. వాళ్ళు డబ్బులు ఇవ్వరు. మరి ఈ సపోర్టు ఎవరు ఇవ్వాలి. కాబట్టి, ఈ డిస్కములకు ఇచ్చే సపోర్టును తగ్గించడమనేది కరెక్టు కాదు, దీనిని పెంచవలసిన అవసరం ఎంతైనా ఉంది. పంచాయతీల పరిధిలో ఉన్న విద్యుత్ ఛార్జీలను కూడా ప్రభుత్వం భరించాలని తమ ద్వారా కోరుతున్నాను.

ఇక ఆరోగ్యానికి సంబంధించి చూస్తే, ప్రధానంగా రెండు ఆందోళన కలిగించే అంశాలు ఉన్నాయి. అందులో ఒకటి పబ్లిక్ హెల్త్. సాధారణంగా జబ్బులు వచ్చిన తరువాత ట్రీట్‌మెంట్ కాకుండా పబ్లిక్ హెల్త్ చాలా ముఖ్యమైనది. దానికి ఒక్క రూపాయి కూడా పెంచలేదు. యాక్చ్యువల్‌గా 20 శాతం బడ్జెట్ అవుట్‌లెట్ పెరిగినప్పుడు పబ్లిక్ హెల్త్‌లోనైనా ఆ 20 శాతం పెరగవలసి ఉంది. అయినా పబ్లిక్ హెల్త్‌కి పెంచలేదు. పైగా, నేషనల్ హెల్త్ మిషన్‌కు రూ.452కోట్లు చేశారు. గత సంవత్సరం రూ.750కోట్లు ఉంది. అంటే, ఏదైతే గ్రామీణ ప్రాంతాల ప్రజలకు నేరుగా అందుతుందో, దానికి రూ.750కోట్లు అంటే, ఇంకో 20 శాతం కనుక పెంచితే సంవత్సరానికి వెయ్యికోట్ల రూపాయలు చేయవలసి ఉంటుంది. కానీ, అందులో 50 శాతం తగ్గించారు. కాబట్టి, ఇటువంటి ప్రణాళికలు ప్రభుత్వానికి ఉపయోగపడవు. హెల్త్ గోల్స్ రీచ్ అవడానికి ఇంత పెద్ద పెద్ద మొత్తాలు ఉపయోగపడవు. అది నేను చెప్పదలచుకున్నది.

అదేవిధంగా, దాదాపు 25 శాతం మేర అర్బనైజేషన్ జరుగుతోంది. అప్పుడు పట్టణాలకు కేటాయింపులు పెరగాలి. కానీ, అమరావతికి రూ.1500కోట్లు తీసి ప్రక్కన పెడితే, మున్సిపాలిటీలకు ఇన్‌క్రీజ్ లేదు. 20శాతం ఔట్‌లే పెరిగినప్పుడు ఆ 20 శాతం ఔట్‌లే కూడా మున్సిపాలిటీలకు పెంచలేదు. కాబట్టి, అర్బనైజేషన్ జరుగుతున్న వాటికి ఏమీ పెంచలేదు. కానీ, మధ్యతరగతి సాధికారత గురించి రెండు, మూడు విషయాలు చెపుతాను. ఈసారి బడ్జెట్ ప్రత్యేకత ఏమిటంటే, మధ్యతరగతి సాధికారత ఎలా ఇస్తారో చెప్పలేదు. అంటే, మధ్యతరగతి ప్రజలే బుద్ధిగా ప్రభుత్వానికి పన్నులు కట్టేది. భయపడి హెల్మెట్లు పెట్టుకునేది. పోలీసు వారు కనిపించినా ఆగేది, బుద్ధిగా వచ్చి ఓట్లు వేసేది పాప చింతనతో చట్టాన్ని గౌరవించేది ఎవరంటే, మధ్యతరగతి ప్రజలే. ఈరోజు సాధికారత అసలు ఏమి లేదు. ఈ ప్రభుత్వం ఏమైనా ఇస్తుందేమో అనుకుంటే, అది కూడా ఏమీ లేదు. గత ప్రభుత్వం చాలా అట్టహాసంగా పలు కార్యక్రమాలను ప్రారంభించి చాలా గందరగోళం చేసింది. అందులో ముఖ్యంగా రాజీవ్ స్వగృహ పథకం. అందులో డబ్బు పెట్టిన వాళ్ళే తిరిగి ఆ డబ్బులు తీసుకోవడానికి లేకుండా ఉంది. మా దగ్గర ఒకాయనకు సంబంధించిన ఇష్యూ తీసుకుని సంబంధిత అధికారుల దగ్గరకు వెళ్ళాను. ఆయన దాదాపు రూ.1,75,000లు కట్టారు. తిరిగి ఇచ్చేయమని అడిగితే, అలా ఇవ్వడానికి అవదు, మీకు కావాలంటే, ఇంకో పేరుతో ఎవరికన్నా ట్రాన్స్‌ఫర్ చేసుకోమని అన్నారు. అంటే, ఆయన వచ్చి నన్ను అడుగుతారు, నువ్వు ప్రజాప్రతినిధివి కాబట్టి, ఇంకో వ్యక్తితో కట్టించి, నా డబ్బులు నాకు ఇప్పించు అని అంటారు. ఆ రకంగా మధ్యతరగతి ప్రజల గృ హనిర్మాణం ఆవిధంగా ఉంది. కాబట్టి, వీటి ధరలు విపరీతంగా పెరిగిపోతున్న నేపథ్యంలో చాలా సొసైటీల వారు కలసి రిజిస్టర్ చేసుకున్నారు. ఈ సొసైటీలకు సంబంధించి ప్రభుత్వం జోక్యం చేసుకుని, ఒక రీజనబుల్ రేటుతో స్థలాలను కేటాయిస్తే, ఆ మేరకు గృహనిర్మాణం పెరుగుతుంది, మధ్యతరగతికి ఒక సాధికారత కూడా వస్తుంది.

అలాగే, ప్రైవేటు విద్యాసంస్థలలో, ఇంజనీరింగ్ కళాశాలల్లో ఎంతమంది అధ్యాపకులు ఉన్నారో, గవర్నమెంటు విద్యాసంస్థలలో కూడా అంతమంది ఉన్నారు. వారి సంక్షేమానికి సంబంధించి ప్రభుత్వం ఆలోచిస్తే ఉపయోగంగా ఉంటుందని నేను అనుకుంటున్నాను. అలాగే, మధ్యతరగతికి పెద్ద ఊరట ఏమిటంటే, కార్పొరేట్ విద్యా, వైద్య సంస్థలకు సంబంధించి ఫీజుల నియంత్రణ, వాటి మీద ఒక నియంత్రణా వ్యవస్థను ఏర్పాటు చేయడం. జిల్లా స్థాయి మానిటరింగ్ కమిటీలు ఉన్నాయి కానీ అవి ఎక్కడా అమలుజరగడం లేదు. దానిని స్ట్రెంగ్తన్ చేసే సిస్టం ఒకదానిని పెడితే, మధ్యతరగతి ప్రజలకు సంతోషంగా ఉంటుంది. ఇటువంటి నిర్దిష్టమైన ప్రతిపాదనలు ఉంటే, సాధికారత ఉంటుంది తప్ప, లేకపోతే ఉండదు.

మరొక అంశం ఏమిటంటే, ఎన్నికల హామీలకు సంబంధించిన వాటిలో బడ్జెట్‌లో ఎక్కడా కనపడలేదు. అందులో ఒకటి నిరుద్యోగ భృతి. రెండవది డ్వాక్రా భృతి. వాటికి సంబంధించి కూడా ప్రభుత్వం తగిన ఆలోచన చేస్తే బాగుంటుందని తమ ద్వారా కోరుతున్నాను. మరొక అంశం ఏమిటంటే, రైతులను బలోపేతం చేసే ముఖ్యమైన వ్యవస్థ రాష్ట్ర సహకార వ్యవస్థ. ఆ వ్యవస్థను బలోపేతం చేసేటటువంటి చర్యలు వ్యవసాయ బడ్జెట్ ప్రతిపాదనలో ఉన్నాయో, లేదో తెలియదు. మొత్తం సాధారణ బడ్జెట్‌లో కూడా లేవు. ఈ అంశాలను పరిగణనలోకి తీసుకుని ప్రభుత్వం అన్ని అంశాలను పరిశీలించాలని, అభివృద్ధి అంటే కేవలం విదేశీ పెట్టుబడులో, లేక ఇతర రాష్ట్రాల వారో వచ్చి మనలను ఉద్ధరించాలనే దానిని వదిలేసి, మనకున్న సహజ వనరులను, సహజ పొటెన్షియల్స్‌కు మొదటి ప్రయారిటీ ఇవ్వాలని, ప్రభుత్వం యొక్క పాత్ర ప్రామినెంట్‌గా ఉండాలని నేను కోరుతూ, ఈ బడ్జెట్‌ను సూటబుల్‌గా సభ నుంచి ప్రజలకు ఉపయోగపడేలాగా మార్చాలని నేను డిమాండ్ చేస్తున్నాను.

శ్రీమతి పమిడి శమంతకమణి : అధ్యక్షా, నూతన ఆంధ్రప్రదేశ్‌కు ఏ విధంగా అభివృద్ధి చేయాలి? మారుమూల గ్రామాల ప్రజలను ఏవిధంగా ముందుకు తీసుకురావాలనే మహాసంకల్పంతో చేసిన ఈ బడ్జెట్‌ను అభినందిస్తూ, బలపరుస్తూ, ఈరోజున బడ్జెట్ గురించి నాకు మాట్లాడడానికి అవకాశం కల్పించినందుకు ముందుగా మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. హేతుబద్ధత లేని విభజనలో రాష్ట్రం యొక్క పరిస్థితి ఏ విధంగా ఉందో మనందరికీ తెలిసిన విషయమే. రోజువారీగా చూస్తున్నాము. ఆ రోజులలో రాష్ట్ర విభజన జరిగినప్పుడు ఆ నాటి ప్రభుత్వం ఏ విధంగా ఆర్థిక వనరులను నూతన రాష్ట్రానికి ఏర్పాటు చేయాలి? ఏ విధంగా జలవనరులను ఏర్పాటు చేయాలి? ఆర్థిక వనరులను ఏ విధంగా చేయాలి? ఆస్తులు, అప్పుల పంపకాలను ఏ విధంగా పంచాలని ఆలోచన లేని విధంగా ఎప్పటికప్పుడు ప్రభుత్వం అనుకున్న విధంగా ఉంటోంది. అంతేగాకుండా, ఈ రాష్ట్రాన్ని విభజించడమనేది అనాలోచిత చర్య అని నేను అనుకుంటున్నాను. వారు చేసిన పాపానికి ఈరోజున ఐదు కోట్ల ఆంధ్రులు ఈ నష్టాన్ని భరిస్తున్నారు. ఈరోజున మన గోకులంలో తుఫాను వచ్చినప్పుడు ఆ రోజు గోవర్ధన గిరిధారి అయిన శ్రీకృష్ణుడు చిటికెన వేలుతో ఆ పర్వతాన్ని ఎత్తి, గోకులాన్ని కాపాడాడో, ఆ విధంగా ఈ రోజున శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు గారు ఆంధ్ర రాష్ట్రాన్ని, ప్రజలను కాపాడడానికి ఒక మంచి బడ్జెట్ అనే దానిని ఇచ్చి, ఆయన ఈ రాష్ట్ర ప్రజలను కాపాడుతున్నారు.

అధ్యక్షా, మనం ఒకసారి గమనించుకున్నట్లయితే, గతంలో చేసిన పాపాలను కప్పిపుచ్చడానికి, గతంలో వారు చేసిన విభజన ఏ విధంగా ఉన్నదనేది పరిశీలించాలి. అధికారంలో ఉన్నప్పుడు ప్రతి ఒక్కరు కొంతైనా న్యాయం చేయాలనే ఒక మంచి ఉద్దేశ్యం ఉంటుంది. ఆ విధంగా లేకుండా ఆ రోజున అధికారంలో ఉన్న వారు ఆ విధంగా చేయడం వలన అనేక మంది ప్రజలు రెండు నెలలపాటు రోడ్ల మీద పడి ఆర్తనాదాలు, ఆక్రోశాలతో విభజన ద్వారా రాష్ట్రాలకు చాలా అన్యాయం జరిగిపోతోందని అన్నారు. ఇక్కడ

మేమందరం కూడా ఈ యొక్క సభలో నేను, రాజకుమారి గారు కూడా అనేక సందర్భాలలో విడిపోతే ఎంత నష్టం జరుగుతుందనేది కూడా చెప్పాము. ఆరోజు మా ఆర్తనాదాలు వినడానికి ఓపికలేని ఆ కాంగ్రెస్ పార్టీ ఈ రోజున ఢిల్లీకి ఒక మట్టి ముంతలో మట్టి తీసుకునివెళ్ళారు. ఏం అధ్యక్షా? ఆ రోజున 5 కోట్ల ఆంధ్రుల నోట్ల మట్టి కొట్టినప్పుడు లేదా? ఆంధ్రుల మీద ప్రేమ అభిమానం లేవా? ఈరోజున అక్కడ ఏదో తీసుకువెళితే, వాళ్ళు ఏదో మనకు ప్రత్యేక హోదా గురించి మాట్లాడుతున్నారు. అధ్యక్షా, ఉన్నదానిని సవరించుకునేది లేదు కానీ, ఈ రోజున అన్నీ చెపుతున్నారు. నేను విభజన జరగక ముందు ఆరు నెలల క్రితమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ఉన్న మంత్రులకు, ఎం.ఎల్.ఏ.లకు అందరికీ కూడా ఈ విభజన జరుగుతుందని తెలుసు అధ్యక్షా.

మ. 01.40

ఆ రోజున శ్రీమతి సోనియాగాంధీ గారి ముందు ముక్కు మీద వేలేసుకుని ఆమె 'ఎస్' అంటే ఎస్ అన్నారు, ' నో ' అంటే నో అన్నారు. అన్నింటికీ తలలూపి, సంతకాలు పెట్టి విభజనకు మూలమైన ఈ పెద్ద మనుషులు ఈ రోజు ఢిల్లీలో ధర్నాలు చేయడానికి పోతున్నారు. మట్టిముంతలు ఎత్తుకునిపోతే ఎవరు ఒప్పుకుంటారు అధ్యక్షా? ప్రజలు ఏమంత అమాయకులు కారు. మొన్నటి ఎన్నికల్లో వాళ్లకు సరైన గుణపాఠాన్ని చెప్పారు. మళ్లీ ఇప్పుడు రెండు సంవత్సరాలు ఊరికే ఉండి ఈ రోజు ప్రత్యేక హోదా గురించి మాట్లాడటం దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందే తప్ప మామూలుగా లేదు.

అధ్యక్షా, ఈ రోజు నేను చెబుతున్నాను. ఈ బడ్జెటులో ఉన్నవి ఏదో ఒకచోట కూర్చుని వ్రాసిన గణాంకాలు కావు. ప్రజల సలహాలను, అభిప్రాయాన్ని, మేధావుల అభిప్రాయాన్ని క్రోడీకరించి ఈ బడ్జెట్‌ని ఏర్పాటు చేయడం జరిగింది. అంతేకాదు అధ్యక్షా. క్షేత్ర స్థాయిలో ప్రజల అవసరాలు ఎలా ఉన్నాయి? ఆ అవసరాలకు తగ్గట్లుగా మనం ఏవిధంగా బడ్జెట్‌లో కేటాయింపులు చేయాలి? ఏ విధంగా నిధులిచ్చి వాళ్లని ప్రోత్సహించాలనే ఒక మంచి ఉద్దేశంతో, ఒక ధృడ సంకల్పంతో ఈరోజు మన నాయకుడు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ఈ బడ్జెట్ ద్వారా ముందుకు వస్తున్నారు.

అధ్యక్షా, నేను అన్ని గణాంకాల జోలికి పోను. కానీ, రెండు, మూడు సంక్షేమ కార్యక్రమాల గురించి మాట్లాడదలుచుకున్నాను. మొట్టమొదటగా ఎన్టీఆర్ భరోసా. నిజానికి రోజూ మనం తల్లిదండ్రులను గౌరవిస్తాము. ఈరోజు మారుమూల గ్రామాల్లో, ముఖ్యంగా కరవుతో సతమతమౌతున్న గ్రామాల్లో వృద్ధులైన తల్లిదండ్రుల పోషణ చాలా భారంగా మారింది. పరిస్థితి ఏవిధంగా ఉందంటే – పెద్దవాడైన కొడుకు తండ్రిని తీసుకువెళ్లి, చిన్న కొడుకు తల్లిని తీసుకువెళ్లి సాకవలసిన అవసరం వచ్చింది. అటువంటి పరిస్థితుల్లో ఈనాడు మన గౌరవ ముఖ్యమంత్రి గారు పెద్దకొడుకుగా మారి పెన్షన్లు ఇస్తున్నారు. అధ్యక్షా, ఒకసారి గతాన్ని చూస్తే కేంద్ర ప్రభుత్వం రూ.400 పెన్షన్ల క్రింద ఇచ్చింది. దాన్ని అప్పటి ప్రభుత్వం విభజించి రూ.200 ఇచ్చి 200 ల సార్లు మేం రెండు వందలిచ్చాం, మేం రెండు వందలిచ్చాం అని చెప్పారు. కానీ, ఈ రోజు ఆ రూ.200 లను 5 రెట్లు పెంచి వృద్ధులైన వారికి రూ.1000 ఇచ్చి ఒక కొడుకుగా మన ముఖ్యమంత్రి గారు ఆదుకుంటున్నారు.

అలాగే, గతంలో విధవలైన వారందర్నీ చూస్తే ఎవరు విధవలో, ఎవరు ముత్తయిదువులో, ఎవరు ముసలివాళ్లో, ఎవరు ముసలివాళ్లు కాదో, ఎవరు కుంటివాళ్లో ఎవరు కుంటివాళ్లు కాదో తెలిసేది కాదు. ఎవరికిపడితే వాళ్లకి పెన్షన్లు ఇవ్వడం జరిగింది. ఆ విధంగా కాకుండా ఈ రోజు సక్రమంగా, సజావుగా ఎవరు అర్హులో, ఎవరికైతే ఆ పెన్షన్లు అందితే సద్వినియోగం చేసుకుంటారో అటువంటి వారికి మాత్రమే పెన్షన్లు ఇవ్వడం జరుగుతోంది.

అధ్యక్షా, ఈ రోజు మన ముఖ్యమంత్రి గారు వ్యవసాయాన్ని అభివృద్ధి పరచాలని, రైతులను వృద్ధి లోకి తీసుకురావాలని వ్యవసాయ రంగానికి ఈ సంవత్సరం బడ్జెట్‌లో రూ.5838.65 కోట్ల నిధులను ఏర్పాటు చేయడమైంది. అన్నింటికంటే ముఖ్యమైనది ఏమంటే – ఆయన సుదీర్ఘ పాదయాత్రలో భాగంగా 17 రోజులు అనంతపురములో పాదయాత్ర చేశారు. మారుమూల గ్రామాల్లో నడిచారు. అనేకమంది రైతుల భూముల్లోకి వెళ్లి వారి కష్టనష్టాలను స్వయంగా విచారించారు. ఒక అబ్బాయి రాత్రి ఎనిమిది గంటల సమయంలో ఆయనకు ఎదురొచ్చాడు. ఏం బాబూ అనంటే – నేను ఇంజనీరింగ్ చేశాను. కానీ, నా తల్లిదండ్రుల పరిస్థితి ఏమీ బాగా లేదు. కాబట్టి, ఈ రాత్రికి నీళ్లు కట్టడానికి మా వ్యవసాయ తోటలోకి రావడం జరిగింది. మా నాన్నకు లక్షల రూపాయల అప్పు ఉంది, నన్ను చదివించడానికి చాలా కష్టపరిస్థితిలో ఉన్నాడు. నేను రెండవ సంవత్సరానికే ఇంజనీరింగ్ చదువు నిలబెట్టుకోవాల్సిన అవసరమొచ్చిందని ఆ అబ్బాయి బాధపడ్డాడు. వీటన్నింటినీ గమనించిన తరువాత, చిట్టచివరి రోజు మా అనంతపురము జిల్లాను దాటి 17 వ రోజున కర్నూలు జిల్లాకు అడుగుపెడుతూనే ఆయన రైతు రుణాల మాఫీని ప్రకటించడం జరిగింది. అది ఎంత గొప్ప, మహత్తరమైన చర్యంటే అలాంటిది చరిత్రలో మునుపెన్నడూ లేదు. ఏ రాజకీయ పార్టీ అధికారంలోకి వచ్చినా రైతులను ముట్టుకోవాలంటే భయపడేవాళ్లు. ఎందుకంటే ఓటు బ్యాంకు చెడిపోతుందని. కానీ, ఒక గట్టి హామీయిచ్చి రుణ మాఫీ చేయడానికి ఆయన ముందుకు వచ్చారు.

అయితే, అధ్యక్షా, రాష్ట్ర విభజన మూలంగా ఆర్థిక వ్యవస్థ ఎంత దెబ్బతిన్నా, ఆర్థిక వనరులు లేకపోయినా, మన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఇచ్చిన మాట నిలబెట్టుకునే విధంగా రూ.50,000 రుణాలున్న వారందరికీ మొదటిసారిగా పూర్తిగా రుణ మాఫీ చేయడం జరిగింది. ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడానికి రూ.1,50,000 వరకు రుణాలున్న వారికి వాయిదాల పద్ధతిలో వారి రుణాలు తీర్చడానికి మన ముఖ్యమంత్రి గారు ముందుకు వచ్చారు.

అదేవిధంగా రైతుల ఆత్మహత్యలు. అధ్యక్షా, నేను ఈ రోజు తప్పకుండా ఒక విషయాన్ని చెప్పవలసిన అవసరముంది. అనంతపురము జిల్లాలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు పెద్దలందరూ జోలె కట్టుకున్నారు. వాళ్లలో ఉన్నవారందరూ లక్షాధికారులు, కోటీశ్వరులే. కానీ, ఒక్కరు కూడా జేబులో నుండి డబ్బులు బయటకు తీయకుండా, జోలె కట్టుకుని ప్రజల దగ్గరకు వెళ్లి భిక్షమెత్తుకున్నారు. ఎందుకని అంటే – మా సోనియా గాంధీ గారు జిల్లాకు వస్తోంది, మీరందరూ డబ్బులివ్వండి నాయనా, రైతుల ఆత్మహత్యలకు డబ్బిస్తామన్నారు. ఏమిటిది అధ్యక్షా? ఉదారస్వభావమే లేని ఈ నాయకులు ప్రజల గురించి ఇప్పుడు మాట్లాడుతున్నారు. ఇదంతా చూస్తుంటే దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉంది.

శ్రీ గాదె శ్రీనివాసులు నాయుడు : వాళ్లెవ్వరూ లేరిక్కడ. (విపక్ష సభ్యుల స్థానాలవైపు చూపిస్తూ)

శ్రీమతి పమిడి శమంతకమణి : వాళ్లెందుకు ఉంటారు. పరిగెత్తిపోయారు. వాళ్లు ఉంటే కష్టం. భరించలేరు. అధ్యక్షా, దయ్యాలు పారిపోయాయి. కాబట్టి, సోనియా గాంధీ గారిని తీసుకువచ్చి, ఆర్భాటంగా మీటింగ్ పెట్టి 57 మందికి మాత్రమే రూ.20,000 నుండి రూ.25,000 వరకు చెక్కులిచ్చారు. నేను అడుగుతున్నాను. నిజంగా వారికి రైతుల మీద మంచి అభిప్రాయమే ఉంటే ఆ తరువాత వాళ్ల ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వాళ్లను ఆదుకోవచ్చు కదా? రైతుల కుటుంబాలకు కావాల్సిన నిధులు ఏర్పాటు చేయొచ్చు కదా? ఏమాత్రం ఒక్క రూపాయి కూడా విదిలించలేదు. పది సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఈ రాష్ట్రంలో అధికారంలో ఉంది.

అధ్యక్షా, ఈ రోజున చనిపోయిన రైతులందరికీ కూడా మా నాయకుడు పరిహారం క్రింద రూ.5 లక్షలు ఇస్తున్నారు. అంతేగాకుండా, దళిత రైతులందరికీ కూడా ఈరోజున నీటి పారుదల గలిగిన భూములను ఎకరా చొప్పున ఇచ్చి వారిని ఆదుకోవడానికి సిద్ధమయ్యారు. అంతేగాకుండా, అగ్రికల్చర్ ఇంప్లిమెంట్స్ ఇచ్చి పేద రైతులకు సబ్సిడీ క్రింద ట్రాక్టర్లు, స్ప్రింకర్లు, స్ప్రే చేయడానికి కావాల్సిన పరికరాలు కూడా ఇవ్వడం జరుగుతోంది. అంతేగాకుండా, సాయిల్ టెస్ట్‌లు కూడా చేయిస్తున్నారు. వాస్తవానికి రాయలసీమలో చాలా వరకు చౌడు భూములున్నాయి. సాయిల్ టెస్టింగ్ ద్వారా రైతులు ఏ పంటలు పండించుకోవచ్చో తెలియజెప్పేందుకు మొబైల్ సాయిల్ టెస్టింగ్ ల్యాబ్స్ ప్రతి జిల్లాలో పెట్టి, వెనువెంటనే ఆ సాయిల్ టెస్టింగ్స్ చేయించి మీ భూముల్లో ఫలానా పంట పండుతుంది, ఈ పంటలు వేసుకుంటే మీరు లాభదాయకమైన విధానంలో వ్యవసాయం చేసుకోవచ్చునని చెప్పే విధానం ఈరోజున రైతులకు అందుబాటులో ఉంది.

అంతేగాకుండా, వ్యవసాయ అనుబంధ శాఖలైన ఉద్యానవన శాఖ గానీ, పట్టు పరిశ్రమ గానీ, పాడి పరిశ్రమ గానీ, అడవులు పర్యావరణం గానీ అభివృద్ధి చేయడానికి కావాల్సిన ఆర్థిక వనరులు ఈ బడ్జెట్‌లో ఏర్పాటు చేయడమైనది. అధ్యక్షా, వ్యవసాయం కొనసాగాలంటే నీరు అవసరం. నీరు లేనిదే ఎక్కడా కూడా మనం వ్యవసాయం చేయలేము. వృథాగా పోతున్న గోదావరి జలాలను ఒడిసిపట్టి పట్టిసీమ ద్వారా రాయలసీమకు నీళ్లిచ్చే విధానంతో మన ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ఒక చరిత్ర సృష్టించారు.

మ.1.50

ఈ రోజున మనం కళ్లారా చూస్తున్నాం. గోదావరి నీరు ఏ విధంగా సముద్రంలో కలిసిపోతున్నాయో మొన్ననే ఒక ఛానెల్‌లో చూపించారు. ఆ విధంగా వృథా అవుతున్న నీటిని పట్టిసీమ ద్వారా మన రాయలసీమకు తీసుకువస్తారు. అధ్యక్షా, మీరు తొందరలోనే మీ గడ్డం తీసుకోవచ్చు. మేము మళ్లీ పాత సతీష్‌గారిని చూస్తాము. మీరు మహర్షులు కావలసిన అవసరం ఏమి లేదు. ఒక ఆరునెలలు ఓపిక పట్టండి. మళ్లీ మామూలు సతీష్‌గారు అవుతారు.

అధక్షా, నూతన ప్రాజెక్టులను ఏర్పాటు చేసి వాటిని పూర్తిచేయడానికి ఈ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉన్నదని నేను మనవిచేస్తున్నాను. ఆనాడు స్వర్గీయ శ్రీ ఎన్.టి. రామారావు గారు ఎంతో చక్కని పేర్లు పెట్టారు. హంద్రీ – నీవా, సుజల స్రవంతి, గాలేరు– నగరి అని పేర్లు పెడితే వాటిని చూసి కూడా అప్పటి ప్రతిపక్షం వారు నవ్వుకున్నారు. గత ప్రభుత్వాలు హంద్రీ–నీవాను అస్తవ్యస్తంగా చేసిపోయారు. మెత్తమెత్తగా భూమి ఎక్కడ ఉందో దానిని కాంట్రాక్టర్లు తీసుకుని మొబిలైజేషన్ అడ్వాన్స్‌లు తీసుకుని ఆ కెనాల్‌ను అంతా రోతగా చేసేశారు. ఎంత డబ్బు తిన్నారో వారిని చెప్పమనండి అధ్యక్షా. అది మాత్రం చెప్పరు. హంద్రీనీవా ద్వారా అనంతపురం జిల్లా సస్యశ్యామలం అయ్యేందుకు ఈనాడు మా ముఖ్యమంత్రిగారు కృషి చేస్తున్నారు. ఇరిగేషన్ శాఖను జలవనరుల శాఖగా మార్చి నిరంతరం శ్రద్ధ చూపి, తన పనితనాన్ని పెంపొందించుకునే యోగ్యుడైన మంత్రి శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు. మంత్రి అయిన దగ్గర నుండి ఆయన రాయలసీమకు అనేక పర్యాయాలు వచ్చారు. గతంలో బక్కచిక్కిన రఘువీరా రెడ్డిగారు గంగను నెత్తిన పెట్టుకువచ్చిన మహేశ్వరుడులాగా టవళ్లు నెత్తిన పెట్టుకుని రావడం, ఆయనను అపర భగీరథుడు అంటూ నీళ్లంతా మోయడం చూడడానికి మాకు రెండు కళ్లు చాలలేదు. ఒకసారి జీడిపల్లె వరకూ నడిచారు. కానీ, జీడిపల్లె నుండి నీళ్లు వచ్చేందుకు వీలులేని విధంగా జీడిపట్టినట్లుగా ఆ కాలువల నిర్మాణం ఉన్నది. తమ స్వార్థానికి PABR నుండి హిందూపురానికి నాసిరకం పైప్‌లైన్ వేశారు. ఎక్కడికక్కడ ఆ పైపులు పగిలిపోయి ఫౌంటెన్లలాగా నీళ్లు బయటకు చిమ్ముతున్నాయి. జలయజ్ఞం, జలయజ్ఞం అన్నారు. నిన్ననే

చంగల్‌రాయుడు గారు కనకవర్షం అన్నారు. నిజమే, జలయజ్ఞం వాళ్లకు కనకవర్షం కురిపించింది. హెలీకాప్టర్ల ద్వారా మేఘమథనం జరిగింది. ఒక ముసలావిడ దగ్గరకు వెళ్లి, అవ్వా, ఇప్పుడొక హెలికాప్టర్ వెళ్లింది చూశావా, శబ్దం విన్నావా అంటే ఆవిడ ఏమో నాయనా వినలేదు అని అంది. అప్పుడు అయ్యో, ఇప్పుడే పోయింది, అదిగో వాన వస్తుంది చూడు అనేవాళ్లు. అంతా వట్టిదే. ఆ హెలీకాప్టర్ పోయిందీ లేదు, వాన వచ్చిందీ లేదు గానీ, మేఘమథనం అని చెప్పి కోట్ల రూపాయలు తీసుకున్నారు. ఇటువంటి పెద్దమనుషులు ఈనాడు మాట్లాడుతున్నారు. పేదల కోసం, రైతుల కోసం చంద్రబాబు నాయుడు గారు ఏనాడూ విశ్రమించకుండా నిరంతరం ఆలోచిస్తున్నారు. అటువంటి వారిని విమర్శించడం తగదని నేను ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను.

నీరు – చెట్టు కార్యక్రమాన్ని ఈ ప్రభుత్వం చేపట్టింది. పులివెందులలో చీనీ చెట్లమీద ఎక్కువమంది రైతులు ఆధారపడి జీవిస్తున్నారు. 9, 10 సంవత్సరాల పాటు చంటిపిల్లను సాకినట్లు చూసిన తోటలు నీరు లేక ఎకరాల కొద్దీ తోటలు ఎండిపోతుంటే ఆ రైతులు ఎంత బాధపడ్డారో వ్యక్తిగతంగా మీకు బాగా తెలుసు అధ్యక్షా. ఆ చెట్లు బ్రతకాలి, ఆ రైతులు బ్రతకాలని బలపనూరు, పులివెందుల గ్రామాలకు నీరందించినారు. తద్వారా లక్షలాది రూపాయలను రైతులు సంపాదించుకున్నారు. విద్యుచ్ఛక్తి కూడా దీని అనుసంధానం కాబడింది. ఎందుకంటే, వ్యవసాయం బాగా జరగాలంటే నీరుండాలి. నేను చూసింది చెబుతున్నాను అధ్యక్షా, మొగుడు మోటారు దగ్గర ఉంటే, భార్య స్టార్టర్ దగ్గర ఉంటే, కొడుకు కయ్యం దగ్గర ఉండేవాడు. కరెంటు ఎప్పుడు వస్తుందో, ఏమో తెలియదు. ఆ రకంగా ఆ రోజు విద్యుచ్ఛక్తి ఉండేది. మరి ఈనాడు 24 గంటలు ఇంటి వసతులకే కాకుండా, వ్యవసాయానికి నిరంతరాయంగా 7 గంటల విద్యుత్తును ఇస్తున్నారు. వోల్టేజీ ఎక్కువై, మోటార్లు ఆన్ చేసినప్పుడు కరెంట్ షాక్ తగిలి ఎంతమంది రైతులు చనిపోయారో తెలిసిందే. అటువంటి వాళ్లు ఈనాడు విద్యుత్తు బాగా చేశామని మాట్లాడుతున్నారు. ఈ రోజు 5 జాతీయ పురస్కారాలు మన విద్యుత్తు రంగానికి అందాయంటే చంద్రబాబునాయుడు గారిని అభినందించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. అధ్యక్షా, మొన్న రెండు రోజులు సెలవులు వస్తే మేము అనంతపురం జిల్లాకు వెళ్లాము.

MR. DEPUTY CHAIRMAN : Now, reply on the Budget will be taken up tomorrow, not today. Do you want lunch break or continue? చాలామంది సభ్యులు మాట్లాడేందుకు పేర్లు ఇచ్చారు. అందరూ ఒప్పుకుంటే కంటిన్యూ చేద్దాము. Then, it will be recorded. Shall we continue?

శ్రీ గాదె శ్రీనివాసులు నాయుడు (మైక్ లేదు) : కంటిన్యూ చేద్దాము సార్.

MR. DEPUTY CHAIRMAN : Okay. Today, working lunch has been arranged in the Dining Hall and we will have the Session upto 3.30 p.m.

శ్రీమతి పమిడి శమంతకమణి : తెలుగుదేశం ప్రభుత్వం హెల్త్ కార్డులను ప్రొవైడ్ చేసింది. ఎవరికైతే రేషన్ కార్డులు ఉన్నాయో, వారందరికీ ప్రతి ఒక్క కుటుంబానికి హెల్త్ కార్డులను ఇవ్వడం జరిగింది. ఎంత గొప్ప విషయం అధ్యక్షా. ఆ కుటుంబం ఆరోగ్యంగా ఉన్నప్పుడే పనులు జరుగుతాయి, ఆరోగ్యంగా ఉన్నప్పుడే రాష్ట్రాభివృద్ధి జరుగుతుందనే మహత్తర ఉద్దేశ్యంతో హెల్త్ కార్డులను ఇవ్వడం జరిగింది. వీటి ద్వారా రెండు లక్షల రూపాయల వైద్యం జరుగుతుంది. తల్లి బిడ్డ ఎక్స్‌ప్రెస్‌ను కూడా ఈ ప్రభుత్వం ఏర్పాటు చేసింది. అయితే, గత ప్రభుత్వం 108 సర్వీసులను పెట్టారు. "జుయ్, జుయ్, జుయ్ అంటూ 108 వాహనాలు నడిచాయి, పేదవారు ఎన్నడూ చూడని విధంగా కార్పొరేట్ ఆసుపత్రులలో ఆపరేషన్లు జరిగాయి, ఈ జుయ్, జుయ్ అనే ధ్వని ఈనాటికీ కూడా ప్రజల గుండెల్లో మెదులుతున్నదని" గొప్పగా

చెబుతున్నారు. అయితే, కార్పొరేట్ ఆసుపత్రులను ఆనాటి ప్రభుత్వం వృద్ధి చేసి కోటీశ్వరులను మిలియనీర్స్ గా చేశారు. ప్రభుత్వ ఆసుపత్రులను నిర్వీర్యం చేశారు. ఒక మందు లేదు, ఒక ఎక్స్‌రే లేదు ఏమీ లేదు.

డా. ఎం. గేయానంద్ (మైక్ లేదు) : మనం కూడా అదే చేస్తున్నాం కదా. కార్పొరేట్ ఆసుపత్రులను మీరు కూడా అట్లే చేస్తున్నారు.

శ్రీమతి పమిడి శమంతకమణి : ఏమీ లేదు. అన్నీ వస్తాయి. ప్రభుత్వాసుపత్రులను అభివృద్ధి పరచేందుకు గౌరవ ముఖ్యమంత్రిగారు ముందుకు వచ్చారు. వైద్య పరీక్షలే కాకుండా అనేక సౌకర్యాలను కల్పిస్తున్నారు. మహిళలు క్యాన్సర్ వ్యాధిని బయటకు చెప్పుకోలేరు. ఎక్కడ తమను డీ–గ్రేడ్ చేస్తారోనని మహిళలు క్యాన్సర్ వ్యాధిని దాచిపెట్టేవారు. ఇది చాలా పెద్ద జబ్బు, తమ కుటుంబ సభ్యులు దానిని భరిస్తారో లేదో అనుకుని బయటకు చెప్పేవారు కాదు. కానీ, ఈనాడు 35 సంవత్సరాల వయసు గల గ్రామీణ ప్రాంతంలోని  మహిళలకు హెల్త్ కార్డులను ఇచ్చి మహిళలను ఆదుకోవడం జరుగుతోంది.

మ. 2.00

ఎంతోమంది గ్రామీణ ప్రాంతంలో ఉన్న మహిళలందరినీ కూడా ప్రభుత్వం అనేక పథకాల ద్వారా ఆదుకోవడం జరుగుతోంది.  గ్రామీణ ప్రాంతంలో ఉన్న మహిళల కోసం గైనకాలజిస్టులను పెట్టి మొబైల్ ఆసుపత్రులను ఏర్పాటుచేయాలని నేను ప్రభుత్వాన్ని తమరిద్వారా కోరుతున్నాను.  ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఈ విధంగా ఏర్పాటుచేసినట్లయితే, గ్రామీణ ప్రాంతంలో ఉన్న మహిళలకు breast cancer లేదా cervical cancer లేదా uterus cancer వంటి జబ్బులను గుర్తించి ముందుగానే డాక్టర్లు చెప్పినట్లయితే ఆ మహిళలు వైద్యసహాయం కోసం  జిల్లా ఆసుపత్రులకు వెళ్లడం జరుగుతుంది.  వేలాదిమంది గ్రామీణ ప్రాంతంలో ఉన్న మహిళలను ఆదుకోవలసిందిగా నేను తమరిద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అధ్యక్షా, సంక్షేమం విషయానికి వస్తే, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, వెనుకబడిన తరుగతుల సంక్షేమం మరియు వారి అభివృద్ధి కోసం నిధులను నేటి ప్రభుత్వం ఎక్కువగా ఇవ్వడం జరుగుతోంది.  సమసమాజం ఏర్పాటుచేయాలనే మంచి ఉద్దేశ్యంతో, అందరూ కూడా సుఖశాంతులతో ఉండాలనే ఒక మహాసంకల్పంతో కాపుల అభివృద్ధికోసం ఒక ప్రత్యేక కార్పోరేషన్‌ను ఏర్పాటుచేసి, పేద కాపులకు రుణాలను మంజూరుచేయడం జరిగింది. అంతేగాక, బ్రాహ్మణుల కోసం కూడా ఒక ప్రత్యేక కార్పోరేషన్‌ను ఏర్పాటుచేయడం జరిగింది.  ఎస్సీ, ఎస్టీలకు చెందిన పిల్లలకు ఉపకారవేతనాలు ఇవ్వడమే కాకుండా వారు చదువుకోవడానికి ముందుకు వస్తే, ఇతర దేశాల్లో కూడా వారిని చదివించడానికి మన ప్రభుత్వం ముందడుగు వేస్తోంది.

అధ్యక్షా, ఎస్సీ, ఎస్టీలకు ఒక్క చదువే కాకుండా  గతంలో చంద్రబాబు నాయుడు గారు అధికారంలో ఉన్నప్పుడు లెదర్ పరిశ్రమను అభివృద్ధిచేయడం కోసం లిడ్‌క్యాప్ ద్వారా మైనర్, మీడియం, మెగా లెదర్ పార్కులను ఏర్పాటుచేయడం జరిగింది.  లక్షలాది రూపాయలు ఖర్చుచేసి వారికి కూడా భవననిర్మాణం ఏర్పాటుచేయడమే కాకుండా లెదర్ పరిశ్రమకు సంబంధించి మద్రాసులో వారికి  శిక్షణనిచ్చి  ఆ శిక్షణ తరువాత వారి కులవృత్తిని చేసుకోవడానికి కావలసిన నిధుల నుంచి మంచి మంచి షాపులు పెట్టించడం కూడా జరిగింది. ఈ మధ్యకాలంలో అది నిర్వీర్యమైంది.  దయచేసి వాటిని తిరిగి పునర్నిర్మాణం చేయవలసిందిగా నేను తమరిద్వారా ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను. అంతేగాకుండా, కేవలం చదివించడమే కాకుండా ఔత్సాహికులైన ఎస్సీ విద్యార్థులకు మంచి మంచి పరిశ్రమలను ఇచ్చి ప్రోత్సహించాలి.  ఇంజనీరింగు విద్యను చదివిన పిల్లలంతా నేడు నిరుద్యోగులై  కాలనీల్లో  మేక, పులి ఆట

ఆడుకుంటూ ఉన్నారు. పాత సామాన్లు moulding లాంటివి మాత్రమే కాక వారి నైపుణ్యాన్నిబట్టి, వారియొక్క చదువును బట్టి ఎస్సీ, ఎస్టీ పిల్లలకు మంచి పరిశ్రమలను స్థాపించుకునే అవకాశం కల్పించమనండి, వారు నిర్వహిస్తారు. ఎస్సీ, ఎస్టీ పిల్లలు అయినంత మాత్రాన వారు పరిశ్రమలను నడుపుకోలేరా? దయచేసి మంచి పబ్లిసిటీ ఇచ్చి ఔత్సాహికులైన ఎస్సీ, ఎస్టీ నిరుద్యోగులకు మంచి పరిశ్రమలను స్థాపించుకునే అవకాశం కల్పించవలసిందిగా నేను తమరిద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

మహిళా సంక్షేమం మరియు మహిళా సాధికారికతకు ఈనాడు చంద్రబాబునాయుడు గారు ఎంతో ఉన్నతస్థాయిలో మహిళలను గౌరవిస్తూ, లక్షలాది స్వయంసహాయక బృందాలను ఏర్పాటుచేయడం జరిగింది. గతంలో ఒకసారి గమనిస్తే, మండల రెవెన్యూ అధికారి నుంచి కలెక్టరు కార్యాలయం వరకూ డ్వాక్రా మహిళలు వెళితే గడగడలాడేవారు. గ్రామాల్లో రాముని దేవాలయం ఉన్నదో, లేదో గానీ డ్వాక్రా గ్రూపులు లేని పల్లెలు లేవు. వారికి ఏవిధంగా ఆర్థిక వనరులు ఏర్పాటుచేసి, పొదుపు ఉద్యమం ద్వారా వారిని అభివృద్ధి చేస్తున్నారో గమనిస్తే, అనంతపురం జిల్లాలో బుక్కరాయసముద్రం అనే గ్రామం ఉన్నది. ఆ గ్రామంలో ఉన్న శ్రీచైతన్య మహిళా సమాఖ్య కోట్ల రూపాయలకు ఈనాడు లెక్కలు చెబుతూ ఉంది. వారు కోట్ల రూపాయలు అప్పులు తీసుకుని తద్వారా వారు కుటీర పరిశ్రమలను ఏర్పాటుచేసుకుని ఆ ఋణాలను వారు చెల్లించడంలో ముందుండి 2 సార్లు అవార్డులు తీసుకున్నారు. ఆ మహిళా సమాఖ్యకు చెందిన మహిళ ఈరోజు ముస్సోరిలో కొత్తగా జాయిన్ అయ్యే IAS అధికారులకు శిక్షణ ఇవ్వడానికి అక్కడకు వెళ్లి వస్తోంది. ఎక్కడైనా మహిళలకు సరైన గౌరవం లభించిందంటే, ఆర్థికంగా వారు ముందుకు వెళ్లారంటే తెలుగుదేశం ప్రభుత్వంలోనే అని నేను ఘంటాపథంగా చెప్పగలను.

అధ్యక్షా, మేకిన్ ఇండియా అని మన ప్రధానమంత్రి గారు అన్నారు. దానిలో స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాముల గురించి ఇప్పుడే గౌరవసభ్యులు శ్రీ ఎం.వి.ఎస్. శర్మ గారు చెప్పారు. అటువంటి చాలా ప్రోగ్రాములు గ్రాస్ రూట్ లెవల్‌ల్లో పెట్టాలి. ఎందుకంటే, డిగ్రీలు చదివినప్పటికీ, హోదా లేని మహిళలు అనేకమంది ఉన్నారు. కానీ, వారికి కుటీర పరిశ్రమల్లో మంచి నైపుణ్యం ఉంది. ఈ స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాములను అక్కడ పెట్టి ప్రతి ఒక మహిళకు ఒక సర్టిఫికెట్‌ను ఇవ్వవలసిందిగా నేను తమరిద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఆ సర్టిఫికెట్‌ను ఆ మహిళ తీసుకుని వెళ్లినపుడు ఆమెకు ఒక అర్హత లభించినట్లు అవుతుంది.

అధ్యక్షా, మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు అనేవి పరిశ్రమలు నెలకొల్పినపుడు ఇచ్చినట్లయితే తప్పనిసరిగా పారిశ్రామిక రంగంలో కూడా మహిళలు అభివృద్ధి చెందుతారు. మీరు గమనించినట్లయితే ఐ.పి.అని చేతులెత్తేవారిలో ఎక్కువ మంది పురుషులే ఉంటారు గానీ మహిళలు ఏ పరిశ్రమను నిర్వహించినా దిగ్విజయంగా కొనసాగించి కోట్లాది రూపాయల లాభాలను పొంది, మేము కూడా ఉన్నామని ఘనంగా తలెత్తుకుని తిరుగుతారు. ఎక్కడైతే మహిళలు పూజింపబడతారో రాష్ట్రం కూడా మంచిగా అభివృద్ధి చెందుతుంది కాబట్టి దయచేసి క్షేత్రస్థాయిలో ఉన్న మహిళలందరినీ కూడా ప్రోత్సహించి వారి అభివృద్ధి మరియు మహిళా సాధికారికతను దిగ్విజయంగా కొనసాగించడానికి ముందుకు రావాలని ప్రభుత్వాన్ని తమరిద్వారా కోరుకుంటూ, ఈ అవకాశాన్ని నాకిచ్చిన అందరికీ నా ధన్యవాదాలను తెలుపుకుంటూ, శెలవు తీసుకుంటున్నాను.

MR. DEPUTY CHAIRMAN: The House will again meet after Lunch Break for 40 Minutes.

(Then the House adjourned at 2.07 pm for Lunch Break)

-------

మ 2.50

**AFTER LUNCH-BREAK, THE HOUSE RE-ASSEMBLED AT 2.52 PM**

**(HON'BLE DEPUTY CHAIRMAN IN THE CHAIR)**

**---**

MR. DEPUTY CHAIRMAN: Now, I call Smt. Sandhya Rani to speak on the Budget.

శ్రీమతి గుమ్మిడి సంధ్యారాణి(శాసనసభా నియోజక వర్గం): అధ్యక్షా, ముందుగా మీకు, గౌరవ సభ్యులందరికీ నా నమస్కారాలు తెలియజేసుకుంటున్నాను. ఈరోజు నాకు ఈ అవకాశమిచ్చినందుకు మీకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేసుకుంటూ ముఖ్యంగా రాష్ట్రం విడిపోయిన తరువాత వచ్చినటువంటి ఈ బడ్జెట్‌లో ఇది మూడవ బడ్జెట్ అయినప్పటికీ కూడా గౌరవ ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబునాయుడుగారు చేస్తున్నటువంటి సంక్షేమ కార్యక్రమాలుకానీ ఈ అయిదుకోట్ల జనాభా అభివృద్ధికి, సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకి అవకాశమివ్వాలని ఆర్థికంగా, సామాజికంగా, బలహీనంగా వెనుకబడిన వర్గాలకు ఉన్నత సదుపాయాలు కల్పించాలని కోరుతున్నాను.

శ్రీ పి.జె.చంద్రశేఖరరావు: అధ్యక్షా, మంత్రువర్యులెవరూ లేరు సభలో.

మిస్టర్ డెప్యూటి ఛైర్మన్: వస్తున్నారు.

శ్రీమతి గుమ్మిడి సంధ్యారాణి: రాజధాని నిర్మాణానికి ఈ బడ్జెట్ ఎంతో సహకరిస్తుందని నేను హృదయపూర్వకంగా నమ్ముతున్నాను. అలాగే రైతులు, యువత, మహిళలు అందరికీ కూడా మంచి అవకాశాలు వస్తాయని, దళితులు, గిరిజనులు, వెనుకబడినవర్గాలకు చెందిన వారందరి వికాసానికీ, అభివృద్ధికి ఈ బడ్జెట్ ఎంతగానో తోడ్పడుతుందని నమ్ముతున్నాను. ముఖ్యంగా రూ.1,35,869కోట్ల బడ్జెట్ ఇది. మొన్న గౌరవ సభ్యులు మాట్లాడుతూ, క్రితం సంవత్సరంకంటే ఈ బడ్జెట్ కేటాయింపుల్లో అధికంగా కేటాయించడం జరిగిందని పదకొండు లక్షల ఇళ్ళు ఇప్పటికే నిర్మించామని చెప్పారు. అయితే జియోట్యాగింగ్‌లో ఏడు లక్షల ఇళ్ళే కనిపించాయి. మిగిలిన నాలుగులక్షల ఇళ్ళు కనిపించలేదన్నారు. ఈ సందర్భంలో నాకు ఒక కథ గుర్తొచ్చింది. అల్లా ఉద్దీన్ అద్భుత దీపాన్ని తీసుకొచ్చి దాన్ని రాస్తే ఒక భూతం వచ్చి ఒకే నిమిషంలో మనం ఏ పనికావాలంటే ఆ పనిచేసి పెట్టేదట. అట్లాంటి భూతాన్ని తీసుకొచ్చి ఈరోజు ఆ నాలుగు లక్షల ఇళ్ళు ఏమయ్యాయని అడిగినా అది కూడా చెప్పలేక కనిపించకుండా మాయమైపోయిందట. తరువాతరోజు మళ్ళీ ఆ దీపం రుద్దితే భూతం వచ్చి అవి భూమిలో అయితేలేవు, ఎక్కడున్నాయో నాకు తెలియదని చెప్పి వెళ్ళిపోయిందట. ఆ విధంగా జియోట్యాగింగ్‌లో కూడా కనిపించని ఇళ్ళగురించి గౌరవసభ్యులు మాట్లాడుతుంటే అసలేమనాలో అర్థంకాని పరిస్థితి. ఈరోజు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారు రూ.2.75లక్షలు మంజూరుచేస్తూ కేంద్ర సహకారంతో పురపాలక సంఘాల్లో Housing for all అని పెట్టి అందరికీ ఇళ్ళు కట్టాలనే మంచి ఉద్దేశంతో ఏర్పాటుచేశారు కాబట్టి దానిని అందరూ కూడా మంచి హృదయంతో తీసుకోవాలని నేను కోరుకుంటున్నాను.

అలాగే పెన్షన్ విషయానికొస్తే, గౌరవనీయులైన శమంతకమణిగారు ఇప్పటికే చెప్పారు. ముఖ్యంగా గత ప్రభుత్వాలలో ఎక్కడా కనీ వినీ ఎరుగని రీతిలో మగ వితంతువులు డబ్బులు తీసుకునేవారు. చాలా ఆశ్చర్యంగా ఉండేది. కానీ చూస్తే అది వితంతు పెన్షన్. మగాళ్ళకు కూడా వితంతు పెన్షన్‌లు ఇస్తారా అనుకునే రోజుల్నుంచి, నిజంగా ఈరోజు రూ.1000 పెన్షన్ తీసుకుంటున్నప్పుడు గ్రామాల్లో ఉన్న వృద్ధులైతే చాలా సంతోషంగా ఉన్నారు. చాలామంది సభ్యులు ఒకరికి ఇస్తున్నారు, ఒకరికి ఇవ్వడంలేదనడం, ఈ రెండు, మూడు రోజులుగా వింటున్నాను. నిజానికి గత కేంద్ర ప్రభుత్వం ఇచ్చే రూ.400లలో సగంచేసి రూ.200 ఇచ్చి, రూ.200 ఇచ్చామూ. . . అని రెండువందల రోజులవరకూ వినిపించేటట్లుగా చెప్పేవారు. ఆ

రూ.200 ఇచ్చేటప్పుడు  రెండు లక్షల రూపాయలు ఖర్చుపెట్టి  ఒక షామియానా వేసి పంచేవాళ్ళు. ఈరోజు చంద్రబాబునాయుడుగారు మూడోకంటికి తెలియకుండా రూ.1000 వాళ్ళ అకౌంట్‌లో వేస్తున్నారు.

మిస్టర్ డెప్యూటి ఛైర్మన్: అకౌంట్‌లో పడడమేంటి.  అలా కాదుకదమ్మా.

శ్రీ ఆదిరెడ్డి అప్పారావు: అకౌంట్‌లో పడడంలేదమ్మా.  చేతికే ఇస్తున్నారు.

శ్రీ గుమ్మిడి సంధ్యారాణి: అంటే పోస్టల్ డిపార్టుమెంట్‌నుంచి  ఒక రెండు నెలలు అకౌంట్‌లో పడి ఆ తరువాత  ఇప్పుడు వేలిముద్రలన్నీ వేసుకుని  ఇప్పుడు చేతికిస్తున్నారు.  ఈరోజు నిజంగా వితంతువులు ఎవరున్నారో వాళ్ళకే ఇస్తున్నారు. అయితే ఇంట్లో ముగ్గురుంటే పెన్షన్‌లు ఇవ్వడంలేదని గౌరవ సభ్యులు అంటున్నారు.  నిజంగా ఇక్కడ వారు తెలిసే అడుగుతున్నారో, లేక ప్రభుత్వాన్ని విమర్శించాలని అడుగుతున్నారో తెలియదు కానీ,  గతంలోఒక పెన్షన్ అయితే రూ.200 ఉండేది.   ప్రస్తుతం ఒక మనిషికి రూ.1000 పెన్షన్ ఇస్తున్నప్పుడు ఒక్కరు తీసుకున్నా  మా ఇంట్లో అయిదు పెన్షన్‌లు వస్తున్నాయని నిజంగా చాలామంది సంతోషం వ్యక్తంచేస్తున్నారు. కాబట్టి ఇంకా ఎవరైనా అర్హులుంటే వాళ్ళకి కూడా పెట్టండి ఇస్తామనే మనసున్నటువంటి మంచి ప్రభుత్వం కాబట్టి దయచేసి ఈ బడ్జెట్‌లో పెన్షన్‌లకు కూడా చాలామంచి కేటాయింపులు చేసినందుకు నేను ముఖ్యమంత్రిగారికి ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.  అలాగే  ఎస్.సి, ఎస్.టి, బి.సి వర్గాలవారికోసం కూడా పెన్షన్ ఇవ్వాలి.  ఎస్.టిల సంక్షేమం కోసం,  ఐటిడిఏల నిర్వహణకు గత సంవత్సరంకంటే బడ్జెట్‌లో 75 శాతం పెంచారంటే గిరిజనుల మీద ప్రభుత్వానికి ఉన్నటువంటి ప్రత్యేకమైన దృష్టి మాకర్ధమవుతోంది.

3.00 P.M

ఈ సంవత్సరం బడ్జెటులో ఎస్సీలకు రూ.8,724కోట్లు కేటాయించారు. అంటే క్రిందటి సంవత్సరం కంటే 59 శాతం, బీసీలకు 32 శాతం ఎక్కువగా నిధులు బడ్జెటులో కేటాయించారు. అంటే గిరిజన, దళిత, బీసీ వర్గాల్లో ఉన్నటువంటి అందరి అభివృద్ధిని ఆకాంక్షించే బడ్జెటు ఇది అని మనకు తెలుస్తుంది.  అయితే, నేను తమ ద్వారా ప్రభుత్వానికి ఒక చిన్న విన్నపం చేస్తున్నాను. అదేమంటే, అన్ని ప్రభుత్వ శాఖల్లోనూ ప్రభుత్వం రూల్ ఆఫ్ రిజర్వేషన్‌ను పాటిస్తుంది.  అయితే,ఈ మధ్య కాలంలో ప్రైవేటు రంగానికి, ప్రైవేటు ఉద్యోగాలకూ చాలా ప్రాధాన్యత పెరిగింది కాబట్టి, రూల్ ఆఫ్ రిజర్వేషన్‌ను ప్రైవేటు రంగాలకు కూడా వర్తింప చేస్తే బాగుంటుంది.  గౌరవ సభ్యులు ఎం.వి.ఎస్.శర్మ గారు చెప్పినట్లు రూల్ ఆఫ్ రిజర్వేషన్‌ను ప్రైవేటు రంగానికి కూడా వర్తింపచేస్తే ఖచ్చితంగా గిరిజన, దళిత, వెనుకబడిన వర్గాలకు ఉద్యోగాలు వస్తాయని ప్రభుత్వానికి నేను ఒక చిన్న మనవి చేస్తున్నాను.  నేను గత సమావేశంలో ఎస్టీలు, గిరిజన పాఠశాలలలో పనిచేస్తున్న ఉద్యోగులకు రూ. 5 వేలు, ఎస్సీలకు రూ.13 వేలు, ఇతర వర్గాల వారికి రూ.1800 మాత్రమే జీతాల కింద చెల్లిస్తున్నారని మనవి చేయడం జరిగింది.  దానికి ప్రభుత్వం స్పందిస్తూ, వారి జీతాలను రూ.15 వేలకు పెంచినట్లు ప్రకటించడం చాలా సంతోషకరమైన విషయం. దానికి నేను నా హృదయ పూర్వక ధన్యవాదములు తెలియజేస్తున్నాను.

అలాగే, ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ చాలా అద్భుతమైన, అమోఘమైన పథకం. ఇంతకు పూర్వం రోడ్లు వేయాలంటే గ్రామానికి ఎం.పీ నిధులతోనూ, ఎం.ఎల్.ఏ నిధులతోనూ లక్షా, రెండు లక్షలు ఇవ్వడానికి కూడా గగనంగా ఉండేది.  గ్రామాలలోని ప్రజలు వర్షాలు, వరదలు వచ్చినప్పుడు రోడ్ల మీద నడవలేకపోవడం, చిన్న పిల్లలు స్కూల్‌కి వెళ్లడానికి ఇబ్బంది పడడం చూసి ప్రతి వీధిలోనూ, చిన్న చిన్న సంధులలో కూడా మన

ప్రభుత్వం కేంద్రప్రభుత్వ సహాయంతో రోడ్లు వేసి, కాలువలు కట్టించి, వాళ్లకు ఏరకమైన ఇబ్బందులు లేకుండా చేస్తున్నారు. ఏ జన్మభూమి కార్యక్రమానికి వెళ్లినా ప్రజలందరూ రోడ్లు వేయమని అడుగుతున్నారు. అలాంటిది ఈరోజు పంచాయితీలో రోడ్లు వేయడానికి కోటి రూపాయలు, పెద్ద పంచాయితీలో అయితే కోటీ యాభై లక్షల రూపాయలవరకు కూడా కేటాయిస్తున్నారు. అంతెందుకు మాది చాలా చిన్న నియోజక వర్గం. మాకు రూ.87 కోట్లు కేటాయించారు. మా నియోజక వర్గంలో 108 పంచాయితీలు ఉన్నాయి. ఈ 108 పంచాయితీల్లో, 43 పంచాయితీలు కొండలపైన ఉంటాయి. అలాంటి కొండ ప్రాంతాలలో కూడా రోడ్లు మంజూరు అయ్యాయంటే, నిజంగా కేంద్రప్రభుత్వానికి, చంద్రబాబు నాయుడు గారికి నేను ప్రత్యేకంగా ధన్యవాదములు తెలియజేసుకుంటున్నాను.

అలాగే మన గ్రామాలలో ఉన్న అంగన్‌వాడీ భవనాలు, మహిళా సంఘాల భవనాలు, స్మశానవాటికలు, స్కూల్స్‌కి ప్రహరీ గోడలు గానీ కట్టించడానికి ఇంకా ఏవిధమైన పనులైనప్పటికీ కూడా ఈ ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ పథకం ద్వారా చేసుకోవచ్చు. ఇవన్నీ చూసిన తరువాత సర్పంచ్‌లందరూ కూడా ఎంతో సంతోషంగా ఉన్నారు. గ్రామాలు అభివృద్ధి చెందితేనే, రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది. ఈ రోజు ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గ్రామాలు అభివద్ధి బాటలోకి వచ్చాయి. ఇవి జరుగడం లేదు, అవి జరుగడం లేదు అని చాలా మంది సభ్యులు చెప్పారు. నాకు తెలిసీ చిన్న దానిగా ఒక చిన్న విషయం చెబుతాను. అన్న ప్రాసన రోజే ఆవకాయ, చికెన్ బిర్యాని తినలేము. రాష్ట్రం విడిపోయి, రెండు సంవత్సరాలు గడిచి, మూడవ సంవత్సరంలోకి అడుగు పెడుతున్నాము. మనం అన్న ప్రాసన రోజు కేవలం పాలు, పాయసం మాత్రమే తినాలి. ఆవకాయ, చికెన్ బిర్యాని తినకూడదు. కాబట్టి, ఏదైనా దశల వారీగా చేసుకోవాలేగానీ, అన్ని ఒకేసారి పూర్తవ్వాలని అనుకోకూడదు. ఒక్కొక్కటిగా అన్నీ పూర్తిచేస్తారని నాకున్న కొద్దిపాటి అనుభవంతో, నమ్మకంతో చెబుతున్నాను. ఎందుకంటే గత సంవత్సరం వచ్చిన హుద్‌హుద్ తుఫానులో కనీవినీ ఎరుగని విధంగా, నభూతో నభవిష్యత్ అన్న రీతిలో వారం రోజులు ఎవరూ ఎక్కడికీ కదలని స్థితిలో కూడా శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు వచ్చి మా విశాఖపట్నాన్ని పూర్తిగా తీర్చి దిద్దిన సంగతి అందరికీ తెలుసు. అలాంటి భయంకరమైన విపత్కర కాలంనుండి ప్రజలను మన ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ఒడ్డున పడేశారు. రాష్ట్రం విడిపోయిన తరువాత వారైతేనే ముఖ్యమంత్రిగా ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయగలరని నమ్మి వారిని ప్రజలు ముఖ్యమంత్రిని చేశారు. అలాంటి ఆయన ఈ రోజు అభివృద్ధి చేయలేరనుకోవడం మన వెర్రితనం అవుతుంది. ఖచ్చితంగా వారు చేసి తీరతారనేది నా నమ్మకం.

అలాగే కార్డులు విషయానికి వస్తే, గత ప్రభత్వ హయాంలో ఎక్కడైనా ఒక 700 తెల్ల కార్డులు ఉన్నాయంటే, అందులో 150 నుంచి 200 వరకు బోగస్ కార్డులు ఉండేవి. వాళ్లు బియ్యం తీసుకుంటున్నారో లేదో కూడా తెలియదు. అలాంటిది ఈరోజు తెలుగుదేశం ప్రభుత్వం వచ్చి బయోమెట్రిక్ విధానం ప్రవేశపెట్టిన తరువాత, ఎంతో బాగా సరుకులు ఇవ్వడం జరుగుతుంది. అంటే ఎక్కడైనా వేలిముద్రలు పడని దగ్గర అంటే సిగ్నల్స్ అందని కొండ ప్రాంతాలు. అలాంటి కొండప్రాంతాలలో కూడా నాలుగైదు సిమ్ములు ఇస్తున్నారు. ఆ నాలుగైదు సిమ్ములకు కూడా అక్కడ సిగ్నల్స్ దొరకకపోతే, మాన్యువల్ పద్ధతి ద్వారా సరుకులు ఇస్తున్నారు. అటువంటి ఈ బయోమెట్రిక్ విధానం కొంత మంది స్వార్థపూరిత డీలర్లు చేస్తున్న అల్లరి వల్ల సరిగా కొనసాగడం లేదు. కాగా, కొండప్రాంతాలలో కూడా చాలా మంది ఈ విధానాన్ని చక్కగా కొనసాగిస్తున్నారు. అలాగే ప్రభుత్వం ఇస్తున్న చంద్రన్న సంక్రాంతి కానుకలు గానీ, ముస్లింసోదరులకు, క్రిస్టియన్ సోదరులకు ఇస్తున్న కానుకలు గానీ, నిజంగా ప్రజలు సంతోషంగా రెండు పూటలా భోజనం చేయడానికి అవకాశం ఉంది.

అలాగే వైద్యవిధానానికి వస్తే, ఈ రంగానికి మొదటి సంవత్సరం రూ.200కోట్లు కేటాయిస్తే, ఈ సంవత్సరం రూ.6,100 కోట్లు కేటాయించారు. అంటే వైద్యం అనేది అత్యంత ప్రాముఖ్యమైన అంశం. ఎందుకంటే ఏదైనా పోతే సంపాదించు కోవచ్చు గానీ, ప్రాణం పోతే మాత్రం తిరిగి సంపాదించుకోలే ము. ఇంతకుపూర్వం ప్రైవేటు ఆసుపత్రులలో పనిచేసే ఉద్యోగులు లక్షాధికారులు అయ్యే పరిస్థితి ఉండేది. ఈ రోజు ప్రజలు ప్రైవేటు ఆసుపత్రులకు ఆపరేషన్‌లకు వెళుతున్నప్పటికీ కూడా, ఎన్.టి.ఆర్ వైద్య సేవ ద్వారా ప్రభుత్వ జిల్లా కేంద్ర ఆసుపత్రులలో 66 రక్తపరీక్షలు ఉచితంగా చేస్తున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో 16 రక్తపరీక్షలు చేస్తున్నారు. ఎందుకంటే ఒక రక్తపరీక్ష చేసినా, 10 రక్తపరీక్షలు చేసినా ఒకే అమౌంట్. దానిని ప్రభుత్వమే భరిస్తుంది. దానివల్ల ప్రతి ఒక్కరూ కూడా పది రక్తపరీక్షలు చేయించుకుంటున్నారు. దానివల్ల మహిళలకు, చిన్న పిల్లలకు మంచి ఉపయోగం కలుగుతుంది. ఎందుకంటే 30 సంవత్సరాలు దాటిన ప్రతి మహిళా కూడా ఈ రోజు రక్త హీనతతో బాధ పడుతుంది. చిన్నపిల్లల్లో పౌష్టికాహార లోపం వల్ల కానీ, మరేదైనా లోపం రక్త హీనత ఎక్కువగా ఉంటుంది. కాబట్టి అందరికీ ఖచ్చితంగా రక్తపరీక్షలు చేసి, వాళ్లకి వారి వారి ఆరోగ్య పరిస్థితి ఏవిధంగా ఉందనేది తెలియపరచడం వల్ల ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లడం తగ్గించారు. ముఖ్యంగా "తల్లీ,బిడ్డ–ఎక్స్‌ప్రెస్" ద్వారా ప్రసవ వేదనతో బాధపడుతున్న తల్లిని జాగ్రత్తగా ఆసుపత్రికి తీసుకువెళ్లి, మళ్లీ తిరిగి ఇంట్లో దిగబెట్టి, తల్లి, బిడ్డ క్షేమంగా పత్యం తీసుకోవడానికి వీలుగా వాళ్లకు వెయ్యి రూపాయలు ఇచ్చే ఈ కార్యక్రమం అద్భుతం. మహిళాలోకం అందరి తరఫు నుంచి కూడా నేను ప్రత్యేకంగా ధన్యవాదములు తెలియజేసుకుంటున్నాను.

మ. 3.10

అధ్యక్షా, అలాగే వ్యవసాయ రంగం. ఈ రంగాన్ని, నీటిపారుదల రంగాన్ని చూసినట్లయితే, ముఖ్యంగా మన మంత్రిగారు శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావుగారు ఆ శాఖకు వచ్చిన తరువాత మా జిల్లాకు దాదాపు 15, 20 సార్లు వచ్చారు. ఇంతకు పూర్వం ఎప్పుడూ మంత్రులను మా జిల్లాలకు రావడం చూడలేదు. మా జిల్లాలోని తోటపల్లి దగ్గర ముఖ్యమంత్రి శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు గారు ఆయన హోదాలో ఆ తోటపల్లి గట్టు మీద పడుకునే పరిస్థితి వచ్చింది. ఎందుకంటే, దాదాపు 12 సంవత్సరాల క్రితం శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడుగారు ఆ ప్రాంతంలో పునాది రాయి వేస్తే, మళ్ళీ ఆయన తిరిగి అధికారంలోకి వచ్చేవరకు ఆ ప్రాజెక్టు పూర్తికాని దౌర్భాగ్య స్థితిలో ఆ ప్రాంతం ఉంది. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత, తోటపల్లి రిజర్వాయరు పనులను పూర్తి చేస్తే, ఈ రోజు విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలకు మంచి నీరు అంది, ఆ ప్రాంతంలో పంటలు పండటానికి అవకాశం వచ్చింది. మా జిల్లాలోనే ఆరు ప్రాజెక్టులు ఉన్నాయి. వాటిల్లో కూడా కొన్ని పూర్తయ్యాయి, కాలువల నిర్మాణాలు కూడా మధ్య మధ్యలో ఉన్నాయి కాబట్టి, మంత్రిగారు వాటిని త్వరగా పూర్తిచేస్తామని మాట ఇవ్వడం వల్ల, మేమందరం చాలా సంతోషంగా ఉన్నాము. ఆయన కేవలం మాట ఇవ్వడమే కాకుండా, ఆ ప్రాంతాలకు వచ్చి చూశారు. ఇంతవరకు మేము ఎన్నిసార్లు చెప్పినా వినే నాథుడు ఉండే వారు కాదు. ఇప్పుడు చెప్పగానే వచ్చి చూసి, వాటికి ఎంతెంత అమౌంటు ఖర్చు అవుతుందో, పరిశీలించి ఆ పనులను త్వరగా పూర్తిచేస్తామని చెప్పారు. కాబట్టి, ప్రత్యేకంగా ఇరిగేషన్ మంత్రిగారికి ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. ఇక ముఖ్యంగా ఋణమాఫీ పథకానికి సంబంధించి రైతులను దృష్టిలో పెట్టుకుని చేసినటువంటిది ఇది. ప్రతిపక్షం ఏమనుకున్నా కానీ, రూ.50,000 ఒకేసారి ఋణమాఫీ చేయడమనేది చిన్న విషయం కాదు. చాలామంది రైతులు దీనివలన ఉపయోగపడ్డారు. దాదాపు రూ.1,50,000 ఉన్నవారికి దశల వారీగా వారికి మాఫీ చేయడం జరుగుతుంది.

ఇక చివరగా రక్షణ శాఖకు సంబంధించి చూసినట్లయితే, దానికి బడ్జెట్‌లో రూ.4,755కోట్లు ఇచ్చారు. గత సంవత్సరం కంటే ఎక్కువ ఇచ్చారు. స్త్రీలకు సంబంధించి తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరేది ఏమిటంటే, రక్షణ శాఖను చాలా చక్కగా నెరవేరుస్తున్నారు. కానీ, మహిళలకు ప్రత్యేకంగా నియోజక వర్గానికి ఒకటైనా మహిళా పోలీసు స్టేషన్‌ను ఏర్పాటు చేసి, మహిళలపై జరుగుతున్నటువంటి దాడులను అరికట్టడానికి ఈ ప్రభుత్వం పూర్తి శ్రద్ధ తీసుకోవలసిందిగా తమ ద్వారా కోరుకుంటూ, నాకు అవకాశం ఇచ్చిన మీకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేసుకుంటూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ అంగర రామమోహన్ : అధ్యక్షా, మన రాష్ట్రంలో....

శ్రీ పి.జె. చంద్రశేఖర రావు : (మైకు లేదు) అధ్యక్షా, సభలో మంత్రులు ఎవరు లేరు సార్.

శ్రీ అంగర రామమోహన్ : (మైకు లేదు) కబురు పంపించాం సార్, వస్తున్నారు. లంచ్‌కి వెళ్ళినట్లున్నారు, వస్తున్నారు.

MR. DEPUTY CHAIRMAN: Why we are having this Session is, to facilitate everybody to participate in the debate, to give an opportunity for everybody. The officers are there. They are recording the proceedings. They are taking note of all your points.

శ్రీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు : (మైకు లేదు) అందులో ఎవరికీ అభ్యంతరం లేదు, అందరికీ అవకాశం రావలసిందే. ప్రభుత్వం తరఫున ఎవరో ఒక మంత్రిగారు తప్పకుండా సభలో ఉండాలి. అలా ఉంటేనే ఈ సభకు ఒక శాంక్టిటీ ఉంటుంది.

MR. DEPUTY CHAIRMAN: I think they have gone for lunch. They will come shortly.

శ్రీ అంగర రామమోహన్ : అధ్యక్షా, రాష్ట్రం అభివృద్ధి పథంలో నడపాలనే సంకల్పంతో ఆర్థిక వనరులు సమకూర్చాలనే దానిలో భాగంగానే అనేక ఒడిదుడుకులను ఎదుర్కొంటూ ఈ రోజున ప్రకృతి కలసిరానప్పుడు కానీ, హుద్‌హుద్ తుఫాను వచ్చినప్పుడు కానీ, ఆర్థిక వనరులు ఇబ్బందిగా ఉన్న పరిస్థితులలో కూడా ఈ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో ముందుకు తీసుకువెళ్ళాలనే దృక్పథంతో ముఖ్యమంత్రి శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు గారు ఉన్నారు. ప్రత్యేకంగా ఈ బడ్జెట్‌లో బలహీన వర్గాలకు, వ్యవసాయ రంగానికి ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వడమనేది చాలా గర్వించదగ్గ విషయమని తెలియజేస్తున్నాను. ఈ రాష్ట్రం విడిపోయిన సందర్భంలో మన 58 శాతం ఉంటే, కేవలం 46 శాతమే రాబడి వచ్చిన సందర్భంలో ఇంత క్లిష్ట పరిస్థితులలో కూడా మన ముఖ్యమంత్రిగారు పనిచేస్తున్నారు. నాకు విన్‌స్టన్ చర్చిల్ అన్న మాటలు గుర్తుకు వస్తున్నాయి. "నిరాశావాది ఎప్పుడూ కూడా ఆటంకాలు వచ్చినా, అవకాశాలు వచ్చినా నిరాశపడుతూ వెనకడుగు వేస్తూ ఉంటాడు. ఆశావాది ఎప్పుడూ కూడా ఎన్ని ఒడిదుడుకులు వచ్చినా, క్రొత్తగా వెసులుబాటును వెతుక్కుంటూ ముందుకు వెడతారు" అనేది చర్చిల్ మాటలు. అలాగే శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు గారు ఎన్ని ఆటంకాలు వచ్చినా, ఇప్పుడున్న పరిస్థితులలో వెనకడుగు వేయకుండా ఈ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో ముందుకు తీసుకువెడుతున్నారు. ప్రధానంగా, బడుగు, బలహీన వర్గాల వారికి బడ్జెట్‌లో పెద్ద ఎత్తున నిధులు కేటాయించడమనేది చాలా గొప్ప విషయం. ప్రధానంగా ఎస్సీ వర్గాల వారిని ఆర్థికంగా అభివృద్ధి చేయడం కానీ, చదువుకునేటటువంటి వారిని ప్రోత్సహించడం కోసం ప్రత్యేకంగా బడ్జెట్‌లో కేటాయింపులు చేశారు. అలాగే, ఎస్టీల కోసం కూడా రూ.8,700కోట్లు కేటాయించడమనేది చాలా గొప్ప విషయం. గతంలో కంటే, ఇప్పుడు 58 శాతం ఎక్కువగా ఉంది. అలాగే, ఎస్సీ విద్యార్థుల కోసం స్కిల్ డెవలప్‌మెంట్ కోర్సులు చేపట్టడమనేది చాలాగొప్ప విషయంగా భావిస్తున్నాను. అలాగే, షెడ్యూల్డ్ ట్రైబల్స్‌కు

సంబంధించి కూడా ప్రభుత్వం ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకుని దాదాపు రూ.1,300కోట్లు ఖర్చు పెట్టడం కూడా గొప్ప విషయంగా నేను భావిస్తున్నాను. గతంలో కంటే దాదాపు 70 శాతం అధికంగా నిధులను బడ్జెట్‌లో కేటాయించారు. ఇటువంటి కేటాయింపులను చూస్తే గిరిజనులందరూ హర్షిస్తారు.

ప్రధానంగా ఈనాడు వెనకబడిన వర్గాల వారికి కూడా దాదాపు రూ.8800కోట్లు బడ్జెట్‌లో కేటాయించడం జరిగింది. మొదటి నుంచి ఈ ప్రభుత్వం ఈ వర్గాలకు ఎటువంటి ప్రాధాన్యత ఇస్తుందో, వాటి ప్రయారిటీ ఎక్కడా తగ్గకుండా, ప్రత్యేకించి వెనుకబడిన వర్గాల వారు వ్యక్తిగతంగా లబ్ధి పొందేందుకు దాదాపు రూ.5,500కోట్లు ఖర్చు పెట్టడం జరిగింది.

అలాగే, ఇటీవల కొన్ని ప్రతిపక్షపార్టీ సభ్యులు చెప్పినట్లుగా కాపులను బి.సీ.లలో చేరిస్తే, ఇప్పటికే ఉన్న వారికి సంబంధించిన నిధులలో కోత వస్తున్నదనే ప్రచారం కూడా జరుగుతున్నది. దీనికి ఏ మాత్రం అవకాశం లేకుండా, ఈ రోజున కాపులకు వెయ్యికోట్ల రూపాయలను కేటాయించినా, బ్రాహ్మణ కార్పొరేషన్‌కు దాదాపు రూ.65కోట్లు కేటాయించినా కూడా వెనకబడిన వర్గాలకు మొదటి నుండి అండగా ఉన్నటువంటి తెలుగుదేశం పార్టీ ఎక్కడా వెనకడుగు వేయకుండా, ఎన్ని క్లిష్టపరిస్థితులు ఉన్నా దాదాపు రూ.8,800కోట్లు ఖర్చు పెట్టడం వలన ఆ ప్రజలు చాలా ఆనందంగా ఉన్నారు. దీనిని మేము స్వాగతిస్తున్నాము.

అలాగే, వ్యవసాయ రంగానికి కూడా అత్యధికమైన ప్రాధాన్యతనిస్తూ, దాదాపు రూ.16,500కోట్లు బడ్జెట్‌లో కేటాయించారు. ప్రధానంగా వ్యవసాయ అభివృద్ధి కోసమే రూ.5800కోట్లు ఖర్చుపెట్టడమనే నిర్ణయం కూడా చాలా గొప్పది. ఈ రోజున రైతులందరూ కూడా అప్పుల ఊబిలో ఉన్నారు కనుక వారిని ఆదుకోవాలనే ఉద్దేశంతోనే ప్రజలందరూ బాగుంటారనే సంకల్పంతో శ్రీ థామస్ గారు చెప్పినట్లుగా, 'నేల దున్నేవాడే నిజమైన పౌరుడని' చెప్పారు. అదేవిధంగా, ఈ రోజున ఆ రైతులందరినీ ఆదుకోవాలనే సంకల్పంతో, ఋణమాఫీకి సంబంధించి ఎన్ని ఇబ్బందులు వచ్చినా, రూ.24,500కోట్లు రాష్ట్రానికి భారం కలిగినా కూడా వాటిని ఇచ్చారు. గతంలో అయితే, కేంద్ర ప్రభుత్వం ద్వారా వచ్చే నిధులతో ఋణమాఫీ చేసేవారు. ఈ రోజున ఆ విధంగా కాకుండా, ఇప్పటికే రూ.7,500కోట్లు ఋణమాఫీకి నిధులను కేటాయించడం జరిగింది. గౌరవ సభ్యులు వీటికి సంబంధించి మాట్లాడుతూ, ఇంకా రూ.15,000కోట్లు బ్యాలెన్స్ ఉంది కదా, వాటిని కూడా ఎప్పుడు బడ్జెట్‌లో పెడతారని అడిగారు. ఈ ప్రభుత్వం ఇప్పుడిప్పుడే నిలదొక్కుకుంటున్నది కనుక, రాబోయే కాలంలో తప్పనిసరిగా ఇచ్చిన మాటకు కట్టుబడి, తతిమా డబ్బులను కూడా ఇవ్వడానికి ఈ ప్రభుత్వం ఎక్కడా వెనుకాడదని నా నమ్మకం. ఆ రకంగా రైతులకు ఎంతో మేలు చేసే ప్రభుత్వంగా మనమందరం గుర్తుంచుకోవాలని తమ ద్వారా కోరుతున్నాను.

అలాగే, పంచాయతీ రాజ్ వ్యవస్థలో చూసినట్లయితే, ఆ రంగానికి కూడా పెద్దఎత్తున దాదాపుగా రూ.4,500కోట్ల నిధులను విడుదల చేయడం, సి.సి. రోడ్లకు పెద్దఎత్తున నిధులను కేటాయించడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం ద్వారా ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ మ్యాచింగ్ క్రింద, ఇతర బ్యాంకులు ఇచ్చిన నిధుల క్రింద మరియు 13-14 ఆర్థిక సంఘం ద్వారా చంద్రన్న బాటగా, పెద్ద ఎత్తున 2,700 కి.మీ.ల రహదారులను ఇప్పటికే వేయడం జరిగింది. రాబోయే రోజులలో కూడా 10,000 కి.మీ.ల రహదారులను వేయాలనే భావన చాలా గొప్ప విషయంగా భావిస్తున్నాను. ఎందుచేతనంటే, నేను కూడా పంచాయతీ రాజ్ వ్యవస్థలో దాదాపు 20 సంవత్సరముల పాటు పనిచేశాను. ఒకప్పుడు ఆక్కడ సిబ్బంది ఆరు నెలలకు ఒకసారి జీతభత్యాలు తీసుకునేవారు. గ్రామపంచాతీలలో, పంచాయతీరాజు వ్యవస్థలో కూడా పెద్ద ఎత్తున

నిధులు ఉండేవి కావు. ఈరోజున ఏ గ్రామంలో చూసినా సిసి రోడ్లు ఉంటున్నాయి. ఇది చాలా ఆనందించతగ్గ విషయం. ఈ రోజున పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేస్తూ, గ్రామీణాభివృద్ధి పెంపొందిస్తున్న ఈ రాష్ట్రప్రభుత్వం శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడిగారి ఆధ్వర్యంలో ముందుకు వెడుతూ, అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేస్తున్నారు. వీటన్నింటిని ప్రజలు హర్షిస్తున్నారు. ఎప్పుడు కూడా సరైనటువంటి రహదారులు గ్రామాలలో ఉండేవి కావు. ఈ రోజున పెద్ద ఎత్తున సిసి రోడ్లు రావడం అనేది సర్వత్రా అభినందించవలసిన విషయమని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

ఈ రోజున కేంద్రం రాజధాని నిర్మాణానికి గాని, పోలవరం ప్రాజెక్టుకు గాని, దాదాపు రూ.850కోట్లు, రూ.300కోట్లు కేటాయించినా, విభజన చట్టంలో ఏదైతే హామీలు ఇచ్చిందో, వాటికనుగుణంగా ఇంకా పెద్ద ఎత్తున నిధులను కేంద్రం మన రాష్ట్రానికి సపోర్టు చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది. ప్రస్తుతం రాష్ట్రంలో ఆర్థికంగా చాలా ఇబ్బందులు ఏర్పడుతున్నాయి కనుక, ఇటీవల అసెంబ్లీలో ఒక తీర్మానం కూడా చేయడం జరిగింది. విభజన చట్టంలో ఏదైతే ప్రకటన చేశారో, వాటికి సంబంధించి కేంద్రం కూడా ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకుని, ఇప్పుడున్న పరిస్థితుల్లో మన రాష్ట్రాన్ని ఆదుకోవలసిన అవసరం ఉందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఈ విధంగా ఈ ప్రభుత్వం రైతుల పట్ల, వెనుకబడిన వర్గాల పట్ల చేస్తున్న కృషిని మేమందరం కూడా అభినందిస్తున్నాము.

ఇక వైద్య, ఆరోగ్య రంగానికి సంబంధించి చూసినట్లయితే, భవిష్యత్తులో 30 పడకల ఆసుపత్రులను, 20 పడకల ఆసుపత్రులను కానీ, ప్రైమరీ హెల్త్ సెంటర్లలో కానీ, టెస్టులను ఫ్రీగా చేయడమనేది నూతన విధానం. గతంలో ఎవరైనా ఆసుపత్రులకు వెడితే, టెస్టుల పేరు చెప్పి,డబ్బులు వసూలు చేయడం వలన సామాన్య ప్రజలు బలైపోయే పరిస్థితులు ఉండేవి. కనీసం రూ.400, రూ.500లు ఉంటేనే కానీ, ఈ టెస్టులు పూర్తి కావు. ఈ రోజున మన ప్రభుత్వం వారికి ఉచితంగా టెస్టులు చేయించడమనేది వైద్యవిధానంలో ఒక క్రొత్త నిర్ణయంగా నేను భావిస్తున్నాను.

అదేవిధంగా, ఎన్.టి.ఆర్. భరోసా పథకం క్రింద దాదాపు రూ.43లక్షల మందికి పెన్షన్లు ఇవ్వడం చిన్న విషయం ఏమీ కాదు. ప్రక్క రాష్ట్రాలైన తమిళనాడు, కర్ణాటకలలో కూడా ఇంత పెద్ద ఎత్తున పెన్షన్లు ఇచ్చిన దాఖలాలు లేవు. దీనికి గౌరవ సభ్యులు శ్రీ బి. చంగల్‌రాయుడు గారు చెపుతూ వీటికి దాదాపు రూ.6 కోట్లు ఖర్చు అయితే, కేవలం రూ.3 కోట్లే కేటాయించారని అన్నారు. గతంలో కూడా కొన్ని కేటాయింపులు జరిగినా, దాదాపు 43 లక్షల మది ప్రజలకు పెన్షన్లు కేటాయించడం జరిగింది. పెన్షన్లు తీసుకునే వారికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఒకటవ తారీఖునే పెన్షన్లు అందే విధంగా ఈ ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంది. ఈ పెన్షన్ల వలన ఈ రోజున కుటుంబంలో పెద్దలను గౌరవించే పరిస్థితి వచ్చింది. మామయ్యగారు, అత్తగారు, ఈ విధంగా కుటుంబంలోని పెద్దలను 'గారు' అని గౌరవించే పరిస్థితి వచ్చింది. వారికి వచ్చిన పెన్షన్ వలన కుటుంబంలో వారికి గౌరవం కూడా పెరుగుతోంది. ఈ పథకం ద్వారా రాష్ట్రంలో పేదరికాన్ని రూపుమాపే కార్యక్రమంలో ఇది కూడా ఒక భాగమని నేను భావిస్తున్నాను. మీరందరూ కూడా ఈ ప్రభుత్వాన్ని అభినందించాలని తెలియజేస్తూ, నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు కూడా ధన్యవాదాలు తెలియజేస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

మ.03.20

అధ్యక్షా, రాష్ట్రానికి ఆర్థిక ఇబ్బందులున్నటువంటి ఈ పరిస్థితుల్లో ఈ రాష్ట్రంలోని ప్రజలు, వివిధ ఉద్యోగ వర్గాలు ముఖ్యమంత్రి గారి నాయకత్వం పట్ల, వారి సమర్థత పట్ల నమ్మకం పెట్టుకుని వారికి నాయకత్వ బాధ్యతలు అప్పగించారు. కొత్త రాజధానిని నిర్మించడంలో గానీ, రాష్ట్రాన్ని మళ్లీ యథాస్థితికి తీసుకురావడానికి గానీ ప్రజలు ఏదైతే బాధ్యతలు వారి మీద పెట్టారో, దానికి ఎటువంటి ఇబ్బందీ కలుగకుండా, వారికి ఎన్ని ఇబ్బందులున్నా కూడా బడ్జెట్‌లో ఎక్కడా కూడా కేటాయింపులు తగ్గించకుండా, గత బడ్జెట్ కంటే 20 శాతం అదనపు కేటాయింపులు చేస్తూ రూ.1,35,688.99 కోట్ల బడ్జెట్‌ని ప్రవేశపెట్టి, అన్ని రంగాల్లో ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడం కోసం ప్రయత్నిస్తున్నందుకు నిజంగా వారి చిత్తశుద్ధికి ముందుగా నా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

గత ఏడాది చూసినట్లయితే ప్లాన్, నాన్‌ప్లాన్ స్కీమ్స్ క్రింద బడ్జెట్ పెట్టుకున్నప్పుడు, ఒక ప్లాన్ చేసుకుని మనం బడ్జెట్‌ని రకరకాల అంశాలకు కేటాయించుకున్నాము. అయితే, ప్రకృతి వైపరీత్యాల వల్ల విశాఖపట్నంలో హుద్‌- హుద్ తుఫాన్ కావొచ్చు, గోదావరి పుష్కరాల్లో జరిగిన దుర్ఘటన కావొచ్చు, నెల్లూరు, చిత్తూరు జిల్లాల్లో వచ్చిన వరదలు కావొచ్చు.. ఇలా కొన్ని ఇబ్బందులవల్ల మళ్లీ వేరే వాటికి కొన్ని కేటాయింపులు చేయాల్సిన పరిస్థితులు ఎదురవ్వడం వల్ల పూర్తి స్థాయిలో కొన్నింటిని అమలు చేయలేకపోయిన పరిస్థితి మన రాష్ట్ర ప్రభుత్వానికి వచ్చినప్పుడు చాలా ఇబ్బందికరమైన పరిస్థితి వచ్చింది. కాబట్టి, ఈసారి నేను ఏం కోరుకుంటున్నానంటే – పేద ప్రజలకు మేలు చేయాలని ఒక మంచి దీక్షతో, రాత్రి-పగలు అన్న తేడా లేకుండా ఆయన వయస్సును కూడా లెక్క చేయకుండా 67 సంవత్సరాల వయస్సులో కూడా 18 గంటల పాటు పనిచేస్తూ, ఇతరులకు ఆదర్శప్రాయంగా ఉంటూ వారు చేస్తున్నటువంటి కృషికి ఆ భగవంతుడు కూడా వారి సంకల్పాన్ని ఆశీర్వదించి, రాబోయే సంవత్సరంలో ఎటువంటి విపత్కరమైనటువంటి పరిస్థితులు ఎదురు కాకుండా, వారు అనుకున్నది అనుకున్నట్లుగా ఆ బడ్జెట్ ఖర్చు జరిగి, మంచి జరగాలని అ భగవంతుణ్ణి మనస్పూర్తిగా నేను కోరుకుంటున్నాను.

అధ్యక్షా, ఈ బడ్జెట్‌లో మనం పరిశీలించినట్లయితే ప్రత్యేకంగా ఇ-ప్రగతి అన్న విధానం ద్వారా అన్ని విభాగాలను ప్రజల ముందుకు తేవాలని, అలాగే ఈ బడ్జెట్ ద్వారా ఎవరికి, ఎప్పుడు ఏ అవసరముంటుందో చూసుకునేటట్లుగా ఇ-బడ్జెట్ అని మొట్టమొదటగా కొత్త విధానాన్ని ప్రవేశపెట్టి ఇతర రాష్ట్రాలకు ఆదర్శప్రాయంగా ఉండే విధంగా ఈ రోజు బడ్జెట్‌ని అందించారు. అంతేకాదు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పేపర్‌లెస్ క్యాబినెట్ మీటింగ్‌ని పెట్టుకుంటున్నాము. అదేవిధంగా ఈ రోజున ఉద్యోగ, ఉపాధ్యాయులను ఎవర్నైనా బదిలీలు చేయాలంటే ఇంటి దగ్గర కూర్చుని ఆన్‌లైన్ సిస్టం ద్వారా, వెబ్ కౌన్సిలింగ్ ద్వారా ఆర్డర్స్ పొందే విధానానికి కొత్త టెక్నాలజీని ఉపయోగించుకుంటూ వారు ముందుకు తీసుకువెళ్లే విధానానికి నిజంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

అంతేకాదు, ఈ రోజు మీరిచ్చిన సమయం చూస్తుంటే.. విశాఖపట్నంలో ఫైబర్ గ్రిడ్ ద్వారా ఇంటర్నెట్ సదుపాయాన్ని కల్పించాలని ఏదైతే మన బడ్జెట్‌లో పెట్టొన్నామో, దాన్ని అప్పుడే అమలు చేసే ప్రక్రియలో భాగంగా ఈ రోజున బ్రాడ్‌బ్యాండ్ ద్వారా ఇంటర్నెట్ సౌకర్యాన్ని పేద, బడుగు బలహీన వర్గాలన్న తేడా లేకుండా అందరికీ అందుబాటులోకి తెచ్చేందుకు, ప్రపంచాన్ని వారి ముంగిట నిలపాలన్న సత్సంకల్పంతో ఆ కార్యక్రమాన్ని ఇనాగురేట్ చేయడానికి గౌరవ ముఖ్యమంత్రి గారు విశాఖపట్నం వెళ్లారు. సరిగ్గా అదే సమయానికి నేను అక్కడ లేకపోయానే అన్న బాధ పోయేటట్లుగా మీరిక్కడ ఈ సమయంలో ఆ

మాట చెప్పే అవకాశం నాకిచ్చినందుకు మీకు నిజంగా ధన్యవాదాలు తెలుపుతున్నాను అధ్యక్షా. కాబట్టి, ఈ విధంగా వినూత్నంగా, ఒక విజన్‌తో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకువెళ్లాలన్న సంకల్పంతో వారు చేస్తున్న కృషికి మరొక్కసారి ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

ఇదే సందర్భంలో ఈ బడ్జెట్ పుస్తకంలో ఒక మాట కూడా చెప్పారు. 2029 నాటికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని నెం.1 స్థానానికి తీసుకువెళ్లాలన్న ఆశయంతో 7 మిషన్లు, 5 గ్రిడ్లతో, 5 క్యాంపెయిన్ మోడ్స్‌తో ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళుతున్నామని స్పష్టంగా పేర్కొన్నారు. మరి వారి ఆశయం నెరవేరాలంటే మనమందరం కూడా రాజకీయాలకు అతీతంగా మంచి సూచనలు, సలహాలు అందజేస్తూ, ఆ విధంగా వారి లక్ష్యం నెరవేరితే మన ప్రజలు, మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ముందుంటుంది కాబట్టి ఒక మంచి ఉద్దేశంతో ముందుకు వెళ్లాలని నేను ఆకాంక్షిస్తున్నాను. అదేవిధంగా బడ్జెట్‌లో ఇంకో మాట కూడా చెప్పారు. కేంద్రం నుండి ఔదార్యవంతమైన ఆర్థిక సహాయం గనుక అందకపోయినట్లయితే ఈ బడ్జెట్‌ని అమలు చేయడానికి నేను వెనుకాడను గాని, అమలు చేసే విధానంలో మాత్రం కొంచెం ఇబ్బందులు వస్తాయనే మాట మాత్రం తెలియజేశారు. కాబట్టి, దీనికి సంబంధించి అన్ని పార్టీల వారు కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడాలి. ఎందుకంటే, నిన్ననే ఒక తీర్మానాన్ని ఆర్థిక శాఖా మంత్రి శ్రీ యనమల రామకృష్ణుడు గారు సభలో ప్రవేశపెట్టారు. ఆ రోజున రాష్ట్ర విభజన నేపథ్యంలో మనందరం కూడా ఉద్యోగుల దగ్గర నుండి, విద్యార్థుల దాకా అన్ని రాజకీయ పార్టీలు సమైక్యాంధ్ర ఉద్యమాన్ని చేశారు. దానికి కారణం రాష్ట్రం విడిపోతే మనం నష్టపోతామన్న ఒకే కారణంతో మనం ఆందోళన చేశాము. మీరు కూడా నాయకత్వం వహించిన వారిలో ముందున్నారు అధ్యక్షా. అటువంటి సందర్భాన్ని పురస్కరించుకుని మనం ఎంత ఆందోళన చేసినా రాష్ట్రం విడిపోయింది. అయినాకూడా, ఇందులో ఒక సూక్తిని కూడా పెట్టారు. నిన్నటి దాన్ని మర్చిపోమన్నారు. రాబోయే దాని మీద ఆశపెట్టుకుని పనిచేయమని ఒక మంచి స్ఫూర్తిని ఇచ్చారు. కాబట్టి, మనం అదే స్ఫూర్తిని కొనసాగించాలి. అంటే సమైక్యాంధ్ర ఉద్యమ సమయంలో మనం ఏదైతే స్ఫూర్తిని కొనసాగించామో, అదే స్ఫూర్తిని ఇప్పుడు ఇందులో కూడా కనపరచి తప్పనిసరిగా రాజకీయాలకు అతీతంగా కేంద్రం మీద ఒత్తిడి తెచ్చి, నిన్న రాష్ట్ర ప్రభుత్వం ఏదైతే తీర్మానం పెట్టిందో, ఏదైతే ఆ రోజున అక్కడ చర్చ జరిగిందో, చట్టంలో ఏదైతే ఇవ్వాలని రికార్డెడ్‌గా పార్లమెంటులోని ఉభయ సభల్లో చర్చించారో, అన్ని అంశాలను నిన్నటి తీర్మానంలో పొందుపరిచి మన ఆర్థిక శాఖామాత్యులు శ్రీ యనమల రామకృష్ణుడు గారు ప్రవేశపెట్టారో, దాని సాధన కోసం మనమందరం కూడా కృషి చేయాలి. మన రాష్ట్రాన్ని 2029 నాటికి దేశంలోనే మొట్టమొదటి రాష్ట్రంగా ఉండేందుకు అందరం కూడా కంకణబద్ధులై ఉండాలని నేను కోరుకుంటున్నాను. అయితే, నిన్న పెట్టిన తీర్మానంలో నాకు సంతోషం కలిగించిన మరో అంశమేమిటంటే – రైల్వే జోన్ కోసం అందులో ప్రస్తావన ఉంది. అది కూడా విశాఖపట్నంలో అని మెన్షన్ చేయడం వల్ల మా ఉత్తరాంధ్ర ప్రజల కోరిక ఈ తీర్మానం ద్వారా తీరబోతోందనే ఒక ఆశ కూడా కలిగినందుకు, ఈ విధంగా మా విశాఖపట్నంకు ప్రాధాన్యత ఇచ్చినందుకు ప్రభుత్వానికి ధన్యవాదాల్ని తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, అంతేగాకుండా, మానవ వనరుల అభివృద్ధి జరిగితేనే మనం అనుకున్న లక్ష్యాన్ని చేరుకోగలుగుతాము. మానవ వనరుల అభివృద్ధి జరగాలంటే ఎడ్యుకేషన్, హెల్త్, పౌష్టికాహారం ఉండాలి. ఈ మూడు అంశాల్లో విద్యను మనం తీసుకున్నట్లయితే 2016–2017 బడ్జెట్‌కి గాను రూ.17,502.65 కోట్లు ఈ రోజు బడ్జెట్‌లో ఎడ్యుకేషన్‌కు కేటాయించారు. ఇది గతం కంటే 12.5 శాతం ఎక్కువ. లాస్ట్ టైం కేటాయించిన ఎడ్యుకేషన్ బడ్జెట్ కంటే ఇది ఎక్కువ. మొత్తం బడ్జెట్‌లో 12.9 పర్సంట్ కేటాయించారు. ఇందులో లక్ష్యంగా ఏం పెట్టుకున్నారంటే – ప్రతి ఒక్క బిడ్డకు మెరుగైన విద్యను అందించే సిస్టం కొరకు ఈ ప్రభుత్వం కలలు కంటోంది, అది నా విజన్ అని చెప్పి స్పష్టంగా ప్రతి బిడ్డకు ఎడ్యుకేషన్ అందించడం కోసం

ఈ బడ్జెట్‌లో ప్రాధాన్యత నిచ్చారు. మరి విద్యా ప్రమాణాలు మెరుగుపడటం కోసం, విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధి కోసం యోగా, స్కిల్స్, కళలు వంటి వాటి కోసం ఈశా ఫౌండేషన్ వారితో, అబ్దుల్ లతీఫ్ జమీల్ పావర్టీ యాక్షన్ ల్యాబ్ వారితో, ప్రథమ్ వంటి సంస్థలతో ప్రభుత్వం వారు భాగస్వాములయ్యారు.

మ.3.30

ఇవన్నీ జరగాలంటే, దానికి పునాది పాఠశాల. పాఠశాలలో ప్రాథమిక స్థాయి నుండి ప్రణాళిక చేసుకున్నట్లయితే, తప్పనిసరిగా మనం అనుకున్న లక్ష్యాన్ని చేరడానికి, రాబోయే తరాలు మానవవనరులుగా మారేందుకు అవకాశం ఉంటుంది. 'బడిపిలుస్తోంది' కార్యక్రమం ద్వారా డ్రాపవుట్స్‌ని తగ్గించుకుంటున్నామని బడ్జెట్‌లో పర్సంటేజి పేర్కొనడం జరిగింది. కానీ, అతి తక్కువ పర్సంటేజిని మాత్రమే మనం డ్రాపవుట్స్‌ని తగ్గించుకోగలుగుతున్నాము. రాష్ట్రప్రభుత్వం పెడుతున్న ఖర్చు గానీ, కేటాయిస్తున్న నిధులు, మనం ఇస్తున్న ప్రోత్సాహకాలు గానీ ఒకసారి లెక్కలోకి తీసుకుంటే డ్రాపవుట్స్‌ను తగ్గించే సంఖ్య చాలా తక్కువని చెప్పక తప్పదు. డ్రాపవుట్స్‌ని తగ్గించి, ఎక్కువ మంది పిల్లలు ప్రభుత్వ పాఠశాలల్లో చదవాలంటే, ప్రభుత్వ పరంగా మనం కొన్ని నిర్ణయాలను చేయాల్సిన అవసరం ఉందని ఈ సభ దృష్టికి నేను తీసుకువస్తున్నాను. ప్రతి పిల్లవాని తలిదండ్రులు కూడా తమ పిల్లలు మాతృభాషతోబాటు ఆంగ్ల మాధ్యమంలో చదువుకోవాలని, రేపు ఏ రాష్ట్రానికి వెళ్లినా, ఏ దేశానికి వెళ్లినా కమ్యూనికేషన్ స్కిల్స్ ఉండాలని, లాంగ్వేజి స్కిల్స్ ఉండాలని కోరుకుంటున్నారు. అటువంటి విధానాన్ని ప్రభుత్వ పాఠశాలల్లో కూడా అభివృద్ధి చేయాలి. మారుతున్న టెక్నాలజీ ప్రకారం పిల్లల ఐ.క్యూ. కూడా మారుతున్నది. గతంలో 5 సంవత్సరాల తరువాతనే పిల్లల్లో అభ్యాసనా సామర్థ్యం పెంపొందేందుకు అవకాశం ఉండేది. కానీ, ఈ రోజున ఉన్న పరిస్థితుల దృష్ట్యా పిల్లలు 3 సంవత్సరాలకే అభ్యాసనా సామర్థ్యం మెరుగుపరచకోగల శక్తి సామర్థ్యాలను కలిగి ఉంటున్నారు. కాబట్టి, వారి తల్లిదండ్రులు మరో రెండు సంవత్సరాల పాటు వారి పిల్లల్ని ఇంట్లో పెట్టుకోకుండా కాన్వెంట్లకు, ప్రైవేటు పాఠశాలలకు పంపించడం వల్ల ప్రభుత్వ పాఠశాలల్లో ఎన్‌రోల్‌మెంట్ తగ్గుతోందని నేను మనవిచేస్తున్నాను. అందువల్ల 3 వ సంవత్సరానికే అడ్మిషన్ ఇచ్చేవిధంగా ప్రాథమిక పాఠశాలల విధానం ఉండాలని నేను సూచిస్తున్నాను. అలాగే, ఆకర్షణీయమైన పాఠశాలలను కూడా మనం అందించాలి. అక్కడ అన్ని మౌలిక వస్తువుల కల్పనకు ప్రాధాన్యతనివ్వాలి. విద్యార్థి, ఉపాధ్యాయుల సంఖ్యను రెండు, మూడు సంవత్సరాలు పక్కన పెట్టి, విద్యార్థులందరికీ ప్రతి క్లాసుకు ఒక టీచర్‌ను ఇచ్చి గుణాత్మకమైన విద్యను అందించినట్లయితే విద్యార్థులు ప్రైవేటు పాఠశాలలనుండి ప్రభుత్వ పాఠశాలలకు రావడానికి ఆస్కారముంటుంది.

మధ్యాహ్న భోజన పథకంలో ప్రతి రోజు కూడా ఒక కోడిగుడ్డు ఇవ్వాలనే సంకల్పంతో బడ్జెట్‌లో రూ.750కోట్లు కేటాయించారు. 67 శాతం ఎక్కువగానే కేటాయించారు. అంటే, పేద విద్యార్థుల పట్ల ఏ రకంగా ముఖ్యమంత్రిగారికి అభిమానముందో తేటతెల్లమవుతున్నది. కానీ, వారు చేసే పనిలో వారి చిత్తశుద్ధిలో లోపమేమీ లేదు అధ్యక్షా. కానీ, అమలు చేసే విధానాలలో లోపాలవల్ల ప్రభుత్వ పరంగా చేస్తున్న కార్యక్రమాలు పేదలకు, పేదవిద్యార్థులకు అందక, మనకు అనుకున్న ఫలితాలు గానీ, అనుకున్న లక్ష్యాలు గానీ నెరవేరడం లేదు. ఇవన్నీ నెరవేరాలంటే ఒక సిస్టమ్‌ను డెవలప్ చేయాలి. అసలు డ్రాపవుట్స్ మీద, ఇన్ని కోట్లు ఖర్చుపెడుతున్నా విద్యారంగంలో ప్రైమరీ స్థాయిని దాటి ఎందుకు ముందుకు వెళ్లలేకపోతున్నామనే దానిపై ఒక అధ్యయన కమిటీని నియమించి, వారు ఇచ్చిన నివేదిక ఆధారంగా విద్యారంగంలో గనక మార్పులను తీసుకురాగలిగితే మన రాష్ట్రం మరింత ముందుకు వెళ్లేందుకు ఆస్కారముంటుంది.

అధ్యక్షా, ఒక కంపెనీ పెట్టినా, ఒక ఫ్యాక్టరీ పెట్టినా సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద కొంత అమౌంట్ ఇవ్వాలని అడుగుతున్నాము. వాళ్లు కూడా ఇస్తున్నారు. కార్పొరేట్ స్కూల్స్ చాలా ఉన్నాయి. మరి వాళ్లెందుకు సోషల్ రెస్పాన్సిబిలిటీ ఫీలవడంలేదు? వాళ్లు కూడా ఫీల్ అవ్వాలి. విద్యా హక్కు చట్టం ప్రకారం గానీ, సోషల్ రెస్పాన్సిబిలిటీ ప్రకారంగా గానీ, ప్రతి విద్యార్థి 14 సంవత్సరాలు వచ్చేంతవరకూ ఎటువంటి విధంగానూ వాళ్లనుండి ఒక్క రూపాయి కూడా తీసుకోకూడదనే విధానాన్ని తీసుకువచ్చినట్లయితే, 8వ తరగతి వరకూ కూడా అటు కార్పొరేట్ సంస్థల్లో కావచ్చు, ఇటు ప్రభుత్వ పాఠశాలల్లో కావచ్చు ఫ్రీ ఎడ్యుకేషన్ ఇచ్చినట్లయితే, ఆశించిన ఫలితాలు మనకు వస్తాయి. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థికి అన్ని రంగాలలో శిక్షణనిస్తున్నారు. వారికి స్ట్రెస్, స్ట్రెయిన్ ఉండదు. విద్యలో మెలకువలు ఉండడం వల్ల వారికి జీవితంలో ఆత్మహత్యల జోలికి, ఇతరత్రా హింసాత్మక పనులకు వెళ్లే అవకాశం ఉండదు. పేదరికం, గెలుపు ఓటములు అన్నీ ఇక్కడ అలవాటవడం వల్ల వారు అన్నిరకాల స్థితిగతులను తట్టుకుంటున్నారు. కానీ, కార్పొరేట్ పాఠశాలల్లో, కళాశాల స్థాయిల్లో వారు అనుకున్న లక్ష్యాలను చేరుకోలేకపోతే సూసైడ్ తప్ప మరో దారి లేదనే భావనతో ఎంతో మంది చిన్నారులను మనం కోల్పోతున్నాము. కాబట్టి ఇటువంటి వాటికి కూడా శిక్షణా కార్యక్రమాలు కావాలి. యోగా గురించి కూడా ముఖ్యమంత్రిగారు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. సంతోషం.

స్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావు గారు గురుకుల పాఠశాలలను ప్రారంభించారు. ఈనాడు గురుకుల పాఠశాలల్లో రిజల్ట్స్ తీసుకున్నట్లయితే, అక్కడ నూరు శాతం మంచి ఫలితాలను తీసుకువస్తున్నారు. ముఖ్యమంత్రిగారు ఉద్యోగ, ఉపాధ్యాయుల పరిస్థితిని గమనించి రాష్ట్రం ఈ పరిస్థితుల్లో ఉన్నా, 29 నుండి 43 శాతం ఫిట్‌మెంట్ ఇచ్చి ఉద్యోగులు నిలబడగలిగే పరిస్థితిని కల్పించారు. 43 శాతం ఇవ్వడం విషయంలో ముఖ్యమంత్రిగారి ధైర్యానికి, వారి సానుకూలతకు హాట్స్‌ఆఫ్ చెబుతున్నాను. కానీ, ఈ ఎడ్యుకేషన్ విధానంలో 10వ షెడ్యూల్‌లో ఉన్నటువంటి గురుకుల పాఠశాలల సిబ్బందికి పిఆర్‌సి అమలు కాలేదు. ఒకప్పుడు వారికి ప్రయారిటీ స్కేల్స్ ఉండేవి. ఈ రోజున ప్రయారిటీ స్కేల్సు లేవు, పిఆర్‌సి కూడా రాలేదు. దానికి కారణం రాష్ట్ర విభజన కారణంగా అవి 10వ షెడ్యూల్‌లో ఉండడం వల్ల, కొన్ని సంస్థలతోబాటు వీటిని కూడా ముడిపెట్టడం వల్ల వారికి రాలేదు. ఈ విషయాన్ని మొన్న సభ దృష్టికి తీసుకురావడం జరిగింది. కాబట్టి, దానిపై దృష్టి సారించి తెలంగాణా ప్రభుత్వంలో ఏ విధంగా జీవో ఇచ్చి అమలు చేస్తున్నారో, అదే విధంగా మన ప్రభుత్వం కూడా ఇచ్చి, ఉద్యోగుల పక్షాన న్యాయం చేయాలని మిమ్మల్ని కోరుతున్నాను. మన ముఖ్యమంత్రిగారు ఏకీకృత సర్వీసు రూల్సును తీసుకువచ్చి ఉద్యోగ, ఉపాధ్యాయులకు మేలు చేశారు. కానీ, కొన్ని న్యాయపరమైన కారణాల వల్ల అది అమలు కాలేదు. మళ్లీ ముఖ్యమంత్రిగారు వచ్చిన తరువాత వారి దృష్టికి తీసుకువస్తే సెప్టెంబరు, 4వ తేదీన తక్కువ సమయం ఉన్నప్పటికీ కూడా ఈ సభలో అమెండ్‌మెంట్‌ను పెట్టి కేంద్రానికి పంపించి సర్వీసు రూల్సుకు అమెండ్‌మెంట్ కావాలని చెప్పి, మా ఉద్యోగ ఉపాధ్యాయులకు సంబంధించి మేలు చేసే కార్యక్రమాన్ని ఈ సభ ద్వారా చేశారు. ఈ ప్రభుత్వంపట్ల ఉద్యోగులకు గతంలో కొన్ని అపోహలు ఉండేవి కానీ, ఇప్పుడు ముఖ్యమంత్రిగారు ఆ అవకాశం లేకుండా మా పట్ల సానుకూలతతో ఉన్నారని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. మా నుండి మంచి కార్యక్రమాలు జరగాలని, కమిట్‌మెంట్ పెరగాలని కోరుకుంటూ మాకు అన్ని రకాలుగా అవకాశాలు ఇస్తున్నారు.

మా ఉత్తరాంధ్రకు సంబంధించి జోన్-1, ఆర్‌జెడి లేకపోవడం వల్ల శ్రీకాకుళం నుండి కాకినాడవరకూ రావలసి వస్తున్నది. ఈ విభజన నేపథ్యంలో రాబోయే రోజులలో మా విశాఖపట్టణానికి జోన్-1, ఆర్‌జెడి కార్యాలయాన్ని ఇవ్వాలని మీ ద్వారా నేను కోరుకుంటున్నాను. అదే విధంగా ఎయిడెడ్

స్కూల్స్, మోడల్ స్కూల్స్, కెజిబిపి వంటి గురుకుల పాఠశాలలు ఉన్నాయి. పిల్లల కోసం ఏవైతే సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామో, వాటన్నింటినీ కూడా, ఇటు ఉపాధ్యాయ సర్వీసు మాటర్స్‌కు సంబంధించి కానీ, విద్యార్థుల సమస్యల గురించి కానీ, విద్యార్థులకు మనం అందించే లాజిస్టిక్స్ గురించి కానీ, అన్నింటికీ ఒక ప్రత్యేక కమిటీని వేసి ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేసుకునే విధంగా చేయగలిగితే, మన ప్రభుత్వానికి మంచి పేరు వస్తుంది. ఆ కష్టాలు తీరతాయి, ఇంకా ఉత్సాహంగా ఉపాధ్యాయ ఉద్యోగులు పనిచేసేందుకు వీలుంటుంది. అదే ఉత్సాహంతో విద్యార్థులు చదువుకునేందుకు ఆస్కారముంటుంది. మనకు మంచి ఫలితాలు వస్తాయని మీ ద్వారా నేను తెలియచేస్తున్నాను అధ్యక్షా. ఉన్నత విద్యకు సంబంధించి ఆల్రెడీ షార్ట్ డిస్కషన్ కింద తమరు హయ్యర్ ఎడ్యుకేషన్ సబ్జెక్ట్‌ను తీసుకున్నారు. కానీ, ఆ ఉన్నత విద్యకు, సాంకేతిక విద్యకు సంబంధించి ఈ బడ్జెట్‌లో రూ.2,644.64కోట్లు కేటాయించారు. ఐఐటి, ట్రిపుల్ ఐటి, ఎన్ఐటి, ఐఐఎస్‌సిఆర్, ఐఐఎమ్ వంటి 7 సంస్థల్లో కేంద్రప్రభుత్వం నుండి వచ్చిన సంస్థలను ముఖ్యమంత్రిగారు ప్రత్యేక చొరవ తీసుకుని వేర్వేరు ప్రాంతాలలో వాటిని ఏర్పాటు చేసి ఈ విద్యా సంవత్సరం నుంచే అవి అందుబాటులోకి వచ్చే విధంగా చేస్తున్నారు. రాష్ట్ర విభజన అప్పుడు విద్యార్థులు ఏదైతే తాము నష్టపోతున్నామని భావించారో, ఆ నష్టాన్ని భర్తీ చేసే విధంగా ఈ రెండు సంవత్సరాలలోనే వాటిని అందుబాటులోకి తీసుకువచ్చిన ఘనత ముఖ్యమంత్రి శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు గారిదేనని మనవిచేస్తున్నాను. నేషనల్ యూనివర్శిటీ ఆఫ్ సింగపూర్, బర్కిలీ వద్ద గల యూనివర్శిటీ ఆఫ్ కాలిఫోర్నియా వంటి అంతర్జాతీయ యూనివర్శిటీలతో టై అప్ పెట్టుకుని మనకు ఉన్నత విద్యను పటిష్ఠపరచేందుకు శ్రద్ధ తీసుకుంటున్నారు.

ఆంధ్రాయూనివర్శిటీ మా చిన్నతనంలో ఎంతో ఉన్నతంగా ఉండేది. అటువంటిది ఇప్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు వచ్చిన తరువాత, హుద్‌హుద్ తుఫాను వచ్చిన తరువాత ప్రత్యేక దృష్టిపెట్టి దేశంలోనే టాప్ టెన్ యూనివర్శిటీలలో ఒకటిగా వచ్చేటట్లుగా చేశారు. అది మా ఉత్తరాంధ్రాకు మైలురాయి వంటిదని తెలియచేస్తున్నాను. బర్కిలీ సంస్థతో స్కిల్ డెవలప్‌మెంట్‌కు కూడా అగ్రిమెంట్ కుదుర్చుకున్నారు. ఆ రకంగా ఉత్తరాంధ్రా జిల్లాలకు ఇదెంతో దోహదపడుతున్నదని నేను మనవిచేస్తున్నాను. విద్యార్థుల కోసం జవహర్ నాలెడ్జ్ సెంటర్లు, ఇంగ్లీషు లాంగ్వేజి ల్యాబ్స్, ఐటి కమ్యూనికేషన్స్ మరియు సాఫ్ట్ స్కిల్స్ కు సంబంధించి ముఖ్యమంత్రిగారు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. రాష్ట్రంలో ఇన్ని ఇబ్బందులున్నప్పటికీ విద్యార్థుల భవిష్యత్తు బాగుండాలని, వారు ఉన్నతంగా ఎదగాలి అని వారు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ఆ కార్యక్రమాలను అమలు చేస్తున్నారు. అందుకు విద్యార్థుల తరఫున ధన్యవాదాలు తెలియచేస్తున్నాను.

మ.3.40

అధ్యక్షా, నేడు చాలా మంది ఇంజనీరింగు గ్రాడ్యుయేట్లు ఉన్నారు కానీ, వారికి స్కిల్ డెవలప్‌మెంట్ ట్రైనింగ్ లేకపోవడం వల్ల వారు సాధారణ గ్రాడ్యుయేట్లుగానే ఉండిపోయే పరిస్థితి వస్తోంది. దానిని దృష్టిలో పెట్టుకుని వారికి ఇంజనీరింగు విద్యతో పాటు స్కిల్ డెవలప్‌మెంట్ ట్రైనింగును అందించడం ద్వారా ఒక డిప్లొమా వచ్చేవిధంగా ఈ విద్యావిధానంలోనే మార్పు తేవడం కోసం ప్రయత్నాలు చేయడం స్వాగతించవలసిన విషయం. అన్ని డిగ్రీ కళాశాలలకు, విశ్వవిద్యాలయాలకు 'న్యాక్' సంస్థ ద్వారా గ్రేడింగులను ఇప్పించి, ఆ గ్రేడింగుల ప్రకారం వారికి కావలసిన సపోర్ట్‌ను కూడా ఇచ్చి అన్ని విద్యాసంస్థలను అభివృద్ధిచేయడం, విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న పోస్టులను కూడా భర్తీచేయడం జరుగుతోంది. కానీ, రీసెర్చిలనేవి తగ్గిపోయాయి. కేవలం బోధనకే మనం పరిమితమవుతున్నాము తప్ప రీసెర్చి స్కాలర్స్‌కు

సంబంధించి రీసెర్చి పరిశోధనలు తగ్గిపోవడం వల్ల కూడా రాబోయే రుగ్మతలకు గానీ, రాబోయే అవసరాలకు గానీ, రాబోయే విధానాలకు గానీ, రీసెర్చి జరగకపోతే అది రాష్ట్రానికి ఇబ్బందికరం కాబట్టి అన్ని విశ్వవిద్యాలయాల్లో కూడా రీసెర్చి విభాగాలను ప్రత్యేకించి ప్రోత్సహించి రీసెర్చి జరిగేటట్లుగా, అధ్యయనం జరిగేటట్లుగా ఎంతోమందికి అవకాశం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని నేను తమరిద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఎయిడెడ్ డిగ్రీ కళాశాలలు, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలకు సంబంధించి కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకుని వాటిలో కాంట్రాక్టు మరియు ఔట్‌సోర్సింగు పద్ధతిలో పనిచేస్తున్న వారికోసం ముఖ్యమంత్రిగారు ఏదైతే క్యాబినెట్ సబ్‌కమిటీని నియమించారో ఆ సబ్‌కమిటీకి డిగ్రీ కళాశాలలో పనిచేసే వారి వివరాలన్నీ కూడా రెగ్యులరైజేషన్ కోసం వెళ్లడం జరిగింది. కానీ, విశాఖపట్నంలో ఉన్న ఎయిడెడ్ కళాశాలలైన ఏ.వి.ఎన్. కళాశాల గానీ, ఏ.ఎమ్.ఏ.ఎల్. కళాశాల గానీ, ఎమ్.ఆర్ కళాశాల మొదలైన కళాశాలలకు సంబంధించిన వివరాలు ఆ సబ్‌కమిటీకి ఇంకా చేరలేదు. ఎయిడెడ్ కళాశాలలకు సంబంధించిన వారిని కూడా సమాన దృష్టితో చూసి వారికి అవకాశం కల్పించాలని నేను తమరిద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఆరోగ్య రంగానికి సంబంధించి గౌరవ సభ్యులు అన్ని విషయాల గురించి మాట్లాడారు. ఆనాడు హైదరాబాదులో ఐ.టి. రంగాన్ని మన ముఖ్యమంత్రిగారు అభివృద్ధి చేశారంటే, ఎవరు నమ్మినా, నమ్మకపోయినా ఈనాడు నమ్మక తప్పదు. ఎందుచేతనంటే, పూర్వం ఒక గర్భిణీ మహిళ ఆసుపత్రికి వచ్చినట్లయితే స్కాన్ చేయాలంటే చాలా దూరం వెళ్లి ఆ స్కాన్ పరీక్షను చేయించుకుని వచ్చి డాక్టరుగారికి రిపోర్టును చూపించుకునేలోగా తల్లి, బిడ్డ ప్రమాదానికి లోనయ్యేవారు. కానీ, నేడు ముఖ్యమంత్రిగారు చొరవతీసుకుని రేడియో టెలిగ్రఫీని ప్రవేశపెట్టి స్పాట్‌లో అక్కడున్నటువంటి సిస్టమ్‌కు గానీ లేదా సెల్‌ఫోన్‌కు గానీ ఆ గ్రాఫ్ రావడం, దానిని బట్టి తల్లి మరియు బిడ్డల పరిస్థితిని తెలుసుకుని డాక్టరుగారు నిర్ణయం తీసుకోవడం ఎవరి సహకారం కూడా తీసుకోకుండా ఆ మిషన్‌ద్వారా తక్కువ ఖర్చుతో చేసే కార్యక్రమం చేయడమనేది ఎంతోమంది తల్లి బిడ్డల ప్రాణాలను నిలబెట్టిందని, ఆ పుణ్యం, ఆ గౌరవం మన ముఖ్యమంత్రిగారికి, ఈ రాష్ట్రప్రభుత్వానికి చెందుతుందని తమరిద్వారా నేను మనవిచేస్తున్నాను.

మేనిఫెస్టోలో పెట్టిన అంశాలన్నీ కూడా ఒకేసారి పూర్తిచేయలేము కాబట్టి 2019 వ సంవత్సరం వరకూ కూడా దశలవారీగా ముఖ్యమంత్రిగారు పూర్తిచేస్తారనే నమ్మకం ప్రజలకు మరియు అందరికీ కూడా ఉంది. అమ్మ క్యాంటీన్లను కూడా ప్రవేశపెట్టాలని ప్రభుత్వం భావిస్తోంది. తిరుమల తిరుపతి దేవస్థానం వారితో tie up చేసుకుని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులవద్ద, అన్ని జిల్లా కేంద్రాల్లో, పేద, బడుగు, బలహీన వర్గాలకోసం అమ్మ క్యాంటీన్ల అంశం గురించి కూడా ఆలోచించాలని తమరిద్వారా నేను ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను.

ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత చాలామంది పేదవిద్యార్థులు ఇతర దేశాలకు వెళ్లి చదువుకునే అవకాశాన్ని మన ముఖ్యమంత్రిగారు కల్పించారు. IAS పరీక్ష కోసం కోచింగ్‌ను తీసుకోవాలంటే, ఇంతకుముందు ప్రభుత్వం ఎక్కడైతే కోచింగ్‌ను ఏర్పాటుచేసిందో అక్కడే విద్యార్థులు కోచింగ్ తీసుకోవడం జరిగేది. కానీ, ఇప్పుడు ఏ సంస్థలో కావాలంటే అక్కడకు విద్యార్థులు వెళ్లి కోచింగ్ తీసుకునే సిస్టమ్‌ను నేడు అమలుచేస్తున్నారు. ఆ అవకాశం ఎస్సీ,ఎస్టీ విద్యార్థులకు మాత్రమే కాక వెనుకబడిన తరగతులకు చెందిన విద్యార్థులకు కూడా ఈ బడ్జెట్‌లో రూ. 67 కోట్లు కేటాయించడం జరిగింది. రాబోయే రోజుల్లో ఎస్సీ, ఎస్టీ, బి.సి. అనే తేడా లేకుండా ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులందరినీ కలిపి, విద్య విషయంలో ప్రభుత్వం సపోర్ట్ చేసి, ఉన్నత విద్యకోసం ఇతర దేశాలకు గానీ, IAS కోచింగ్‌కోసం ఢిల్లీలాంటి నగరాలకు పంపించి చదివించే సాంప్రదాయాన్ని వారు తీసుకురావడం స్వాగతిస్తున్నాం. అయితే, ఆ సిస్టమ్‌లో ఎటువంటి

ఇబ్బందులు ఎదురుకాకుండా, సరిగా అమలయ్యే విధంగా ముందుకు నడిపించాలని తమరిద్వారా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ప్రధానంగా, చంద్రన్న చేయూత పథకం ద్వారా నైపుణ్యాల అభివృద్ధికి కూడా ప్రత్యేకంగా పెద్ద పీట వేయడం జరిగింది. మన రాష్ట్రంలో వెనుకబడినటువంటి కాపు కులానికి, వారి ఆర్థిక పరిస్థితులను మెరుగుపర్చడం కోసం ముఖ్యమంత్రి గారు ప్రత్యేక శ్రద్ధను తీసుకుని కాపుల అభివృద్ధి కోసం ఒక ప్రత్యేక కార్పోరేషన్‌ను నియమించి రూ. 1000 కోట్లు బడ్జెట్‌ను కూడా ఆ కార్పొరేషన్‌కు కేటాయించడం జరిగింది. వారికి ఋణాలను ఇవ్వడం వల్ల వారి ఆర్థిక స్థితిగతులు మెరుగుపడతాయి. ఈ రకంగా ఏ కులానికి చెందిన వారు వెనుకబడుతున్నారో అధ్యయనం చేసి వారిని గుర్తించి, వారిని ప్రోత్సహించడం అనేది స్వాగతించవలసిన విషయం. ఉత్తరాంధ్రలో బాగా వెనుకబడిన వారు వెలమ కులస్థులు. వారి విషయాన్ని కూడా అధ్యయనం చేసి వారిని ఏ రకంగా ప్రోత్సహించాలో అన్నింటికీ సమానంగా చేసే విధంగా ఆలోచించాలని తమరిద్వారా నేను ప్రభుత్వాన్ని కోరుకుంటున్నాను.

అధ్యక్షా, వృద్ధులకోసం రూ. 77.31 కోట్లు, బాలనేరస్థుల సంక్షేమం కోసం రూ. 23.66 కోట్లు బడ్జెట్‌లో కేటాయించడం జరిగింది. వాస్తవానికి, జైలులో ఉన్న బాలనేరస్థుల గురించి ఎవరూ ఆలోచించరు. కానీ, వారు కూడా భవిష్యత్తులో సమాజానికి ఉపయోగపడాలని, వారికోసం కూడా రూ. 23.66 కోట్లు ఈ రాష్ట్రప్రభుత్వం కేటాయించడం జరిగింది.

అధ్యక్షా, వ్యవసాయం రంగాన్ని తీసుకుంటే, మా ఉత్తరాంధ్ర ప్రాంతంలో తోటపల్లి ప్రాజెక్టు ద్వారా నీటిని అందించడం కోసం ప్రభుత్వం కృషిచేయడం జరిగింది. పోలవరం ప్రాజెక్టును 2018వ సంవత్సరానికి పూర్తిచేయాలని మనం విజన్ పెట్టుకున్నప్పటికి కూడా ఈలోగా ప్రజలు నష్టపోకూడదని పట్టిసీమ ప్రాజెక్టును తీసుకుని రాయలసీమ ప్రాంతానికి నీరందించడం కోసం ప్రభుత్వం ప్రయత్నించడం జరుగుతోంది. నాయకత్వం మీద నమ్మకంతో దీక్షను చేపట్టి నేడు మీరు ఒక రోల్‌మోడల్‌గా ఉన్నారు. ముఖ్యమంత్రిగారు మిమ్మల్ని చూసిన వెంటనే నేను వెంటనే చేయాలనే ఆలోచన వచ్చే విధంగా మీరు కూడా ఈరోజు రాయలసీమకు నీరివ్వడంలో కీలకమైన పాత్రను పోషించడం కోసం దీక్షను చేపట్టడం జరిగింది. మీ కమిట్‌మెంట్, మీ దీక్షకు ఫలితంగా వేగంగా మీ సంకల్పం సిద్ధించాలని మనస్పూర్తిగా మేము కోరుకుంటున్నాము.

రాష్ట్రప్రభుత్వం, కేంద్రం మధ్య సమన్వయం కోసం, ఎప్పటికప్పుడు కేంద్రం మరియు రాష్ట్రప్రభుత్వం మధ్య ఉన్న అంశాల గురించి పర్స్యూ చేయడం కోసం ఒక కమిటీని నియమించాలని తమరిద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అధ్యక్షా, చివరగా, ఈరోజు మానాన్నగారికి మూడవ వర్ధంతి. ఈసందర్భంగా నన్ను నమ్ముకున్నటువంటి నా ఉద్యోగ, ఉపాధ్యాయులకు మీ సహకారం, ప్రభుత్వ సహకారం, మా సభ్యుల సహకారంతో సేవచేయడం ద్వారా వారి కష్టసుఖాలను నేను పంచుకోవడం ద్వారా, మంచి పేరుప్రతిష్టలు ఈ శాసనపరిషత్తు ద్వారా, మీరిచ్చిన అవకాశం ద్వారా సంపాదించి, నాకు జన్మనిచ్చిన నా తండ్రిగారి పేరును నిలబెట్టడం ద్వారా వారి ఋణం తీర్చుకుంటానని తెలియజేసుకుంటూ ఇంత మంచి బడ్జెటును ప్రవేశపెట్టిన శ్రీ యనమల రామకృష్ణుడు గారికి, ఈ సభలో మనకు అందజేసినటువంటి శ్రీ పి. నారాయణ గారికి, గౌరవ ముఖ్యమంత్రిగారికి, సభ్యులందరికీ, ఈ అవకాశాన్ని ఇచ్చిన తమరికి కూడా నా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసుకుంటూ శెలవుతీసుకుంటున్నాను.

Dr. M.V.V.S. MURTHI: Thank you very much for giving me this opportunity to say a few words on this Budget-2016-17. ఇంగ్లీషులో మాట్లాడుతున్నాను. ఈ భాషను కూడా మనం నేర్చుకోవాల్సిన అవసరముంది. ఎందుకంటే ఇతర దేశాల్లో కానీ, ఢిల్లీలో కానీ తిరగాలంటే ఇంగ్లీషు కూడా అవసరముంది కాబట్టి ఒకవేళ నేను ఇంగ్లీషులో మాట్లాడుతున్నందుకు క్షమించవలసిందిగా కూడా కోరుతున్నాను. First of all, I must congratulate our Hon'ble Finance Minister for presenting a growth oriented very useful, fruitful and friendly Budget for the year 2016-17. Our State is a Sun Rise State, despite natural calamities, despite deficit rainfall in several districts, today, Hon'ble Finance Minister could able to present a very progressive Budget more than about 20% growth over the previous years revenues and it is a welcome sign. Some Members were sceptic about the growth of 10.99% in the GSDP. It is quite natural that the other States are also improving much more and what the Andhra Pradesh could able to achieve this growth? So, in the coming years this growth rate should be improved further to achieve our objective. What we all are thinking is about making the Andhra Pradesh a Sun Rise State, a destination for Industry, a destination for services. If we want to do this, we have to take a hard way of proceeding further. This growth rate is also partially attractable because of the country's average of agriculture growth is 1.26%, whereas our Andhra Pradesh could able to achieve 8.40% growth in Agriculture despite so many shortfalls. If it is going to improve a little further our objective of achieving more than 60% growth in agriculture in the coming year is not impossible. In the State, several Members had also mentioned that it has been recognized as a destination for investment. How it should be recognized ease in doing business? Ease in doing business is nothing but good in doing a business and thereby Andhra Pradesh should able to attract the investments.

ఇక్కడకు వచ్చినవాళ్ళందరికీకూడా సింగిల్ విండో పద్ధతిలో మనం అనుమతులు ఇవ్వగలుగుతున్నాం. మనకంటే గుజరాత్ బాగా ఇవ్వగలుగుతోంది కాబట్టి వారు ప్రథమ స్థానంలోనూ, మనం రెండో స్థానంలోనూ ఉన్నాము. దీన్ని ఇంకా కొంచెం అభివృద్ధి చేసుకోగలిగితే మనం ప్రథమస్థానంలోకి వెళ్ళడానికి అవకాశముంది. We must congratulate our Hon'ble Chief Minister Sri Nara Chandrababu Naidu for his tireless efforts. Andhra Pradesh is also declared as a power surplus State. Today, the Andhra Pradesh is surplus in power. We are getting power 24 x 7. If this trend is being continued, we can attract investors. Those who wanted to come to this State want continuous uninterrupted quality energy. Once it is assured, the State of Andhra Pradesh can attract several investors to invest in this State. No State will be developed unless and until others come and invest in this State.

ఏ రాష్ట్రమైనా, ఏ ప్రాంతమైనా, ఏ నగరమైనా అభివృద్ధి చెందాలనుకున్నప్పుడు పక్కవాళ్ళు వచ్చి అక్కడ పెట్టుబడి పెడ్తేనే ఆ ప్రాంతం అభివృద్ధి చెందుతుంది. అంతేకానీ మన డబ్బుతో మనమెక్కడా అభివృద్ధి చేసినటువంటి నిదర్శనాలు ఏ ప్రాంతంలోనూ లేవు. ఏ దేశంలోనూ కూడా లేవని, మీ అందరికీ నేను మనవి చేస్తున్నాను. Recently, the Government also announced an Industrial Policy for 2015-20 it is an attractive policy and it is an investment Industrial Policy, and it has to be scrupulously implemented. ఎందుకంటే ఇంప్లిమెంటేషన్ స్థాయికి వచ్చేటప్పటికి all delays are occurring. Ease in doing business అంటున్నాం, సింగిల్ విండో అంటున్నాం. కానీ సింగిల్ విండో దగ్గరకు రాకుండా ease in doing business అంటే మనమెవరైనా పరిశ్రమలు పెడతామంటే అన్ని అనుమతులు వాళ్ళకు కనీసం ఒక ఆరునెలల్లో వస్తే చాలా బాగా వచ్చినట్లు. ఆ అభిప్రాయాన్ని మనం ముందుకు తీసుకెళ్ళగలిగితే ఇది ఉపయోగపడుతుందని నేను మీద్వారా మనవి చేసుకుంటున్నాను. జనవరిలో విశాఖపట్నంలో సి.ఐ.ఎ ఆధ్వర్యంలో ఇన్వెస్ట్‌మెంట్ మీట్ జరిగింది. అప్పుడు 328

యం.ఓ.యులు ఎంటర్ అయ్యారు. రూ.4.67లక్షల కోట్ల పెట్టుబడి పెడ్తామని చెప్పి they have expressed their intention and that itself is a great thing. మనం ఇక్కడ నుండి వెళ్ళిపోయిన తరువాత ఏ ప్రాంతం, ఎక్కడ ఉండాలి అనేది లేకుండా పోయింది. అయితే మనం సమావేశం పెట్టుకోవడానికి ఒక హాలు కూడా లేకపోతే తాత్కాలికంగా ఒక హాలు తయారుచేశారు. ఆ సమావేశానికి 45, 50 దేశాలనుంచి వచ్చినవాళ్ళు కూడా ఆ హాలును చూసి ఇంత అద్భుతంగా సృష్టించగలిగారు, ఈ కొద్ది సమయంలో ఇటువంటి హాలును నిర్మించి ఇక్కడ సి.ఐ.ఎ సదస్సును చక్కగా నిర్వహించారని, అందరూ కూడా ఏకగ్రీవంగా మెచ్చుకున్నారు. ఇలా మెచ్చుకోవడానికి కారణం ఒక్కటే. ఒక మనసున్నటువంటి, ఒక డిటర్మినేషన్‌తో పనిచేసేటటువంటి ముఖ్యమంత్రి ఉన్నారు కాబట్టే ఆ సదస్సు అలా జరిగింది, లేకపోతే జరగదని మీ అందరికీ కూడా తెలుసు.

ఇక రాష్ట్ర జియస్‌డిపి వాళ్ళు అంచనా వేసింది, 4.93 లక్షలకోట్లు. This constitutes 10.99% growth. గ్రోత్ రేట్‌ను గత సంవత్సరంతో ఒకసారి పోల్చిచూస్తే, మన దేశంతోకానీ, రాష్ట్రంతోకానీ బేరీజు వేసుకుంటే వ్యవసాయంలో మన రాష్ట్ర వృద్ధి రేటు 8.4 శాతం, దేశంలో 1.12 శాతం. సర్వీసెస్ సెక్టార్‌లో రాబోయే రోజుల్లో మనం అద్భుతమైన ఫలితాలు సాధించవచ్చు. ఇది ఆంధ్రప్రదేశ్‌లో 11.39 శాతంగా ఉంది. Country's average growth is 9.19%. We have here also exceeded. చాలా పరిశ్రమలు మూతబడిపోయాయి. అవన్నీ ఉంటే ఎంత గ్రోత్ వస్తుందో మనం ఒకసారి ఆలోచించుకుంటే as it is 11.13% growth. We are not lagging anywhere. But, this is not sufficient. We should not satisfy. We should go further in order to improve our State revenues. ఇన్ని చేసినప్పటికీ కూడా పేదరికాన్ని మనం పోగొట్టలేకపోతున్నాం. The present poverty rate is estimated very ridiculously low in the State by observing certain parameters. Poverty head count position for the year 2011-12 సంవత్సరంలో పేదవారు నగరాలలో 5.81 శాతం, పల్లెల్లో 10.96 శాతంగా ఉన్నారు. సురేష్ టెండుల్కర్‌గారు అంచనాలు వేసినప్పుడు చాలా గొడవలు జరిగాయి. They have appointed Dr. C. Rangarajan Committee and they have gone into the whole aspects and what he said is very relevant. ప్రతి ముగ్గురిలో ఒకరు పేదవారు. భారత్‌లో, మన రాష్ట్రంలో కూడా అదే పరిస్థితి ఉంది. మనందరమూ కూడా ఒకసారి గమనిస్తే పేదరికం గురించి ఏమన్నారు, అసలు పేదరికమంటే ఏమిటి. పేదరికంలో ఉన్నవాళ్ళెవరు. వాటికి రకరకాలైన డెఫినిషన్స్‌ను చెప్పుకుంటాము మనం. ఒక్కోసారి డబ్బున్నవాడు కూడా వచ్చి చాలా పేదవాడినంటాడు. అంటే పేదరికాన్ని ఎలా నిర్వచించాలి. "If a person is unable to maintain a minimum socially acceptable level of standard in the Society", అంటే గౌరవప్రదంగా సమాజంలో బ్రతకగలిగినవాడే పేదరికం లేనివాడు. అట్లాగంటే, దేశంలో 60 శాతం పేదవారు, 40 శాతం మాత్రమే ఉన్నవారుంటారు. ఈ వ్యత్యాసంపోవాలి, సమానత్వం రావాలి. దానికి మన బడ్జెట్‌లన్నీ కూడా తోడ్పడాలి. అలా చేయాలంటే ఆదాయాలు పెరగాలి.

మ. 4.00

Present position in Andhra Pradesh, let us look at it. There are no toilet facilities to many houses. Public defecation on the main roads should be tackled. There is no safe drinking water. No formal education in the rural sector and there is no permanent shelter for the unfortunate people in the State. These all things should be tackled. We have to come over many many challenges to over come the above deficiencies in the years to come. ఈ ప్రభుత్వం పనిచేస్తుందని నేను అనుకుంటున్నాను. In the first instance, ముందు రైతుల ఆదాయాలు పెరగాలి. దేశంలో ఏరంగంలో ఆదాయాలు పెరిగితే, అభివృద్ధి కేవలం అక్కడ మాత్రమే పెరుగుతుంది. ప్రజలందరి దగ్గర సంపద పెరిగి, సమానత్వం పెరగాలనుకున్నప్పుడు

వ్యవసాయంలో ఉత్పత్తి పెరగాలి. జనాభాలో రైతులు నూటికి 60 శాతం మంది ఉన్నారు. వారు ఆనందంగా ఉంటేనే రాష్ట్రం మొత్తం ఆనందంగా ఉంటుంది. దానికోసం తీసుకోవాల్సిన చర్యలు నాకు తెలిసినంత వరకు, the cropping intensity is to be enhanced at least to a respectable level. The present ratio gross cropped area to net crop area is only 1.26 మాత్రమే. అంటే పంట దిగుబడి ఎంత తక్కువగా ఉందనేది చెప్పడానికి ఇదొక నిదర్శనం. అందుచేత మనం దిగుబడిని సాధించాలంటే ఒక ప్రాంతంలో కాకపోయినా, ఇంకో ప్రాంతంలోనైనా తగిన చర్యలు చేపట్టాలి. దీనికి ప్రభుత్వం కృషి చేయవలసిన అవసరం ఉంది. To increase the agriculture out put, it could be achieved by crop diversification. ఎందుకంటే మన రైతులు పంటమార్పిడి చేయకుండా, వేసిన పంటలే వేస్తుంటారు. కానీ నీటి వసతులు, పర్యావరణ అనుకూలతలు ఇవన్నీ దృష్టిలో పెట్టుకుని ఈ ప్రభుత్వం గుర్తు పెట్టుకుని పంట మార్పిడి చేసినట్లయితే మంచి ఫలితాలు వస్తాయి. పంట మార్పిడి పద్ధతి మీద మనమందరం కృషి చేయలేకపోతున్నాము. ఇది వరకు గోదావరి జిల్లాల్లో రెండవ పంట కూడా వరి వేసేవారు. ఇప్పుడు వారిలో మెల్లగా మార్పు వచ్చి జొన్న, మొక్కజొన్న మొదలైన పంటలు వేస్తున్నారు. ఎందుకంటే, వాటికి నీరు ఎక్కువ అవసరం లేదు. ఇలాంటివన్నీ చేయగలిగినప్పుడు మాత్రమే దిగుబడి పెరుగుతుంది. We want improved pest resistant home grown seeds. విత్తనాలలో కూడా చాలా సమస్యలు ఉన్నాయి. మనమంతా విదేశాల నుంచి విత్తనాలు దిగుమతి చేసుకుంటున్నాము. దానివల్ల పంటంతా దెబ్బ తింటుంది. ఫలితంగా రైతుల ఆత్మహత్యలు జరుగుతున్నాయి. కానీ, మనం హోమ్ గ్రోన్ పెస్ట్ రెసిస్టెన్స్ సీడ్స్‌ని తయారు చేయలేకపోతున్నాము. మనకు నేషనల్ సీడ్స్ కార్పోరేషన్ ఉంది. వాళ్లు విత్తనాలు సరఫరా చేస్తున్నప్పుడు నేను చూశాను. వాళ్ల దగ్గర ఏ విత్తనాలు ఉంటే, అవి బస్తాల్లో తీసుకువెళ్లి రైతులకు ఇస్తున్నారు. ఆ పద్ధతి పోవాలి. నిజాయితీ అనేది ముందు అక్కడ నుంచి మొదలవ్వాలి. ప్రభుత్వ విధానం మార్చుకుని ఆ హోమ్ గ్రోన్ పెస్ట్ రెసిస్టెన్స్ సీడ్స్ మనం తెచ్చుకోగలిగితే మంచి ఫలితాలు వస్తాయి.

మూడోది, రైతులకు పంటఋణాలు విరివిగా ఇవ్వాలి. నూటికి జనాభాలో అరవైఐదు శాతం మంది రైతులు, వారు పంటఋణాల మీద ఆధారపడినప్పుడు వాళ్లకు పంటరుణాలు ఇవ్వకపోతే మనం అనుకున్న ఫలితాలు సాధ్యం కాదు. కౌలు రైతు, సొంత రైతు అనేది దీనిలో ప్రాధాన్యత లేని విషయం. ఏరైతు అయినా సరే, వారికి పంట పండించేందుకు పంట రుణం అందించాలి. పంట బీమా విషయానికి వస్తే, పంట బీమాను బ్యాంకులు ఇస్తాయి. అది కూడా తప్పనిసరి అయ్యి, బీమా చేసుకుంటేనే అది డిడక్ట్ చేసుకుని, మిగిలినది ఇస్తున్నారు. నా అభిప్రాయమేమంటే, పంట రుణాలు విరివిగా పెట్టుకుంటే, insurance at an affordable price with less burden to the farmers and in that, a part the Government can bear as subsidy. The Government can bear some part of insurance money. So that, every crop and every farmer is covered. Thereby, we can avoid farmers suicides. But, we are not adopting such policy. చనిపోయిన తరువాత మాత్రం ఐదో, పదో ఇస్తున్నారు. చనిపోయిన తరువాత డబ్బులు ఇస్తే, రైతు ఏవిధంగా లాభ పడతాడు? అందుచేత ఈ పంట ఋణాన్ని కొంచెం శాస్త్రీయంగా, సిద్ధాంతపరంగా చేస్తే రైతులకు ప్రయోజనకరంగా ఉంటుంది. ఇది కూడా వ్యవసాయంలో ఒక భాగమే.

Fisheries and Marine Development. మనం భూమి మీద ఎంత సంపాదించగలమో అంత కన్నా ఎక్కువ సముద్రాల మీద సంపాదించవచ్చు. ఎందుకంటే మనకు 974 కి.మీ సముద్రతీరం ఉన్నది. సముద్ర ఉత్పత్తులు మనం తీసుకోగలిగితే భారతదేశానికే కాక, ఇతర దేశాలకు కూడా మత్స్య సంపదను ఇవ్వగలిగే శక్తి, సామర్థ్యాలు మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఉన్నాయి. But, we are not tapping that resource. That source should be tapped. ఇంతకు ముందు వ్యవసాయం మనం 8.4 శాతం పెరుగుదల అని అనుకున్నాము. భూమి మీద ఉన్నది 8.4 శాతం పెరుగుదల ఇందులో కొంచెం

మత్స్యసంపద కూడా ఉంది. We can double the growth and make the farmers happy.  Why we are not thinking on those lines?

పారిశ్రామిక రంగం.  మనకు ఆదాయన్నిచ్చేవి మూడు రంగాలు. వాటిలో ఇది కూడా ఒకటి.  I am not touching several subjects, since the Honble Members have already spoken about those subjects.  పారిశ్రామిక రంగంలో అపారమైన శక్తి, సంపదలు ఉన్నాయి. వీటిని మనం ఉపయోగించుకోవాలి.  మనం పరిశ్రమలకు పెట్టుబడులను ఎలా ఆకర్షించుకోవాలనేది ఆలోచించాలి. ఏదో సదస్సులు పెట్టి, కమిట్‌మెంట్ వచ్చింది అనేది కాకుండా, Andhra Pradesh should be made accessible to the rest of the world.  అలాగే విమానాశ్రయాలు కూడా ఉండాలి.  మన దగ్గర పెట్టుబడి పెట్టే వాళ్లు రైలులో రమ్మంటే రారు, ఎందుకంటే వారికి అంత తీరిక, సమయం ఉండదు. మనకు అసలు ఒక అంతర్జాతీయ విమానాశ్రయం లేదు. అది కూడా సాధించాలి. వెంటనే విశాఖపట్నం, విజయవాడ, తిరుపతి  have to be upgraded on par with that of best International Airports, దానికి కృషి చేయాలి.  లేకపోతే పెట్టుబడులు పెట్టేవారు వచ్చి, బాంబేలో దిగి, మళ్లీ ఇంకో విమానం ఎక్కి ఇక్కడకు వచ్చేలోపు ఆ రాష్ట్రం వాళ్లే ఆయన్ను తీసుకువెళ్లి, అక్కడే పెట్టుబడులు పెట్టించుకుంటున్నారు. అలాంటప్పుడు మనదాకా ఎందుకు వస్తారు?

సా.4.10, 4.20

అటువంటి చర్యలు కూడా తీసుకోవలసినటువంటి అవసరం కూడా ఎంతైనా ఉందని తమ ద్వారా మనవి చేస్తున్నాను.  ఇవి కాకుండా, ఇంకా మనకు రాజమండ్రి ఒకటి ఉంది, కడప ఒకటి ఉంది.  ఆ ప్రాంతాలను కూడా అప్‌గ్రెడేషన్ చేస్తే ఇంకా బావుంటుంది. I don't take much time and I will conclude within a few minutes Sir. ఆ ప్రాంతాలలోడొమెస్టిక్ ఎయిర్‌పోర్టులను ఏర్పాటు చేసి, ట్రావెల్ చేయగలిగేలా చేసినట్లయితే, మన మిత్రులందరూ కూడా కారుల్లో రావడం, పెట్రోల్ వేస్ట్ చేయడం మొదలైన ఖర్చులన్నీ తగ్గిపోతాయి. కడప ప్రాంతంలో రహదారులన్నీ బాగు చేశారు. Old Habits die hard. పాత అలవాట్లు త్వరగా పోవు. మన హేబిట్స్ అలా మార్చుకుని డెవలప్ అయినట్లయితే, ఆ ఎయిర్‌పోర్టులు కూడా అభివృద్ధి చెందుతాయి. అందుచేత, ఆ రెండింటిని ముందుకు తీసుకువెళ్ళాలి. అవి కాకుండా, మన రాష్ట్రంలో ఇంకొక ఐదు ఎయిర్‌పోర్టులను అభివృద్ధిచేయడానికి మన ముఖ్యమంత్రిగారు చర్యలు చేపడుతున్నారు.  చాలా సంతోషించవలసిన విషయం ఇది.  ఎందుకంటే, ప్రస్తుతం సభలో ఉన్న పెద్దలందరూ విదేశాలకు వెళ్ళి ఉంటారు.  ఎక్కడ చూసినా వారు బస్ ట్రాన్స్‌పోర్టు బదులు ఎయిర్ ట్రాన్స్‌పోర్టునే ఉపయోగిస్తూ ఉంటారు.  That is their way of life and affluence. అయితే, అనుకొన్నట్లుగా భోగాపురం, తగతర్తి, ఓర్వకల్లు, నాగార్జున సాగర్, దొనకొండ విమానాశ్రయాలు త్వరగా అభివృద్ధి చెందితే, మనకు దాదాపు 10 విమానాశ్రయాలు ఉంటే, భారతదేశంలోనే పెట్టుబడులలో ఆంధ్రప్రదేశ్ మొదటి స్థానంలో ఉంటుంది.  పెట్టుబడి పెట్టే వారు త్వరగా వచ్చి, త్వరగా పనులు చేసుకుని వెళుతుంటారు.  వాటిని కూడా త్వరిత గతిన పూర్తి చేసేలా తగిన చర్యలు తీసుకోవాలని తమ ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను.

అదేవిధంగా, we are blessed with Seaports.  విశాఖపట్టణం, గంగవరం, కృష్ణపట్నం ఓడరేవులు బాగా నడుస్తున్నాయి.  ఇవి కాకుండా, there is a plenty of other opportunities. మనకున్న సముద్రపు ఓడరేవులను మరింతగా అభివృద్ధి చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది.  ప్రస్తుతం ఈ మూడే కొంచెం మంచివని అనుకుంటూ ఉంటాము.  They are not even handling what the Singapore is alone handling. What could be the reason?  Why we are not taking steps

to improve their efficiency? సింగపూర్‌లో పనిచేసేది కూడా మన వాళ్ళే. The Government should take an initiative to modernize the Seaports to handle more Cargo. అలా చేసినప్పుడు ఒక్కో పోర్టు విశాఖపట్టణం, కృష్ణపట్నం, గంగవరం ఒడరేవులు అన్నీ each Port can handle 200 Million Tonnes. But, presently they are not doing even half in that.

ఈ రోజున ముఖ్యమంత్రిగారు తీసుకున్న మంచి అడుగు ఫైబర్ గ్రిడ్‌కు సంబంధించింది. It is a great step forward. Every Villager in the coming days will be informed what is happening in the World. 10 Mbps to 25 Mbps ద్వారా ప్రతి ఇంటికి ఇచ్చినప్పుడు దానికి సంబంధించిన సమాచారం అందుబాటులో ఉంటే, ఆ సమాచారాన్ని వినియోగించుకుని, వారు చాలా గొప్పగా పనిచేయగలుగుతారు. అందువల్ల సమాచార విప్లవం తీసుకురావడంలో దేశంలోనే మొట్టమొదటి స్థానంలో రాష్ట్రాన్ని నిలిపిన ఘనత శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడిగారికే దక్కుతుందని మీకు సభాపూర్వకంగా అందరికీ మనవి చేస్తున్నాను.

ఇక స్కిల్ డెవలప్‌మెంట్‌కు సంబంధించి ప్రత్యేకంగా ఇన్‌స్టిట్యూట్లు పెట్టాలని అంటున్నారు. Separate units are not needed for skill development. Every existing College and University should be converted into a Skill Development Centre. Government should give money to them and make them to do that. ఈ స్కిల్ డెవలప్‌మెంట్ అనేది a part of the Education. అది పోయిన తరువాత, మళ్ళీ తీసుకుని వేరేగా పెట్టడం వల్ల ఆశించిన ఫలితాలు వస్తున్నాయని నేను అనుకోవడం లేదు. దానిమీద కూడా ప్రభుత్వం సమగ్రంగా ఆలోచించి, రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్ కళాశాలల్లో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లను ఏర్పాటు చేస్తే బాగుంటుంది. ఈ రోజున ఎవరైతే గ్రాడ్యుయేట్లు అయ్యి, ఎక్కువ మంది ప్రత్యేకంగా ఇంజనీరింగ్ చదివిన వారు ఖాళీగా తిరుగుతున్నారు. ఎందుకంటే, they are not made to accept any job. They are not fit. వాళ్ళు మాత్రం ఏం చేయగలుగుతారు? ఇంతకు ముందు కొంతమంది సభ్యులు తమ ప్రాంతంలోని వారిని తమ దగ్గరే ఉద్యోగాలలో పెట్టుకోవాలని మాట్లాడారు. అక్కడి పరిశ్రమలకు సంబంధించి పనికివస్తే పెట్టుకుంటారు, పొరుగు ప్రాంతం నుంచి తీసుకురావాలని ఎవరూ అనుకోరు. అసలు నేటి యువత అన్ని కంపెనీలకు పనికొచ్చేలా చదువులలో తగిన విధానాన్ని ఏర్పాటు చేయాలని ఈ సభాపూర్వకంగా అందరికీ మనవి చేసుకుంటున్నాను.

మరొక సభ్యులు మాట్లాడుతూ, compulsory education till 14 years ఇవ్వాలని అన్నారు. ఆ చదువు ఇవ్వగలిగితే, మనకున్నటువంటి రుగ్మతలలో సగం తగ్గిపోతాయి. అందుకు సంబంధించి పార్లమెంటులో యాక్ట్ కూడా వచ్చిన తరువాత అన్ని రాష్ట్రాలలో వాటిని అమలు చేయమని చెప్పారు. అన్ని రాష్ట్రాలు కూడా దాని మీద చర్యలు తీసుకోలేదు కాబట్టి, దీనికి రూల్స్ ఫ్రేం చేసుకుని, ఇది కంపల్సరీ ఎడ్యుకేషన్ కనుక మన రాష్ట్రంలో మనం ఇంప్లిమెంట్ చేసినట్లయితే, మనం దేశంలోనే ప్రథమ స్థానంలో ఉండడానికి అవకాశం ఉంటుందని తమ ద్వారా మనవి చేస్తున్నాను.

ఇక పరిశ్రమలకు సంబంధించి చిన్నతరహా పరిశ్రమలు దాదాపు వేలల్లోనే మూతపడ్డాయంటే, దానికి గల కారణాలలో ఒకటి టెక్నాలజీ లోపం. రెండవది సమయానికి ఫైనాన్స్ అందక పోవడం. అందువలన మేము ఈ రాష్ట్రంలో వ్యాపారాన్ని ప్రారంభించినప్పుడు మాకు ఏపిఎస్ఎఫ్‌సి ద్వారా డబ్బులు రావడం వలన మా వ్యాపారం మూడు పువ్వులు, ఆరు కాయలుగా ఉండేది. As a young entrepreneur, the APSFC had given me money. అసలు అది ఇప్పుడు ఎక్కడ ఉందో, ఎవరికీ తెలియదు. It is not doing its business. Small Medium Enterprises (SME)కి ఇదొక(APSFC) వరం. అటువంటిదే మరొకటి ఎపిఐడిసి. వారు కొంతవరకు టెక్నాలజీని అందించేవారు. ఆ సంస్థల ద్వారా మనం ప్రోగ్రెసివ్‌గా ముందుకు

వెళ్ళగలిగితే, చిన్న తరహా, మధ్య తరహా పరిశ్రమలు కూడా బ్రతికే స్టేజి వస్తుంది. కానీ, వీరేమో టెక్నాలజీని ఇతర దేశాల నుంచి కొనలేరు. బ్యాంకుల వద్దకు వెళితే డబ్బులు ఇవ్వరు. అందువల్ల ఈ పరిశ్రమలన్నీ ఎలా నడుస్తాయి? వీటిని కూడా ప్రభుత్వం ఆలోచించాలని తమ ద్వారా మనవిచేస్తున్నాను. ఆ విధంగా చేసినప్పుడు ఇండస్ట్రియల్ పాలసీ 2015-20లో ఏమి చెప్పామో, దానిని సరైన మార్గంలో అమలు చేసిన వాళ్ళం అవుతామని మనవి చేస్తున్నాను.

అపారమైన సంపదను సంపాదించేది మరొక రంగం ఉంది. ఇది కూడా సర్వీస్ సెక్టార్ క్రిందకే వస్తుంది. ఆంధ్రప్రదేశ్‌లో టూరిజం ఎక్కువగా అభివృద్ధి చెందలేదు. ఇది చెందాలంటే, కొన్ని దేశాలను చూడండి. For example, you take Kerala. The State of Kerala lives on Tourism. It is so rich in economy. Another State is Goa. Their economy is also fully developed on Tourism. మనం కూడా మన ప్రాంతాలను ఏదోరకంగా అభివృద్ధి చేయగలిగితే, అపారమైన అవకాశాలు మన యువతకు కలుగుతాయి. ఎవరో వచ్చి మన వారిని గైడ్ లాగా, టాక్సీలు నడిపే వారుగా, టీ షాపుల ఓనర్సుగా రకరకాలుగా యువతకు ఉపాధి అవకాశాలు లభించడానికి అవకాశం ఉంటుంది. తద్వారా హోటల్ నిర్మాణాలు కూడా జరుగుతాయి. ఇవన్నీ పెరగాలంటే ప్రభుత్వం తక్షణమే టూరిజాన్ని అభివృద్ధి చేయాలని కోరుతున్నాను. దీనికి ముఖ్యంగా హిల్ స్టేషన్లు అభివృద్ధి చెందాలి. మన ప్రాంతంలో అరకు, లంబసింగి, హార్స్‌లీహిల్స్ మొదలైనవి ఉన్నాయి. ఎవరైనా ఆ ప్రాంతాలకు వెళ్ళి తిరిగి రాగాలమో లేదోనని భయపడతారు, అటువంటి వారికి మన యువత గైడ్ చేస్తుంది. వీటన్నింటిని మనం అభివృద్ధి చేసుకోగలిగినప్పుడు టూరిజం అభివృద్ధి చెందడానికి తద్వారా రాష్ట్రం అభివృద్ధి చెందడానికి ఆస్కారం ఉంటుంది. వీటిమీద ప్రభుత్వం మరింత శ్రద్ధ తీసుకోవలసిందిగా కోరుతున్నాను. కోనసీమను ఈ మధ్య టూరిజం హబ్‌గా తయారు చేస్తున్నారు, చాలా బావుంది. కానీ, అక్కడ కూడా కాటేజీలు లేవు. ఉండడానికి కొంత వసతి ఉండాలి. అందుకు కూడా టూరిజంలో పెద్ద పీట వేస్తే ఇది కూడా ఆదాయ వనరుగా మారుతుందని మనవి చేస్తున్నాను.

ఇక సర్వీస్ సెక్టారుకు సంబంధించి చూసినట్లయితే, మనకు వృద్ధి దాదాపు 11.39 శాతం ఉంది. దీనిని మన ముఖ్యమంత్రిగారు ఇంకా అభివృద్ధి చేయగలరు. Information Computer Technology (ICT) దీని ద్వారా ఇదివరకు హైటెక్ సిటీ ద్వారా ఆ ప్రాంతాలన్నీ అభివృద్ధి చేశాము. తద్వారా మిగిలిన ప్రాంతాల జోలికి వెళ్ళకపోవడంతో అవన్నీ కొంచెం వెనుకబడ్డాయి. రాబోయే రోజుల్లో తిరుపతి, విజయవాడ, విశాఖపట్టణం మొదలైన ప్రాంతాలలో పెద్ద ఎత్తున ప్రారంభించాలి. Again they need infrastructure, those who want to come they want easy transportation. Easy access to the places and also they need ready-made buildings. విశాఖపట్టణంలో మిలీనియం టవర్స్ కడతామని అంటున్నారు. అవి త్వరగా పూర్తి చేయాలని తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. We have to promote startup companies. వాటి గురించి రోజూ మాట్లాడుకుంటున్నాము. ఆ కంపెనీలు పెట్టాలంటే, వారికి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇస్తే తప్ప ఎవరూ ఆ కంపెనీలను పెట్టలేరు. అందుచేత మన ఆంధ్రప్రదేశ్‌లో ఈ కేంద్రాలను మరింతగా అభివృద్ధి చేయాలి. ఈ రెండింటిని చేసుకోగలిగితే రాష్ట్రం మరింతగా అభివృద్ధి చెందుతుంది. Act east policy. అందరూ కూడా వెస్ట్ చూస్తున్నారు. వెస్ట్ ప్రాంతం బాగా అభివృద్ధి చెందింది. అందుచేత ఈస్ట్‌ను కూడా చూసేటటువంటి పాలసీ విధానం ఆంధ్రరాష్ట్రంతో ప్రారంభించి మొదలు పెడితే, ఇది బాగా ఉపయోగపడుతుందని మన రాష్ట్రాన్ని ముఖ్యమంత్రిగారు సిలికాన్ వ్యాలీగా చేయాలని అనుకుంటున్నారు, వారి కోరిక నెరవేరుతుందని వారికి నేను ఈ సభాపూర్వకంగా మనవిచేస్తూ, ఈ విధానం అవలంభిస్తే రాబోయే రోజుల్లో our Hon'ble Chief Minister can convert A.P. as destination for I.T. and ICT Companies and our Government has rightly fixed the priorities as follows. వీటిని కూడా మనం నిర్ణయం చేసుకోగలిగాము. Our first and foremost priority is the New Capital City i.e. Amaravathi. అది అవసరం. రాజధాని లేకుండా ఏ పని

అవదు. దానిని మనమందరం కలిసి కూర్చుని సాధించుకుని, చేసుకోవాలి. అలా చేయకపోతే again that does not give respect to the State. అలా తప్ప మనం ఇక్కడ, అక్కడ ఉన్నామంటే అవదు. Drought proofing in Andhra Pradesh చేయడం రెండవ ప్రయారిటీ. ఇక మూడవది low hanging fruits. మిగిలినవి investments and growth planning, usage of Technology, sustaining double digit growth for the next 14 years. అంటే, 2029 వరకు ఈ డబుల్ డిజిట్ గ్రోత్ చేస్తే, A.P. will be one among top most States in the entire Country by the end of 2029. Thank you very much Sir.

డా. ఎం. గేయానంద్ : అధ్యక్షా, మీరు, సభ్యులు అందరూ సభలో ఉన్నందుకు ధన్యవాదాలు సార్. ఈ బడ్జెట్‌లో నేను చాలా స్టడీ చేశాను. ప్రభుత్వానికి ఒక విషయానికి ధన్యవాదాలు చెప్పాలని అనుకుంటున్నాను. హంద్రీనీవాను పూర్తి చేస్తామని ఒక హామీని ప్రభుత్వం ఇచ్చింది. దానిని మనం బడ్జెట్‌లో చూశాము. హంద్రీనీవాను పూర్తి చేస్తామని ప్రభుత్వం చెప్పినందుకు ప్రభుత్వానికి నేను ధన్యవాదాలు చెపుతునాను. వాళ్ళు ఆ ఇచ్చిన మాటలను నిలబెట్టుకోవాలని కోరుతున్నాను. ఇందులో ఒక మాట వచ్చింది. 5 కోట్ల ప్రజల స్వప్నాలు, ఆశలు, ఆకాంక్షలను ఈ బడ్జెట్ రిఫ్లెక్ట్ చేస్తుందని ఉంది. ఈ 5 కోట్ల నవ్యాంధ్ర ప్రజలలో రాయలసీమలో ఉంటున్న ఒకటిన్నర కోటి ప్రజల ఆకాంక్షలు ఏమిటి? వాళ్ళ స్వప్నాలు ఏమిటి? వాళ్ళ ఆశలు ఏమిటి? అనేది కూడా ఒకసారి గుర్తు చేసుకుంటే బావుంటుందేమోనని నేను అడిగాను. ఒక అభివృద్ధి వ్యూహాన్ని అమలు చేయడం ద్వారా మానవాభివృద్ధి సూచికలు పెంపొందించారనే మాట ఉంది. కానీ, రాయలసీమకు అవసరమైన అభివృద్ధి వ్యూహం ఇందులో ఉందా? ఉదాహరణకు మీరు ఈ సేవ బిజినెస్ అన్నారు. రాయలసీమలో బిజినెస్‌లు ఏమీ రావు. ప్రధానంగా పబ్లిక్ ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్స్‌కు సంబంధించిన అదే ఒక మేజర్ ఇన్‌స్ట్రుమెంటుగా అదే ముందుకు తీసుకుపోతున్నట్లుగా ఇందులో కనిపిస్తుంది. పిపిపి ప్రాజెక్టులు ఏవీ రాయలసీమకు రావు. కాబట్టి, రాయలసీమకు ఒక ప్రత్యేకమైన అభివృద్ధి వ్యూహం ఈ బడ్జెట్‌లో ఉందా అంటే, అది ఎక్కడా రిఫ్లెక్ట్ కావడం లేదు సార్. వాటిని చూసిన తరువాత రాయలసీమకు ఈ బడ్జెట్ ఏమి ఇచ్చింది? అని నేను ఒకసారి ఆలోచించాను. ప్రత్యేకించి రాయలసీమ కోసం బడ్జెట్‌లో ప్రభుత్వం ఈ ప్రకటన చేసింది అనేది ఎక్కడా కనిపించలేదని చెప్పడానికి నేను విచారం వ్యక్తం చేస్తున్నాను. మామూలుగా చెప్పే విషయాలు కూడా ఇందులో లేవు.

ఉదాహరణకు, హార్టికల్చర్ హబ్‌గా రాయలసీమను మారుస్తున్నామనే అంశాన్ని పదే పదే చెపుతూ ఉంటారు. ప్రభుత్వంలో ఉన్న మంత్రులు, ముఖ్యమంత్రిగారు కూడా చెపుతున్నారు. కానీ, ఆ ప్రస్తావన ఎందుకని బడ్జెట్‌లో లేదు? నిజానికి అనంతపురం, రాయలసీమ ప్రాంతాలలో హార్టికల్చర్ చాలా మేజర్‌గా ముందుకు వస్తోంది. ఎందుకని లేదని నేను తమ ద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను.

అలాగే, వ్యవసాయానికి సంబంధించి అనంతపురానికి శాస్త్రవేత్తలు అందరూ కలిపి 'అనంత ప్రాజెక్టు' అనే పేరుతో ఒక ప్రాజెక్టును రూపొందించారు. ఆ ప్రాజెక్టుకు దాదాపు రూ.6,000కోట్లు ఖర్చు అవుతుందని చెప్పారు. దానికి అన్ని రాజకీయ పక్షాలు అంగీకరించిందే. కనీసం అటువంటిది ఏదైనా ఒకటి పికప్ చేసి, ఈ బడ్జెట్‌లో ప్రకటించి ఉండవచ్చు కదా అని నాకు అనిపిస్తోంది. అలాగే, కడప ఉక్కుకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం ముందుకు రాకపోతే, రాష్ట్ర ప్రభుత్వమే దీనిని ఏర్పాటు చేస్తుంది. లేదా ముందు పెట్టుబడిగా మేము పెడతామని బడ్జెట్‌లో ఒక ప్రకటన ఎందుకు లేదనేది ఒక ప్రశ్న. అలాగే, మనకు ఖనిజాలు ఎక్కువగా ఉన్నాయి, వాటికి పారిశ్రామికీకరణ ఎక్కువ అని చాలామంది రాయలసీమ ప్రజలు అనుకుంటున్నారు. ప్రస్తుతం ఉన్న పరిశ్రమలను కుదించారు. చిత్తూరులో మరియు

మన్నవరంలో ఏదైతే ప్రాజెక్టు ఉందో, దానిని కుదించారు. కానీ ఒక మేజర్ పబ్లిక్ సెక్టారులో పరిశ్రమని ఒకటి ప్రకటించి ఉండవచ్చు కదా! అటువంటి ప్రకటనలు ఏవీ ఇందులో లేవు.

మ.4.30

ఉదాహరణకు గార్మెంట్స్ సిటీని రాయలసీమకు ముఖ్యంగా అనంతపురం లాంటి ప్రాంతాలకు ప్రకటించవచ్చు. అక్కడ సిల్కు, చేనేత పరిశ్రమలు ప్రధానంగా ఉన్నాయి. ప్రభుత్వం జోక్యం చేసుకుని అనంతపురం జిల్లానే గార్మెంట్స్ సిటీగా ప్రకటిస్తే ఆ జిల్లా పెద్ద ఎత్తున అభివృద్ధి అయ్యే అవకాశం ఉంది. ఈ మధ్య నేను వియత్నాం వెళ్లి చూస్తే ఇటువంటి సిటీలను అక్కడ వాళ్లు అభివృద్ధి చేశారు. అటువంటివి మన ప్రభుత్వం ఎందుకు చేయదు అని నేను తమ ద్వారా అడుగుతున్నాను సార్.

వ్యవసాయ అంశాన్ని నేను ప్రస్తుతానికి పక్కన పెడుతున్నాను. పరిశ్రమల గురించి మాట్లాడదల్చుకున్నాను. పరిశ్రమలలో ముఖ్యంగా సేవా రంగం చాలా ప్రధానమైనది. రాయలసీమలో ప్రజలు వైద్య సదుపాయాలకొరకు చాలా ఇబ్బంది పడుతున్నారు. కర్నూలు ఆసుపత్రిలో ఆల్ ఇండియా లెవల్‌లో లేదా స్విమ్స్ స్థాయిలో ఉన్నతీకరిస్తామని చెబుతున్నారు కానీ, బడ్జెట్‌లో దాని గురించి ప్రస్తావించలేదు. అనంతపురంలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని పెడతామని అంటున్నారు, దాని గురించిన ప్రస్తావన ఏమీ లేదు. కడపలో రిమ్స్ ఉంది. ఆల్ ఇండియా లెవల్‌లో దానిని అభివృద్ధి చేసేందుకు కావలసిన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఉన్నది. ఈ విషయాలను ఎందుకని ప్రభుత్వం ఆలోచించడం లేదు? తిరుపతిలో ఉన్న స్విమ్స్‌ను ప్రభుత్వం తీసుకోవాలి లేదా టిటిడికి ఇస్తే బాగుంటుందని అక్కడ వాళ్లు అనుకుంటున్నారు. ఎందుకంటే అక్కడ ఉన్న ఆర్థిక సమస్యలను దృష్టిలో ఉంచుకుని మరింత మెరుగైన సేవలకోసం ఆ విధంగా చేసే బాగుంటుందని అనుకుంటున్నారు. అటువంటి ప్రధాన నిర్ణయాలను ఎందుకని ఈ బడ్జెట్‌లో ప్రభుత్వం పేర్కొనలేదు?

మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్: నేను కూడా చాలామందిని హాస్పిటల్స్ ఎందుకు అభివృద్ధి చెందడం లేదని అడిగాను. It is stated that Specialists are not prepared to come to small towns.

డా. ఎం. గేయానంద్: అంటే ఒక కార్డియాలజిస్ట్ గాని, న్యూరో సర్జన్ గానీ రావాలంటే కష్టం. కానీ, ఒక సర్జన్ గానీ ఫిజీషియన్ గానీ దొరుకుతారు. మనం proper governance చేస్తే వస్తారు. జిల్లా హెడ్‌క్వార్టర్స్‌లో ఉన్న హాస్పిటల్‌ను మనం పికప్ చేయవచ్చు. పిహెచ్‌సిలు అంటే మీరు చెప్పిన సమస్య వస్తుంది కానీ, హెడ్‌క్వార్టర్స్‌లో ఉన్న హాస్పిటల్స్‌ను మంచి హాస్పిటల్స్‌గా తయారు చేయడానికి ఆస్కారముంటుంది. సూపర్ స్పెషలైజేషన్ కాకుండా, మామూలుగా ఎమ్.ఎస్. లేదా ఎమ్.డి. చేసిన వాళ్లను మనం తప్పకుండా తీసుకురావచ్చు. We can definitely find provided they are given appropriate things. నేను ఎక్కువ సమయమేమీ తీసుకోనుగానీ రాయలసీమలో ఉండే aspirations గురించి మాత్రం చెబుతాను. మొన్న గోదావరి పుష్కరాలైనాయి, కృష్ణా పుష్కరాలకు ఇప్పుడు కేటాయింపులు జరుగుతున్నాయి. మా అనంతపురంలో అడిగారు – పెన్నా పుష్కరాలు ఎప్పుడు అని. అంటే ప్రజలలో తమకు కూడా సరిసమానంగా కావాలనే ఆకాంక్ష ఏదైతే ఉన్నదో వాటిని ప్రభుత్వం పట్టించుకోకుండా ఉంటే చాలా సమస్యలు వస్తాయి. నిజానికి అందరికీ సంబంధించిన అంశాలు కూడా ఉన్నాయి. ఉదాహరణకు నిరుద్యోగ భృతి. రాయలసీమ ప్రాంతంలో అది చాలా ఉపయోగపడుతుంది. అలాగే, కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు సంబంధించి వారిని పిలిచి మాట్లాడడం వంటివి ప్రభుత్వం చేయడం లేదు. కాబట్టి, వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకుని చేస్తే బాగుంటుందని నా అభిప్రాయం.

మదనపల్లి లేదా హిందూపురంలో ఐ.టి. రంగం  రావడానికి ఆస్కారముంది. పెద్దలు చెప్పినట్లు ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు వంటివి అక్కడకు దగ్గరగా ఉన్నాయి. అందుకు సంబంధించి ఎందుకు అక్కడ ఎఫర్ట్ పెట్టడం లేదు? మనకు ఏ మాత్రం ఉపాధి రానటువంటి సోలార్, విండ్ వంటి ప్రాజెక్టులను తెచ్చిపెడుతున్నారు. వేలకోట్లు పెట్టుబడి పెడుతున్నారు గానీ, ఉపాధి అవకాశాలు చాలా తక్కువగా ఉంటాయి. ఉపాధి ఇచ్చే పరిశ్రమలను ఎందుకు తీసుకురావడం లేదు?  ఉపాధి అవకాశాలు ప్రభుత్వ అభివృద్ధికి నమూనాగా ఉండాలి కదా, అది బడ్జెట్‌లో రిఫ్లెక్ట్ కావాలి కదా ! కాబట్టి, ఇటువంటి అంశాలను దృష్టిలో పెట్టుకుని నేను రెండు అంశాలు చెప్పి ముగిస్తాను.

సాధారణంగా అందరూ జనాభాలో వాటాననుసరించి బడ్జెట్‌లో కూడా వాటాను కోరుతున్నారు. రాయలసీమలో 30 శాతం మంది ప్రజలు ఉన్నారు. అందుకని రాయలసీమ సబ్‌ప్లాన్‌కు ఆలోచించమని కోరుతున్నాను.  Let there be a Rayalaseema Sub-Plan.  రాయలసీమకు ఒక ప్రణాళికా రూపంలో ఒక మాస్టర్ ప్లాన్ కావాలి. కానీ, నిధుల రూపంలో సబ్‌ప్లాన్ కావాలి. జనాభా ప్రాతిపదికగా ఎంతవుతుందని నేను లెక్క వేశాను. దాదాపు రూ.45,000 కోట్లు అవుతున్నది. నిజానికి బడ్జెట్‌లో వెనుకబడిన ప్రాంతాలకు ఎంత ఖర్చుపెడుతున్నారనేది కన్సాలిడేటెడ్‌గా చూపించాల్సిన అవసరం ఉంది. రాయలసీమకు ప్లాన్‌లో ఎంత, నాన్ ప్లాన్‌లో ఎంత ఖర్చుపెడుతున్నారనేది బడ్జెట్‌లో ఉండాలి. రాయలసీమకే కాదు, వెనుకబడిన ఉత్తరాంధ్ర కావచ్చు, లేదా ఒక జిల్లాలో ఏదైనా ఒక ప్రాంతం వెనుకబడి ఉంటే అది కావచ్చు వాటికెంత ఖర్చుపెడుతున్నారని బడ్జెట్‌లో చూపించడానికి ఏమైంది? ఆ రకంగా చేస్తే, ఆ ప్రాంత ప్రజలు ఓహో! మాకు ప్రభుత్వం ఇంత కేటాయించింది,  మా పట్ల ఈ concern ఉంది అనే సంకేతం వస్తుంది కదా. ఆ రకంగా రాయలసీమకు 30 శాతం బడ్జెట్‌లో కేటాయించాలనే విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని మంత్రిగారిని నేను కోరుతున్నాను.

ప్రస్తుతం జిడిపి పెరగడమే అభివృద్ధిగా మనం చూస్తున్నాం. కానీ, మన రాజ్యాంగంలో ప్రభుత్వాలకు జిడిపి పెంచడం మాత్రమే లక్ష్యంగా చెప్పలేదు సార్. ప్రజలమధ్య అసమానతలను తగ్గించడం. వాళ్ల వెల్ఫేర్‌ను పట్టించుకోవడం అనేవి లక్ష్యాలుగా చెప్పారు. కానీ, ఈ అభివృద్ధి మోడల్, అభివృద్ధి వ్యూహం ఏదైతే ఉందో దానివల్ల అసమానతలు పెరుగుతున్నాయి. దాంతో వెల్ఫేర్ అనేది ఒక హక్కుగా కాకుండా, ఒక ఛారిటీలాగా తయారయ్యే విధంగా  కనిపిస్తున్నది.  కాబట్టి, ప్రభుత్వం అభివృద్ధి వ్యూహాన్ని మరొకసారి సమీక్షించుకోవాల్సిన అవసరం ఉందని నేను మనవి చేస్తున్నాను. నేడు చారిత్రాత్మకమైన పరిస్థితులలో మనం నిలబడి ఉన్నాము. నవ్యాంధ్ర యొక్క మొట్టమొదటి ప్రభుత్వం ఇది. ఈ ప్రభుత్వం ఏ విధంగా ముందుకు వెళ్లాలనేదానిపైనే రాబోయే పర్యవసానాలు ఉంటాయి. కాబట్టి, ఈ అభివృద్ధి వ్యూహాన్ని సమీక్షించుకోవడానికి ప్రభుత్వం ముందుకు రావాలని కోరుతూ, రాయలసీమకు సబ్ ప్లాన్ కోసం కనీసం ఇప్పుడు కాకపోయినా, వచ్చే బడ్జెట్‌లోనైనా సరే,దానికోసం ఆలోచించాలని కోరుతూ మీరు ఇచ్చిన అవకాశానికి ధన్యవాదాలు తెలియచేస్తున్నాను.

MR. DEPUTY CHAIRMAN:  Now, the House is adjourned to meet again tomorrow at 10.00 a.m..

(The House then adjourned at 4.36 p.m. to meet again at 10.00 a.m. on Friday, the 18th March, 2016)

-------